అనుదినం... జనస్వరం
www.navatelangana.com
నవతెలంగాణ
ఆదివారం 03-3-2024
సమగ్ర తెలుగు దినపత్రిక
సంపుటి : 10 సంచిక : 62
Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar
14 పేజీలు + వెబ్‌లో (సోపతి) వెల : 8.00

సుస్థిరాభివృద్ధిలో భారత్‌కు 112వ స్థానం


- భూటాన్, మాల్దీవులు, శ్రీలంక,నేపాల్, బంగ్లాదేశ్ కన్నా అట్టడుగున..: ఐక్యరాజ్య సమితి



న్యూఢిల్లీ : ఐక్యరాజ్య సమితి నిర్దేశించిన సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించే దిశగా 2023లో పనితీరు కనబరిచిన 166 దేశాల్లో భారత్ 112వ స్థానంలో ...13లో

బడా బాబులపై ఎంత ప్రేమో..!

తొమ్మిదేండ్లలో రూ.10.42 లక్షల కోట్ల రుణాలు రద్దు



- అగ్రస్థానంలో ఎస్‌బీఐ
- రుణాల రికవరీ రూ.1.61 లక్షల కోట్లే
- భారీగా పెరుగుతున్న మాఫీలు

3లో..

ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం..

11న మరో పథకానికి శ్రీకారం

సొంత స్థలంలో ఇల్లు కట్టుకుంటే రూ.5 లక్షలు : సమీక్షా సమావేశంలో సీఎం రేవంత్‌రెడ్డి వెల్లడి

అర్హులైన పేదలకు లబ్ది కలిగేలా మార్గదర్శకాలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

ఈనెల 11న ఇందిరమ్మ ఇండ్ల పథకాన్ని ప్రారంభించనున్నట్టు ముఖ్యమంత్రి ఎనముల రేవంత్‌రెడ్డి వెల్లడించారు. అందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ఆరు గ్యారంటీల అమల్లో భాగంగా ఈ పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేయాలని సూచించారు. శనివారం సచివాలయంలో గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, సీఎం సలహాదారు వేం నరేందర్‌రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి, ఆర్ అండ్ బీ ముఖ్య కార్యదర్శి శ్రీనివాసరాజు తదితరులతో కలిసి సీఎం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి సంబంధించిన మార్గదర్శకాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రాష్ట్రంలో ఇల్లు లేని నిరుపేద అర్హులందరికీ ఈ పథకాన్ని వర్తింపజేయాలని సూచించారు. అందుకనుగుణంగా విధి విధానాలను తయారు చేయాలని ఆదేశించారు. ప్రజాపాలనలో నమోదు చేసుకున్న అర్హులందరికీ ముందుగా ప్రాధాన్యమివ్వాలన్నారు. గత ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణంలో చేసిన తప్పులు జరగకుండా, అసలైన అర్హులకు లబ్ధి జరిగేలా చూడాలన్నారు. ముందుగా ఒక్కో నియోజకవర్గానికి 3500 ఇండ్లను మంజూరు చేయాలని సూచనప్రాయంగా నిర్ణయం తీసుకున్నారు. దశలవారీగా గూడు లేని నిరుపేదల సొంత ఇంటి కల నెరవేర్చడం తమ ప్రభుత్వ సంకల్పమని చెప్పారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో ఇంటి స్థలం ఉన్న వారికి అదే స్థలంలో కొత్త ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇస్తారనీ, ఇల్లు లేని నిరుపేదలకు ఇంటి స్థలంతోపాటు రూ.5 లక్షలు అందిస్తామన్నారు. ఏయే దశల్లో నిధులను విడుదల చేయాలనే నిబంధనలను సిద్ధం చేయాలని అధికారులకు సూచించారు. లబ్దిదారులకు అందాల్సిన నిధులు దుర్వినియోగం కాకుండా కట్టుదిట్టమైన మార్గదర్శకాలు రూపొందించాలని చెప్పారు. సొంత జాగాలో ఇల్లు కట్టుకునే వారికి ఉపయోగపడేలా వివిధ రకాల ఇంటి నమూనాలు, డిజైన్లను తయారు చేయించాలని ఆదేశించారు. లబ్దిదారులు సొంత ఇల్లు తనకు అనుగుణంగా నిర్మాణం చేపట్టినప్పటికీ తప్పనిసరిగా ఒక వంటగది, టాయిలెట్ ఉండేలా చూడాలన్నారు. ఇంటి నిర్మాణాలను పర్యవేక్షించే బాధ్యతలను వివిధ శాఖల్లో ఉన్న ఇంజినీరింగ్ విభాగాలకు అప్పగించాలని సీఎం సూచించారు. జిల్లా కలెక్టర్ల అధ్వర్యంలో ఇంజినీరింగ్ విభాగాలకు ఈ బాధ్యతలను ఇవ్వాలని సూచించారు.



ఇందిరమ్మ ఇండ్ల పథకంపై సీఎం రేవంత్ రెడ్డి సమీక్ష...

వేసవిలో ప్రతిరోజూ తాగునీటి సరఫరా

అధికారులు అప్రమత్తంగా ఉండాలి : మంత్రి సీతక్క ఆదేశం



వేసవిలో నీటిఎద్దడిపై మంత్రి సీతక్క సమీక్ష

5లో..

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు

- బయోమెట్రిక్ విధానం అమలు
- వికలాంగులకు విద్యా, ఉద్యోగ రిజర్వేషన్లు కల్పిస్తాం
- ట్రాన్స్‌జెండర్ల సంక్షేమానికి ప్రత్యేక విధానం : మహిళా శిశు సంక్షేమ శాఖ సమీక్షలో సీఎం రేవంత్ రెడ్డి


నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాల నిర్మాణాలపై ప్రత్యేక దృష్టిసారించాలని సీఎం రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం హైదరాబాద్‌లోని రాష్ట్ర సచివాలయంలో మహిళా, శిశు, వికలాంగులు, వృద్ధుల సంక్షేమ శాఖ అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. దీనికి మంత్రి సీతక్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, సంబంధిత శాఖ అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం మాట్లాడుతూ రక్తహీనతతో రాష్ట్రంలో గర్భిణులు, బాలింతలు, చిన్నారులు అనారోగ్యం పాలవుతున్నట్టు ఎన్‌హెచ్‌ఎఫ్‌ఎస్ వెల్లడించిన గణాంకాలు ఆందోళనకరంగా ఉన్నాయన్నారు. ఆరోగ్య ప్రమాణాలు పెరగాల్సింది పోయి, దిగజారటం సరైంది కాదని చెప్పారు. అందుకే అంగన్‌వాడీ కేంద్రాల ద్వారా పౌష్టికాహారం అసలైన లబ్దిదారులకు అందుతుందా.. లేదా పక్కాగా అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. రాష్ట్రంలో ఉన్న 35 వేల అంగన్‌వాడీ కేంద్రాల్లోనూ సీసీ కెమెరాలు, వాటి పరిధిలో బయోమెట్రిక్ విధానం ఏర్పాటు చేయాలని సూచించారు. ఆడిటింగ్‌కు వీలుండేలా అన్ని రికార్డులను డిజిటల్ రూపంలో భద్రపరచాలని చెప్పారు. జీహెచ్‌ఎంసీ పరిధిలో జనాభాకు సరిపడే అంగన్‌వాడీ కేంద్రాలు లేనందున, మొబైల్ అంగన్‌వాడీ కేంద్రాలను ఏర్పాటు చేయాలని కోరారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న విధానాలను అధ్యయనం చేసి పైలెట్ ప్రాజెక్టుగా చేపట్టాలని సీఎం సూచించారు. మహిళా శిశు సంక్షేమ శాఖ పథకాలను మరింతగా ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ఆరు నెల్లకోసారి ప్రత్యేక వారోత్సవం నిర్వహించి విస్తృతంగా ప్రచారం చేపట్టాలన్నారు. పాఠశాల స్థాయి నుంచే శానిటరీ నాప్‌కిన్స్ వినియోగంపై బాలికలకు అవగాహన కల్పించి, వాటిని పంపిణీ చేయాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలతో శానిటరీ నాప్‌కిన్ల తయారీ చేయించాలనీ, అందుకు అవసరమైన యూనిట్లు ...6లో

బీజేపీ తొలి జాబితాలో తెలంగాణ నుంచి 9 మంది

ఇటీవల పార్టీలో చేరిన బీఆర్ఎస్ సిట్టింగ్‌లకు ప్రాధాన్యత

- దేశ వ్యాప్తంగా 195 మందితో తొలి జాబితా
- వారణాసి నుంచి మూడో సారి బరిలో ప్రధాని మోడీ
- మొత్తం 18 రాష్ట్రాలు, యూటీల నుంచి అభ్యర్థుల ప్రకటన



జాబితా విడుదల చేస్తున్న బైజయంత్ జే పాండా, వినోద్ తావ్డే, అనిల్ బలుని

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

వచ్చే లోక్‌సభ ఎన్నికలకు 195 మందితో బీజేపీ మొదటి జాబితా విడుదల చేసింది. మొత్తం 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు చెందిన అభ్యర్థుల పేర్లను ప్రకటించింది. ఇందులో ప్రధాని మోడీ, లోక్ సభ స్పీకర్ ఓం బిర్లా, 34 మంది కేంద్ర మంత్రులు, ఇద్దరు మాజీ ముఖ్యమంత్రులకు చోటు ...6లో

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మూడే సూత్రాలు..!

ఎంఎస్పీ, కుల గణన, ఉద్యోగ ఖాళీల భర్తీ

- వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో కీలకాంశాలపై హై కమాండ్ దృష్టి..!

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

రైతులు పండించిన పంటలకు కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)ని చట్టపరమైన హామీగా అమలు చేయడం, దేశవ్యాప్తంగా కుల గణన నిర్వహణతో పాటు ఇప్పటికే ఉన్న ప్రభుత్వ ఖాళీలను ప్రాధాన్యతపై భర్తీ చేయడం..ఇవి 2024 లోక్‌సభ ఎన్నికల కోసం కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ప్రముఖంగా ఉంటాయని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి. చివరి దశలో ఉన్న ముసాయిదా మ్యానిఫెస్టోపై చర్చించేందుకు కేంద్ర ఆర్థికశాఖ మాజీ మంత్రి పి. చిదంబరం నేతృత్వంలోని పార్టీ మ్యానిఫెస్టో కమిటీ సోమవారం (మార్చి 4న) సమావేశం కానుంది. రాహుల్ గాంధీ నేతృత్వంలోని భారత్ జోడో న్యాయ్ యాత్ర గత రెండు నెలలుగా హైలైట్ చేస్తున్న యువత, మహిళలు, రైతులు, కార్మికులు, భాగీదారీ (భాగస్వామ్యం)లతో కూడిన పంచన్యాయ్ (ఐదు న్యాయ స్తంభాల)పై మ్యానిఫెస్టో దృష్టి సారిస్తుందని పార్టీ సీనియర్ నాయకుడొకరు శనివారం చెప్పారు.దేశవ్యాప్త కుల గణన, సంఖ్యకనుగుణంగా ఒక వర్గానికి హక్కులు కల్పిస్తామని హామీ ఇవ్వడం కూడా ...13లో

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

పరిశ్రమలకు సింగిల్ విండో అనుమతులు

- ఉపముఖ్యమంత్రి భట్టి మల్లు విక్రమార్క



మాట్లాడుతున్న డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణలో పెట్టుబడులు పెట్టే పారిశ్రామికవేత్తలకు కాంగ్రెస్ ప్రభుత్వం రాయితీలతో పాటు పూర్తి సహకారం అందిస్తుందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. శనివారం హైదరాబాద్‌లోని హైటెక్‌సిటీలో జరిగిన సీఐఐ వార్షిక సదస్సులో ఆయన మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు కొత్త పారిశ్రామిక పార్కుల ఏర్పాటుకు ప్రణాళికలను తయారు చేస్తున్నామని తెలిపారు. సాధారణ రాయితీలతో పాటు మహిళా పారిశ్రామికవేత్తలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు అందిస్తున్నామని చెప్పారు. పాల ఉత్పత్తి, వినియోగానికి మధ్య భారీ వ్యత్యాసం ఉందని దాన్ని పూడ్చేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. భవిష్యత్‌లో ఈ రంగంలో పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వచ్చే అవకాశం ఉందని చెప్పారు. మొక్కజొన్న, టమాట, మిర్చి, పత్తి తదితర వ్యవసాయ ...13లో



కేంద్రం నో

బెంగళూరు ఫిల్మ్ ఫెస్ట్ నుంచి రైతుల నిరసనపై డాక్యుమెంటరీ నిషేధం

- ప్రదర్శితం కాని కిసాన్ సత్యాగ్రహ

న్యూఢిల్లీ : తమ ప్రభుత్వానికి వ్యతిరేకంగా జరిగిన అంశాలను సమాజానికి తెలియకుండా మోడీ సర్కారు జాగ్రత్తపడుతున్నది. ఇందుకు అధికార బలాన్ని ఉపయోగించి నియంతృత్వంగా వ్యవహరిస్తున్నది. ఇందులో భాగంగా, 2020-21 రైతుల నిరసనపై రూపొందించిన 'కిసాన్ సత్యాగ్రహ' డాక్యుమెంటరీని బెంగుళూరు ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ (బీఐఎఫ్ఎఫ్)లో ప్రదర్శించకుండా నిషేధించారు. కేంద్ర సమాచార, ప్రసార మంత్రిత్వ శాఖ అది "సున్నితమైనది" అనే కారణంతో అనుమతి నిరాకరించింది. దీంతో 'కిసాన్ సత్యాగ్రహ' ప్రదర్శన ఆగిపోయింది.కన్నడ దర్శకుడు కేసరి హరవు దర్శకత్వం వహించిన ఈ డాక్యుమెంటరీ.. మోడీ సర్కారు రూపొందించిన మూడు వ్యవసాయ చట్టాలను రద్దు చేయటానికి రైతులు దాదాపు ఒక సంవత్సరం పాటు ఢిల్లీ సరిహద్దుల్లో నిరసనను కవర్ చేస్తుంది. డాక్యుమెంటరీని బీఐఎఫ్ఎఫ్ 15వ ఎడిషన్‌లో ప్రదర్శించాల్సి ఉన్నది. "ప్రదర్శింపబడే అన్ని సినిమాలకు ...13లో

MARCH 15 నుంచి ఒంటిపూట బడులు

విద్యాశాఖ నిర్ణయం



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని ప్రభుత్వ, ఎయిడెడ్, ప్రయివేటు యాజమాన్యాల్లోని అన్ని పాఠశాలల్లో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులు ప్రారంభించాలని విద్యాశాఖ నిర్ణయించినట్టు తెలిసింది. ఇందుకు సంబంధించిన ఉత్తర్వులు త్వరలోనే విడుదలయ్యే అవకాశమున్నది. రాష్ట్రంలో ఇప్పటికే ఎండల తీవ్రత పెరిగిన విషయం తెలిసిందే. విద్యార్థులకు ఇబ్బంది ...13లో

కేంద్రానికి పీఎస్‌యూల బంపర్ డివిడెండ్

అంచనాలకు మించి అందజేత

11 మాసాల్లోనే రూ.51,556 కోట్లు



న్యూఢిల్లీ : ప్రభుత్వ రంగ సంస్థల్లో వాటాలను ప్రయివేటు శక్తులకు తెగనమ్మడానికి ఎప్పుడూ ఆసక్తి చూపే బీజేపీ సర్కార్ ఖజానాకు అవే పీఎస్‌యూలు ఊపిరి పోస్తున్నాయి. ఆ సంస్థలు అంచనాలు మించి రికార్డ్ స్థాయిల్లో డివిడెండ్‌లను అందిస్తున్నాయి. ప్రస్తుత ...13లో

ఒక్కొక్కరికి నాలుగు, ఐదేసి ఉద్యోగాలు



నవతెలంగాణ-గజ్వేల్, మర్కుక్


ఒక ఉద్యోగం సాధించాలన్నా.. అది దొరకాలన్నా గగనం అవుతున్న కష్టకాలంలో ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలు రాసి కొంతమంది రెండు, మూడు, నాలుగేసి, ఐదేసి ఉద్యోగాలు పొందుతుండటం గమనార్హం. గజ్వేల్ పట్టణానికి చెందిన తెలుగు ఉపాధ్యాయులు అమరవాది రాజశేఖర్ కుమార్తె మృణావాళి పరీక్ష రాసి ఐదు ఉద్యోగాలను ఏకకాలంలో సాధించింది. పట్టింది బంగారంగా మారిన మృణావళి ఉద్యోగాలు సాధించడం గజ్వేల్ తాలూకాలోని రికార్డ్ సృష్టించారు. గురుకుల పరీక్షల్లో డిఎల్, జేఎల్, పిజీటి, టీజీటీ తోపాటు టిజిటి సోషల్ ఉద్యోగాలు మృణావళిని వరించింది. ప్రస్తుతం ఉస్మానియా యూనివర్సిటీలో రావి సీతాదేవి రామాయణం పద్య కావ్యం పై జేఆర్ఎఫ్ లో పిహెచ్డీ చేస్తున్నారు.మర్కుట్ మండల పరిధిలోని నర్సన్నపేట గ్రామానికి చెందిన పూడేం జనార్ధన్ రెడ్డి భార్య పూడేం సుష్మ నాలుగు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించారు. గ్రూప్ 4, టీజీటీ, పీజీటీ, జెఎల్‌లలో ఉద్యోగాలు సాధించి ఔరా అనిపించారు.

ట్యాంకర్లతో పొలాలకు నీళ్లు

నల్లగొండలో విచిత్ర పరిస్థితి పొట్ట దశ పైరును కాపాడుకునేందుకు తీవ్ర యత్నం

- రంగనాయక్ సాగర్ నీటి కోసం రైతుల రాస్తారోకో
- సాలూర్‌లో నెర్రెలు బారిన పొలాలు

ఓ వైపు ఎండలు అప్పుడే మండుతున్నాయి..ఈసారి వర్షాల్లేక భూగర్భ జలాలు అడుగంటాయి..సాగు నీరు లేక..బోర్లు వట్టిపోయాయి. పైర్లు ఎండిపోతున్నాయి..ఆరుగాలం కష్టపడి సాగు చేసిన పైర్లు కండ్లెదుటే ఎండిపోతుండటంతో రైతు గుండె తట్టుకోలేకపోతోంది. ఇంకొద్ది రోజులైతే గట్టెక్కుతామనుకుంటే..బోర్లు మొత్తానికే బంద్ కావడంతో తల్లడిల్లుతున్నారు. పైరును కాపాడుకునేందుకు అష్టకష్టాలు పడుతున్నారు.. పొట్ట దశలో ఉన్న వరి పైరు చేతికి రావాలంటే ఎక్కువ మోతాదులో నీరు అవసరం. బోరు బావుల్లో నీరు ఇంకిపోవడంతో కొన్ని చోట్ల ట్యాంకర్లతో పైరుకు నీరు పెడుతున్నారు. కాల్వల కింద చివరి ఆయకట్టు రైతులు నీటి కోసం ఆందోళనలు చేస్తున్నారు.





నవతెలంగాణ- నల్లగొండ టౌన్/ నంగునూరు/ బోధన్

నల్లగొండ జిల్లా కేంద్రం పరిదిలోని కేశరాజుపల్లిలో రైతులు కిరాయి నీటి ట్యాంకర్లతో పొలాలకు నీరు అందిస్తున్నారు. పొట్టకొచ్చిన వరి చేనును కాపాడుకోవడానికి తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు.కాగా పైర్లు నీరు లేక ఎండిపోతున్నాయని ...13లో

హద్దులు లేని అంబానీ జూ

దేశ, విదేశాల నుంచి పలు జంతువులు జామ్‌నగర్‌కే

- అక్రమంగా తరలించారన్న ఆరోపణలు



14లో..

'ఆరోగ్యం'పై ప్రయివేటు పెత్తనం

- నియంత్రించటంలో ప్రభుత్వాలు విఫలం
- ప్రభుత్వ-ప్రయివేటు ఖర్చుల్లో అసమానతలు
- కేంద్రంపై సుప్రీంకోర్టు ఆగ్రహం



న్యూఢిల్లీ : దేశంలోని ప్రయివేటు ఆస్పత్రులను నియంత్రించటంలో ప్రభుత్వాల వైఫల్యంపై భారత సర్వోన్నత న్యాయస్థానం ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రభుత్వ-ప్రయివేటు ఆస్పత్రుల్లో వైద్య చికిత్సకు సంబంధించిన ఖర్చుల్లో అసమానతలను కోర్టు ఇటీవల ఎత్తి చూపింది. ఆస్పత్రి సేవల రేట్లను పేర్కొనకపోవటంపై కేంద్రం మీద ఆగ్రహాన్ని వ్యక్తం చేసింది. లేనిపక్షంలో కేంద్ర ప్రభుత్వ ఆరోగ్య పథకం (సీజీహెచ్ఎస్) రేట్లను న్యాయస్థానం విధించే అవకాశం ఉంటుందని హెచ్చరించింది. భారత ఆరోగ్య రంగంలో ప్రయివేటు ఆస్పత్రుల కారణంగా వైద్యం ప్రియమైంది. అలాగే, ఇది పూర్తి వ్యాపారంగా మారి.. పేద ప్రజలకు భారంగా మారిందని ఆరోగ్య నిపుణులు, సామాజికవేత్తలు ఆరోపిస్తున్నారు. ప్రయివేటు ఆస్పత్రులను నియంత్రించాల్సిన అవసరం ఉన్నదనీ, ప్రభుత్వాలు ఈ విషయంలో కఠినంగా వ్యవహరించాలని అంటున్నారు.

ప్రయివేటు ఆస్పత్రుల విషయంలో క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం 2010ని సుప్రీంకోర్టు ఉటంకించింది. కనీస సౌకర్యాల ప్రమాణాలను నెలకొల్పటానికి, ఆస్పత్రులను నమోదు చేయటానికి, నియంత్రించటానికి ఈ చట్టం ప్రభుత్వానికి అధికారాలను ఇచ్చింది. 2012లో రూపొందించిన నియమాలు సైతం ఆస్పత్రి ఛార్జీల పరిధిని నిర్వచించే అధికారం ప్రభుత్వానికి అందించాయి. అయితే, అనేక రాష్ట్రాల్లో అసలు అలాంటిదేమీ జరగలేదు. కొన్ని రాష్ట్రాల్లో, రెగ్యులేటరీ కమిషన్ రేట్లు నిర్ణయించటానికి ప్రభుత్వ అనుమతి కోసం వేచి ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరికొన్ని ఆ ప్రయత్నమే చేయకపోవటం గమనార్హం. ఇన్నేండ్లుగా, రాష్ట్ర ప్రభుత్వాలు ఆరోగ్య పథకాలను ప్రారంభించినప్పటికీ ప్రయివేటు రంగాన్ని నియంత్రించటంలో విఫలమయ్యాయని వాదనలు ఉన్నాయి. ప్రభుత్వ పథకాలను ఆసరాగా చేసుకొని ప్రయివేటు ఆస్పత్రులు ధనార్జనే ధ్యేయంగా చికిత్సలు చేస్తున్నాయనీ, వీటి పైన నిఘా కొరవడిందని సామాజికవేత్తలు అంటున్నారు.

ఆ పత్రాలను వాట్సాప్‌కు అందించండి


- పెగాసస్-మేకర్ ఎన్ఎస్ఓకు యూఎస్ కోర్టు ఆదేశం



న్యూఢిల్లీ: పెగాసస్ స్పైవేర్ విషయంలో యూఎస్ కోర్టు కీలక ఆదేశాలు జారీ చేసింది. పెగాసస్ స్పైవేర్ ఉత్పత్తికి సంబంధించిన పత్రాలను వాట్సాప్‌కు అందజేయాలని కాలిఫోర్నియాలోని యూఎస్ ఫెడరల్ కోర్టు.. ఇజ్రాయెల్ సైబర్ సెక్యూరిటీ సంస్థ ఎన్ఎస్ఓ గ్రూప్‌నకు తెలిపింది. 2019లో ఎన్ఎస్ఓ, ఈ కేసులోని ఇతర ప్రతివాదులు తమ వినియోగదారులపై నిఘా పెట్టేందుకు దాదాపు 1,400 పరికరాలకు స్పైవేర్‌ను పంపేందుకు తమ సిస్టమ్‌లను ఉపయోగించారని ఆరోపిస్తూ వాట్సాప్ దావా వేసింది. ఈ దాడి ఏప్రిల్-మే మధ్య జరిగిందని ఆరోపించింది. కావున, 2018, ఏప్రిల్ నుంచి 2020, మే 2020 వరకు సంబంధిత మెటీరియల్‌ని సమర్పించాలని ఎన్ఎస్ఓను ఆదేశించింది. అయితే, ఎన్ఎస్ఓ తన క్లయింట్‌ల గుర్తింపులను, దాని సర్వర్ ఆర్కిటెక్చర్ గురించి సమాచారాన్ని వెల్లడించాల్సిన అవసరం లేదని కోర్టు తీర్పు చెప్పింది

కోడ్ ఉల్లంఘిస్తే కఠిన చర్యలు

- రాజకీయ పార్టీలకు ఈసీ హెచ్చరిక



న్యూఢిల్లీ : రానున్న లోక్‌సభ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీ) రాజకీయ పార్టీలకు కీలక ఆదేశాలు జారీ చేసింది. ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘిస్తే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించింది. ఎన్నికల్లో హుందాగా వ్యవహరించాలని తెలిపింది. బహిరంగ సభల్లో సంయమనం పాటించాలనీ, మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ (ఎంసీసీ) విషయంలో పార్టీలు సీరియస్‌గా ఉండాలని సూచించింది. ప్రత్యర్థులను దూషించే విధంగా, అవమానపర్చే విధంగా సోషల్ మీడియాలో పోస్టులు చేయొద్దని వివరించింది.

దేవాలయాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాలు మరేదైనా ప్రార్థనా స్థలంలో ఎన్నికల ప్రచారాలు చేపట్టవద్దని రాజకీయ పార్టీలను ఎన్నికల సంఘం ఆదేశించింది. గతంలో నోటీసులు అందుకున్న స్టార్ క్యాంపెయినర్లు, అభ్యర్థులు ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే కఠిన చర్యలుంటాయని హెచ్చరించింది. ఈనెలలో లోక్‌సభ ఎన్నికల ప్రకటన వస్తుందని భావిస్తున్న తరుణంలో ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ ఇటీవల పార్టీలు నైతిక, గౌరవప్రదమైన రాజకీయ ప్రసంగాలను ప్రోత్సహించాలని తెలిపారు.

ఉద్యోగులను ప్రజలనుంచి దూరం చేయొద్దు..

- దేవి ప్రసాద్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజల నుంచి ఉద్యోగులను వేరు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదని ఉద్యోగ సంఘాల మాజీ నేత దేవి ప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో ఆరోపించారు. రైతులకు, ఉద్యోగుల మధ్య అగాధం సృష్టించటానికి కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న దుష్ప్రచారాన్ని ఉద్యోగులు నమ్మొద్దని పేర్కొన్నారు. ఉద్యోగులకు మొదటి వారంలో జీతాలు ఇవ్వటంతోనే రైతుబంధు, రుణమాఫీ లాంటి పథకాల అమల్లో జాప్యం జరుగుతోందని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించటం సరికాదని తెలిపారు. రైతులకు రావాల్సినవి ఇవ్వకుండా ఉద్యోగులకు సకాలంలో జీతాలు ఇస్తున్నారనే భావనతో రైతాంగానికి ఉద్యోగులపై కోపం పెంచే విధంగా ప్రేరేపించడం తగదని హెచ్చరించారు.

ఈబీసీ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

సీఎంకు ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వీ రవీందర్‌రెడ్డి

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



అగ్రవర్ణ పేదల అభ్యున్నతి కోసం ఆర్థికంగా వెనుకబడిన తరగతుల కార్పొరేషన్ (ఈబీసీ) ఏర్పాటు చేయాలని ఈబీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు వల్లపురెడ్డి రవీందర్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారంనాడాయన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ సచివాలయంలో ముఖ్యమంత్రి ఏ రేవంత్‌రెడ్డిని కలిసి ఈ మేరకు వినతిపత్రం సమర్పించారు. ఈబీసీ కార్పొరేషన్ ఆవశ్యకతను వివరించారు. అగ్రకులాలుగా పిలువబడే రెడ్లు, ఆర్యవైశ్యులు, బ్రాహ్మణులు, క్షత్రియులు, కమ్మ, వెలమ, ముస్లిం, బలిజ, ఒంటరి, తెలగ తదితర కులాలకు చెందినవారు కనీస అవసరాలు కూడా నోచుకోకుండా దుర్భర జీవితాలు గడుపుతున్నారని వివరించారు. అగ్రకులాల్లోని పేద విద్యార్థులు ఉన్నత చదువుల కోసం స్థోమత లేక అవస్థలు పడుతున్నారనీ, ఇతర వర్గాల తరహాలోనే అగ్రవర్ణ పేదల కోసం కూడా అభివృద్ధి, సంక్షేమ పథకాలు వర్తింప చేయాలని కోరారు. ఈబీసీ విద్యార్థుల కోసం స్టడీ సర్కిల్, గురుకుల పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు ఏర్పాటు చేసి, స్కాలర్ షిప్‌లు, మెస్‌చార్జీలు అందచేయాలని విజ్ఞప్తి చేశారు. ఇతర వర్గాల తరహాలోనే ఈబీసీ విద్యార్థులకూ వయో పరిమితి నిబంధన, అర్హత మార్కులు వర్తింప చేయాలనీ, స్వయం ఉపాధి, పావలా వడ్డీ రుణ సౌకర్యం, గృహ వసతి, ఫీజు రీయింబర్స్‌మెంట్ సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. దీనిపై సీఎం రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందించారని ఆయన తెలిపారు.

ఈ నెల 6న పాలమూరు ప్రజాదీవెన

ఎన్నికల శంఖారావం పూరించనున్న సీఎం రేవంత్ రెడ్డి డబుల్ డిజిట్ లక్ష్యంగా కాంగ్రెస్ వ్యూహం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో మెజార్టీ సీట్లను కైవసం చేసుకునేందుకు కాంగ్రెస్ సన్నద్ధమవుతోంది. ఈ నెల 6న పాలమూరు ప్రజాదీవెన పేరుతో ఏర్పాటు చేసే సభ ద్వారా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల శంఖారావం పూరించేందుకు సిద్ధమవుతున్నారు. సభను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు. బీజేపీ విజయ సంకల్ప యాత్రల ద్వారా ఇప్పటికే ఎన్నికల ప్రచారంలో దూసుకు పోతుండగా, బీఆర్ఎస్ ప్రచారాన్ని ఇంకా ప్రారంభించలేదు.ఈ రెండు పార్టీల అంచనాలను తారుమారు చేస్తూ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను మరోసారీ మరిపించేలా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పావులు కదుపుతున్నారు.

2ప్రజా దీవెన తో ప్రారంభం

ఈ నెల 6న మహబూబ్ నగర్‌లో నిర్వహించే ప్రజాదీవెనతో పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని సీఎం రేవంత్ రేవంత్ రెడ్డి ప్రారంభించనున్నారు. అందుకనుగునంగానే మార్చి 4న పార్టీ మ్యానిఫెస్టో కమిటీ కూడా సమావేశమవుతోంది. 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ ఇవ్వబోయే హామీలు, పథకాలపై ఈ సమావేశం చర్చించనుంది. రాష్ట్రంలో కాంగ్రెస్ టికెట్ కోసం పోటీ ఎక్కువగా ఉన్న నేపథ్యంలో గెలుపు గుర్రాలకే ప్రాధాన్యత ఇవ్వనున్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి. దీనిలో భాగంగా మహబూబ్ నగర్ పార్లమెంట్ స్థానం నుంచి ఏఐసీసీ సెక్రెటరీ వంశీచంద్‌రెడ్డి పోటీ చేస్తారని సీఎం ఇటీవల ప్రకటించారు. ఈ నేపథ్యంలోనే పాలమూరులో భారీ సభకు ప్లాన్ చేసినట్టు తెలుస్తోంది. ఈ సభ తర్వాత రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పార్లమెంట్ నియోజక వర్గాల్లో ప్రజాదీవెన సభలను నిర్వహించన్నారు.

ఏపీ ప్రాంతాల్లో సభలు ఏర్పాటు చేయాలనే విషయాలపై సీఎం ఇప్పటికే ఓ నిర్ణయానికి వచ్చినట్టు సమాచారం. గత సర్కార్ చేసిన తప్పిదాలను ఎండగడుతూనే కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారెంటీల్లో నాలుగింటిని విజయవంతంగా అమలు చేశామని విస్తృతంగా ప్రచారం చేయాలని పార్టీ కార్యకర్తలు, నాయకులకు దిశా నిర్దేశం చేయనున్నారు. పార్లమెంట్ ఎన్నికల్లో డబుల్ డిజిటే లక్ష్యంగా సీఎం రేవంత్ తనదైన శైలిలో ప్రచార వ్యూహాన్ని రచించాడని సమాచారం.

ఆర్టీసీకి జాతీయ అవార్డులు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో



టీఎస్ఆర్టీసీకి పలు విభాగాల్లో జాతీయ అవార్డులు లభించాయి. కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థ అయిన అసోసియేషన్ ఆఫ్ స్టేట్ రోడ్ ట్రాన్స్‌పోర్ట్ అండర్‌టేకింగ్స్ (ఏఎస్ఆర్‌టీయూ) ప్రతి ఏటా దేశవ్యాప్తంగా ఆర్టీసీలకు ఈ అవార్డులు అందిస్తుంది. 2022-23 ఆర్థిక సంవత్సరానికి రహదారి భద్రత, ఇంధన సామర్థ్య నిర్వహణ, సిబ్బంది సంక్షేమం, సాంకేతికత వినియోగం, కేటగిరిల్లో టీఎస్ఆర్టీసీకి ఈ జాతీయ స్థాయి పురస్కారాలు దక్కాయి. ఈ మేరకు అవార్డుల ప్రధానోత్సక కమిటీ రాష్ట్ర ప్రభుత్వం, ఆర్టీసీ యాజమాన్యానికి సమాచారం పంపింది. ఈనెల 15న ఢిల్లీలో జరిగే అవార్డుల కార్యక్రమంలో స్వయంగా వచ్చి వీటిని స్వీకరించాలని కోరింది. దీనిపై రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, టీఎస్ఆర్టీసీ మేనేజింగ్ డైరెక్టర్ వీసీ సజ్జనార్ సంతోషం వ్యక్తం చేశారు. సిబ్బంది నిబద్ధత, అంకితభావం, క్రమశిక్షణ వల్లే సంస్థకు ఈ పురస్కారాలు దక్కాయని అన్నారు.

అది మా కష్టమే...

- కేంద్ర అనుమతులపై మాజీ మంత్రి కేటీఆర్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రాభివృద్ధిలో భాగంగా ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణం కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం అవిశ్రాంత కృషి చేసిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కే తారకరామారావు అన్నారు. రక్షణ శాఖ భూముల కోసం తమ పాలనలో అలుపెరగని పోరాటం చేశామనీ, ప్రధాని సహా కేంద్ర మంత్రులకు పదుల సంఖ్యలో వినతి పత్రాలు ఇచ్చామని తెలిపారు. ఇన్నాళ్లకు కేంద్ర ప్రభుత్వం దిగొచ్చి, అనుమతులు ఇచ్చిందనీ, దీనికి రాష్ట్ర ప్రజల తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏమాత్రం ఆలస్యం చేయకుండా స్కైవేల నిర్మాణాన్ని ప్రారంభించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అనుమతులు వచ్చినా, ఇది ముమ్మాటికీ బీఆర్ఎస్ పార్టీ సాధించిన విజయమని గుర్తుచేశారు. ఈ సందర్భంగా గత ప్రభుత్వం కేంద్రానికి రాసిన పలు లేఖల్ని ఉటంకించారు.

ఫసల్ బీమాలో చేరడం గొప్ప పరిణామం

- ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ చిన్నారెడ్డి



నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకంలో రాష్ట్ర ప్రభుత్వం చేరడం వల్ల రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని రాష్ట్ర ప్రణాళికా సంఘం వైస్ చైర్మెన్ డాక్టర్ జీ చిన్నారెడ్డి అభిప్రాయపడ్డారు. సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం పట్ల హర్షం వ్యక్తంచేస్తూ శనివారంనాడొక పత్రికా ప్రకటన విడుదల చేశారు. అతివష్టి, అనావష్టి వల్ల పంటల నష్టం జరిగినప్పుడు పీఎం ఫసల్ బీమా యోజన ద్వారా నష్టపరిహారం రైతులకు అందుతుందని చెప్పారు. 2020 నుంచి బీఆర్ఎస్ సర్కారు రైతుల కనీస ప్రీమియం కూడా కట్టకుండా అన్యాయం చేసిందని విమర్శించారు. పంటల నష్టపరిహారంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు భరిస్తాయనీ, రైతుల నుంచి నామమాత్రంగానే ప్రీమియం వసూలు చేస్తారని చెప్పారు. ఈ ప్రీమియం కూడా రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లించాలని సీఎం రేవంత్‌రెడ్డిని కోరతానని అన్నారు.

40 శాతం ఫిట్‌మెంట్‌తో రెండో పీఆర్సీ అమలు చేయండి

- తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ డిమాండ్

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

రాష్ట్రంలో పనిచేస్తున్న ఉద్యోగ, ఉపాధ్యాయ, పెన్షనర్లకు 2023 జూలై 1 నుంచి రావల్సిన రెండో పీఆర్సీని 40 శాతం ఫిట్‌మెంట్‌తో ఇవ్వాలని తెలంగాణ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఈ మేరకు యూనియన్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో పీఆర్సీ కమిటీ చైర్మెన్ ఎన్ శివశంకర్‌కు సమగ్ర నివేదికను అందించినట్టు తెలిపారు. కనీస వేతనం రూ. 30,400, గరిష్ట వేతనం రూ.2,58,980గా నిర్ణయించాలని విజ్ఞప్తి చేశామని యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు ఎండీ ఫసియుద్దీన్, ప్రధాన కార్యదర్శి కే యాదనాయక్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కే బలరాం, జె కొండలరావు, బైరపాక శ్రీనివాస్, సీహెచ్ అనిల్‌కుమార్, పీ శ్రీనివాస్ తెలిపారు. మెరుగైన వేతన సవరణతో పాటు రిస్క్ అలవెన్స్, ఆటోమేటిక్ అడ్వాన్స్‌మెంట్ స్కీంను ప్రతి ఐదేండ్లకు ఒకసారి ఇవ్వాలని కోరారు. సీపీఎస్ రద్దుచేసి ఓపీఎస్ అమలు చేయాలని, హెచ్ఆర్ఏ ను గ్రేటర్ పరిధిలో 30 శాతం, జిల్లా కేంద్రాల్లో 25 శాతం, ఇతర ప్రాంతాల్లో 20శాతం ఇవ్వాలనీ, గ్రాట్యుటీ రూ. 16 లక్షల నుంచి రూ.25 లక్షలకు పెంచాలని కోరారు. కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులర్ చేయాలనీ, సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని, ఖాళీ పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.

హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టులకు ప్రొవిజినల్ జాబితా విడుదల

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ప్రొవిజినల్ జాబితాను తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్‌పీఎస్సీ) విడుదల చేసింది. ఈ మేరకు టీఎస్‌పీఎస్సీ కార్యదర్శి నవీన్ నికోలస్ శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీఎస్‌పీఎస్సీ వెబ్‌సైట్‌లో ఎంపికైన అభ్యర్థుల వివరాలను పొందుపరిచామని తెలిపారు. ఇతర వివరాల కోసం https://www.tspsc.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. 22 హార్టికల్చర్ ఆఫీసర్ పోస్టుల భర్తీకి 2022, డిసెంబర్ 22న టీఎస్‌పీఎస్సీ నోటిఫికేషన్‌ను విడుదల చేసిన సంగతి తెలిసిందే.

సీఎంను కలిసిన కార్పొరేషన్ల చైర్మెన్లు

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

సీఎం రేవంత్‌రెడ్డిని శనివారం ఆయన నివాసంలో పలు కార్పొరేషన్ల చైర్మెన్లు మర్యాదపూర్వకంగా కలిశారు. మైనారిటీ కార్పొరేషన్ చైర్మెన్ ఓబెదుల్లా కొత్వాల్, ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్ బిన్ అందాని, క్రిష్టియన్ మైనారిటీ చైర్మెన్ దీపక్ జాన్ సీఎంను కలిసిన వారిలో ఉన్నారు. తమ నియామకాల పట్ల వారు కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా సీఎంకు పుష్పగుచ్చాలు ఇచ్చి, శాలువాతో సత్కరించారు.

మహిళాభ్యున్నతితోనే దేశ ప్రగతి

- మంత్రి కొండా సురేఖ

నవతెలంగాణ-హైదరాబాద్‌బ్యూరో

అన్నిరంగాల్లో మహిళలు అభ్యున్నతి సాధిస్తేనే దేశ ప్రగతి సాధ్యమవుతుందని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం ఎలక్ట్రిసిటి ఉమెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టీఎస్ఎస్పీడీసీఎల్ సీఎమ్‌డీ కార్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. సమాజంలో మహిళల పాత్ర చాలా గొప్పదనీ, ప్రతి వ్యక్తి వారిపట్ల గౌరవ మర్యాదలతో వ్యవహరించాలని చెప్పారు. అప్పటి ప్రధాని రాజీవ్‌గాంధీ అమలు చేసిన రిజర్వేషన్ల వల్లే మహిళలు రాజకీయంగా ఎదిగే అవకాశాలు దక్కాయని వివరించారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో యూపీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తే చట్టసభల్లోనూ మహిళలకు 33 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తూ, మహిళా సాధికారతను ఆచరణలో చూపిస్తామన్నారు.

అడకత్తెరలో పోకచెక్కలు

మోడీ పాలనలో పాత్రికేయులపై ఉక్కుపాదం

- దిగజారుతున్న పత్రికా స్వేచ్ఛ
- నిత్యకృత్యమైపోయిన ఆంక్షలు...దాడులు...వేధింపులు
- మీడియా సంస్థల పైనా కన్నెర్ర



న్యూఢిల్లీ : కేంద్రంలో నరేంద్ర మోడీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వ పాలనలో పాత్రికేయులు అడకత్తెరలో పోక చెక్కలా నలిగిపోతున్నారు. హత్యలు, వేధింపులు, ఆంక్షలు, నిర్బంధాలు, దాడులతో పత్రికా స్వేచ్ఛకు సంకెళ్లు పడ్డాయి. అనుకూల మీడియాను అందలం ఎక్కిస్తున్న కాషాయ సర్కారు విమర్శలను మాత్రం సహించలేకపోతోంది. లైసెన్సుల జారీ మొదలు ప్రకటనలు ఇవ్వడం వరకూ అడుగడుగునా వివక్ష ప్రదర్శిస్తూనే ఉంది. స్పైవేర్ ప్రయోగాలతో విమర్శకులపై నిఘాను ముమ్మరం చేస్తోంది. 2014, 2019 సంవత్సరాల్లో జరిగిన సార్వత్రిక ఎన్నికల సందర్భంగా బీజేపీ విడుదల చేసిన ఎన్నికల ప్రణాళికల్లో వివిధ వర్గాల ప్రజలపై హామీల వర్షం కురిపించారు. అయితే పత్రికా స్వేచ్ఛ విషయంలో మాత్రం ఎలాంటి భరోసా ఇవ్వలేదు. నరేంద్ర మోడీ హయాంలో మీడియాకు ఏ పాటి స్వేచ్ఛ లభించిందో చెప్పడానికి మూడు కొలమానాలు ఉపకరిస్తాయి. అవి... ప్రభుత్వ విభాగాలలో మీడియా ప్రవేశం, పాత్రికేయులకు లభించిన స్వేచ్ఛ, మీడియాపై విధాన నిర్ణయాలు చూపిన ప్రభావం.

రిపోర్టర్స్ శాన్స్ ఫ్రాంటియర్స్ అనే సంస్థ మీడియా స్వేచ్ఛకు సంబంధించి వివిధ దేశాలకు సూచికలు ప్రకటిస్తుంది. ఈ సూచిక ప్రకారం 2014లో 180 దేశాల్లో భారత్ స్థానం 140. 2023 నాటికి ఆ స్థానం 161కి దిగజారింది. 2004లో... అంటే యూపీఏ హయాంలో పత్రికా స్వేచ్ఛ సూచికలో మన దేశం 120వ స్థానంలో ఉంది. 2004-14 మధ్యకాలంలో మరో 20 స్థానాలు కోల్పోయింది.

పాత్రికేయులతో భేటీలేవి?

ఇక పాత్రికేయులతో ముచ్చటించడం మోడీకి సుతరామూ ఇష్టం ఉండదు. ఆయన ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత పాత్రికేయుల సమావేశాలు నిర్వహించిన దాఖలాలే లేవు. విదేశాల్లో మాత్రం రెండుసార్లు పాత్రికేయులతో ముచ్చటించారు. బ్రిటన్‌లో 2015లో, అమెరికాలో 2023లో ఆయన పత్రికా సమావేశాలు నిర్వహించారు. ప్రధాని మన్మోహన్ సింగ్ ప్రధానిగా పనిచేసిన దశాబ్ద కాలంలో 17 పాత్రికేయ సమావేశాలు నిర్వహించారని 2012-14 మధ్యలో సమాచార, ప్రసార శాఖ మంత్రిగా వ్యవహరించిన కాంగ్రెస్ నేత మనీష్ తివారీ చెప్పారు.

ఆంక్షల నీడలో...

పార్లమెంటులోకి, అలాగే కేంద్ర మంత్రిత్వ శాఖల కార్యాలయాలలోకి వెళ్లేందుకు పాత్రికేయులు అనేక అవరోధాలు ఎదుర్కోవాల్సి వస్తోంది. ఉదాహరణకు 2019లో కేంద్ర ఆర్థిక శాఖ ఓ కొత్త విధానాన్ని ప్రవేశపెట్టింది. అదేమిటంటే ముందస్తు అపాయింట్‌మెంట్ లేకుండా పాత్రికేయులెవరూ అధికారులను కలవకూడదు. కోవిడ్ తర్వాత పార్లమెంటులో పాత్రికేయుల ప్రవేశంపై ఆంక్షలు అమలులోకి వచ్చాయి. భారత్‌లో పనిచేస్తున్న విదేశీ పాత్రికేయులకూ అదే పరిస్థితి ఎదురవుతంది. 2018 నుండి కాశ్మీర్, 2019 నుండి అసోం రాష్ట్రాలకు సంబంధించిన వార్తలు పంపాలంటే వారు ముందుగా విదేశీ వ్యవహారాలు, హోం శాఖల నుండి అనుమతి తీసుకోవాల్సి వస్తోంది. వారి వీసాలు, పర్మిట్లు, ప్రవేశాలను అధికా రులు తిరస్కరిస్తున్న ఉదం తాలు పెరుగుతూనే ఉన్నా యి. గుజరాత్ హింసలో మోడీ ప్రమేయంపై బీబీసీ రూపొందించిన డాక్యు మెంటరీ నిషేధానికి గురైంది. ఢిల్లీలోని బీబీసీ కార్యాలయంపై గత సంవత్సరం దాడి కూడా జరిగింది. ఈ నేపథ్యంలో విదేశీ పాత్రికేయుల్లో భయాందోళనలు పెరిగిపోయాయి. విదేశీ పర్యటనలకు వెళ్లేటప్పుడు గతంలో భారత ప్రధానులు తమ వెంట పాత్రికేయులను తీసికెళ్లే వారు. ఆ సంప్రదాయానికి మోడీ స్వస్తి చెప్పారు.

ఎఫ్‌డీఐ పరిమితి పెంపు

భారతీయ మీడియా ఆర్థిక స్థితిగతులు విదేశీ ప్రత్యక్ష పెట్టుబడుల (ఎఫ్‌డీఐలు)పై కూడా ఆధారపడి ఉన్నాయి. 2015లో టీవీ, న్యూస్ మీడియాలో ఎఫ్‌డీఐల పరిమితిని ప్రభుత్వం 49శాతానికి పెంచింది. దీంతో మీడియా రంగంలోకి విదేశీ ధన ప్రవాహం మొదలైంది. యూపీఏ పాలనలో ఈ ఎఫ్‌డీఐల పరిమితి 26శాతం మాత్రమే ఉండేది. 2020లో డిజిటల్ న్యూస్ మీడియాలో ఎఫ్‌డీఐ పరిమితిని ప్రభుత్వం 26శాతంగా నిర్ణయించింది. అంతకు ముందు ఈ పరిమితి ఉండేది కాదు. ఎఫ్‌డీఐ పరిమితిని ప్రవేశపెట్టడంతో ఈ రంగంలో అభివృద్ధికి విఘాతం కలుగు తుందన్న ఆందోళన వ్యక్తమైంది.

ఇంటర్నెట్‌పై నియంత్రణకు మోడీ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టాలను డిజిటల్ మీడియా రంగం సరిగా స్వీకరించలేదు. ఈ చట్టాల ద్వారా డిజిటల్ మీడియాపై సెన్సార్‌షిప్ సహా విచక్షణాధికారాలు చెలాయించే అధికారం ప్రభుత్వానికి దఖలు పడింది.

ఏకపక్షంగా లైసెన్సింగ్ విధానం

టీవీ ఛానల్స్‌కు లైసెన్సులు జారీ చేసే విషయంలో మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న విధానం ఏకపక్షంగా ఉంది. ఉదాహరణకు బ్లూమ్‌బర్గ్‌క్వింట్ అనే సంస్థ న్యూస్ ఛానల్ ఏర్పాటుకు అవసరమైన లైసెన్స్ కోసం మూడు సంవత్సరాలు ఎదురు చూసి చివరికి తన ప్రయత్నాన్ని విరమించుకుంది. ప్రభుత్వానికి అనుకూలంగా వ్యవహరిస్తున్న రిపబ్లిక్ టీవీకి మాత్రం నెలల వ్యవధిలోనే లైసెన్స్ మంజూరైంది. మళయాళం న్యూస్ ఛానల్ 'మీడియా వన్' లైసెన్సును పునరుద్ధరించేం దుకు ప్రభుత్వం నిరాకరించగా సుప్రీంకోర్టు ఆ నిర్ణయాన్ని తోసిపుచ్చింది.

వేధింపులు...దాడులు...నిఘా

మోడీ పాలనలో జర్నలిస్టులపై జరుగుతున్న వేధింపులను గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిది. మోడీ హయాంలో ఈ వేధింపులు ఏకంగా నాలుగు రెట్లు పెరిగాయి. పాత్రికేయుల రక్షణ కమిటీ సేకరించిన సమాచారం ప్రకారం 2014-2023 మధ్యకాలంలో 36 మంది పాత్రికేయులు జైలు పాలయ్యారు. యూపీఏ హయాంలో ఈ సంఖ్య కేవలం 8 మాత్రమే. మన్మోహన్ సింగ్ పరిపాలించిన దశాబ్ద కాలంలో 29 మంది పాత్రికేయులు హత్యకు గురయ్యారు. మోడీ హయాంలో 28 మందిని హత్య చేశారు. 1967వ సంవత్సరపు చట్ట వ్యతిరేక కార్యకలాపాల నిరోధక చట్టం కింద 16 మంది పాత్రికేయులపై కేసులు పెట్టారు. 2019లో చేసిన సవరణతో ఈ చట్టం మరింత పదునెక్కింది. కేసులు ఎదుర్కొన్న వారిలో ఏడుగురు కాశ్మీర్‌కు చెందిన వారే. మోడీ పాలనలో పాత్రికేయులపై నిఘా పెరిగింది. వారిపై స్పైవేర్‌ను ప్రయోగించారు. తప్పుడు కథనాలు అల్లారు. న్యూస్‌రూమ్స్‌పై ఆదాయపన్ను దాడులు సైతం జరిగాయి. యువ పాత్రికేయుల నివాసాలపై తెలతెలవారుతుండగానే దాడులు చేసి వారిని భయపెట్టారు.

ప్రకటనలు ఆపేసి...

మీడియా రంగానికి ప్రకటనలే ప్రధాన ఆదాయ వనరు. 2014-2017 మధ్యకాలంలో మోడీ ప్రభుత్వం ప్రింట్, టెలివిజన్ మీడియాకు ప్రకటనలు బాగానే ఇచ్చింది. అయితే అప్పటి నుండి ప్రభుత్వ ప్రకటనలు గణనీయంగా తగ్గిపోయాయి. 2019లో మోడీ ప్రభుత్వం ఓ అడుగు ముందుకు వేసి టైమ్స్, ఏబీపీ, హిందూ పత్రికల గ్రూపులకు ప్రకటనలు నిలిపివేసింది. ప్రభుత్వాన్ని విమర్శిస్తూ వస్తున్న కథనాలే దీనికి కారణమని తేల్చి చెప్పింది.

నిఘాకు విఘాతం

న్యూఢిల్లీ : నిఘా రికార్డులను ఆరు నెలల్లో తొలగించేందుకు కేంద్ర, రాష్ట్ర హోం మంత్రిత్వ శాఖలకు అధికారాలు కట్టబెడుతూ చేసిన సవరణ డిజిటల్ హక్కుల కార్యకర్తలను, పారదర్శకత కోరుకునే వారిని ఆందోళనకు గురి చేస్తోంది. ఈ చర్య కారణంగా నిఘాకు సంబంధించిన నిబంధనల్లో అస్పష్టతకు ఆస్కారం ఏర్పడుతుందని, చట్ట వ్యతిరేక పనులను కనిపెట్టడం కష్టమవుతుందని వారు అభిప్రాయపడ్డారు. ఆర్‌టీఐ చట్టంలోని సెక్షన్ 6 (3) ప్రకారం రెండు దశాబ్దాల నాటి ఘటనలకు సంబంధించిన సమాచారాన్ని సైతం దరఖాస్తు ద్వారా తెలుసుకునే అవకాశం ఉంది. అయితే తాజా సవరణ కారణంగా ఆ సెక్షన్ పరిధికి విఘాతం కలుగుతుంది.

ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ కొద్ది రోజుల క్రితం గెజిట్ నోటిఫికేషన్ ద్వారా ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ నిబంధనలకు సవరణలు చేసింది. వీటి ద్వారా ఏదైనా సమాచారానికి సంబంధించిన ఎలక్ట్రానిక్, నాన్-ఎలక్ట్రానిక్ రికార్డులను తొలగించే అధికారాలు కేంద్ర, రాష్ట్ర హోం శాఖలకు లభిస్తాయి. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఈ రికార్డులను తొలగించవచ్చు. అయితే ఇటీవల అనేక మంది పాత్రికేయులు, ప్రతిపక్ష నేతల ఐఫోన్లను లక్ష్యంగా చేసుకొని ప్రభుత్వ ప్రోత్సాహంతో దాడులు చేస్తున్న ఘటనలు పెరిగిపోతున్నాయి. ఐఫోన్లలో పెగాసస్ స్పైవేర్‌ను ప్రవేశపెట్టి, కూపీ లాగుతున్న ఉదంతాలు కూడా బయటపడ్డాయి. ఈ నేపథ్యంలో రికార్డులను దీర్ఘకాలం భద్రపరచకపోతే సమస్యలు ఎదురవుతాయని హక్కుల కార్యకర్తలు ఆందోళన వ్యక్తం చేశారు.



అభ్యుదయ సాహిత్యానికి వెన్నుదన్ను ప్రగతి హనుమంతరావు

వర్ధంతి సభలో వక్తలు

హైదరాబాద్: జీవితాన్ని ఎలా జీవించాలో, దాంతో ఎలా పోరాడాలో తెలుసుకోవాలంటే పరుచూరి హనుమంతరావు ఓ ప్రత్యేక్ష ఉదాహరణ అని నవతెలంగాణ న్యూస్ ఎడిటర్ ఆర్.రమేష్ అన్నారు. ప్రగతి ప్రింటర్స్ అధినేత పరుచూరి హనుమంతరావు 9వ వర్ధంతి సభ ఎం హెచ్ భవన్ లో తెలంగాణ సాహితి రాష్ట్ర ప్రధానకార్యదర్శి కె. ఆనందాచారి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆర్. రమేష్ మాట్లాడుతూ వ్యాపారానికి మానవీయ విలువలు జోడించడం హనుమంతరావు విశిష్టతని అన్నారు. కేవలం పుస్తకం అచ్చు వేయడంలో ఉన్నతమైన ప్రమాణాలు పాటించడమే కాకుండా.. ఆయన జీవితంలో కూడా వాటిని ఆచరించి చూపారని తెలిపారు. అధ్యక్షత వహించిన ఆనందాచారి మాట్లాడుతూ ఎంత ఎత్తుకు ఎదిగినా మూలాల్ని మరిచిపోలేని మనిషి హనుమంతరావు అని చెప్పారు. వారి కుమారులు నరేంద్ర, మహేంద్రలకూ అవే విలువలు ఆయన నూరి పోశారని తెలిపారు.

ప్రగతిశీల ఉద్యమాలకు, అభ్యుదయ ప్రచురణలకు వారు అందించిన సహకారం మరువలేనిదని అన్నారు. అంతకు ముందు పరుచూరి హనుమంతరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాహితి రాష్ట్ర నాయకులు అనంతోజు మోహన్ కృష్ణ, తంగిరాల చక్రవర్తి, సలీమ, ఏబూషి నర్సింహా, కె.శాంతారావు, శరత్ సుదర్శి,ఎం రేఖ, కె. హరి, అజయ్, అశోక్, ఎలెందర్ పాల్గొన్నారు.

మాజీ మంత్రి మల్లారెడ్డికి షాక్

- గుండ్లపోచంపల్లిలో అక్రమ రోడ్డు తొలగింపు
- మల్లారెడ్డి కళాశాల కోసం ఆక్రమణ
- మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ ఆదేశాలతో చర్యలు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా గుండ్లపోచంపల్లి మున్సిపల్ అధికారులు మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డికి పెద్ద షాకిచ్చారు. మల్లారెడ్డి కళాశాల కోసం వేసిన రోడ్డును అధికారులు శనివారం తొలగించారు. వివరాలిలా ఉన్నాయి.. కమలానగర్ హెచ్ఎండీఏ లేఅవుట్‌లో పది గుంటల స్థలంలో ప్రభుత్వ పార్క్ ఉంది. అయితే అప్పట్లో మాజీ మంత్రి మల్లారెడ్డి తన ఇంజినీరింగ్ కళాశాల వెనుక వైపు నుంచి ఆ స్థలాన్ని ఆక్రమించి రోడ్డు వేసుకున్నట్టు తీవ్ర ఆరోపణలు ఉన్నాయి. దీనిపై గతంలో మేడ్చల్ మల్కాజ్‌గిరి ఎంపీగా ఉన్న ప్రస్తుత సీఎం రేవంత్‌రెడ్డి హెచ్ఎండీఏ అధికారులకు ఫిర్యాదు చేశారు. కాగా, తాజాగా కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ భూమి అంశం మరోసారి తెరపైకి వచ్చింది. ఈ మేరకు హెచ్ఎండీఏ స్థలం ఆక్రమణపై మేడ్చల్ జిల్లా కలెక్టర్ దృష్టి సారించారు. హెచ్ఎండీఏ లేఅవుట్‌లో అక్రమంగా ఏర్పాటు చేసిన రోడ్డును తొలగించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్ కమిషనర్ రాములు ఆధ్వర్యంలో జేసీబీల సహాయంతో మల్లారెడ్డి కాలేజీ కోసం వేసిన రోడ్డును తొలగించారు.



సమగ్ర భూసర్వే జరపాలి

- ప్రభుత్వ భూములను పేదలకు పెంచాలి : అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్

నవతెలంగాణ- ఖమ్మం

రాష్ట్రంలో లక్షలాది ఎకరాల ప్రభుత్వ భూములు, పోడు భూములు ఉన్నాయని, వాటిని పేదలకు పంచితే సాగుతోపాటు వారి జీవన ఆర్థిక విధానం మెరుగవుతుందని అఖిలభారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి.వెంకట్ అన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం, రైతు సంఘం, సీఐటీయు, ఐద్వా, డీవైఎఫ్ఐ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం ఖమ్మంలోని సుందరయ్య భవనంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పొన్నం వెంకటేశ్వరరావు అధ్యక్షతన భూ సదస్సు జరిగింది. ఈ సమావేశంలో వెంకట్ మాట్లాడుతూ.. వ్యవసాయరంగ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం సబ్సిడీలను పెంచాలని, అమెరికా లాంటి దేశంలో వ్యవసాయంపై ఆధారపడిన వారు మూడు శాతమే ఉన్నా 90 శాతం సబ్సిడీలు ఇస్తున్నారని, భారతదేశంలో 60 శాతం వ్యవసాయరంగంపై ఆధారపడినా రెండు శాతం మాత్రమే సబ్సిడీ ఇస్తున్నారని తెలిపారు. దీని కారణంగా దేశంలో వ్యవసాయరంగం రోజు రోజుకూ క్షీణిస్తోందన్నారు. పేదలు, భూమిలేని వారు అధిక శాతం దేశంలో ఉన్నారని, వారికి భూమి పంచాలన్నారు.

వ్యవసాయ కూలీలకు కూలి పెంచాలని కోరారు. ప్రజాపోరాటాల వల్ల 1955 నుంచి 2013 వరకు మాత్రమే కొద్ది మేరకు భూ పంపిణీ జరిగిందన్నారు. తర్వాత 25 నుంచి 30 శాతం వరకు భూములు తిరిగి భూస్వాముల చేతుల్లోకి వెళ్లాయని, మరల భూ పోరాటాలు చేసిన ఫలితంగా ఆరు విడతలుగా 2005 నుంచి 2012 వరకు 7 లక్షల ఎకరాల వరకు భూమిని పంపిణీ చేశారని వివరించారు. 2014లో రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఎకరం భూమి కూడా పంచలేదన్నారు. ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర సర్వే నిర్వహించి రాష్ట్రంలో మిగులు, పోడు భూములను, బంజర భూములను పేదలకు పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు నిర్మించి ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ఐదు లక్షల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 10 లక్షల రూపాయలు ఇంటి నిర్మాణానికి ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర భూ సర్వే చేపట్టాలని, భూమి లేని నిరుపేదలకు భూములు, ఇండ్ల స్థలాలు, ఇండ్లు ఇవ్వాలని కోరారు. ఇండ్ల నిర్మాణాలకు వెంటనే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వ స్థలాల్లో గుడిసెలు వేసుకున్న వారందరికీ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అక్రమ కేసులను ఎత్తేయాలని, పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని అన్నారు. ఈ సదస్సులో ఏఐఏడబ్ల్యూయు, ఏఐకేఎస్, సీఐటీయూ, డీవైఎఫ్ఐ, ప్రజాసంఘాల పోరాట వేదిక నాయకులు బుర్రి ప్రసాద్, బొంతు రాంబాబు, కళ్యాణ వెంకటేశ్వరరావు, ఎం.సుబ్బారావు, మాచర్ల భారతి, బండి పద్మ ఎస్కే బషీరుద్దీన్, మెరుగు సత్యనారాయణ, తుమ్మ విష్ణువర్ధన్, మాదినేని రమేష్, మంద ప్రభాకర్, యర్రా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

నీటి కోసం రోడ్డెక్కిన మహిళలు

ఖాళీ బిందెలతో నిరసన



నవతెలంగాణ - అశ్వారావుపేట

మంచినీటి సరఫరా సక్రమంగా రాకపోవడంతో విసిగి వేసారిన మహిళలు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైటాయించి నిరసన తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండలంలోని గుమ్మడవల్లి పంచాయతీ కొత్తూరును కొంత కాలంగా నీటి ఎద్దడి ఇబ్బంది పెడుతోంది. గ్రామంలో 140 కుటుంబాలు, 500పై చిలుకు జనాభా ఉంటుంది. రెండు బోరు బావులు ఉన్నాయి. అంతేగాకుండా మిషన్ భగీరథ పథకం ద్వారా మంచినీటి సరఫరా సౌకర్యం ఉంది. అయితే, పెద్దవాగులో ఫిల్టర్ బెడ్ - బోరు బావిలోని మోటారు తరచూ మరమ్మతులకు రావడం, మిషన్ భగీరథ మంచినీరు సక్రమంగా సరఫరా లేకపోవడంతో నీటి సమస్య ఏర్పడుతోంది. ఈ విషయం అనేక సార్లు మండల స్థాయి అధికారులకు మొరపెట్టుకున్నా స్పందన లేదు. ఎండలు పెరిగిపోవడం.. తరచూ మోటార్ మరమ్మతులకు గురికావడంతో మంచినీటి ఎద్దడి తీవ్రంగా వెంటాడుతోంది. దీంతో గ్రామస్తులు శనివారం ఖాళీ బిందెలతో వినాయకపురం-వేలేరుపాడు ప్రధాన రహదారిపై బైటాయించి నాలుగు గంటలు పాటు నిరసన తెలిపారు. విషయం తెలిసిన ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ ప్రత్యేక అధికారి, ఏఓ నవీన్ ఘటనా స్థలానికి వచ్చారు. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో గ్రామస్తులు నిరసన విరమించారు.

ర్యాట్ హోల్ మైనర్ హాసన్ ఇంటిని కూల్చేయడం దుర్మార్గం


- ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అబ్బాస్

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఉత్తరాఖండ్ టన్నెల్‌లో చిక్కుకుపోయిన 41 మంది ప్రాణాలను రక్షించిన ర్యాట్ హోల్ మైనర్ల బృందం నాయకులు వకీల్ హాసన్ ఇల్లును ఎలాంటి ముందస్తు నోటీసు ఇవ్వకుండా డిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ అక్రమంగా కూల్చేయటం దుర్మార్గమని ఆవాజ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎండీ అబ్బాస్ శనివారం ఒక ప్రకటనలో విమర్శించారు. కూల్చేసిన స్థలంలోనే ప్రభుత్వం పునర్నిర్మాణం చేసివ్వాలని డిమాండ్ చేశారు. డిల్లీ డెవలప్‌మెంట్ అథారిటీ కేంద్ర బీజేపీ ప్రభుత్వం నియమించిన లెఫ్టినెంట్ జనరల్ చేతిలో ఉందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వానికి తెలియకుండా ఇదంతా జరగదని పేర్కొన్నారు. బీజేపీ ప్రభుత్వం పేదలను, మైనారిటీలను, దళితులను, గిరిజనులను వేధింపులకు గురిచేస్తున్నదని బుల్డోజర్ రాజకీయాలతో వారి జీవనాధారాలను, ఇండ్లను కూల్చేసి, నిలవనీడ లేకుండా చేయాలని చూస్తున్నదని తెలిపారు. సబ్ కా సాత్ సబ్ కా వికాస్ అంటూ ఆచరణలో మతోన్మాద, ఆధిపత్య విధానాలు అవలంబిస్తున్నదని విమర్శించారు.

బడా బాబులపై ఎంత ప్రేమో...!

- తొమ్మిదేండ్లలో రూ.10.42 లక్షల కోట్ల రుణాలు రద్దు
- అగ్రస్థానంలో ఎస్‌బీఐ
- రుణాల రికవరీ రూ.1.61 లక్షల కోట్లే
- భారీగా పెరుగుతున్న 'మాఫీ'లు



న్యూఢిల్లీ : బడా బాబులన్నా, కార్పొరేట్ సంస్థలన్నా ప్రభుత్వ బ్యాంకులకు ఎక్కడ లేని ప్రేమ పుట్టుకొస్తుంది. వారు వందలు, వేలు, లక్షల కోట్ల రూపాయల రుణాలు ఎగవేసినా కిమ్మనవు. వాటిని పారు బకాయిలుగా తమ రికార్డులలో చూపి, రద్దు చేస్తాయి. వీటిని తిరిగి రాబట్టుకునే అధికారం బ్యాంకులకు ఉన్నప్పటికీ దానిపై పెద్దగా దృష్టి సారించవు. ఫలితంగా బ్యాంకులు పెద్ద మొత్తంలో నష్టాలు చవిచూస్తాయి. అయినప్పటికీ పెద్దల జోలికి వెళ్లేందుకు వెనకాడతాయి. కానీ పేదలు, మధ్య తరగతి ప్రజలు రుణాలు తీసుకుంటే వాటి వసూలు కోసం వారిపై దాష్టీకాన్ని ప్రదర్శిస్తాయి. దౌర్జన్యాలు చేస్తాయి. ఇండ్లు, ఆస్తులను జప్తు చేస్తాయి. సామాన్లను వీధుల్లోకి గిరాటేస్తాయి. బడుగు జీవులను వీధుల పాలు చేస్తాయి.

2014-15 నుంచి 2022-23 వరకూ తొమ్మిది సంవత్సరాల కాలంలో దేశంలోని ప్రభుత్వ రంగ బ్యాంకులు బడాబాబులకు ఏకంగా రూ.10.42 లక్షల కోట్ల బకాయిలను రద్దు చేశాయి. ఈ మేరకు రిజర్వ్‌బ్యాంక్ ఇచ్చిన సమాచారాన్ని కేంద్ర ఆర్థిక శాఖ గత సంవత్సరం డిసెంబరులో లోక్‌సభకు తెలియజేసింది. రద్దు చేసిన రుణాలలో బ్యాంకులు కేవలం రూ.1.61 లక్షల కోట్లను మాత్రమే తిరిగి రికవరీ చేయగలిగాయి. కాగా సమాచార హక్కు చట్టం కింద రిటైర్డ్ సైనికోద్యోగి లోకేష్ బత్రా అడిగిన ప్రశ్నకు బ్యాంకుల వారీగా పారు బకాయిల సమాచారం, రద్దు చేసిన రుణాలలో వసూలైన మొత్తం వివరాలను ఆర్‌బీఐ అందజేసింది.

తొమ్మిది సంవత్సరాల కాలంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేసిన రుణాల మొత్తం 59 శాతం పెరిగింది. అదే కాలంలో రికవరీ మొత్తం కూడా 85% పెరిగింది. ఆ సమయంలో బ్యాంకులు తాము రద్దు చేసిన రుణాల మొత్తంలో 15.5% రికవరీ చేయగలిగాయి. 2018-19 ఆర్థిక సంవత్సరంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు మాఫీ చేసిన రుణాలు గరిష్ట స్థాయికి చేరాయి. ఆ సంవత్సరం బ్యాంకులన్నీ కలిపి రూ.1,83,202 కోట్ల రుణాలను రద్దు చేశాయి. 2022-23లో గరిష్ట స్థాయిలో రూ.35,378 కోట్ల రుణాల రికవరీ జరిగింది. బ్యాంకులు తమ పుస్తకాలలో పారు బకాయిల భారాన్ని తగ్గించుకునేం దుకు వ్యూహాత్మకంగా రుణాలు రద్దు చేస్తాయి. రద్దు చేసిన రుణాల్లో అధిక భాగం సాంకేతికపరమైనవి. అడ్వాన్సుల వసూలు కారణంగా జరిగినవి. వీటిని తిరిగి రుణ గ్రహీతల నుండి రాబట్టుకునే అధికారం బ్యాంకులకు ఉంటుంది.

టాప్‌లో ఐదు బ్యాంకులు

దేశంలో మొత్తం 27 ప్రభుత్వ బ్యాంకు గ్రూపులు ఉండగా ఎస్‌బీఐ, పంజాబ్ నేషనల్ బ్యాంక్ (పీఎన్‌బీ), బ్యాంక్ ఆఫ్ బరోడా (బీఓబీ), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (యూబీఐ), బ్యాంక్ ఆఫ్ ఇండియా (బీఓఐ) లు అత్యధికంగా రుణాలు రద్దు చేశాయి. రుణాల రద్దు కారణంగా ఈ బ్యాంకులు గత తొమ్మిది సంవత్సరాలలో రూ.6 లక్షల కోట్లు కోల్పోయాయి. అయితే అందులో రూ.1.9 లక్షల కోట్లు మాత్రమే తిరిగి రాబట్టాయి. ఈ ఐదు బ్యాంకులలోనూ ఎస్‌బీఐ అత్యధికంగా తొమ్మిది సంవత్సరాలలో రూ.2,86,144 కోట్ల రుణాలు రద్దు చేసింది. ఆ తర్వాత పీఎన్‌బీ రూ.1,05,478 కోట్ల రుణాల రద్దుతో రెండో స్థానంలో ఉంది. బీఓబీ రూ.92,174 కోట్లతో మూడో స్థానంలో, యూబీఐ రూ.78,294 కోట్లతో నాలుగో స్థానంలో, బీఓఐ రూ.62,537 కోట్ల రుణాల రద్దుతో ఐదో స్థానంలో నిలిచాయి. ఇక రుణాల రికవరీ విషయానికి వస్తే ఎస్‌బీఐ, పీఎన్‌బీ, కెనరా బ్యాంక్, యూబీఐ, బీఓబీలు కలిపి రూ.1.18 కోట్లు రాబట్టాయి.

బకాయిల మాఫీలు...రికవరీలు

ప్రభుత్వ రంగ బ్యాంకులన్నీ కలిపి 2014-15లో రూ.49,018 కోట్లు, 2015-16లో రూ.57,585 కోట్లు, 2016-17లో రూ.81,683 కోట్లు, 2017-18లో రూ.1,28,229 కోట్లు, 2018-19లో రూ.1,83,202 కోట్లు, 2019-20లో రూ.1,75,877 కోట్లు, 2020-21లో రూ.1,31,894 కోట్లు, 2021-22లో రూ.1,15,536 కోట్లు, 2022-23లో రూ.1,18,950 కోట్ల రుణాలు రద్దు చేశాయి. 2014-15లో ప్రభుత్వ రంగ బ్యాంకులు రూ.5,461 కోట్ల రుణాలు రికవరీ చేశాయి. 2015-16లో రూ.8.096 కోట్లు, 2016-17లో రూ.8,680 కోట్లు, 2017-18లో రూ.10,456 కోట్లు, 2018-19లో రూ.19,067 కోట్లు, 2019-20లో రూ.24,002 కోట్లు, 2020-21లో రూ.24,781 కోట్లు, 2021-22లో రూ.24,739 కోట్లు, 2022-23లో రూ.35,378 కోట్లు రాబట్టాయి.

ఎస్‌బీఐ పనితీరు

2022-23లో ఎస్‌బీఐ అత్యధికంగా రూ.24,061 కోట్ల రుణాలు మాఫీ చేసింది. అదే కాలంలో రూ.7,097 కోట్లు రికవరీ చేసింది. 2014-15, 2015-16 సంవత్సరాల్లో ఆ బ్యాంకు చేసిన రుణ మాఫీల మధ్య రూ.2,758 కోట్ల వ్యత్యాసం ఉంది. 2018-19లో ఎస్‌బీఐ అత్యధికంగా రూ.58,905 కోట్ల రుణ మాఫీ చేసింది. తొమ్మిది సంవత్సరాల కాలంలో బ్యాంక్ రికవరీ మొత్తం 99% పెరగడం గమనార్హం. అయితే గత ఐదు సంవత్సరాలలో అది ఎస్‌బీఐ రికవరీ చేసిన అతి తక్కువ మొత్తం. 2020-21లో బ్యాంక్ రికవరీలు గరిష్ట స్థాయికి చేరాయి. ఆ సంవత్సరంలో ఎస్‌బీఐ రూ.10,297 కోట్లు రాబట్టింది.

2022-23లో...

2022-23లో ఎస్‌బీఐ, యూబీఐ, బీఓబీ, పీఎన్‌బీ, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కలిపి అత్యధికంగా రూ.88,070 కోట్ల రుణాలను రద్దు చేశాయి. ఈ మొత్తంలో యూబీఐ రూ.19,175 కోట్లు, బీఓబీ రూ.17,998 కోట్లు, పీఎన్‌బీ రూ.16,578 కోట్లు, సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రూ.10,258 కోట్ల రుణాలు రద్దు చేయగా మిగిలిన మొత్తాన్ని ఎస్‌బీఐ రద్దు చేసింది. ఇదే ఆర్థిక సంవత్సరంలో ఎస్‌బీఐ, పీఎన్‌బీ, యూబీఐ, కెనరా బ్యాంక్, బీఓబీలు అత్యధికంగా రుణాలు రికవరీ చేశాయి. తాము రద్దు చేసిన రుణాలలో ఎస్‌బీఐ రూ.7,097 కోట్లు, పీఎన్‌బీ రూ.6,508 కోట్లు, యూబీఐ రూ.5,549 కోట్లు, కెనరా బ్యాంక్ రూ.5,110 కోట్లు, బీఓబీ రూ.3,277 కోట్లు రికవరీ చేశాయి.



ఇప్పటికే అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న భూ, గగనతల దాడుల్లో ముప్పయి వేల మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. డెబ్బయి వేలకు పైగా క్షతగాత్రులుగా బాధలు పడుతున్నారు. పిల్లల ముందే తల్లిదండ్రులు మరణిస్తున్నారు. తల్లిదండ్రుల చేతుల్లో పిల్లలు కనుమూస్తున్నారు. ఆకలేస్తే అన్నం లేదు... కాళ్లూ చేతులూ విరిగి రక్త మోడుతున్నా, అనారోగ్యంతో చావుబతుకుల్లో వున్నా వైద్యం లేదు. ఆస్పత్రులపైనా బాంబులు కురుస్తున్నాయి.

గాజా... ఓ.. గాజా!


సంపాదకీయం

"నేనీరోజు నిదురించేలోగా
మరికొంత మంది శిశువుల కలలు హత్యకు గురౌతాయి
నేను వారి శవాల గుట్టల మీద నిల్చుని
యుద్ధాలాటపై ఎడతెగని వ్యాఖ్యానం వింటూనే వుంటాను...
అదేమిటో పీడకులు ఎన్నిసార్లు చంపినా, గాజాలో ఎవ్వడూ చావడం లేదు." అని పాలస్తీనా ప్రజల పోరాటాన్ని గానం చేస్తుంది మౌమితా ఆలం. నిజమే ఇన్ని నెలలుగా గాజాపై బాంబులు కురుస్తూనే వున్నా, విధ్వంసం కొనసాగుతున్నా, ప్రాణాలు గాలిలో కలుస్తున్నా పాలస్తీనియన్ల పోరాటం, నిరంతర ప్రతిఘటన ఆగలేదు. శిథిలాల మధ్య, రాళ్ల కుప్పల మధ్య, శవాల గుట్టల మధ్య, దారుణ దృశ్యాల మధ్య జన్మభూమి కోసం రక్తం చిందిస్తూనే ఉంది పాలస్తీనా. ఎన్ని దారుణాలు మనమంతా చూస్తుండగానే జరిగిపోతున్నాయి. సొంత నేలపై, సొంత దేశంలో ఎక్కడ ఉండాలో తెలవక పరుగులు పెడుతున్న జనుల ఆక్రందనలు ఎవరైనా వింటున్నారా! కంటున్నారా? మొన్నటికి మొన్న జరిగిన సంఘటన ఏ గుండెనయినా కదిలించక మానదు. దేశపు సరిహద్దులు మనుషులంగా మనం గీసుకున్నవే. ఆ బారికేళ్లను చెరిపేస్తే, ఎక్కడి మనుషులైన... ఈ ధరిత్రి వాసులేకదా! మన గుండె స్పందించొద్దా! దుర్మార్గపు చర్యను ఖండించొద్దా! సామ్రాజ్యవాద అమెరికా, నాటో కూటమీ ఇజ్రాయిల్ కలిసి సాగిస్తున్న మానవ హననాన్ని మౌనంగా, మనకేమీ సంబంధం లేనిదిగా చూస్తూ ఊరుకోవడం, మనిషి లక్షణంగా ఉండదు. సరికదా ఇంకనూ ఇజ్రాయిల్‌కు వంతపాడితే మనుషులంగా మనమెట్లా బతికున్నట్టు!

గత కొన్ని నెలలుగా అక్కడ రాళ్లకుప్పలు, రక్తపు ముద్దలు తప్ప కాలే కడుపుకు కాసింత రొట్టె ముక్కకు నోచుకోని పసికూనలు, వృద్ధులు, మహిళలు, శిశురోదనలు ఎవరు వింటున్నారు. ఏమీలేక, ఏమీ దొరకక, గాజా జన సామాన్యమంతా ఆకలి కేకలతో అల్లాడి పోతున్నారు. ఆఖరికి గడ్డిని ఏరుకుంటున్నారు., పశుగ్రాసాన్ని పంచ భక్ష పరమాన్నంలా నమిలి మింగుతున్నారు. అమ్మా! ఆకలేస్తోంది... అని రోదిస్తూ చేయి చాస్తున్న పిల్లలకు ఏమీ పెట్టలేని తల్లుల మానసిక వ్యథ ఎలా ఉంటుంది. మూడు, నాలుగు నెలలుగా ఆకలితో దాహంతో సహవాసం చేస్తున్న ఆ సమూహంలోకి కొన్ని ట్రక్కులు, మీ కోసమే అంటూ దూసుకువచ్చాయి. అందులో రొట్టెల పిండిని మోసుకు తెచ్చాయి. అసలే నెలలుగా ఆహారం కోసం ఎదురు చూస్తున్న గాజా వాసులు, కాలేకడుపులోకి కాసింత రొట్టె వెయొచ్చని గుమిగూడారు. ట్రక్కుల నుండి ఆహారాన్ని పంచేది కూడా, వీళ్ల ఆకలికి కారణమైన ఇజ్రాయిల్ సైనికులే కావటం ఓ విషాదం. ఆ ట్రక్కుల చుట్టూ పిండికోసం ఎగబడ్డారు. ఒకరినొకరు పడదోసుకున్నారు. అడ్డమొచ్చిన సైనికులనూ తోసివేసారు. ఇంకేం చేయగలరు వాళ్లు! ఆకలికి ఎవరైనా చేసేపనే అది. ఇజ్రాయిల్ సైనిక పాఠవానికి ఆగ్రహం కలిగింది. ఆకలితో పిండి కోసం అర్రులు చాచుతున్న ఆ సమూహంపైకి వైమానికి దాడిని ఆరంభించారు. తూటాలు కడుపుల్లోకి దూసుకుపోయాయి. ప్రభుత్వాల లెక్కల్లో 112 మంది పిట్టల్లా రాలిపోయారు. దాదాపు 500 మంది రక్తమోడుతూ తీవ్రంగా గాయపడ్డారు. వాళ్లంతా బాలలు, వృద్ధులు, మహిళలు. దక్షిణ గాజాలోని 'రషీద్ స్ట్రీట్'లో మానవతా సాయం కోసం ఎదురుచూసిన వాళ్లంతా, ఏ సహాయమూ అవసరంలేని లోకంలోకి శాశ్వతంగా చేరుకున్నారు. ఇది అమానుష దాడి, పాశవిక చర్య, ఇజ్రాయిల్ ఆర్మీ సాగించిన ఈ మారణకాండ కేవలం పాలస్తీనీయులపై జరిపిందే కాదు. మొత్తం మానవాళిపై జరిగిన దాడిగా, మహానేరంగా పరిగణించాలని టర్కీ వాఖ్యానించటం అక్షరాల నిజం.

ఇప్పటికే అమెరికా అండతో ఇజ్రాయిల్ చేస్తున్న భూ, గగనతల దాడుల్లో ముప్పయి వేల మందికి పైగా పాలస్తీనియన్లు ప్రాణాలు కోల్పోయారు. డెబ్బయి వేలకు పైగా క్షతగాత్రులుగా బాధలు పడుతున్నారు. పిల్లల ముందే తల్లిదండ్రులు మరణిస్తున్నారు. తల్లిదండ్రుల చేతుల్లో పిల్లలు కనుమూస్తున్నారు. ఆకలేస్తే అన్నం లేదు... కాళ్లూ చేతులూ విరిగి రక్త మోడుతున్నా, అనారోగ్యంతో చావుబతుకుల్లో వున్నా వైద్యం లేదు. ఆస్పత్రులపైనా బాంబులు కురుస్తున్నాయి. ఈ దారుణాలను చూసిన దక్షిణాఫ్రికా అంతర్జాతీయ న్యాయస్థానంలో ఇజ్రాయిల్‌పై కేసు కూడా వేసింది. వెంటనే ఇజ్రాయిల్ మారణహోమాన్ని ఆపివేయాలనీ కోర్టు కోరింది. అయినా దాడులపలేదు. ఇప్పుడు ఆకలితో చేయిచాచిన వారినీ పొట్టన పెట్టుకుంది. ప్రపంచంలోని అనేక దేశాలు ఖండించాయి. ఐక్యరాజ్య సమితి కార్యదర్శి అంటోనియో గుటెరస్ కూడా దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇటలీ, స్పానిష్, ఖతార్, సౌదీ, యురోపియన్ యూనియన్, చైనా మరెన్నో దేశాలు సంఘటన ఖండించాయి. కానీ ఇండియా ఇంకా మీనమేషాలు లెక్క పెడుతూ వుంది. దుర్మార్గాన్ని ఖండించడానికి కూడా మోడీ ప్రభుత్వం వెనుకాడుతోంది. ఇంత ఘోర మారణకాండ జరిగినా భారత్, అమెరికాకు వంత పాడే వైఖరిని తీసుకోవటం శోచనీయమని సీపీఐ(ఎం) విమర్శించింది. తక్షణమే కాల్పుల విరమణ చేపట్టాలని కోరింది. మృత్యుఒడిలో చెల్లా చెదురైన మనుషుల హాహాకారాల గాజా నేలపై చేతులు చాస్తున్న వాళ్ల కోసం నైతిక మద్దతును తెలుపుతూ 'నవ తెలంగాణ' తన అక్షరహస్తాన్ని అందిస్తోంది.

బీజేపీ ఎత్తుల కసరత్తులు, దేశానికి విపత్తులు



తెలకపల్లి రవి

ప్రధాని మోడీ అయోధ్యలో రామమందిరం ప్రాణ ప్రతిష్ఠ చేసి బీజేపీ ఓటుబ్యాంకు అపారంగా పెంచారన్న ప్రచారం చూస్తున్నదే. అయితే పాలకపక్షం పాచికలు అంతటితో ఆగడంలేదు. మోడీ అసాధారణ మానవుడైనట్టు, అతీతశక్తులున్నట్టు ఇప్పుడు భజన మొదలైంది. శుక్రవారం అర్ధరాత్రి నుంచి తెల్లవారు జాము వరకూ ఆయన తన బీజేపీ అగ్రనేతలతో పాటు ఎన్నికల కసరత్తు చేశారట. తర్వాత కాస్త కునుకుతీసి వెంటనే బెంగాల్‌కు విమానంలో బయిలుదేరి వెళ్లారట. ఏదో దైవదత్తమైన శక్తి వుంటే తప్ప ఇలా చేయడం సాధ్యం కాదని బీజేపీ వంతదారుగా వుండే నటి కంగనారనౌత్ 'ఎక్స్'లో పోస్టు చేసింది. వారు ఆయన బయలుదేరుతున్న దృశ్యంపై ఇలాటి వ్యాఖ్యతో ప్రభుత్వ వర్గాలు చేసిన పోస్టునే ఆమె పొందుపర్చారు." ప్రధానిని ఏదో దివ్య లోక శక్తి నడిపిస్తుండకపోతే ఈ మానవాతీత సమర్థతకు పట్టుదలకు మరే కారణముంటుంది?' అని ఆమె ఆశ్చర్యం వెలిబుచ్చారు. 73 ఏండ్ల ప్రధాని తెల్లవారుజామున 3.30వరకూ పనిచేసి బయిలుదేరాడని ఆమె పొందుపర్చిన పోస్టులో వుంది. కింద వీరభక్తులు కొందరు నిజంగానే ఆయనకు ఏదో దివ్యప్రేరణ వుందని వంత పాడితే మరికొందరు ఎన్నికల సమయంలో ఇలాంటివి తప్పవు మరీ దేవుణ్ని చేయొద్దని వ్యాఖ్యానించారు. వాస్తవానికి 1977లో ఎమర్జెన్సీని ప్రజలు ఓడించిన తర్వాత ఏర్పడిన జనతా ప్రభుత్వ ప్రధాని మొరార్జీ దేశాయికి 82 ఏండ్లు. వాజ్‌పేయి, మన్మోహన్ సింగ్‌లతో సహా కొందరు గత ప్రధానులు ఇంతకన్నా పెద్దవారే.వారి వారి పద్ధతులలో పనిచేశారు. ప్రచారక్ ప్రధాన మంత్రి(పిపిఎం) నరేంద్ర మోడీ వారికన్నా ఎక్కువగా సంచరించే పనుల్లో భాగం పంచుకునే మాట నిజమే గాని అది ఆయన అలవాటు. తన ఆరోగ్యాన్ని, దారుఢ్యాన్ని ప్రశంసించవచ్చునేమో గాని దైవదత్తమైన శక్తి ఆపాదించడం హాస్యాస్పదమే.అయితే అది వ్యూహాత్మకం గానే జరుగుతున్న పని. కాంగ్రెస్ బలహీనపడిన పరిస్థితుల్లో మిగిలిన పార్టీలను కూడా బీజేపీ తన వైపు తిప్పుకోవడంతో ఒంటరిగా ఆధిక్యత సాధించిన మాట నిజమే.అయితే ఇదివరలో ఎవరూ రెండు సార్లు ప్రధాని కానట్టు అదేదో అద్భుతమైనట్టు అదేపనిగా చెప్పుకోవడం వాస్తవికత కాదు. మోడీని దేశానికి నేతగానే గాక విశ్వగురువంటూ ఆయన వల్లనే అంతర్జాతీయ సంక్షోభాలు ఆగిపోతున్నాయని,మూడో ప్రపంచ యుద్ధం రాకుండా చూడగలిగారని పొగడటం వెగటు పుట్టిస్తుంది.మతాన్ని దేవుణ్ని వాడుకోవడం కాస్త తననే దైవాంశసంభూతుడుగా,తనే ఒక మత ప్రవక్తగా చేసే ప్రక్రియ రాబోతున్నట్టు కనిపిస్తుంది. ఆ భ్రమను కాపాడటానికి మోడీ నిరంతరం తపిస్తూనే వుంటారు. ఈ మధ్య సముద్రగర్భంలోని ద్వారకా శిథిలాల దగ్గర ప్రణామం చేయడానికి నీళ్లలో మునిగిరావడం పెద్ద ప్రచారాంశమైంది. నిజానికి అక్కడ దూకడం తేలడం తప్పమిగిలింది కనిపించదు. ఆయనను పొగుడుకోవడం తప్పమరేమీ మిగలని పాలకకూటమి పరిస్థితిని ఇది ప్రతిబింబిస్తుంది.

నేతలపై గాలం,పార్టీలపై దాడి

నిజంగా బీజేపీకి మోడీకి అంత సత్తా వుంటే అహోరాత్రులు అన్ని కసరత్తులు చేయవలసిన అవసరమే వుండేది కాదు. ఉదాహరణకు ఇప్పుడు 100 నుంచి 150 మంది లోక్‌సభ అభ్యర్థులను ఖరారు చేసినట్టు కథనాలు వస్తున్నాయి. ఇందుకోసం చాలా లోతైన సర్వేలు జరిపారట. తమాషా ఏమంటే తమ పార్టీనే గాక అవతలి పార్టీలలో బలమైన అభ్యర్థులున్నా ముందే ప్రజాభిప్రాయం తెలుసుకుని వారిని తమవైపు తిప్పుకోవడం లాగో పాచికలు వేశారట. ఇందులోని రాజకీయ అనైతికతను గురించి విడిగా చెప్పాల్సిన అవసరమేముంది? గెలవడం ముఖ్యం, ఎలా ఎవరితో ఏ పద్ధతిలో అనేది అప్రస్తుతం. ఈ సూత్రంతోనే మోడీ అమిత్‌షా ద్వయం లెక్కలేనన్ని కుట్రలతో ప్రతిపక్ష శిబిరాన్ని చిందరవందర చేయడానికి ప్రయత్నించింది. వ్యతిరేకించే మీడియాను మేధావులను రచయితలు కళాకారులను ఉద్యమకారులను వేటాడుతున్నది. న్యాయవ్యవస్థ కూడా ఒత్తిడికి గురవుతున్నట్టు అత్యున్నత న్యాయమూర్తులే అనేకసార్లు ఆవేదన వెలిబుచ్చిన పరిస్థితి. ఇందుకోసం నిజాయితీ పరులైన న్యాయమూర్తుల నియామకాలు తొక్కిపట్టడం, ఉద్యోగ విరమణ తర్వాత పదవుల ఎరలు పరిపాటిగా మారాయి.ఇలాంటి నేపథ్యంలో ఇక ప్రతిపక్షాలనూ ప్రజా ఉద్యమాలను సహించే ప్రసక్తిలేకుండా పోతున్నది. రైతాంగ ఆందోళనను అణచివేయడానికి రాజధానిని బహిరంగ చెరసాలగా మార్చిన తీరే ఇందుకు తాజా నిదర్శనం.

నిజంగా అంతుందా?

ఇవన్నీ ఒక ఎత్తయితే రాబోయే ఎన్నికలలో ఎలాగైనా మూడోసారి గెలవాలని మోడీ బృందం చేస్తున్న విన్యాసాలు, విపరీత పోకడలు అత్యంత ప్రజాస్వామ్య విరుద్ధంగా వున్నాయి. మానసికంగా తమ మాటకు ఎదురులేదనే భావన పెంచడం ఇందులో మొదటిది. రాబోయేది తామేనని నమ్మించడం రెండవది.గతంలో కాంగ్రెస్ 30 ఏండ్లు పాలించినట్టే ఇప్పుడు బీజేపీ వంతు వచ్చిందన్న వాతావరణం కలిగించడంలో పరమార్థం అదే.అయితే అప్పటికీ ఇప్పటికీ దేశ రాజకీయదృశ్యంలో బలాబలాలలో వచ్చినమార్పులను చూసిన వారెవరైనా ఇది కేవలం భ్రమేనని చెప్పగలరు. తన రాజకీయ మిత్రులతో కలసి దేశంలో కేవలం 15 రాష్ట్రాలు అంటే ఇంచుమించు సగం మాత్రమే బీజేపీ పాలించగలుగుతున్నది. దక్షిణాన తూర్పున బాగా వెనకబడి వుంది. ఈ లోటు భర్తీ చేసుకోవడం కోసం మోడీ పడని పాట్లు లేవు. ఈ వారంలోనే ఆయన తమిళనాడు, కేరళలో పర్యటించారు. తెలంగాణకు రాబోతున్నారు. ఏపీకి సంబంధించి వర్చ్యువల్ పద్ధతిలో ప్రారంభోత్సవాలు చేశారు. కర్నాటకలో కాంగ్రెస్ సర్కారును ఇబ్బంది పెట్టడానికి ఇడి, సిబిఐలను ప్రయోగిస్తున్నారు.తమిళనాడు కేరళ,ఏపీ, తెలంగాణలలో ఇప్పటికీ కావలసినంతగా వాటిని దుర్వినియోగం చేశారు. అయితే మోడీ లేకుంటే ఈడీ అంటూ దాన్ని ఆయనకు పర్యాయపదంగా చేశారు.ఇంతటి అప్రజాస్వామిక పాలన ఈ తరహాలో గతంలో చూసింది లేదు. అయితే ఆయన కార్పొరేట్లకు వరాలవర్షం కురిపిస్తూ సంఘ పరివార్ ఎజెండాను తుచతప్పకుండా అమలు చేస్తారు గనక ఈ రెండు బలమైన వర్గాలు వత్తాసునిస్తున్నాయి. వారి చేతుల్లోని బడా మీడియా ఎప్పుడూ ఆయనను కీర్తించే పనిలో మునిగితేలుతున్నది. 2024 హ్యాట్రిక్ గీతావళి ఇందులో ఇప్పుడు ముందుకొచ్చి కూచుంది.

కసరత్తులో ఎత్తులు

గత నాలుగురోజులుగా వింటున్న ఎన్నికల కసరత్తుల గురించే చూద్దాం.తమిళనాడులో అన్నాడిఎంకెను, కర్నాటకలో జెడిఎస్‌ను దారికి తెచ్చుకున్న బీజేపీ కేరళలో మొహం తేలేయక తప్పలేదు. కాంగ్రెస్, కమ్యూనిస్టులు అక్కడ శత్రువులు దేశంలో మిత్రులని మోడీ అక్కడ ఎద్దేవా చేసి వచ్చారు. తమలో తాము పోట్లాడినా మత తత్వ రాజకీయాలను అడ్డుకోవడమనే కేరళ విశిష్టత ఆయనకు నచ్చలేదు. ఇంత విలక్షణమైన రాజకీయ సంస్కృతి మరెక్కడా చూడం.దురదృష్టవశాత్తూ కాంగ్రెస్ ఈ వాస్తవాన్ని గుర్తించి బాధ్యతగా వ్యవహరించే బదులు సీపీఐ(ఎం), వామపక్షాలను దెబ్బతీయడమే కార్యక్రమంగా పెట్టుకుంది. ఈ క్రమంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కూడా వెళ్లి ఎల్‌డిఎఫ్‌పై రాళ్లు విసిరి వచ్చారు. నిజానికి హిమచల్ ప్రదేశ్‌లో రాజ్యసభ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్‌వారి క్రాస్‌ఓటింగ్‌తో గెలిచిన బీజేపీ ఆ సర్కారును కూల దోయడానికి సర్వసిద్ధంగా వుంది. అదే జరిగితే తర్వాతి లక్ష్యం తెలంగాణ అనే అభిప్రాయం సర్వత్రా నెలకొంది.ఆ అవకాశం లేదని టి కాంగ్రెస్ నాయకులు గాంభీర్యం చూపిస్తున్నా ముప్పు వుండనే వుంటుంది. హిమచల్ గతే ఇక్కడా పడుతుందని బీజేపీ ఎంపిలు కె.లక్ష్మణ్, అరవింద్, బండి సంజయ్‌వంటివారు రోజూ బెదిరిస్తున్నారు. అసలు రేవంత్‌నే ఏక్‌నాథ్ షిండేలా అవుతారని అవహేళన చేస్తున్నారు. వీటిపై కాంగ్రెస్ నుంచి నిజానికి రావలసినంత స్పందన నిరసన లేకపోవడం ఆశ్చర్యం కలిగిస్తుంది. ఇక ఎపిలోనైతే గత ప్రస్తుత పాలకపార్టీలైన టిడిపి (జనసేన సహితంగా) వైసీపీలు బీజేపీ పల్లకీ మోయడానికే పోటీలు పడుతున్నాయి. పోటాపోటీగా వారు జరిపే సభల్లో పరస్పర దూషణలు తప్పఎక్కడా బీజేపీపై, మోడీపై పెదవి కదిపే ప్రసక్తి వుండదు. మోడీని మూడోసారి ప్రధానిని చేయడమే లక్ష్యమని పవన్‌కళ్యాణ్ మొన్న తాడేపల్లి సభలోనూ ప్రకటించేశారు.దేశంలోనూ ప్రత్యేకించి దక్షిణాదిలోనూ మరెక్కడా ఈ విధంగా మూడు పాలకపార్టీలూ బీజేపీని మోసే పరిస్థితి చూడలేం! విచిత్రమేమంటే టీడీపీ, జనసేన ఇంతగా లోబడిపోతున్నా తన రాజకీయ మాయాజాలం తేలని బీజేపీ పొత్తులపై స్పష్టత ఇవ్వకుండా వారిని తిప్పుకుంటున్నది. ఇది రాసే సమయానికి బీజేపీ ఒంటరిగా వెళుతుందని సంకేతాలు వస్తున్నా పొత్తు అవకాశాన్ని తోసిపుచ్చలేము. ఇందుకు ప్రతిగా కాంగ్రెస్ వామ పక్షాలు ఇతర పార్టీలు ప్రత్యేక హోదా రాష్ట్ర ప్రయోజనాలు లౌకికతత్వం వంటివాటిపై ప్రత్యేకంగా కార్యక్రమాలు జరపడం చూస్తున్నాం, దేశంలో ఇతరచోట్ల కూడా వామ పక్షాలు గానీ, ఇండియాలో భాగస్వాములుగా వున్న సమాజ్‌వాది, ఆప్, ఆర్జేడీ వంటిపార్టీలు గానీ చేతులు కలిపి నడిచేందుకే ప్రయత్నాలు చేస్తున్నాయి. నిజానికి ప్రతిపక్షాలలో పెద్దదైన కాంగ్రెస్ పార్టీయే హిమచల్ పరిణామాల తర్వాత సర్కారును కాపాడుకోలేక సతమతమవుతున్నది. మొన్న ఓడిపోయిన మధ్య ప్రదేశ్‌లోనూ కమల్‌నాథ్ వంటినాయకులే కమలం పంచన చేరే సూచనలు వదులుతున్నారు.లౌకిక పార్టీలపై వామపక్షాలపై బీజేపీ దాడి పెరుగుతున్న సమయంలో కాంగ్రెస్ అంతర్గత బలహీనతలు అనైక్యత నుంచి బయటపడ లేకపోవడం పెద్ద సవాలే. కాంగ్రెస్ లొసుగులు ఆసరా చేసుకుని మోడీ తన దాడినంతటికీ ఆ పార్టీని ముందుపెట్టి ప్రతిపక్ష శిబిరంపై దాడి చేయడం వాస్తవం. ఆ దాడిని ఏకోన్ముఖంగా ఎదుర్కొగల చేవ కూడా కాంగ్రెస్ ప్రదర్శించలేకపోతున్నది. హిమచల్‌లో సంక్షోభంతో పాటు యూపీలో ఒక రాజ్యసభ సీటు కోల్పోవడం కూడా కాంగ్రెస్, ఎస్‌పిల నిరుత్సాహానికి కారణమైంది. రాయ్‌బరేలీలో సోనియా తప్పుకోవడం, ప్రియాంక అక్కడకు వస్తారా లేదా రాహుల్ అమేథీలో పోటీ చేస్తారా వంటివే పెద్ద ప్రశ్నార్థకాలై కూచున్నాయి. కాంగ్రెస్, ప్రాంతీయ పార్టీలలో లోపాలు, అవకాశవాదాలు కొన్ని ఆటంకాలుగా వున్నా మొత్తానికి బీజేపీని నిలవరించే అవకాశాలు చాలా వున్నాయనేది వాస్తవమే. బీజేపీకి సొంతంగా 370 స్థానాలు వచ్చే అవకాశమే లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నొక్కిచెప్పడం గమనించదగిన విషయం.

> హిమచల్‌లో సంక్షోభంతో పాటు యూపీలో ఒక రాజ్యసభ సీటు కోల్పోవడం కూడా కాంగ్రెస్, ఎస్‌పిల నిరుత్సాహానికి కారణమైంది.రాయ్‌బరేలీలో సోనియా తప్పుకోవడం, ప్రియాంక అక్కడకు వస్తారా లేదా రాహుల్ అమేథీలో పోటీ చేస్తారా వంటివే పెద్ద ప్రశ్నార్థకాలై కూచున్నాయి. కాంగ్రెస్, ప్రాంతీయపార్టీలలో లోపాలు,అవకాశవాదాలు కొన్ని ఆటంకాలుగా వున్నా మొత్తానికి బీజేపీని నిలవరించే అవకాశాలు చాలా వున్నాయనేది వాస్తవమే. బీజేపీకి సొంతంగా 370 స్థానాలు వచ్చే అవకాశమే లేదని ఎన్నికల వ్యూహకర్త ప్రశాంత్ కిశోర్ నొక్కిచెప్పడం గమనించదగిన విషయం.

> తన రాజకీయ మిత్రులతో కలసి దేశంలో కేవలం 15 రాష్ట్రాలు అంటే ఇంచుమించు సగం మాత్రమే బీజేపీ పాలించగలుగుతున్నది. దక్షిణాన తూర్పున బాగా వెనకబడి వుంది.ఈ లోటు భర్తీ చేసుకోవడం కోసం మోడీ పడని పాట్లు లేవు. ఈ వారంలోనే ఆయన తమిళనాడు, కేరళలో పర్యటించారు. తెలంగాణకు రాబోతున్నారు. ఏపీకి సంబంధించి వర్చువల్ పద్ధతిలో ప్రారంభోత్సవాలు చేశారు. కర్నాటకలో కాంగ్రెస్ సర్కారును ఇబ్బంది పెట్టడానికి ఇడి, సిబిఐలను ప్రయోగిస్తున్నారు.తమిళనాడు కేరళ,ఏపీ, తెలంగాణలలో ఇప్పటికీ కావలసినంతగా వాటిని దుర్వినియోగం చేశారు. అయితే మోడీ లేకుంటే ఈడీ అంటూ దాన్ని ఆయనకు పర్యాయపదంగా చేశారు.



భక్తి - యుక్తి



సత్యభామ మందిరంలో కృష్ణుడు గాఢంగా నిద్రిస్తున్నాడు. ఇంతలో సత్యభామ వచ్చింది. నాధుడిని చూసి సంశయించింది. నిద్రపోతున్న కృష్ణుడిని లేపాలని అనిపించటం లేదు కాని తాను చూసిన దృశ్యం ఆమెను నిలబడ నీయటం లేదు! ఆ దృశ్యాన్ని నాధుడికి చూపించాలని ఆమె ఆరాటం! ఏదైతేనేం నిద్ర లేపాలనే నిర్ణయించు కున్నది! పైగా ఆయన నిద్రపోతున్నాడో లేక నటిస్తున్నాడో! అలాంటి వాటిల్లో ఆయన సిద్ధహస్తుడు కదా! అనుకున్నది.

"స్వామీ! నిద్రలేవండి! ఆ అపురూప దృశ్యాన్ని వీక్షించండి! అంటూ శ్రీకృష్ణుడిని నిద్రలేపింది సత్యభామ.

"అబ్బా! ఏమిటీ సత్యా అలసిపోయి పడుకుంటిని! నిద్ర లేపితీవేమి?" అంటూ లేచాడు కృష్ణుడు.

"చూడండి! స్వామీ ఆ అపురూప దృశ్యాన్ని!"అంటూ కిటికీలో నుండి ఓ దృశ్యాన్ని చూపింది! సత్యభామ.

"అబ్బా! నిద్రమత్తులో ఉన్నాను కదా సత్యా! నీవే వివరించరాదా?" అన్నాడు శ్రీ కృష్ణుడు.

"అయ్యో! ఈ కలియుగంలో కూడా మీ దర్శనం కోసం ఆ వృద్ధ భక్తుడు ఎంత తాపత్రయ పడుతున్నాడు. సముద్ర గర్భంలో మునిగిన మన ఈ ద్వారకకు వచ్చి మీ దర్శనం చేసుకోవాలని తపన పడుతున్నాడు!" అన్నది సత్యభామ ఆ వృద్ధుడిని పరిశీలనగా చూస్తూ.

శ్రీ కృష్ణుడు చిన్నగా నవ్వాడు.

ఆ వృద్ధ భక్తుడిని చూస్తుండగా సత్యభామకు ఆనందం, అనుమానం రెండూ ఏకకాలంలో కలిగాయి.

"స్వామి! ఆ వృద్ధుడికి మీపై ఎంత భక్తి చూడండి! మీ కోసం నెమలి పింఛముల పెద్ద మోపునే తీసుకుని వచ్చుచున్నాడు! అన్నది సత్యభామ మురిపెంగా!

"నాకు ఒక్క పింఛమే చాలును! కట్టెల మోపు వంటి పింఛముల మోపు నాకేల?" అన్నాడు విసుగ్గా కృష్ణుడు.

"ఓహో! మీకు ఇష్టమైన వెన్న ముద్దలు తీసుకుని రాలేదని బాధ పడుతున్నట్లున్నారు! సముద్రములో వెన్న ముద్దలు తెచ్చి మీకు సమర్పించుట సాధ్యమా స్వామీ! మీ భక్తుడికి ఇంగింత జ్ఞానాన్ని తక్కువగా అంచనా వేస్తే ఎలా స్వామీ!" అన్నది సత్యభామ.

మరోసారి చిన్నగా నవ్వాడు కృష్ణుడు.

మీ నవ్వులే మా ఆడపిల్లల పాలిట మన్మథ బాణాలు! ఇక నవ్వకండి! నాదో సందేహం! మీ దర్శనానికి వస్తూ. ఆ వృద్ధ భక్తుడు, తల మీద శిరస్త్రాణం, వంటి నిండా కవచాలు ధరించి, కొందరు అంగరక్షకులను కూడా తోడ్కొని వస్తున్నాడు! ఇంతకు అతడు మీ దర్శనం కోసమే వస్తున్నాడా! లేక మీపై యుద్ధానికి వస్తున్నాడా?" అడిగింది సత్యభామ.

మళ్ళీ నవ్వాడు కృష్ణుడు.

"నవ్వింది చాలు! నాకు సందేహం నివృత్తి చేయండి స్వామీ!" అన్నది సత్యభామ.

"సత్యా! అది శిరస్త్రాణము కాదు! కవచములూ కావు! దానిని స్కూబా డైవింగ్ సూట్ అందురు! అది లేని ఏడల సముద్రము నందు మునిగి జీవించుట అసంభవము!" వివరించాడు కృష్ణుడు.

"ఎంత భక్తి! ఎంత భక్తి! ఆ వయస్సులో మీ దర్శనం కోసం ఇన్ని పాట్లు పడుతున్నాడంటే మీపై ఎంత భక్తి ఉందో చూడండి!" అన్నది సత్యభామ.

"పిచ్చి సత్యా! మనము చూడవలసిందిగా పైనున్న వలువల గురించి కాదు! లోనున్న విలువ గూర్చి!" అన్నాడు కృష్ణుడు.

"మీ భక్తుడిని చులకన చేయటం మీకు తగదు!" అన్నది సత్యభామ నిష్ఠూరంగా.

"పదే పదే అతడిని నా భక్తుడని సంబోధించకు దేవీ!" అన్నడు కృష్ణుడు ఆగ్రహంగా.

కృష్ణుడి ఆగ్రహం చూసి, సత్యభామ ఆశ్చర్యపోయింది! తనపై నాథుడికేనాడూ ఇంత ఆగ్రహం కన్పించనే లేదు!

"ఇంతకూ అతడెవరో తెలుసుకోవచ్చునా!" అన్నది సత్యభామ.

"అతడు భారతదేశ ప్రధానమంత్రి!" అన్నాడు కృష్ణుడు.

"మరి ప్రజలు ఎన్నుకున్న ప్రధాని మీ దర్శనార్థం వస్తే ఆగ్రహం ఎందుకు? స్వామీ!" అన్నది సత్యభామ.

"ప్రజలు ఎన్నుకున్న ప్రధాని నా దర్శనార్థం రావటమే నా ఆగ్రహానికి కారణం!" అన్నాడు కృష్ణుడు.

"నేను చెప్పిన వాక్యమే నాకు తిప్పి చెబుతున్నారు. ఈ ప్రతిబింబ అలంకారమేమిటి స్వామీ?" అన్నది సత్యభామ.

"సత్యా! రాజన్న వాడికి ప్రజలను పరిపాలించుటే ప్రథమ కర్తవ్యము! భారతదేశము లాంటి ప్రజాస్వామ్య దేశములో ప్రధానికి అన్నింటికన్నా ప్రథమం. ప్రజల సమస్యలు పరిష్కరించటమే! అది వదిలేసి ఇలా దైవ దర్శనాలు చేయటమంటే తన బాధ్యత విస్మరించటమే! ఇదే నా ఆగ్రహ కారణం!" వివరించాడు కృష్ణుడు.

"కొంచెం వివరించండి స్వామీ!" అన్నది సత్యభామ.

"భారతదేశంలోని ప్రజలు అనేక రకాల సమస్యలు ఎదుర్కొంటూ ఇబ్బందులు పడుతున్నారు. గత సం॥ కాలంగా మణిపూర్‌లోని జాతుల మధ్య ఘర్షణలు చెలరేగి వందల సంఖ్యలో ప్రజలు ప్రాణాలు కోల్పోయారు! ఆస్థి నష్టం, మానభంగం లాంటివి ఎన్ని జరిగియో తెలియదు! కాని మణిపూర్‌కి వెళ్ళటానికి ఈ రోజు వరకు ప్రధానికి తీరిక దొరక లేదు!" అన్నాడు కృష్ణుడు.



"మణిపూర్ బాగా దూరంగా ఉందేమో స్వామీ!" అన్నది సత్యభామ.

"పిచ్చిదానా! ఒక ప్రధానికి దూరం ఒక లెక్కా! ఢిల్లీకి కూత వేటు దూరంలో రైతులు మేము పండించిన పంటలకు కనీస మద్దతు ధర ప్రకటించాలని, ఢిల్లీకి బయలుదేరితే, శత్రు సైనికులకు వ్యతిరేకంగా మోహరించినట్లు ముండ్ల కంచెలు, ఇనుప ముండ్లు మొ॥ మార్గ ములో వేశారు. రైతుల మీద తుపాకులతో కాల్పులు జరిపి ఒక రైతును కాల్చి చంపారు. దేశానికి అన్నం పెట్టే రెతును కాల్చి చంపుటకు ఈ ప్రధానే బాధ్యత వహించాల్సి ఉన్నది. ఈ రోజు వరకు రైతులతో చర్చించలేదు. వారి కష్టసుఖాలేవో తెలుసుకునే ప్రయత్నమే చేయలేదు. రైతుల సమస్యలు పట్టించుకునే తీరికలేదు! గాని లక్షదీప్‌కి వెళ్లి ఫొటోలు దిగే తీరిక ఉన్నది! ప్రాణాలు కోల్పోయిన వారిని పరామర్శించేందుకు సమయం దొరకదు కాని, దేశంలోని గుళ్లూ గోపురాలు తిరగటానికి మాత్రం కావల్సిన సమయం దొరుకు తున్నది.ఆ దేశ ప్రధానిగా ప్రజల సమస్యలు పట్టించుకునే నా దర్శనం కోసం వెంపర్లాడాల్సిన అవసరమే లేదు" అన్నాడు కృష్ణుడు.

నిజమేనన్నట్లు సత్యభామ తల పంకించింది.

గత పదేండ్లుగా ఈ ప్రధానిది ఇదే తంతు! కీలకమైన ప్రజా సమస్యలు పరిష్కరించటం మానేసి, పెద్ద నోట్ల రద్దు, జీఎస్‌టీ లాంటి కొత్త సమస్యలు ప్రజల నెత్తిన రుద్దుతున్నారు. దేశంలోని ప్రజలు నానాటికీ పేదరికంలో కూరుకుని పోతుంటే పదుల సంఖ్యలో కొందరు శతకోటీశ్వరులుగా తయారైపోతున్నారు. ఈ ప్రధాని తీసుకునే చర్యలన్నీ శతకోటీశ్వరుల బొక్కసాలు నింపేస్తున్నాయి! ఈ లోగుట్టు దేశ ప్రజలకు తెలియకూడదని, గుళ్లూ, గోపురాలు తిరుగుతూ భక్తి ప్రదర్శనలు యుక్తిగా చేస్తున్నారు! వాస్తవాలను దేశ ప్రజలు తెలుసుకునే రోజు దగ్గర్లోనే ఉంది!" అంటూ ముగించాడు కృష్ణుడు.

> గత పదేండ్లుగా ఈ ప్రధానిది ఇదే తంతు! కీలకమైన ప్రజా సమస్యలు పరిష్కరించటం మానేసి, పెద్దనోట్ల రద్దు, జీఎస్‌టీ లాంటి కొత్త సమస్యలు ప్రజల నెత్తిన రుద్దుతున్నారు. దేశంలోని ప్రజలు నానాటికీ పేదరికంలో కూరుకుని పోతుంటే పదుల సంఖ్యలో కొందరు శతకోటీశ్వరులుగా తయారైపోతున్నారు. ఈ ప్రధాని తీసుకునే చర్యలన్నీ శతకోటీశ్వరుల బొక్కసాలు నింపేస్తున్నాయి! ఈ లోగుట్టు దేశ ప్రజలకు తెలియకూడదని, గుళ్లూ, గోపురాలు తిరుగుతూ భక్తి ప్రదర్శనలు యుక్తిగా చేస్తున్నారు! వాస్తవాలను దేశ ప్రజలు తెలుసుకునే రోజు దగ్గర్లోనే ఉంది!" అంటూ ముగించాడు కృష్ణుడు.

- ఉషాకిరణ్

అపహాస్యం

అధికార, ప్రతిపక్ష సభ్యుల మధ్య గత కొద్దిరోజులుగా సాగుతున్న సవాళ్లు, ప్రతి సవాళ్ల ప్రజా తీర్పును అపహాస్యం చేస్తున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మధ్య మొదలైన యుద్ధం చిలికి చిలికి గాలివానలా మారి, మంత్రులు, ఎమ్మెల్యేలకు తగులుకుంది. తగదునమ్మా అంటూ సందెట్లో సడేమియలా, ప్రాపకం కోసం చిన్నాచితక గల్లీ లీడర్లు సైతం ఇందులో తల దూర్చుతున్నారు. అసలు విషయమేమిటంటే బీఆర్ఎస్‌ను పుట్టి ముంచిన మేడిగడ్డ నుంచి మొదలై ఇరు పార్టీల నేతల రాజీనామాల వరకు సాగింది. ఒక్క సీటు గెలిచి చూపించూ అని ఒకరంటే, నువ్ గెలిచిన పార్లమెంట్ నియోజకవర్గంలో బోనీ కొట్టలేదని కౌంటర్.... దమ్ముంటే రాజీనామా చేయాలని ఒకరంటే... సిద్ధమని మరొకరూ...వైరి పక్షాలు దుమ్మెత్తి పోసుకుంటున్నాయి. విద్యా, వైద్యం, రోడ్లు తదితర మౌలిక వసతులు కల్పిస్తారని ప్రజలు ఓట్లేసి గెలిపించారు. నియోజకవర్గ అభివృద్ధితో పాటు, ఆపదకు, సంపదకు తమ వెన్నంటే ఉంటారని అధికార పీఠం కట్టబెట్టారు. ప్రజల అభిప్రాయాలను పట్టించుకోకుండా వ్యక్తిగత స్వార్థం కోసం రాజీనామాల రాజకీయాలకు పాల్పడుతున్నారు. పార్టీ శ్రేణులు, ప్రజల్లో భావోద్వేగాలను రెచ్చగొట్టేలా మాటల తూటాలు పేల్చుతున్నారు. ప్రజలెన్నుకున్నది ఐదేండ్లు అండగా ఉంటారనే తప్ప, ఇష్టం వచ్చినప్పుడు రాజీనామా చేసి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేసేందుకు కాదు. ఇప్పటికైనా డ్రామాలకు తెరదించి క్షేత్ర స్థాయిలో ప్రజలెదుర్కొంటున్న సమస్యలపై దృష్టిపెడితే మరోసారి పట్టం కడుతారు. లేకుంటే ఇంటికి పంపడం ఖాయం.

- ఊరగొండ మల్లేశం

లక్ష కోట్లు

మీకు తెలుసానుల్ల.. గియ్యాల రాష్ట్రంల ఎక్కడజూసిన రూ.లక్ష కోట్ల మాటే ఇనబడుతుండే. గండ్ల ఏముంది అనుకుంటున్నర.. గండ్లనే ఉంది అసలు సంగతి. సారు, కారు సర్కారు కథ కంచికిపాయే. పెద్దసారుగా కాళేశ్వరం ప్రాజెక్టు కోసం లక్ష కోట్లు అప్పుతెచ్చి మనలను, మన పిల్లగాండ్లను అప్పులపాలు జేసిండని ఉత్తమ్ సారు పదే పదే చెప్పబట్టే. మేడిగడ్డ బొందలగడ్డగా మార్చిండనే ఇమర్శలు ఒక్కటే చేయబట్టే. తండ్రీకొడుకులు అప్పులు కట్టాలని మంత్రులు సైతం అల్టిమేటమ్ ఇయ్యబట్టే. చల్ నేనెందుకు కడత అని గులాబీ బాస్ అనబట్టే. కానీ ఈళ్ల లొల్లిల జనం పరేషాన్ కాబట్టిరీ. ఎందుల్ల ఈళ్ల గొల రోజూ అని. మేడిగడ్డ పగుళ్లు చూస్తే గుండె గుబుల్ అనబట్టే. అచ్చే నెలల మళ్లీ ఎంపీ ఎలచ్చన్లు రాబట్టే. ఎక్కడ అర్థమైతలేదు 80 ఎయిల పుస్తకాలు చదివిన పెద్దసారుకు. చట్టం ప్రకారం కచ్చితంగా యాక్షన్ తీసుకుంటమని రేవంత్ సార్ గవర్నమెంటు బరాబర్ చెప్పబట్టే. మీకు సమజైందనుకుంటే ముచ్చట. మనకెందుకు అనుకోకుర్రీ. ఉంట మరీ.

- బి. బసవపున్నయ్య

కహానీ కమలం

'పొద్దున లేస్తే చాలు. ఆ మతం ఇట్ల జేసింది. ఈ మతం అట్ల జేస్తోంది. వాటి వల్ల మన మతం ఆగమాగమైపోతుంది. మనం కలిసి ఉండాలే. లేకపోతే మన మతానికే ముప్పు వస్తుంది.' ఇలా నిత్యం రెచ్చగొట్టే మాటలు చెప్తరు. వారి యవ్వారం చెప్పేటోనికి వినేవాళ్లలోకువ అన్నట్టు ఉంది. రాష్ట్రంలో అయితే పాత బస్తీపై పడి ఏడుస్తరు. దానిపై సర్జికల్ స్ట్రైక్ చేస్తామని రెచ్చగొడతారు. ప్రతిరోజు పాత బస్తీ ఉగ్రవాదులకు అడ్డా మారింది అని అంటరు. ఎంతో కోపంతో ఊగిపోతరు. బీజేపీ నేతలు బండి సంజయ్‌కుమార్, అర్వింద్‌కుమార్, రాజాసింగ్, కిషన్‌రెడ్డి ముందు వరసలో ఉంటారు. అక్కడ ఎంఐఎంను ఓడించేందుకు వారి దగ్గర మాత్రం ప్లాన్‌లేనట్టుంది. ఐదేండ్లకోసారి బీజేపీ తరుపున ఎవరో ఒకర్ని అక్కడ పోటీకి నిలబెడతారు. కానీ వీళ్లు మాత్రం అక్కడ పోటీచేయరు. కనీసం ఈసారైనా హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో వారిలో ఎవరో ఒకరు పోటీ చేస్తారని కమల శ్రేణులు ఎంతో ఆశగా ఎదురు చేశారు. వారి నమ్మకాన్ని ఈసారి కూడా నిలబెట్టుకోలేదు. అదే బండి సంజయ్ మళ్లీ కరీంనగర్‌లో పోటీకి దిగుతున్నరు. అర్వింద్ నిజామాబాద్‌లో, కిషన్‌రెడ్డి సికింద్రాబాద్‌లో పోటీ చేస్తున్నరు. హైదరాబాద్‌లో మాత్రం పోటీ చేయరు. ఎందుకంటే అక్కడ నుంచి పోటీ చేస్తే అరణ్యవాసం తప్పదనే భయం. మతం లేదు, గితం లేదు. వారికి సీటు మాత్రమే కావాలి. అక్కడ టికెటిచ్చామంటే, ఇచ్చాం అనిపించుకుంటారు. వారి ఉరుములు, మెరుపులు రాజకీయం కోసమే తప్ప ప్రజల కోసం కాదు. నిజంగా ధైర్యముంటే, మీ మాటలకు విలువ ఇచ్చి ఉంటే, మీలో ఎవరో ఒకరు హైదరాబాద్ పార్లమెంటు స్థానంలో పోటీ చేయాలంటూ మీ అభిమానులే అడుగుతున్నారు. లేకపోతే మీరు చెప్పేవన్నీ కహానీ అని అనుకుంటరు.

- గుడిగ రఘు



శ్రీపాదరావు సేవలను గుర్తించడం సంతోషకరం

- ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు

నవతెలంగాణ-మంథని

పేద ప్రజల, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం జీవితాంతం కృషి చేసిన శ్రీపాదరావు సేవలను ప్రభుత్వం గుర్తించి, వారి జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడం సంతోషంగా ఉందని ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు అన్నారు. పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలో శ్రీపాద చౌరస్తా వద్ద గల శ్రీపాదరావు విగ్రహానికి శనివారం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీధర్‌బాబు మాట్లాడుతూ.. రాష్ట్రానికి సంబంధించిన అరుదైన నాయకులలో శ్రీపాదరావు ఒకరని, వారి సేవలను గుర్తించి జయంతి కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించడంతోపాటు జీవో జారీ చేసిన సీఎం రేవంత్‌రెడ్డికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఉమ్మడి రాష్ట్ర శాసనసభ స్పీకర్‌గా శ్రీపాదరావు రాజ్యాంగబద్ధంగా సేవలందించారని గుర్తు చేశారు. తన తండ్రిని ఆదరించిన విధంగానే తానూ మంథని ప్రాంత ప్రజల ఆశీర్వాదం మేరకు ఎమ్మెల్యేగా, మంత్రిగా సేవలందిస్తున్నానని చెప్పారు.

అసెంబ్లీలో దుద్దిళ్ల జయంతి



నవతెలంగాణ-హైదరాబాద్

మాజీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి నేపథ్యంలో శాసనసభ ప్రాంగణంలోని కమిటీ హాల్‌లో ఆయన చిత్రపటానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ , పంచాయతీరాజ్ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తెలంగాణ శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి శ్రీపాదరావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గుత్తా సుఖేందర్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీపాదరావు ప్రజల మనిషి అని, ఆయన ఎప్పుడూ ప్రజల మధ్యే ఉండేవారని వ్యాఖ్యానించారు. ఆయన స్పీకర్‌గా ఉండి తన ఇంటికి వచ్చిన ప్రతి ఒక్కరి సమస్యలు వినేవారని గుర్తుచేశారు. న్యాయవాదిగా జీవితం ప్రారంభించి సన్నిహితులు ,మిత్రులు ,ప్రజల కోరిక మేరకు తప్పనిసరి అయి సర్పంచిగా రాజకీయాల్లోకి ప్రవేశించారని చెప్పారు. సర్పంచ్‌గా, సమితి ప్రెసిడెంట్‌గా, ఎల్ఎంబీ చైర్మన్‌గా, ఎమ్మెల్యేగా ఆయన సేవ చేశారని కొనియాడారు. మంథని నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నిక కావడంతో ఆయన అనుభవం దష్ట్యా, న్యాయ శాస్త్ర పరిజ్ఞానం దష్ట్యా శ్రీపాదరావుకు స్పీకర్ గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. శ్రీపాదరావు లాంటి ప్రజానాయకుడు లేకపో వడం చాలా బాధాకరమని అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్‌లు అడ్లూరి లక్ష్మణ్ , బీర్ల ఐలయ్య , ఆది శ్రీనివాస్ , ఎమ్మెల్యేలు రేవూరి ప్రకాష్ రెడ్డి , శంకరయ్య , అనిరుద్ రెడ్డి , గండ్ర సత్యనారాయణ , మనోహర్ రెడ్డి , నాగరాజు ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు .

రేపటినుంచి డీఎస్సీ దరఖాస్తుల స్వీకరణ

- సమర్పణకు తుది గడువు ఏప్రిల్ 3
- పాత అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయొద్దు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో మెగా డీఎస్సీకి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ ఆన్‌లైన్‌లో సోమవారం నుంచి ప్రారంభమవుతుంది. 11,062 ఉపాధ్యాయ పోస్టుల భర్తీ కోసం మెగా డీఎస్సీ నోటిఫికేషన్‌ను గతనెల 29న రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన విషయం తెలిసిందే. దరఖాస్తుల సమర్పణకు వచ్చేనెల మూడో తేదీ వరకు గడువున్నది. సోమవారం నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు డీఎస్సీకి దరఖాస్తు చేసే అభ్యర్థులు ఫీజు చెల్లింపునకు అవకాశముంటుంది. దరఖాస్తు ఫీజు రూ.వెయ్యి చెల్లించాలి. గతంలో దరఖాస్తు చేసిన అభ్యర్థులు మళ్లీ దరఖాస్తు చేయాల్సిన అవసరం లేదని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. అయితే డీఎస్సీకి దరఖాస్తు చేసే అభ్యర్థుల వయోపరిమితిని ప్రభుత్వం సడలించింది. కనిష్ట వయోపరిమితి 18 నుంచి గరిష్ట వయోపరిమితి 46 ఏండ్ల వరకు ఉన్న అభ్యర్థులు డీఎస్సీకి దరఖాస్తు చేయొచ్చని సూచించింది. ప్రభుత్వ ఉద్యోగులకు ఐదేండ్లు, మాజీ సైనికులకు మూడేండ్లు, ఎస్సీ,ఎస్టీ,బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి ఐదేండ్లు, వికలాంగులకు పదేండ్లపాటు సడలింపునిస్తున్నట్టు ప్రకటించింది. డీఎస్సీ రాతపరీక్షలను ఆన్‌లైన్ విధానంలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీఆర్టీ)ను నిర్వహించాలని నిర్ణయించింది. మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, సంగారెడ్డి కేంద్రాల్లో రాతపరీక్షలను నిర్వహిస్తామని వెల్లడించింది. 5,089 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి గతేడాది సెప్టెంబర్ ఆరో తేదీన డీఎస్సీ నోటిఫికేషన్‌ను గత ప్రభుత్వం విడుదల చేయగా, 1,77,502 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారు. ఇతర వివరాలకు https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం జూన్ లేదా జులైలో డీఎస్సీ రాతపరీక్షలను నిర్వహించే అవకాశమున్నది.

తెలంగాణ పదకోశాన్ని ఆవిష్కరించిన శైలజ రామయ్యర్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ గ్రామాల్లో నిర్వహించే జాతర్లలో మాట్లాడే భాషకు అర్థం తెలిపే సాంస్కృతిక పదకోశాన్ని శనివారం హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో పర్యాటక, సాంస్కృతిక శాఖ ముఖ్య కార్యదర్శి శైలజ రామయ్యర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామీణ వారసత్వాన్ని భవిష్యత్ తరాలకు అందించేందుకు తెలంగాణ సాహిత్య అకాడమీ ఎన్నో వ్యయప్రయాసలకు ఓర్చి పదకోశాన్ని ముద్రించడం అభినందనీయమని పేర్కొన్నారు. గ్రామ జాతర్లలో పలికే భాషను వ్యవహారిక భాషగానే రాసి, మంచి గ్రంథాన్ని ప్రజల్లోకి తీసుకొచ్చిన రచయితలను, గ్రంథ సంపాదకులను, అభినందించారు. ఈ కార్యక్రమంలో పర్యాటక శాఖ సంచాలకులు కె. నిఖిల, తెలంగాణ సాహిత్య అకాడమీ కార్యదర్శి డాక్టర్ బాలాచారి, డాక్టర్ రాపోలు సుదర్శన్, తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్‌ను కలిసిన ఎంపీ వద్దిరాజు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శనివారం బీఆర్ఎస్ అధినేత కేసీఆర్‌ను హైదరాబాద్ నందినగర్‌లోని నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. రాజ్యసభ సభ్యునిగా తిరిగి అవకాశమిచ్చి ఆదరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. కుటుంబ సమేతంగా వెళ్లి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎంపీని కేసీఆర్ ఆశీర్వదించారు.

ప్రజావాణిలో మౌలిక సౌకర్యాలు

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ప్రజావాణిలో దూర ప్రాంతాలనుంచి వచ్చే ఫిర్యాదుదారులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా చేపట్టాల్సిన చర్యలను డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శనివారం పరిశీలించారు. ప్రస్తుతం ఉన్న సౌకర్యాలు, శాశ్వత పద్ధతిన కొనుగోలు చేయాల్సిన వస్తు సామాగ్రి. రాబోయే వేసవిని దృష్టిలో పెట్టుకుని ఫిర్యాదుదారులకు ఇబ్బందులు లేకుండా చేస్తున్న ఏర్పాట్లు తదితర వివరాలను ప్రజావాణి నోడల్ ఆఫీసర్ దివ్య దేవరాజన్ భట్టికి వివరించారు.

భవిష్యత్ తరాలకు త్యాగమూర్తుల చరిత్ర

- వారి విగ్రహాలను ప్రతిష్టిస్తాం : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

నవతెలంగాణ-కల్చరల్



కొమరంభీం, చాకలి ఐలమ్మ, దుదిళ్ల శ్రీపాదరావు వంటి తెలంగాణకు చెందిన ఎందరో త్యాగమూర్తుల గురించి భవిష్యత్ తరాలకు తెలియజేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. అలాంటి ప్రముఖుల విగ్రహాలను టాంక్‌బండ్ లేదా ప్రాధాన్యత ఉన్న స్థలాల్లో ప్రతిష్ఠించేందుకు మంత్రివర్గ ఉప సంఘం ఏర్పాటు చేసి నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ శాసనసభ సభాపతి దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి వేడుకలను తొలిసారిగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో శనివారం హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ప్రధాన వేదికపై ఘనంగా నిర్వహించారు. శ్రీపాదరావు పేరిట ఏర్పాటు చేసిన పురస్కారాలను విద్యావేత్త బాలలతకు, విన్నకోట రజనీకి, నర్తకి హిమంసికి సీఎం చేతుల మీదుగా బహూకరించారు. అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పివి.నరసింహారావు ప్రధానిగా దేశాన్ని ఆర్థిక సంక్షోభం నుంచి బయటపడేశారని గుర్తు చేశారు. ఆయన అనుచరుడిగా శ్రీపాదరావు అంచెలంచెలుగా ఎదిగారని చెప్పారు. ఆయనను సభాపతిగా అప్పటి ప్రతిపక్ష నాయకుడు ఎన్‌టీఆర్ కూడా ఆమోదించారన్నారు. ప్రస్తుతం శ్రీపాదరావు కుమారుడు శ్రీధర్‌బాబు ప్రభుత్వ పాలనలో కీలకంగా వ్యవహరిస్తున్నారని, మేడిగడ్డ సమస్యను ఎన్నికల ముందు వెలుగులోకి తెచ్చి రాహుల్‌గాంధీని అక్కడకు తీసుకెళ్లారని అన్నారు. కొందరిని తాను మేనేజ్‌మెంట్ కోటా అంటున్నా.. శ్రీధర్‌బాబు మాత్రం మెరిట్ కోటాగా గుర్తింపు పొందారని చమత్కరించారు.

శాసనమండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. శాసన సభలో సభ్యుల వ్యవహార శైలి గురించి అవగాహన కల్పించేందుకు ఇటీవల విడుదల చేసిన చెన్నమనేని రాజేశ్వరరావు ప్రసంగాల సంపుటిని అందరికీ అందిస్తే బాగుంటుందని, శ్రీపాదరావును ఆయన ఆదర్శ సభాపతిగా చెప్పారని గుర్తు చేశారు. సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకటరెడ్డి మాట్లాడుతూ.. కరీంనగర్ జిల్లా నుంచి ఏకైక కాంగ్రెస్ శాసన సభ్యునిగా శ్రీపాదరావు ఉన్న సందర్భంలో తాను కమ్యూనిస్ట్ పార్టీ శాసనమండలి సభ్యునిగా ఉన్నానని.. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన పూర్తిగా సహకరించారని చెప్పారు. ఆయన నిజమైన ఆజాత శత్రువు అన్నారు. శాసన మండలి సభ్యులు జీవన్‌రెడ్డి మాట్లాడుతూ.. దళిత పేద వర్గాల కోసం కృషి చేసిన శ్రీపాదరావును హత్య చేయటం పొరపాటుగా మావోయిస్టులు పత్రిక ప్రకటన విడుదల చేశారని తెలిపారు. శ్రీధర్‌బాబు తండ్రికి మించిన తనయునిగా ఎదగాలని ఆకాంక్షించారు. అంతకుముందు మంత్రి శ్రీధర్‌బాబు సభకు స్వాగతం పలుకుతూ.. తమ తండ్రి శ్రీపాదరావు జయంతిని అధికారికంగా రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్నందుకు ధన్యవాదాలు తెలిపారు. మంత్రి పి.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డి మంత్రివర్గ సమావేశాల్లో శ్రీధర్‌బాబు అభిప్రాయాలకు ప్రాధాన్యత ఇస్తారని తెలిపారు. శాసన సభాపతి గడ్డం ప్రసాద్‌రావు, మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్క, పలువురు శాసన సభ్యులు, మండలి సభ్యులు, కాంగ్రెస్ రాష్ట్ర ఇన్‌చార్జి దీపాదాస్, శ్రీపాదరావు సతీమణి జయ, బండ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచాభివృద్ధిలో మహిళల పాత్ర కీలకం

- అన్ని రంగాల్లోనూ పురుషులతో సమానంగా పోట : రాచకొండ సీపీ తరుణ్ జోషి

నవతెలంగాణ-సిటీబ్యూరో



ప్రపంచ అభివృద్ధిలో మహిళలు వారి వంతు పాత్ర నిర్వర్తిస్తున్నారని రాచకొండ సీపీ తరుణ్ జోషి అన్నారు. 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా రాచకొండ పోలీస్ కమిషనరేట్, రాచకొండ సెక్యూరిటీ కౌన్సిల్ ఆధ్వర్యంలో శనివారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఈసీఐఎల్ ఆఫీసర్స్ కాలనీ నుంచి ఎస్‌ఎఫ్సీ నగర్ వరకు 4 కిలోమీటర్ల వాక్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ.. స్త్రీ, పురుష సమానత్వం పునరుద్ధాటించడానికి, స్త్రీల పట్ల వివక్షను రూపుమాపే ఉద్దేశంతో ఈ వాకింగ్ కార్యక్రమం నిర్వహించామన్నారు. విద్య, వైద్య, శాస్త్ర సాంకేతిక రంగాలు, రక్షణ దళాలు వంటి అన్ని రంగాల్లోనూ మహిళలు పురుషులతో సమానంగా పోటీపడుతున్నారని తెలిపారు.

మహిళల పట్ల వివక్ష ప్రదర్శించడం తగదని, మహిళా హక్కులను కాపాడటం, గౌరవించడం ప్రతి పౌరుడి బాధ్యత అన్నారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఎంతో మంది మహిళలు పోలీస్ శాఖలో పనిచేస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో సమర్థవంతంగా వారి ప్రతిభను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ప్రతి రిక్రూట్‌మెంట్‌లోనూ ఉత్సాహంగా పాల్గొంటున్నారని తెలిపారు. రాచకొండ మహిళా సిబ్బంది సంక్షేమం కోసం అవసరమైన చర్యలు చేపడుతున్నామన్నారు. షీ టీమ్స్ ద్వారా సమాజంలో స్త్రీలకు ఎదురయ్యే వేధింపుల నుంచి రక్షణ కల్పిస్తున్నామని, మహిళలు, చిన్నారులు, వృద్ధులపై నేరాలకు పాల్పడే వారి మీద కఠిన చర్యలు తీసుకుంటున్నామని వివరించారు.

ఈ కార్యక్రమంలో డీసీపీ మల్కాజిగిరి పద్మజ, డీసీపీ (వుమెన్ సేఫ్టీ) ఉషా విశ్వనాథ్, డీసీపీ (ఎస్‌ఓటి) రమణ రెడ్డి, డీసీపీ (ఎస్‌ఓటి) మురళీధర్, డీసీపీ అడ్మిన్ ఇందిర, అదనపు డీసీపీ అడ్మిన్ శ్రీనివాసరెడ్డి, కుషాయిగూడ ఏసీపీ నరేష్ రెడ్డి, ఆర్‌కేఎస్‌సీ జాయింట్ సెక్రటరీ అనిల్ రాచమల్ల, ఆర్‌కేఎస్‌సీ వైస్ చైర్మెన్ వెంకటేష్ సంగం, జాయింట్ కార్యదర్శి రామ్, కోఆర్డినేటర్లు అర్చన మన్నె, శివ, నందిత, రజినీ, చీఫ్ కోఆర్డినేటర్ సావిత్రి, సూర్య పాల్గొన్నారు.

వేసవిలో ప్రతిరోజూ తాగునీటి సరఫరా

- అధికారులు అప్రమత్తంగా ఉండాలి
- రాష్ట్ర మంత్రి సీతక్క ఆదేశం

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్



రాష్ట్రవ్యాప్తంగా వేసవిలో ప్రజలకు ప్రతిరోజూ తాగునీటి సరఫరా చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అధికారులను ఆదేశించారు. తాగునీటి రిజర్వాయర్ల వారీగా ప్రస్తుతం ఉన్న నీటి నిలువలపై హైదరాబాద్‌లో సమీక్షించారు. రిజర్వాయర్లు, నదుల్లో అందుబాటులో ఉన్న నీటివనరులను నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు.

గ్రామీణ ప్రాంతాల్లో తాగునీటి సరఫరాపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. రాష్ట్రంలోని అన్ని మారుమూల గ్రామాలు, ఆవాసాలు, తండాలు, గుడాలకు ప్రతిరోజూ తాగునీటి సరఫరా జరిగేలా చూడాలని మంత్రి ఇంజినీర్లను ఆదేశించారు. ప్రత్యేకంగా ఉమ్మడి అదిలాబాద్, కరీంనగర్ జిల్లాలోని పంపుసెట్ల సమస్యను త్వరితగతిన పరిష్కరించాలని చెప్పారు. వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చీఫ్ ఇంజినీర్లకు సూచించారు. పైపులైన్లు పగిలిపోయినా, లీకైనా వెంటనే వాటిని మరమ్మత్తు చేసి నీటి సరఫరాను అదే రోజు పునరుద్ధరించాలని వివరించారు.

ఈ విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండకూడదని చెప్పారు. సీఎం స్పెషల్ డెవలప్మెంట్ ఫండ్‌లో తాగునీటి అవసరాల నిమిత్తం ప్రతి నియోజకవర్గానికి రూ. కోటి కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఇంజినీర్లు క్షేత్రస్థాయి అవసరాలను గమనించి నీటివనరులను జాగ్రత్తగా వినియోగించుకోవాలని అన్నారు. తాగునీటి సమస్య తలెత్తకుండా చూసుకోవాలని సూచించారు. తరచూ సమీక్షలు నిర్వహించాలని ఆదేశించారు. మండల స్థాయి మిషన్ భగీరథ ఇంజినీర్లు, పంచాయతీ కార్యదర్శులతో సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు. ఈ సమీక్షలో పంచాయతీరాజ్ ముఖ్యకార్యదర్శి సందీప్‌కుమార్ సుల్తానీయా, ఇంజినీర్ ఇన్ చీఫ్ కృపాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒకేషనల్ ఇంగ్లీష్ క్యాంపును నాంపల్లిలోనే నిర్వహించాలి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఇంటర్మీడియెట్ ఒకేషనల్ ఇంగ్లీష్ క్యాంపును హైదరాబాద్‌లోని నాంపల్లిలోనే నిర్వహించాలని ఒకేషనల్ అధ్యాపకుల సంఘం నాయకులు పీటర్ మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అందరితోపాటు ఒకేషనల్ ఇంగ్లీష్ అధ్యాపకులకు ఆర్డర్లను పంపాలని శనివారం ఒక ప్రకటనలో కోరారు. మూల్యాంకనం రెమ్యూనరేషన్ ఒక జవాబుపత్రానికి రూ23.66 ఉండేదనీ, దాన్ని రూ.30కి పెంచాలని తెలిపారు. రూ.800 ఉన్న డీఏను రూ.వెయ్యికి పెంచాలని డిమాండ్ చేశారు. గతేడాది మూల్యాంకనం నుంచి ఎడిట్ కోసమని కోత విధించిన రూ.మూడు వేలను ఖాతాల్లో జమ చేయాలని కోరారు. రెమ్యూనరేషన్‌ను నెలలకొద్దీ ఆలస్యం చేయకుండా క్యాంపు పూర్తయిన వెంటనే నగదు రూపంలో చెల్లించాలని సూచించారు.

మోడల్ స్కూళ్లలో ప్రవేశాల గడువు 11 వరకు పొడిగింపు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలోని మోడల్ స్కూళ్లలో 2024-25 విద్యాసంవత్సరంలో ఆరో తరగతిలో మొత్తం సీట్లతోపాటు ఏడు నుంచి పదో తరగతి ప్రవేశాలకు సంబంధించి ఖాళీ సీట్ల భర్తీ కోసం ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ గడువును ప్రభుత్వం ఈనెల 11వ తేదీ వరకు పొడిగించింది. ఈ మేరకు మోడల్ స్కూళ్ల అదనపు సంచాలకులు ఎస్ శ్రీనివాసాచారి శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలోని 194 మోడల్ స్కూళ్లలో ఆంగ్ల మాధ్యమంలో బోధన ఉంటుందని తెలిపారు. ఆరో తరగతిలో ఒక్కో పాఠశాలలో వంద సీట్లు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఏడు నుంచి పదో తరగతి వరకు ఖాళీ సీట్లు భర్తీ చేస్తామని పేర్కొన్నారు. ఓసీలు రూ.200, ఎస్సీ,ఎస్టీ,బీసీ, వికలాంగులు, ఈడబ్ల్యూఎస్ విద్యార్థులు రూ.125 దరఖాస్తు ఫీజు చెల్లించాలని కోరారు. ఇతర వివరాల కోసం http://telanganams.cgg.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు.

ఇంటర్ పరీక్షకు 14,481 మంది గైర్హాజరు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ ద్వితీయ సంవత్సరం విద్యార్థులకు శుక్రవారం ఇంగ్లీష్ పేపర్-2 పరీక్షను నిర్వహించామని ఇంటర్ బోర్డు కార్యదర్శి శృతి ఓజా శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరీక్షకు 4,49,868 మంది దరఖాస్తు చేయగా, 4,35,387 (96.79 శాతం) మంది విద్యార్థులు హాజరయ్యారని వివరించారు. 14,481 (3.21 శాతం) మంది విద్యార్థులు గైర్హాజరయ్యారని పేర్కొన్నారు. జనగామలో ఇద్దరు, ఖమ్మంలో ఒకరు కలిపి ముగ్గురు విద్యార్థులపై మాల్‌ప్రాక్టీస్ కేసులను నమోదు చేశామని తెలిపారు. ఇంటర్ ద్వితీయ సంవత్సరం ఇంగ్లీష్ పరీక్షకు సెట్ సీ ప్రశ్నాపత్రాన్ని ఎంపిక చేశామని వివరించారు. మేడ్చల్ మల్కాజిగిరి, యాదాద్రి భువనగిరి, సిద్ధిపేట, రంగారెడ్డి, హైదరాబాద్ జిల్లాల్లో ఇంటర్ బోర్డు నుంచి పరిశీలకులు వెళ్లి పరీక్షను పరిశీలించారని పేర్కొన్నారు. ఈ పరీక్ష ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తకుండా జరిగిందని తెలిపారు.

హామీలను ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలు

- బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఎన్నికల్లో ప్రజలకిచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకే కాంగ్రెస్ తప్పుడు ప్రచారాలకు పాల్పడుతోందని బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. శనివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ నగరంలోని ఆర్మీ స్థలాల్లో నిర్మించతలపెట్టిన ఎలివేటెడ్ కారిడార్లు గత సర్కార్ హయాంలో కొలిక్కి రాగా, వాటిని తమ ఘనతగా రేవంత్ సర్కార్ చెప్పుకుంటోందని ఆరోపించారు. ఉద్యోగ నియామకాల్లో సైతం చివరి దశలో ఉన్న వాటికి నియామక పత్రాలిచ్చి తామే ఇచ్చామని ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని విమర్శలు గుప్పించారు. ఇప్పటికైనా వాస్తవాలను ప్రజలకు చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అనిల్ కూర్మాచలం తదితరులు పాల్గొన్నారు.

సదానందానికి వరంగల్ ఎంపీ టికెట్ కేటాయించండి

- ఖర్గేకు ఆలిండియా పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ లేఖ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

పార్లమెంట్ ఎన్నికల్లో వరంగల్ ఎంపీ స్థానాన్ని ఇంజినీర్ సదానందం పేరు పరిశీలించాలని పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ ఏఐసీసీ అగ్రనేతలను కోరింది. ఈమేరకు శనివారం ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గేకు ఆలిండియా పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ లేఖ రాసింది. దేశంలోని విద్యుత్ సంస్థల ప్రయివేటీకరణ, విద్యుత్ సవరణ బిల్లును వ్యతిరేకించినందుకు కాంగ్రెస్ పార్టీకి, అసోసియేషన్ ఆల్ ఇండియా చైర్మెన్ శైలేంద్ర దూబేకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర పవర్ ఇంజినీర్స్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్‌గా ఆయన సేవలు అందిస్తున్నారని పేర్కొన్నారు. వరంగల్ పార్లమెంట్ స్థానంలో ఆయన్ను కాంగ్రెస్ అభ్యర్థిగా ప్రకటించాలని కోరారు. ఎస్సీల్లో బలమైన సామాజిక వర్గానికి చెందిన వక్తిగా అన్ని వర్గాల మద్దతు ఉందని తెలిపారు. లోక్‌సభ పరిధిలో విద్యుత్ ఇంజినీర్లు, ఉద్యోగులు, పెన్షనర్లకు, సింగరేణి, ఆర్టీసీ, రెవిన్యూ శాఖల మద్దతు ఆయనకు ఉందని పేర్కొన్నారు.

రాష్ట్రానికి ఐఐహెచ్‌టీ మంజూరు

మంత్రి తుమ్మల

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్ర ప్రభుత్వ విజ్ఞప్తిమేరకు కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ (ఐఐహెచ్‌టీ) మంజూరు చేసిందని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శనివారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆ సంస్థలను రాష్ట్రంలో ఏర్పాటు చేయడం వల్ల తెలంగాణలోని విద్యార్థులు ఇక్కడే టెక్నికల్ డిగ్రీ, డిప్లొమా కోర్సులను పూర్తి చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

చనిపోయినా వేలిముద్ర కావాలట..!

- కార్మిక సంక్షేమ శాఖ కార్యాలయాల్లో సాంకేతిక చిక్కులు
- రోజుకు ఐదారు కూడా క్లియర్ అవ్వని క్లెయిమ్‌లు
- మీసేవల్లో చిన్న తప్పుకు రోజుల తరబడి సైట్‌లోనే అప్లికేషన్
- కమిషనర్ దృష్టికి సమస్యలు.. ఇంకా నో క్లియరెన్స్

నవతెలంగాణ- ఖమ్మం ప్రాంతీయ ప్రతినిధి



తెలంగాణ ప్రభుత్వ కార్మికశాఖ కార్యాలయాలు సాంకేతిక సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి. సైట్ ఓపెన్ కావడం కష్టతరంగా మారింది. రోజుకు ఐదారు క్లెయిమ్‌లు చేయడం కూడా సాధ్యం కావడం లేదనే మాట వినిపిస్తోంది. వేలిముద్ర ప్రధాన సమస్యగా ఉంది. చనిపోయిన కార్మికుని కుటుంబం పరిహారం కోసం దరఖాస్తు చేసుకుంటే.. మరణించిన ఆ కార్మికుని వేలిముద్ర కావాలని సైట్ అడుగుతుండటం విస్తుగొల్పుతోంది. ఇలాంటివెన్నో చిత్ర విచిత్ర సాంకేతిక సమస్యలతో కార్మికులు పరిహారాన్ని సకాలంలో పొందలేకపోతున్నారు. కొత్త కార్మికుల నమోదు కూడా సమస్యగా ఉంది.

దాదాపు 15 రోజుల కిందట లేబర్ ఆఫీసర్లతో కమిషనర్ హైదరాబాద్‌లో సమావేశం నిర్వహించారు. దీనిలో అసిస్టెంట్ కమిషనర్లు, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్లు సాంకేతిక సమస్యలను కమిషనర్ కృష్ణ ఆదిత్య దృష్టికి తీసుకెళ్లారు. ఆ తర్వాత ఆయన మేడారం జాతర ఏర్పాట్లలో ఉండటంతో ఈ విషయంపై దృష్టి సారించలేకపోయారు. గత ప్రభుత్వ హయాంలో అసలు లేబర్ కమిషనర్ లేకపోవడం.. ఇన్‌చార్జి కమిషనర్‌గా నదీమ్ అహ్మద్ దీనిపై శ్రద్ధ చూపకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా లేబర్ కార్యాలయాలు సమస్యల్లో కొట్టుమిట్టాడుతున్నాయి.

మీ సేవల్లో చిన్నతప్పు జరిగినా ఇక అంతే..!

మీ సేవల్లో ఆన్‌లైన్ అప్లికేషన్ నమోదు సందర్భంగా ఏ చిన్న పొరపాటు జరిగినా రోజుల తరబడి సైట్‌లో అది పెండింగ్‌లో ఉంటోంది. చాలామంది మీ సేవ నిర్వాహకుల అవగాహన రాహిత్యం, నిర్లక్ష్యం కారణంగా సాంకేతిక పొరపాట్లు చోటుచేసుకుంటున్నాయని బాధితులు అంటున్నారు. ఓ అప్లికేషన్‌కు పొందుపరచాల్సిన డాక్యుమెంట్లన్నింటినీ వారు అప్‌లోడ్ చేయట్లేదు. మేల్/ఫీమేల్ కూడా ఒక్కోసారి తప్పుగా నమోదు చేస్తున్నారు. ఉదాహరణకు ఫామ్-27 భవన నిర్మాణ కార్మికునిగా నమోదుకు రెండో పేజీని మీసేవల్లో స్కాన్ చేయట్లేదు. దీనివల్ల ఆ అప్లికేషన్‌లు రిజక్ట్ అవుతున్నాయి. ఎస్ఏసీ మహిళలకు పంపిణీ చేసే కుట్టుమిషన్‌ల విషయంలోనూ కొన్ని సందర్భాల్లో ఫీమేల్ బదులు మేల్ అని పడటంతో అవి మంజూరు కావట్లేదు. ఎలాగూ ఇచ్చేది మహిళలకే కాబట్టి ఫీమేల్ ఆప్షన్ ఒకటి ఉంటే సరిపోతుంది కదా..! అని కొందరు ప్రశ్నిస్తున్నారు. ఏమైనా అప్‌డేట్ చేయాల్సి వస్తే లేబర్ ఆఫీసర్ పరిధిలో జరిగితే కొంత సమయం కలిసి వస్తుంది. అలా కాకుండా నేరుగా సంక్షేమ బోర్డుకు పంపాల్సి వచ్చే సరికి తీరని జాప్యం అవుతోంది. లేటెస్టు సిస్టమ్స్, ప్రింటర్స్ వంటివేవీ కార్మికశాఖ కార్యాలయాల్లో అందుబాటులో లేకపోవడం కూడా సమస్యగా మారింది.

ఒక్క బైట్ మించినా డౌటే..!

అప్లికేషన్‌లను అప్‌లోడ్ చేసే క్రమంలో ఒక్క కిలో బైట్ (కేబీ) మించినా దానిని సిస్టమ్ తీసుకోదు. కొత్త కార్మికుల రిజిస్ట్రేషన్ సందర్భంలో రెండు పేజీలు స్కాన్ చేస్తే 75 కేబీలకు మించి ఫైల్ సైజ్ వస్తుండటంతో మీసేవ నిర్వాహకులు ఒక పేజీ మాత్రమే అప్‌లోడ్ చేసి వదిలేస్తున్నారు. దీనివల్ల ఆ అప్లికేషన్ నమోదు కావడం లేదు. అలా కాకుండా వాటిని కనీసం 10 మెగా బైట్స్ (ఎంబీ)లోకి అయినా మార్చాలనే ప్రతిపాదనను కమిషనర్‌తో మీటింగ్‌లో లేబర్ ఆఫీసర్లు ఉంచినట్టు సమాచారం. ఖమ్మం జిల్లాలో నాలుగు సర్కిల్స్ ఉండగా, నెలకు 1200 అప్లికేషన్స్ వస్తుంటాయి. రోజుకు 30 వరకు అప్‌లోడ్ చేయాల్సి ఉండగా సాంకేతిక కారణాలతో ఐదారుకు మించి ఆన్‌లైన్ కావట్లేదు. ఫలితంగా రాత్రిళ్లు కూడా కార్మిక శాఖ ఉద్యోగులు పనిచేయాల్సి వస్తోంది. పోలీసుస్టేషన్స్‌లో జరిగే పొరపాట్ల కారణంగా కొన్ని క్లెయిమ్‌లు అప్‌లోడ్ కావడం లేదు. సిబ్బంది సరిగా లేకపోవడం కూడా ఇబ్బందికరంగా మారింది. రాష్ట్రవ్యాప్తంగా నెలకు 15వేలకు పైగా క్లెయిమ్‌లకు దరఖాస్తులు వస్తున్న దృష్ట్యా సాంకేతిక సమస్యలను పరిష్కరించడంతోపాటు వాటికి తగిన సంఖ్యలో కంప్యూటర్ ఆపరేటర్లను ఏర్పాటు చేయాలనే డిమాండ్‌లు కార్మిక సంఘాల నుంచి వినిపిస్తున్నాయి.

సహాయ కమిషనర్ చేతిలోనే..

ధరణిలో ఏ చిన్న సమస్య ఉన్నా కలెక్టర్‌కు మాత్రమే లాగిన్ అయ్యే అధికారం ఉన్నట్టే.. లేబర్ ఆఫీసులోనూ సహాయ కమిషనర్‌కు మాత్రమే ఆ అథారిటీ ఉంది. ఒక జిల్లా సహాయ కమిషనర్ రెండు, మూడు జిల్లాలకు ఇన్‌చార్జీగా వ్యవహరించాల్సి రావడంతో అక్కడున్న ఏఎల్‌వోలలో ఒకరికి ఆ బాధ్యత అప్పగించడంతో అవినీతికి ఆశ్రయం ఇచ్చినట్టు అవుతుందనే ఆరోపణలున్నాయి. ఉమ్మడి ఖమ్మం, వరంగల్, కరీంనగర్, ఆదిలాబాద్ జిల్లాలకు ఒక జాయింట్ కమిషనర్ మాత్రమే ఉన్నారు. సాంకేతిక సమస్యలతోపాటు పనిలో జాప్యం జరుగుతున్న నేపథ్యంలో కార్మికులకు ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలను పరిష్కరించాలని కార్మిక సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

నవతెలంగాణపై స్పందన
ఫోన్ చేయాల్సిన నంబరు : 9490099016

పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నవతెలంగాణలో మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తెస్తే.. పత్రికకు మరింత పదునుపెట్టే వీలుంటుంది. ఆదివారం మినహా ప్రతి రోజూ మధ్యాహ్నం 12 నుంచి సాయంత్రం 6 గంటలవరకూ పత్రికపై మీ అభిప్రాయాలను 9490099016కు తెలియచేయవచ్చు. మీరు చెప్పేది స్పష్టంగా, సూటిగా, క్లుప్తంగా ఉండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగపడుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే మా అడ్రస్ : స్పందన, నవతెలంగాణ తెలుగు డైలీ, ఎం.హెచ్ భవన్, ప్లాట్ నెం.21/1, ఆజామాబాద్, ఆర్టీసీ కళ్యాణ మండపం దగ్గర, బాగ్‌లింగంపల్లి, హైదరాబాద్ - 20.

బీజేపీ తొలి జాబితాలో
తెలంగాణ నుంచి 9మంది

(మొదటిపేజీ తరువాయి)

కల్పించింది. శనివారం బీజేపీ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వినోద్ తావ్డే అభ్యర్థుల పేర్లను ప్రకటించారు. 2024 లోక్‌సభ ఎన్నికల్లో ఎన్డీఏ కూటమి 400 సీట్లు గెలవడమే లక్ష్యంగా పెట్టుకున్నట్టు తెలిపారు. ఇందులో బీజేపీకి సొంతగా 370 సీట్లు వస్తాయని ధీమా వ్యక్తం చేశారు. ఈ ప్రాతిపాదికన మొదటి జాబితాలో మొత్తం 195 మంది అభ్యర్థులను ఎంపిక చేసినట్టు తెలిపారు. ఈ జాబితాలో 28 మంది మహిళలు, యువకులకు 47 స్థానాలు , ఎస్సీలకు 27, ఎస్టీలకు18 స్థానాల్లో అవకాశం కల్పించినట్టు చెప్పారు. యూపీలోని వారణాసి నుంచి ప్రధాని మోడీ మూడోసారి బరిలోకి దిగుతున్నట్టు వెల్లడించారు. అలాగే గుజరాత్ లోని గాంధీ నగర్ నుంచి మరోసారి కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పోటీ చేయనున్నట్టు తెలిపారు. కేంద్ర మంత్రులు రాజ్ నాథ్ సింగ్, స్మృతి ఇరానీ, గజేంద్ర సింగ్ షెకావత్, రాజీవ్ చంద్ర శేఖర్, మన్ సుఖ్ మాండవీయ, సాధ్వీ నిరంజన్ జ్యోతి, అర్జున్ ముండా, కిరణ్ రిజూజ్, మనోజ్ తివారి, పురుషోత్తం రూపాలా, జితేంద్ర సింగ్, జ్యోతిరాధిత్య సింధియా పలువురు కేంద్ర మంత్రులు ఉన్నారు. అలాగే విధిష నుంచి మధ్య ప్రదేశ్ మాజీ సీఎం శివరాజ్ సింగ్ చౌహాన్, డిబ్రూగర్ నుంచి అస్సాం మాజీ సీఎం సర్బానంద సోనోవాల్ లకు అవకాశం కల్పించారు. న్యూఢిల్లీ నుంచి కేంద్ర మంత్రి మీనాక్షి లేఖిని పక్కన పెట్టి... సుష్మా స్వరాజ్ కుమార్తె బన్సూరి స్వరాజ్ కు అధిష్టానం అవకాశం ఇచ్చింది. అలాగే సినీ నటుల్లో హేమామాలిని మరోసారి మథుర నుంచి బరిలో నిలపగా, కేరళ లోని త్రిసూర్ స్థానం నుంచి నటుడు సరేశ్ గోపీకి సీటు కేటాయించారు.

మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది మంది

మొదటి జాబితాలో తెలంగాణ నుంచి తొమ్మిది స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. 2019లో రాష్ట్రం నుంచి మొత్తం నలుగురు గెలవగా... తొలి జాబితాలో కేవలం ముగ్గురు సిట్టింగ్ లకు మాత్రమే అవకాశం కల్పించారు. ఇందులో సికింద్రాబాద్ నుంచి కిషన్ రెడ్డి, కరీంనగర్ నుంచి బండి సంజయ్, నిజామాబాద్ నుంచి అర్వింద్ పేర్లను అధిష్టానం నిర్ణయించింది. అయితే అదిలాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీగా ఉన్న సోయం బాపురావు స్థానాన్ని మాత్రమే పెండింగ్ లో పెట్టింది. ఇక చేవెళ్ల నుంచి మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, భువనగిరి నుంచి నుంచి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్, హైదరాబాద్ నుంచి సినీ హీరోయిన్ మాధవి లతలకు అవకాశం దక్కింది. అలాగే మల్కాజ్ గిరి స్థానానికి అత్యధిక మంది అభ్యర్థుల పోటీ పడినా... ఈటల రాజేందర్ వైపే అధిష్టానం మొగ్గు చూపింది. ఇక ఇటీవల పార్టీలో చేరిన బీఆర్ఎస్ ఎంపీలకు బీజేపీ సీట్లు కేటాయించింది. నాగర్ కర్నూల్ నుంచి సిట్టింగ్ ఎంపీ పొతుగంటి రాములు కుమారుడికి ఈ స్థానం కేటాయించింది. అలాగే జహీరాబాద్ నుంచి సిట్టింగ్ ఎంపీ బిబి పాటిల్ కు ప్రాధాన్యత ఇచ్చింది.

తొమ్మిది మందిలో నలుగురు బీఆర్ఎస్ నుంచే

బీజేపీ ప్రకటించిన తొమ్మిది మంది అభ్యర్థుల్లో నలుగురు కారు దిగి కమలం గూటికి చేరిన వారే కావడం గమనార్హం. కేసీఆర్ మంత్రి వర్గంలో ఈటల రాజేందర్ రెండు సార్లు మంత్రిగా పని చేయగా... అంతర్గత కలహాల కారణంగా ఆయన ఆ పార్టీని వీడారు.2019 ఎన్నికల ముందే చేవెళ్ల మాజీ ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి కారు దిగారు. ఆ తర్వాత కాంగ్రెస్ లో చేరి... ఫైనల్ గా బీజేపీ కండువా కప్పుకున్నారు. అలాగే 2014 లో భువనగిరి నుంచి బీఆర్ఎస్ ఎంపీగా గెలిచిన బూర నర్సయ్య గౌడ్ సైతం, మారిన పరిణామాలతో బీజేపీలో చేరారు. ఇక 2014, 2019 లోక్‌సభ ఎన్నికల్లో రెండు సార్లు బిబి పాటిల్ కారు గుర్తుపై గెలవగా, 2019 లో గులాబీ పార్టీ నుంచి ఎంపీ రాములు లోక్‌సభలో అడుగు పెట్టారు. అయితే ఈ నేతలిద్దరు సరిగ్గా నాలుగు రోజుల క్రితమే బీజేపీలో చేరారు. ఇందులో రాములు తన కుమారుడు భరత్ కు సీటు దక్కించుకోగా... బిబి పాటిల్ కమలం గుర్తుపై తొలిసారి జహీరాబాద్ స్థానం నుంచి బరిలో దిగబోతున్నారు. వీళ్లే కాకుండా ప్రస్తుతం మహబూబ్ నగర్ నుంచి సీటు ఆశిస్తోన్న జితేందర్ రెడ్డి కూడా బీఆర్ఎస్ నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం.

18 రాష్ట్రాలు, యూటీలు

మొదటి జాబితాలో మొత్తం 18 రాష్ట్రాలు, యూటీలకు చెందిన అభ్యర్థులను బీజేపీ ప్రకటించింది. ఇందులో అత్యధికంగా ఉత్తర ప్రదేశ్ నుంచి 51 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించారు. అలాగే పశ్చిమ బెంగాల్ 20, మధ్యప్రదేశ్ 24, గుజరాత్ 15, రాజస్థాన్ 15, కేరళ 12, జార్ఖండ్ 11, అసోం 11, ఛత్తీస్‌గడ్ 11, తెలంగాణ 9, ఢిల్లీ 5, ఉత్తర ఖండ్ 3, జమ్మూ కాశ్మీర్ 2, అరుణాచల్ ప్రదేశ్ 2, అండమాన్ 1, దాద్రానగర్ హవేలి1, గోవా 1, త్రిపుర 1 స్థానాలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించారు.

తెలంగాణ బీజేపీ ఎంపీ అభ్యర్థుల ఫస్ట్ లిస్ట్

1) సికింద్రాబాద్ - కిషన్ రెడ్డి
2) కరీంనగర్ - బండి సంజయ్
3) నిజామాబాద్-ధర్మపురి అరవింద్
4) మల్కాజ్ గిరి- ఈటల రాజేందర్
5) భువనగిరి- బూర నర్సయ్య గౌడ్
6) చేవెళ్ల- కొండ విశ్వేశ్వర్ రెడ్డి.
7) నాగర్ కర్నూల్ (ఎస్సీ)-పోతుగంటి భరత్
8) జహీరాబాద్-బిబి పాటిల్
9) హైదరబాద్- మాధవి లత

బిజినెస్

ఎంఎస్ఎంఈలను గ్లోబల్ ఎగుమతిదారులుగా మార్చుతాం
చిన్న పరిశ్రమలకు సాధికారత కల్పిస్తాం :టీఎస్ఐఐసీ ఎండీ వెల్లడి

హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం 100 మంది ఎంఎస్ఎంఈలను గ్లోబల్ ఎక్స్‌పర్ట్ చాంపియన్‌లుగా మార్చాలని లక్ష్యంగా పెట్టుకుందని టీఎస్ఐఐసీ వైస్ చైర్మెన్, ఎండీ విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు. కొత్త ప్రభుత్వం ఈ రంగానికి అత్యంత ప్రాధాన్యతనిస్తూ.. సాధికారత కల్పించాలని నిర్దేశించుకుందన్నారు. ఫెడరేషన్ ఆఫ్ తెలంగాణ ఛాంబర్స్ ఆఫ్ కామర్స్ అండ్ ఇండస్ట్రీ (ఎఫ్‌టీసీసీఐ) శనివారం హైదరాబాద్‌లో నిర్వహించిన ఎంఎస్ఎంఈ కాన్లేవ్ సదస్సులో ఆయన మాట్లాడుతూ.. పరిశ్రమల అంశంలో ఏదైనా ప్రధాన నిర్ణయాలు తీసుకుంటే అవి ఎంఎస్ఎంఈలకు సంబంధించినవే ఉంటాయన్నారు. కేంద్ర రక్షణ శాఖ మాజీ సహాయ మంత్రి పల్లం రాజు మాట్లాడుతూ.. మన పొరుగు దేశం చైనాను అందుకోవడానికి పోటీ పడాలని అన్నారు. మనం కార్మికులను చూసుకునే విధానం, పని వాతావరణాన్ని మంచిగా ఉంచుకోవడం ముఖ్యమన్నారు. ఎంఎస్ఎంఈలను చులకన భావం సరికాదని ఎఫ్‌టీసీసీఐ ప్రెసిడెంట్ మీలా జయదేవ్ అన్నారు. ఈ సమావేశంలో ఎఫ్‌టీసీసీఐ బ్యాంకింగ్, ఫైనాన్స్, ఇన్సూరెన్స్ కమిటీ చైర్మెన్ ప్రేమ్‌చంద్ కంకారియా, ఎస్బీఐ జీఎం మంజూ శర్మ తదితరులు పాల్గొన్నారు.

బ్యాటరీ స్మార్ట్‌తో క్వాంటమ్ ఎనర్జీ ఒప్పందం

హైదరాబాద్ : నగర కేంద్రంగా పని చేస్తోన్న క్వాంటమ్ ఎనర్జీ తాజాగా బ్యాటరీ స్మార్ట్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్టు తెలిపింది. తన ద్వి, త్రి చక్ర విద్యుత్ వాహనాల్లో వాహనాల్లో బ్యాటరీల మార్పునకు మద్దతు కోసం జట్టు కట్టినట్టు తెలిపింది. బ్యాటరీ స్మార్ట్‌కు 25 నగరాల్లో 900 పైగా నెట్‌వర్క్‌ను కలిగి ఉంది. ఆయా సెంటర్లలో తమ వినియోగదారులకు రెండు నిమిషాల్లో బ్యాటరీ మార్చి ఇవ్వడానికి ఈ భాగస్వామ్యం దోహదం చేయనుందని క్వాంటమ్ ఎనర్జీ పేర్కొంది.

భారత యాప్‌లను తొలగించడం తప్పు
గూగుల్ ప్లే స్టోర్‌పై కేంద్ర మంత్రి ఆగ్రహం

న్యూఢిల్లీ : గూగుల్ తన ప్లే స్టోర్ నుంచి 10 భారతీయ యాప్‌లను తొలగించాలనే చర్య తప్పని కేంద్ర ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ అన్నారు. అభివృద్ధి చెందుతున్న స్టార్టప్‌లను కాపాడుకోవాల్సిన బాధ్యత ఎంతైనా ఉందన్నారు. గూగుల్ అధికారులతో చర్చ జరిపిన తరువాత సానుకూలమైన ఫలితం రావచ్చని, తప్పకుండా ఈ కంపెనీలను రక్షించడానికి చర్యలు తీసుకుంటామన్నారు. ఈ విషయమై టెక్ కంపెనీ, సంబంధిత స్టార్టప్‌ల ప్రతినిధులతో సోమవారం భేటీ కానున్నామని మంత్రి తెలిపారు. సర్వీస్ ఫీజు చెల్లింపులపై వివాదాల నేపథ్యంలో గూగుల్ భారతీయ కంపెనీల యాప్‌లను తొలగించాలని నిర్ణయించింది. ఇందులో మాట్రిమోనీ.కామ్, షాదీ.కామ్, ఇన్ఫోఎడ్జ్, అన్‌అకాడమీ, ఆహా, డిస్నీ హాట్‌స్టార్, ట్రూలీ మ్యాడ్లీ, క్వాక్‌క్వాక్, స్టేజ్, కుటుంబ్, టెస్ట్‌బుక్ ఉన్నాయి.

ప్రత్యేక సెషన్‌లో మార్కెట్లకు లాభాలు

ముంబయి : భారత స్టాక్ మార్కెట్లలో శనివారం నిర్వహించిన ప్రత్యేక సెషన్‌లో లాభాలను నమోదు చేశాయి. సెన్సెక్స్ 61 పాయింట్లు పెరిగి 73,806కు చేరింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 40 పాయింట్లు లాభపడి 22,378 వద్ద ముగిసింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండూ కొత్త జీవన కాల గరిష్టాలకు చేరాయి. ఉదయం 9.15 గంటల నుంచి 10 గంటల వరకు తొలి సెషన్ జరగ్గా.. ఉదయం 11.30 నుంచి 12.30 మధ్య మరో సెషన్‌ను నిర్వహించారు. ప్రాథమిక సైట్‌లో ఏమైనా లోపాలు తలెత్తితే ఎదుర్కొనే సన్నద్ధతను పరీక్షించేందుకు ఈక్విటీ, ఈక్విటీ డెరివేటివ్ విభాగాల్లో ప్రత్యేక ట్రేడింగ్ సెషన్‌ను నిర్వహించాయి. తొలుత ప్రాథమిక సైట్‌లో ట్రేడింగ్ జరపగా.. తర్వాత డిజాస్టర్ రికవరీ సైట్‌లో ట్రేడింగ్ జరిపారు.

అత్యధికంగా 98.6 శాతం క్లయిమ్‌ల సెటిల్‌మెంట్
ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ వెల్లడి

ICICI PRUDENTIAL LIFE INSURANCE

ముంబయి : ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో బీమా పరిశ్రమలోనే తమ సంస్థ అత్యుత్తమ క్లెయిమ్ సెటిల్‌మెంట్ నిష్పత్తిని నమోదు చేసిందని ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ లైఫ్ ఇన్స్యూరెన్స్ తెలిపింది. పాలసీదారుడు అకాల మరణం చెందితే కుటుంబాలకు ఆర్థిక మద్దతును నిర్ధారించడానికి ఇది తమ సంస్థ చేసిన వాగ్దానం అని పేర్కొంది. గడిచిన డిసెంబర్ త్రైమాసికంలో 98.52 శాతం క్లెయిమ్‌ల పరిష్కరించినట్టు తెలిపింది. 2023 జూన్‌తో ముగిసిన తొలి త్రైమాసికంలో 98.10 శాతం, రెండో త్రైమాసికంలో 98.14 శాతం క్లెయిమ్‌లను సెటిల్ చేశామని పేర్కొంది.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు (10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	- 64,090	▲	930
22 క్యారెట్లు	- 58,750	▲	850
కిలో వెండి	- 77,000	▲	800



చికెన్ ధరలు హైదరాబాద్ బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ.	126
రిటైల్ (లైవ్)	రూ.	148
స్కిన్‌తో	రూ.	215
స్కిన్‌లెస్	రూ.	244

టీపీసీసీ @15
రాహుల్ ఫార్ములా ఇదేనా?

- రేసు గుర్రాలపై ఫోకస్
- సామాజిక సమీకరణాలకు పెద్దపీట
- బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెక్
- కాంగ్రెస్‌లో టికెట్ల కోసం పోటాపోటీ

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో అధికార కాంగ్రెస్ రాజకీయంగా మరింత పట్టు బిగిస్తున్నది. ఒకవైపు లోక్‌సభ ఎన్నికల కోసం తనను తాను అంతర్గతంగా సమాయత్తం చేసుకుంటూనే...మరోవైపు బీజేపీ, బీఆర్ఎస్‌కు చెక్‌పెట్టేందుకు ఆపార్టీ ద్విముఖ వ్యూహాన్ని అనుసరిస్తున్నది.వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నది. అందులో భాగంగా రాష్ట్రంలో 15 ఎంపీ స్థానాలను సాధించేలా లక్ష్యాన్ని నిర్దేశించుకుంది. ఆ లక్ష్యాన్ని చేరుకునేందుకు ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీ ఫార్ములాను పార్లమెంటు ఎన్నికల్లోనూ ప్రయోగించేందుకు ప్లాన్ చేస్తున్నది. అసెంబ్లీ ఎన్నికల్లో అనుసరించిన అభ్యర్థుల ఎంపిక విధానాన్ని రానున్న పార్లమెంటు ఎన్నికల్లోనూ కొనసాగించేలా పార్టీ అధ్యక్షులు, సీఎం రేవంత్‌రెడ్డి వ్యూహరచన చేస్తున్నారు. అందులో భాగంగా బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఎదుర్కొనేందుకు దూకుడు ప్రదర్శించాలని ఆయన భావిస్తున్నారు. ఆ రెండు పార్టీల అభ్యర్థులను ఎదుర్కొని నిలబడ గలిగే సత్తా ఉన్న వారికే బీఫామ్ ఇవ్వాలని యోచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఎంపీ అభ్యర్థుల ఎంపిక ఆ పార్టీ నేతలకు సవాల్‌గా మారింది. ఒక రకంగా చెప్పాలంటే ఎన్నికల్లో రేసు గుర్రాలకు అత్యంత ప్రాధాన్యత ఉండబోతుందనే గ్రీన్ సిగ్నల్ ఇస్తున్నది. ఈమేరకు దీనిపై వారు ప్రాథమికంగా కసరత్తు మొదలు పెట్టినట్టు తెలిసింది. అభ్యర్థుల ఎంపిక నేపథ్యంలో కాంగ్రెస్‌కు అనేక సవాళ్లు ఎదురవుతున్నాయని పార్టీ నేతలు చెబుతున్నారు. నేతల సీనియార్టీ, సామాజిక సమీకరణాలు, ఆయా జిల్లాల్లో వారికున్న ప్రాధాన్యత, స్థానిక రాజకీయ పరిస్థితులను పరిగణనలోకి తీసుకోవాల్సి వస్తున్నది. దీంతోపాటు బీజేపీ, బీఆర్ఎస్ అభ్యర్థుల బలాలను అంచనా వేయాల్సి వస్తున్నదని పార్టీ సీనియర్ నేత ఒకరు తెలిపారు. వచ్చే ఎన్నికల్లో దేశ వ్యాప్తంగా బీజేపీని ఓడించడం కాంగ్రెస్‌కు ఒక ప్రధాన కర్తవ్యంగా ఉన్నది. ఈ విషయాలంటినీ పరిగణనలోకి తీసుకుని ధీటైన అభ్యర్థులను ప్రకటించాల్సి ఉందని నాయకులు చెబుతున్నారు.

ఇప్పటికే పార్టీకి 800కు పైగా నాయకులు దరఖాస్తు చేసుకున్న విషయం తెలిసిందే.

ఈ క్రమంలో ఎంపీ టికెట్ల కోసం హస్తం పార్టీపై ఒత్తిడి కూడా ఎక్కువగానే ఉన్నది. ఇతర పార్టీలకు చెందిన కొంతమంది నాయకులు టికెట్లు ఆశించి కాంగ్రెస్‌లో చేరారు. బీఆర్ఎస్, బీజేపీ నుంచి బలమైన నేతలు కూడా అదను చూసి హస్తం గూటికి చేరే అవకాశాలు ఉన్నట్టు ప్రచారం జరుగుతున్నది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో ఉన్న 17 సీట్లలో అచితుచి అభ్యర్థులను ఎంపిక చేయాలని రాహుల్‌గాంధీ సీఎం రేవంత్‌కు సూచించారని సమాచారం. సీనియర్, జూనియర్ అనే తేడా లేకుండా గెలుపు గుర్రాలకే టికెట్లు ఇవ్వాలని ఆయన ఆదేశించారు. అయినప్పటికీ టికెట్లు ఆశిస్తున్న వారు సంఖ్య ప్రతి నియోజకవర్గానికి ముగ్గురు, నలుగురు ఉన్నారు. మహబూబ్‌నగర్ పార్లమెంటుకు మాజీ ఎమ్మెల్యే, సీడబ్ల్యూసీ సభ్యులు చల్లా వంశీచంద్‌రెడ్డి పేరును సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించిన విషయం తెలిసిందే.

తనకు నాగర్‌కర్నూల్‌లో పోటీ లేకపోయినా, తన పేరునెందుకు ప్రకటించలేదంటూ సీనియర్ నేత మల్లు రవి పార్టీపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసిన సంగతి విధితమే. ఆయన ఏకంగా ఢిల్లీలో ప్రభుత్వ ప్రతినిధి పదవికి రాజీనామా చేసి తన నిరసనను వ్యక్తం చేశారు. నిజామాబాద్ నుంచి ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి, చెవేళ్ల నుంచి పట్నం సునీతా మహేందర్‌రెడ్డి, జహీరాబాద్‌కు మాజీ ఎంపీ సురేష్ షెట్కర్ పేర్లు దాదాపు ఖరారు అయినట్టేనని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పొత్తులో భాగంగా హైదరాబాద్ స్థానాన్ని ఎంబీటీకి ఇచ్చే అవకాశం ఉందని అంటున్నారు. ఆదిలాబాద్, కరీంనగర్, మెదక్, సికింద్రాబాద్, మల్కాజిగిరి, పెద్దపల్లి, భువనగిరి, నల్లగొండ, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం నియోజకవర్గాలకు ముగ్గురు లేదా నలుగురి పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. ఒకరికి టికెటు ఇస్తే మరొకరు అసంతృప్తికి గురయ్యే అవకాశం ఉన్నది. అయితే ఆయా స్థానాల్లో వార్ వన్‌సైడ్ కానున్నట్టు పార్టీ అంచనా వేస్తున్నది. దీంతో ఆ సీట్లలో పోటీ తీవ్రంగా ఉన్నది.

దక్షణ తెలంగాణలో పరిస్థితి ఈ విధంగా ఉండగా, ఉత్తర తెలంగాణలో అత్యధిక స్థానాలు గెలవడంపై కాంగ్రెస్ ప్రత్యేకంగా దృష్టి సారించింది.

మేడిగడ్డకు వెళ్లి ఏం తేల్చారు

- పెద్ద ఇంజినీరును ఎందుకు తీసుకపోలే
- కుంగిన ఫోటో ట్వీట్టర్‌లో ఎందుకు పోస్టు చేయలే?: కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ ప్రశ్న



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి కేటీఆర్‌తోసహా ఆ పార్టీకి చెందిన ఎమ్మెల్యేలు మేడిగడ్డకు వెళ్లి ఏం తేల్చారని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. ఏ మొహం పెట్టుకుని వెళ్లారని నిలదీశారు. మీ వెంట కాళేశ్వరం కట్టిన పెద్ద ఇంజినీరును ఎందుకు తీసుకుపోలేదో చెప్పాలన్నారు. కుంగిన చోట దిగిన ఫోటోలను ట్వీట్టర్‌లో ఎందుకు పోస్టు చేయలేదో చెప్పాలని డిమాండ్ చేశారు. శనివారం హైదరాబాద్ అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కుంగిన మేడిగడ్డలో కేటీఆర్ రెండు నిమిషాలు కూడా ఎందుకు లేవని ప్రశ్నించారు. ఇప్పటికైనా ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ బాధ్యతగా కాళేశ్వరం అవినీతిపై విచారణ జరుపుతున్నామని పునరుద్ఘాటించారు.

మహేష్‌కుమార్‌గౌడ్‌తో ఆర్మాన్ అలీ భేటీ
టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు,

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్‌తో జాతీయ వికలాంగుల నెట్‌వర్క్ కన్వీనర్ ఆర్మాన్ అలీ భేటీ అయ్యారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో కలిసిన అనంతరం మాట్లాడుతూ వికలాంగుల సంక్షేమం కోసం జాతీయ స్థాయిలో రూపకల్పన చేసిన మ్యానిఫెస్టోను అమలు చేయాలని కోరారు. వికలాంగుల సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తానన్నారు.

కేసీఆర్ మెడకు కాళేశ్వరం ఉచ్చు బిగుస్తుంది
టీపీసీసీ ఉపాధ్యక్షులు నిరంజన్

మాజీ సీఎం కేసీఆర్ మెడకు కాళేశ్వరం ఉచ్చు బిగుస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు జి నిరంజన్ చెప్పారు. శనివారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కాళేశ్వరం మిగతా పిల్లర్లకు ప్రమాదం పొంచి ఉందంటూ నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటి నివేదిక ఇచ్చిందన్నారు. అన్నారం, సుందిల్లకు కూడా ప్రమాదం ఉందని హెచ్చరించిన విషయాన్ని గుర్తు చేశారు. కేసీఆర్ ఇప్పటికైనా సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

అమరవీరుల స్థూపానికి యూత్ కాంగ్రెస్ పాలాభిషేకం

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మెగా డీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన నేపథ్యంలో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షులు శివసేనారెడ్డి ఆధ్వర్యంలో గన్‌పార్క్ అమరవీరుల విగ్రహానికి పాలాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కొలువుల జాతర నిర్వహిస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. అమరవీరుల ఆశయసాధన కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం నడుస్తున్నదన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 37వేల ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు.

ఈనెల 6న పాలమూరులో ప్రజా దీవెన సభ
సభకు రావాలని సీఎంకు వంశీచంద్‌రెడ్డి ఆహ్వానం

ఈనెల 6న మహబూబ్ నగర్ పట్టణంలోని ఎంవీఎస్ కళాశాల మైదానంలో 'పాలమూరు ప్రజా దీవెన సభ' నిర్వహిస్తున్నామని ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి వెల్లడించారు. ఈ సభకు రావాలంటూ సీఎం రేవంత్‌రెడ్డిని ఆహ్వానించారు. మహబూబ్‌నగర్ నుంచి లోక్‌సభ ఎన్నికల ప్రచార శంఖారావం పూరించబోతున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యేలు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి, వాకిటి శ్రీహరి ముదిరాజ్, జి.మధుసూదన్‌రెడ్డి, వీర్లపల్లి శంకర్, అనిరుధ్ రెడ్డి, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మెన్ ఓబేదుల్లా కొత్వాల్ ఉన్నారు.

జీడీపీ అంకెల గారడీ

- పడిపోయిన ఆదాయ, వినిమయం
- అయినా వృద్ధి గణంకాల ఉరకలు..?



న్యూఢిల్లీ : మోడీ సర్కార్ విడుదల చేసిన జీడీపీ గణంకాలకు వాస్తవ అంశాలకు అమాంతం పొంతన లేకుండా పోయింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం డిసెంబర్‌తో ముగిసిన మూడో త్రైమాసికం (క్యూ3)లో జిడిపి 8.4 శాతం పెరిగిందని ఎన్ఎస్ఓ గణంకాలు విడుదల చేసిన విషయం తెలిసిందే. ఈ లెక్కలు గృహ వినియోగం, ఆదాయ పరిస్థితి వాస్తవికతకు విరుద్ధంగా ఉన్నాయి. గడిచిన నాలుగేండ్లలో వాస్తవ ఆదాయాల్లో కేవలం 3 శాతం మాత్రమే పెరుగుదల ఉందని 11 ఏండ్ల తర్వాత జాతీయ వ్యయ సర్వే (2022-23) విడుదల చేసిన లేబర్ ఫోర్స్ సర్వే (పీఎల్ఎఫ్ఎస్)లో పేర్కొంది. అనేక వినియోగదారుల ఉత్పత్తుల కంపెనీలు డిమాండ్ కొరతను ఎదుర్కొంటున్నాయి. దిగుమతుల్లోనూ భారీ తగ్గుదల, వ్యయాల్లో తగ్గుదలను సూచిస్తున్నాయి.

2023 డిసెంబర్ త్రైమాసికంలో దిగుమతులు 22 శాతం పతనం కాగా.. ఎగుమతుల్లో స్వల్పంగా 0.9 శాతం పెరుగుదల ఉంది. ప్రయివేటు వినిమయంలో 0.7 శాతం తగ్గుదల నమోదయ్యింది. ప్రజల ఆదాయాలు, వ్యయాలు, పొదుపు అంశాలు బలమైన వృద్ధిని తెలియజేస్తాయి. కానీ.. ప్రజల ఆదాయాల్లో పెద్ద పెరుగుదల లేకపోగా.. ఖర్చులు అమాంతం పెరగడంతో పొదుపు స్థాయిలు తగ్గిపోయాయి. రోడ్లు, రైల్వేలు, రక్షణ రంగ తదితర మౌలిక రంగ వసతులు 5.2 శాతం పెరుగుదల ఉండొచ్చని ఇటీవలి మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేసింది. ఇది కూడా దేశీయ డిమాండ్‌లో తగ్గుదలను చూపిస్తోంది.

గడిచిన జనవరిలో ఎనిమిది ప్రధాన మౌలిక రంగాల వృద్ధి 3.6 శాతానికి పరిమితమై.. 15 నెలల కనిష్ఠాన్ని తాకింది. రిఫైనరీ ఉత్పత్తులు, ఎరువులు, ఉక్కు, విద్యుత్తు తదితర రంగాల్లో పనితీరు పేలవంగా చోటు చేసుకుందని స్వయంగా కేంద్ర ప్రభుత్వం వెల్లడించిన గణంకాల్లో తేలింది. దేశ పారిశ్రామిక ఉత్పత్తి సూచీలో ఏకంగా 40.27 శాతం వాటా కలిగిన ఎనిమిది అత్యంత ప్రాధాన్యత కలిగిన రంగాలు పేలవ ప్రదర్శన కనబర్చుతుంటే.. మరోవైపు జీడీపీ భారీగా పెరగడం బీజేపీ సర్కార్ మాయాజాలాన్ని స్పష్టం చేస్తోందని నిపుణులు పేర్కొంటున్నారు.

ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి డిసెంబర్‌లో ఎఫ్‌డీఐల్లో ఏకంగా 13 శాతం పతనమై 32.03 బిలియన్ డాలర్లకే పరిమితమయ్యాయి. కంప్యూటర్ హార్డ్‌వేర్, సాఫ్ట్‌వేర్, ట్రేడింగ్, సేవలు, టెలికం, ఆటో, ఔషధ, రసాయన రంగాల్లో ఎఫ్‌డీఐలు దిగజారినట్టు తేలింది. ఆదాయాలు తగ్గడం, దిగుమతుల్లో పతనం, ఎగుమతులు అంతంత మాత్రమే, ఎఫ్‌డీఐల్లో క్షీణత నేపథ్యంలో మరోవైపు జీడీపీ అమాంతం పెరుగుదల తీవ్ర అనుమానాలకు దారి తీస్తోంది.

అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు

(మొదటిపేజీ తరువాయి)


నెలకొల్పాలని ఆదేశించారు. విద్యాశాఖ, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, గ్రామీణాభివృద్ధి శాఖ సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టాలని చెప్పారు. రాష్ట్రంలో ఉన్న వాటిలో ఇప్పటికే 12,315 అంగన్‌వాడీ కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయన్నారు. వీటికి సొంత భవనాలను నిర్మించే ప్రతిపాదనలను సిద్ధం చేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

ఉపాధి హామీ పథకం నిధులను జోడించి మొదటి ప్రాధాన్యతగా అంగన్‌వాడీ భవన నిర్మాణాలు చేపడుతామని చెప్పారు. రాష్ట్రమంతటా ఎక్కడ చూసినా ఒకే డిజైన్‌లో ఆ కేంద్రాల బ్రాండింగ్ ఉండాలని సూచించారు. చూడగానే ఆకర్షించేలా అంగన్వాడీ కేంద్రాల భవనాలన్నింటికీ ప్రత్యేకంగా డిజైన్ చేయాలని చెప్పారు. మాతా, శిశు సంక్షేమం ఉట్టిపడే చిత్రాలు, ఆకర్షించే రంగులతో ఈ కేంద్రాలను అందంగా తీర్చిదిద్దాలని చెప్పారు. అవసరమైతే ఆరేండ్ల లోపు చిన్నారులకు ప్రీ ప్రైమరీ విద్యను ఆ కేంద్రాల్లోనే అందించేందుకు ఉన్న సాధ్యాసాధ్యాలను పరిశీలించాలని సూచించారు. వికలాంగులకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో రిజర్వేషన్లను వెంటనే అమలు చేయాలని సీఎం ఆదేశాలు జారీ చేశారు. చట్ట ప్రకారం ఉద్యోగాల్లో 4 శాతం, విద్యావకాశాల్లో 5 శాతం, అన్ని పథకాల్లో 5 శాతం రిజర్వేషన్లు అమలు కావాల్సి ఉందని అధికారులు సీఎం దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే ఫైలు సిద్ధం చేసి పంపించాలని అధికారులను సీఎం ఆదేశించారు. రాష్ట్రంలో మరిన్ని వృద్ధాశ్రమాల ఏర్పాటుకు కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని చెప్పారు. ట్రాన్స్‌జెండర్లకు వైద్య సదుపాయాలు అందుబాటులో లేవనీ, గాంధీ, ఉస్మానియా హాస్పిటల్లోనే వారికి



చికిత్సలు చేస్తున్నారనే చర్చ జరిగింది. మెడికల్ కాలేజీలతో అనుసంధానంగా ఉన్న టీచింగ్ హాస్పిటళ్లలో వారికి వైద్య చికిత్సలు అందించేందుకు ఏర్పాట్లు చేయాలని సూచించారు. ప్రభుత్వ పథకాలన్నీ వారికి వర్తించేలా, సరైన అవకాశాలు కల్పించేందుకు, సంక్షేమానికి వీలుగా ప్రత్యేక విధానాన్ని తయారు చేయాల్సి ఉందని చెప్పారు. ప్రభుత్వ ముఖ్య కార్యదర్శి వాకాటి కరుణ, మాతా శిశు సంక్షేమ విభాగం డైరెక్టర్ క్రాంతి వెస్లీ, వృద్ధులు, దివ్యాంగులు, ట్రాన్స్‌జెండర్ల సంక్షేమ విభాగం నుంచి శైలజ, సంబంధిత శాఖ అధికారులు ఈ సమావేశంలో పాల్గొన్నారు.

స్పెయిన్ మహిళపై సామూహిక లైంగికదాడి ..!



రాంచీ : జార్ఖండ్‌లో దారుణం చోటు చేసుకుంది. భర్తతో కలిసి జార్ఖండ్ పర్యటనకు వచ్చిన స్పెయిన్ దేశానికి చెందిన మహిళపై 10 మంది దుండగులు సామూహిక లైంగికదాడికి పాల్పడ్డారు. దుమ్కా ఎస్పి మాట్లాడుతూ.. టూరిస్టు వీసా మీద భారత్‌కు స్పానిష్ జంట వచ్చింది. జార్ఖండ్‌లోని దుమ్కాలో మోటార్ బైక్‌పై పర్యటిస్తూ పలు ప్రదేశాలు సందర్శిస్తున్నారు. ఇక్కడి కుంజి గ్రామంలో టెంట్లు వేసుకుని విశ్రాంతి తీసుకుంటున్నప్పుడు దుండగులు బాధితురాలిపై లైంగికదాడికి పాల్పడ్డారు. ఆమెను ఆస్పత్రిలో చేర్పించగా ప్రస్తుతం చికిత్స పొందుతోంది. మొత్తం ఆసియా ఖండంలో టూర్‌కు ప్లాన్ చేసిన స్పానిష్ జంట తొలుత పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో టూర్ పూర్తిచేసుకుని, ఇక్కడికి వచ్చారు. ఇక్కడి నుంచి నేపాల్ వెళ్లాలని భావిస్తుండగా, ఈ దారుణం జరిగింది. ఇప్పటికే ముగ్గురు నిందితులను అదుపులోకి తీసుకున్నట్టు ఎస్పి తెలిపారు. కేసు దర్యాప్తు కోసం ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)ను ఏర్పాటు చేశామన్నారు.

వేతనాలు జమ చేయడం హర్షనీయం

మహిపాల్ కరంబోత్



నవతెలంగాణ-అబ్దుల్లాపూర్ మెట్

రాష్ట్ర ప్రభుత్వం ఫిబ్రవరి నెల జీతం మార్చి ఒకటో తేదీన ఉద్యోగుల ఖాతాలో జమ చేయడం హర్షనీయమని తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) అబ్దుల్లాపూర్‌మెట్ మండల ప్రధాన కార్యదర్శి మహిపాల్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా ఇదే విధానాన్ని రాష్ట్ర ప్రభుత్వం కొనసాగించాలని విజ్ఞప్తి చేశారు. అలాగే రెండు సంవత్సరాలుగా పెండింగ్ లో ఉన్న జీపీఎస్, పీఆర్సీ బకాయిలు, మెడికల్, సరెండర్ బిల్లులను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని కోరారు.

జమిందార్ కేఫ్‌ను ప్రారంభించిన ఉప్పల



నవతెలంగాణ - నాగోల్

హైదరాబాద్‌లోని న్యూ నాగోల్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన జమిందార్ కేఫ్‌ను తెలంగాణ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్త శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమిందార్ కేఫ్‌కు వచ్చే వినియోగదారులకు మెరుగైన సేవలు అందిస్తూ..ఆర్థికంగా మరింత ముందుకెళ్తూ ఇలాంటి కేఫ్‌లను నగరంలో ఎన్నో నెలకొల్పాల నినిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట కేఫ్ యజమాని విశ్వనాథ్ కోదండపాణి ఉన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



• మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీసీ రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని మామిడిపల్లి రంగనాయకుల కాలనీలో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను కార్పొరేటర్ యాతం పవన్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసినట్లు తెలిపారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడం కోసం కృషి చేస్తున్నట్లు చెప్పారు. గత ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తూ, నియంత పాలన చేసిందని విమర్శించారు. మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి సహకారంతో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలను అమలు చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్ గౌడ్, అఫ్జల్, మహమ్మద్, రాము గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఓటర్లు స్వేచ్ఛగా

ఓటు హక్కును వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలి



తనిఖీ బృందాల పాత్రే క్రియాశీలకం
నోడల్ అధికారి ప్రకాష్ రెడ్డి

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఎన్నికల్లో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా, ప్రశాంతంగా జరిగేందుకు తనిఖీ బృందాలు క్రియాశీలక పాత్ర ఉంటుందని ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్, ఎన్నికల జిల్లా నోడల్ అధికారి ప్రకాష్ రెడ్డి తెలిపారు. రానున్న పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శనివారం తనిఖీ బృందాలను సంసిద్ధం చేసేందుకు జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో ఎస్.ఎస్.టి, ఎఫ్.ఎస్.టి బృందాలకు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా నోడల్ అధికారులు ఈ.వీ.డీ.ఎం డైరెక్టర్, ఎన్నికల వ్యయ పరిశీలకులు శరత్ చంద్ర మాట్లాడారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి ననుసరించి బాధ్యతలు నిర్వహించాలని, నియమ నిబంధనలు పాటించాల్సిన విషయాలపై వివరించారు. నిర్లక్ష్యం చేసిన వారిపై క్రమ శిక్షణ చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీ అధికారులు నగదు అక్రమ తరలింపు నివారణ, ఓటర్లు ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛగా ప్రశాంతంగా తమ ఓటు హక్కును వినియోగించుకునే విధంగా చేయడం వారి బాధ్యతలను వివరించారు. నగదు ఇతర వస్తువులు పట్టుకున్నప్పుడు ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. పట్టుకున్న ప్రతి చర్యను వీడియో గ్రాఫ్ చేయాలన్నారు. ఎఫ్.ఎస్.టి బృందాలు ఎన్నికల నోటిఫికేషన్ విడుదల తేదీ నుండి విధులు నిర్వహిస్తాయని, యస్.ఎస్.టి బృందాలు నామినేషన్ ప్రక్రియ నుండి విధులు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. సి-విజిల్‌కు వచ్చే ఫిర్యాదులకు వెంటనే స్పందించి 100 నిమిషాలలో పూర్తి పరిష్కారం చేయాల్సి ఉంటుందన్నారు.

'శాంతి భద్రతల విషయంలో రాజీపడొద్దు'



నవతెలంగాణ - చైతన్యపురి

శాంతి భద్రతల విషయంలో రాజీ పడకుండా ప్రజలకు సేవ చేయాలని రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిలుక ఉపేందర్ రెడ్డి అన్నారు. సరూర్ నగర్ పోలీస్ స్టేషన్‌లో నూతనంగా స్టేషన్ హౌస్ ఆఫీసర్(ఇనిస్పెక్టర్) గా బాధ్యతలు స్వీకరించిన వి.సైదిరెడ్డిని శనివారం ఉపేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఆయన వెంట రేపాల వినయ్, రాఘవేంద్ర, పురుషోత్తం, శశి యాదవ్, జగదీష్ తదితరులు ఉన్నారు.

కార్పొరేటర్‌ను కలిసిన కాలనీ సంక్షేమ సంఘం కార్యవర్గం



నవతెలంగాణ- హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ భీమా నగర్ కాలనీ సంక్షేమ సంఘం నూతన కార్యవర్గం సభ్యులు శనివారం కార్పొరేటర్ బానోతు సుజాత నాయకును మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు కార్పొరేటర్‌ను కోరారు. స్పందించిన కార్పొరేటర్ సుజాత నాయక్ మాట్లాడుతూ కాలనీలో నెలకొన్న సమస్యలను తన దృష్టికి తెచ్చిన వెంటనే పరిష్కరించనున్నట్లు తెలిపారు. కాలనీలో మౌలిక సదుపాయాల కల్పనకు ప్రత్యేక నిధులు కేటాయిస్తానని భరోసా ఇచ్చారు. డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కార్పొరేటర్‌ను కలిసిన వారిలో భీమా నగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు కే. వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షులు జి. శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి ఏ .నరేష్, కోశాధికారి ఎం.కృష్ణ, కార్యవర్గ సభ్యులు ఏ .వెంకటేష్ గౌడ్, ఏ. సత్యనారాయణ చారి, భగవాన్ రెడ్డి, కొండా నాయక్, కిషన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు ఉన్నారు.

' శివరాత్రి సందర్భంగా బ్యాడ్మింటన్ టోర్నమెంట్ '

నవతెలంగాణ-హయత్‌నగర్

మహా శివరాత్రి సందర్భంగా నైట్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు గజ్జి నర్సింహా యాదవ్ శనివారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. హయత్‌నగర్‌లోని ఎస్వీఎస్ బ్యాడ్మింటన్ అకాడమీలో ఈ నెల 8, 9వ తేదీల్లో రాత్రిపూట బ్యాడ్మింటన్‌ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ నెల 7న రిజిస్ట్రేషన్ గడువు ముగుస్తుందని చెప్పారు. పూర్తి వివరాల కోసం 9704541579, 9849956055 నెంబర్లను సంప్రదించాలని సూచించారు.

'ఫ్రీ లోక్ అదాలత్‌లో 222 కేసులు పరిష్కారం'



నవతెలంగాణ - హయత్ నగర్

జాతీయ స్థాయిలో నిర్వహించిన ఫ్రీ లోక్ అదాలత్ లో హయత్ నగర్, అబ్దుల్లా పూర్‌మెట్, వనస్థలిపురం పోలీస్ స్టేషన్ల పరిధిలో మొత్తం 222 కేసులు పరిష్కారం అయ్యాయని హయత్ నగర్ కోర్ట్ 14వ అదనపు జడ్జి సల్మా ఫాతిమా వెల్లడించారు. హయత్ నగర్‌లో శనివారం జరిగిన ఫ్రీ లోక్ అదాలత్‌కు ఆమె హాజరై మాట్లాడారు. రాజీ కాదలచిన కేసులను రాజీ చేసుకుంటే సమయం, డబ్బు ఆదా అవుతుందన్నారు. కొట్టుకుంటే ఒక్కరే గెలుస్తారని, రాజీ పడితే ఇద్దరు గెలుస్తారని హితవుపలికారు. ఈ అదాలత్‌లో విశ్రాంత జడ్జి సరళ కుమార్, ఏపీపీ అరుణోదయ కుమార్, నూతన్, వనస్థలిపురం ఏసీపీ కాశీ రెడ్డి, హాయత్ నగర్ ఇనిస్పెక్టర్ రామకృష్ణ, వనస్థలిపురం ఇనిస్పెక్టర్ అశోక్ రెడ్డి, అబ్దుల్లాపూర్‌మెట్ ఇనిస్పెక్టర్ అంజి రెడ్డి, బార్ ప్రెసిడెంట్ వేణుగోపాల్, బెంచ్ మెంబర్‌లు సతీష్ పాల్గొన్నారు.

అవిశ్వాసానికి హాజరవ్వం : కాంగ్రెస్ కౌన్సిలర్లు



నవతెలంగాణ-తుర్కయంజాల్

తుర్కయంజాల్ మున్సిపాలిటీలో గత నెల రోజులుగా వైస్ చైర్ పర్సన్ అవిశ్వాసంపై నెలకొన్న ఉత్కంఠకు తెరపడినట్టైంది. పురపాలిక వైస్ చైర్ పర్సన్‌పై కౌన్సిలర్లు పెట్టిన అవిశ్వాసానికి కాంగ్రెస్ కౌన్సిలర్లందరూ గైర్హాజరుకానున్నట్లు చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి శనివారం ప్రకటించారు. తొర్రూరులో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైస్ చైర్ పర్సన్, కౌన్సిలర్లతో కలిసి చైర్ పర్సన్ అనురాధ రాంరెడ్డి మాట్లాడారు. మంగళవారం జరిగే సమావేశానికి తమ కౌన్సిలర్లు ఎవరూ హాజరుకాబోరని తెలిపారు. అభివృద్ధికే తాము కట్టుబడి ఉన్నామని, తామంతా కుటుంబ సభ్యులులాగా కలిసి మెలిసి ముందుకు సాగుతామని పేర్కొన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, జిల్లా అధ్యక్షులు చల్లా నర్సింహారెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిల సహకారంతో తుర్కయంజాల్ మున్సిపాలిటీకి అధిక నిధులు వచ్చేలా కృషి చేస్తామమన్నారు. కాంగ్రెస్ పార్టీలో మనస్పర్థాలు లేవన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ గుండ్లపల్లి హరితా ధన్‌రాజ్‌గౌడ్, కౌన్సిల్ ఫ్లోర్ లీడర్ కొశికె ఐలయ్య, టీపీపీపీ సభ్యులు కొత్తకుర్మ శివకుమార్, టీపీసీసీ సభ్యులు, కౌన్సిలర్ కాకుమాను సునీల్, కౌన్సిలర్లు కంబాలపల్లి ధన్‌రాజ్, బండారి నారని కవితాశేఖర్‌గౌడ్, బండారు బల్ రాజ్, నాయకులు కుంట గోపాల్‌రెడ్డి, గుండ ధనరాజ్, మేతరి దర్శన్, బొక్క వంశీధర్‌రెడ్డి, మహ్మద్ గౌస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి



ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి

నవతెలంగాణ - ఎల్బీనగర్

ఎల్బీనగర్‌లో ఉన్న పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఎమ్మెల్యే తన కార్యాలయంలో ఎల్బీనగర్ ఇంచార్జి జోనల్ కమిషనర్ ముకుంద రెడ్డి, పలువురు డిప్యూటీ కమిషనర్లతో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డి మాట్లాడుతూ పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని సూచించారు. అలాగే కాంట్రాక్టర్లకు బిల్లులను చెల్లించాలని అన్నారు. రాబోయే వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని ఓపెన్ డ్రైన్స్ నందు ఉన్న సీల్ట్ ఇప్పటి నుంచే తీయించడం మొదలుపెట్టాలని కోరారు. అలాగే ఎస్.ఎన్.డీ.పీ.పనులను సత్వరమే పూర్తి చేయాలని ఆదేశించారు. కొత్తగా వచ్చిన డిప్యూటీ కమిషనర్లు ప్రతినిత్యం అధికారులతో సమావేశాలు ఏర్పాటు చేసి, ప్రజా సమస్యలను పరిష్కారం చేయాలని అన్నారు.ఈ సమావేశంలో డిప్యూటీ కమిషనర్లు యాదయ్య జకియా సుల్తానా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

'ఉత్తమ విద్యనందించడమే

పల్లవి మోడల్ స్కూల్ లక్ష్యం'



నవతెలంగాణ - హస్తినాపురం

తక్కువ ఫీజులతో విద్యార్థులకు ఉత్తమ, మెరుగైన విద్యను అందించడమే తమ లక్ష్యమని పల్లవి మోడల్ స్కూల్ నిర్వాహకులు శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. హస్తినాపురం డివిజన్ పరిధి లోని జెడ్.పి రోడ్ సమీపంలో నూతనంగా పల్లవి మోడల్ స్కూల్‌ను అధునాతన డిజిటల్ సౌకర్యాలతో ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. తమ పాఠశాలలో నర్సరీ నుండి 5వ తరగతి వరకు ఈ వార్షిక సంవత్సరం నుండి అందుబాటులోకి ఉంటుందన్నారు. నిపుణులైన ఉపాధ్యాయ బృందంతో సమగ్రత, అంకిత భావంతో కూడిన ఉత్తమ విద్యను విద్యార్థులకు అందిస్తామని భరోసా ఇచ్చారు. ప్రస్తుత కాలంలో ఇంటర్ నేషనల్ పాఠశాలలకు ధీటుగా అన్ని రంగాలలో పల్లవి మోడల్ స్కూల్ ఉన్నత స్థానంలో నిలుస్తుందని పాఠశాల యాజమాన్యం ఆశా భావం వ్యక్తం చేశారు.ఈ విద్యా సంవత్సరం అడ్మిషన్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు.

తాళం వేసి ఉన్న ఇంట్లో చోరీ



4 తులాల బంగారం అపహరణ

నవతెలంగాణ - హయత్‌నగర్

తాళం వేసి ఉన్న ఓ ఇంట్లో దొంగతనం జరిగింది. ఆ ఇంట్లో 4తులాల బంగారం అపహరణకు గురైంది. ఈ ఘటన ఎల్బీనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో శనివారం చోటుచేసుకుంది. క్రైమ్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్బీనగర్‌లోని మైత్రి నగర్ కాలనీలో కిశోర్ గౌడ్ కుటుంబ సభ్యులతో కలిసి నివాసం ఉంటున్నాడు. ఇతను తన కుటుంబ సభ్యులతో కలిసి యాదాద్రి భువనేశ్వరి జిల్లా, చండూర్ మండలానికి గత నెల 29న తన ఇంటికి తాళం వేసి వెళ్ళాడు. పని ముగించుకుని శనివారం ఇంటికి వచ్చి చూడగా ఇంటి, బీరువా తాళం పగుల గొట్టి ఉంది. అందులో ఉన్న 4తులాల బంగారాన్ని దొంగలు అపహరించుకుపోయారు. బాధితుల నుంచి ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు కేస్ నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. నిందితుడు పాత నేరస్తుడిగా, ఒక్కడే వచ్చి దొంగతనం చేసి ఉండొచ్చని పోలీసులు భావిస్తున్నారు.

నేటి నుంచి బాబా ఫక్రుద్దీన్ దర్గా ఉత్సవాలు



పతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలో ఉన్న బాబా ఫక్రుద్దీన్ దర్గా 739వ ఉర్సు ఉత్సవాలు ఈ నెల 3, 4 తేదీల్లో నిర్వహించ నున్నట్లు దర్గా ముతవల్లి షా ముహమ్మద్ రహీముద్దీన్ షకీల్ షహర్వరి తెలి పారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చారిత్రక నేపథ్యం ఉన్న బాబా ఫక్రుద్దీన్ దర్గాకు చారిత్రక నేపథ్యం ఉందన్నారు. ఈ నెల 3న సాయంత్రం జల్‌పల్లి మసీదు నుంచి సందల్ ఊరేగింపు బయలుదేరి మామిడిపల్లి మార్గంలో గల సయ్యదనా ఫక్రుద్దీన్ బాబా దర్గాకు చేరుకుంటుందన్నారు.ప్రత్యేక ప్రార్థనల అనంతరం అన్నదాన కార్యక్రమం ఉంటుందని తెలిపారు. 4న దర్గా ప్రాంగణంలో నాథియ ముషాయిరా ఉంటుందన్నారు. ఈ ఉత్సవాలకు నగరం నుంచే కాకుండా పరిసర ప్రాంతాల నుంచి కుల మతాలకతీతంగా ప్రజలు విచ్చేసి ప్రత్యేక ప్రార్థనలు చేస్తారని తెలిపారు.

సంజీవరెడ్డికి సీపీఐ(ఎం) శ్రేణుల అంతిమ వీడ్కోలు



నవతెలంగాణ - ఎల్బీనగర్

కుంట్లూర్ పరిధిలో నివాసం ఉంటున్న సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు దోనూరు సంజీవరెడ్డికి సీపీఐ(ఎం) శ్రేణులు శనివారం అంతిమ వీడ్కోల్ పలికారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు తుమ్మల సత్తి రెడ్డి, సీపీఐ(ఎం) సర్కిల్ కార్యదర్శి కీసర నర్సిరెడ్డిలు మాట్లాడుతూ సంజీవరెడ్డి పార్టీకి ఎనలేని కృషి చేశారని అన్నారు. డీవైఎఫ్ఐ జోన్ అధ్యక్షుడిగా, సీఐటీయూ సర్కిల్ కమిటీ సభ్యుడిగా, ఒక యూనియన్‌కు జనరల్ సెక్రటరీగా ఉండి, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం తన ఉద్యోగాన్ని సైతం లెక్కచేయకుండా పోరాడిన వీరుడని కొనియాడారు. సంజీవరెడ్డి మరణం అతని కుటుంబానికి, పార్టీకి తీరని లోటు అని ఆవేదన వ్యక్తం చేశారు. అంతిమయాత్రలో ఎల్బీనగర్ సర్కిల్ కార్యదర్శి ఆలేటి ఎల్లయ్య, శాఖ కార్యదర్శి దోనూరు కృష్ణారెడ్డి, దోనూరు బుచ్చిరెడ్డి, సర్కిల్ కమిటీ సభ్యులు భీమనపల్లి కనకయ్య, సిహెచ్ కృష్ణయ్య, సంధ్య, శైలజ, కట్టా శ్రీనివాస్, గోపీనాయక్, కాక మల్లేష్, ఎండి కమార్, పద్మ, జంగయ్య జక్కిడి నర్సిరెడ్డి, శశికళ, మీనయ్య, సీపీఐ(ఎం) కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

'అన్ని వర్గాల అభివృద్ధి ఎల్ఐసీతోనే సాధ్యం'





నవతెలంగాణ - సంతోషనగర్

అన్ని వర్గాల ప్రజల అభివృద్ధి ఎల్ఐసీతోనే సాధ్యమని సౌత్ సెంట్రల్ జోనల్ మేనేజర్ ఎల్ కె శ్యాంసుందర్ అన్నారు. ఆల్ ఇండియా ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ అసోసియేషన్ (ఏఐఐఈఏ) అఖిల భారత బీమా ఉద్యోగుల సంఘం ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 13న దేశవ్యాప్తంగా మై ఎల్ఐసీ-మై ప్రైడ్ అనే పేరుతో ఒక మెగా బిజినెస్ డే క్యాంపెయిన్ లో భాగంగా హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల ఆధ్వర్యంలో శనివారం దోమలగూడలోని వి సుగుణాకర్ రావు భవన్ నందు ఇంటరాక్షన్ విత్ జోనల్ మేనేజర్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం దేశంలోనే అత్యధిక మార్కెట్ వాటా కలిగి ఉన్న భారతీయ జీవిత బీమా సంస్థ ఎల్ఐసీ వివిధ సందర్భాలలో పాలసీదారులకు వారి అభిరుచులకు అనుగుణంగా కొత్త కొత్త పథకాలను ప్రవేశపెడుతుందన్నారు. ఈ సమావేశంలో సౌత్ సెంట్రల్ జోనల్ ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి టీ వీ ఎన్ ఎస్ రవీంద్రనాథ్, హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మద్దిలేటి, తిరుపతయ్య, గుణశేఖర్, రఘు, హైదరాబాద్ సికింద్రాబాద్ డివిజన్ల సీనియర్ డివిజనల్ మేనేజర్లు పాల్గొన్నారు.

జలమండలిలో మాజీ స్పీకర్ శ్రీపాదరావు జయంతి వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

మాజీ స్పీకర్, మంథని మాజీ ఎమ్మెల్యే దివంగత దుద్దిల్ల శ్రీపాదరావు జయంతి వేడుకల్ని జలమండలిలో నిర్వహించారు. ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో శనివారం జరిగిన ఈ వేడుకలకు ఎండీ సుదర్శన్ రెడ్డి, ఇత ర ఉన్నతాధికారులు హాజరై శ్రీపాదరావు చిత్ర పటానికి పూ ల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఫైనాన్స్ డైరెక్టర్ వాసుదేవ నాయుడు, టెక్నికల్ డైరెక్టర్ రవి కుమార్, ప్రాజెక్ట్ డైరెక్టర్-2 సుదర్శన్, సీజీఎం మహమ్మద్ అబ్దుల్ ఖాదర్, జీఎంలు, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

'దాతల సహకారంతోనే ఆలయం అభివృద్ధి'



నవతెలంగాణ - సంతోష్‌నగర్

దాతల సహకారంతోనే కర్మన్‌ఘాట్ హనుమాన్ దేవాలయం అభివృద్ధి చెందుతుందని దేవాలయం పాలకమండలి చైర్మన్ నల్ల రఘుమారెడ్డి, కార్య నిర్వాహక అధికారి ఎం. శ్రీనివాస శర్మ అన్నారు. కూతాడి ప్రకాష్ రెడ్డి సహకారంతో భక్తులు దర్శనం చేసుకునే ప్రాంతంలో చేపట్టిన రేకుల షెడ్డు నిర్మాణ పనులను ధర్మకర్తలతో కలిసి శనివారం పరిశీలించారు. దేవాలయం ధర్మకర్త బబ్బురి ఆనంద్ గౌడ్ కృషితో కూతాడి ప్రకాష్ రెడ్డి రేకుల షెడ్డు నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. వారి వెంట ధర్మకర్తలు బబ్బురి ఆనంద్ గౌడ్, చాతిరి మధుసాగర్, మేక సురేందర్ రెడ్డి, సతీష్ గౌడ్, చీర తిరుమలేష్, చేగొని సురేష్ గౌడ్ తదితరులు ఉన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతి



నవతెలంగాణ-కాప్రా

చర్లపల్లి డివిజన్‌లోని శాలివాహన కుమ్మరి సంఘం సభ్యులు తమ సమస్యలను పరిష్కరించాలని శనివారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లడుతూ.. మట్టితో కుండలను తయా రు చేసే కుమ్మరి వృత్తి చాలా గొప్పదన్నారు. వారసత్వంగా వచ్చే వృత్తిలో మట్టితో వివిధ పరికరాలను చేయాలంటే తగిన అనుభవం ఉండాలన్నారు. శాలివాహన కుమ్మరి సంఘం సమస్యలను పరిష్కరించి వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చర్లపల్లి ప్రెసిడెంట్ బాలరాజ్, రవి, సురేష్, రాము, రాజు, బబ్లు, కిషోర్, భరత్, నరేందర్, బీఆర్ఎస్ నాయకులు, మహేష్ గౌడ్ తదితరులున్నారు.

నిరుపేద అమ్మాయి పెండ్లికి చేయూత

- పుస్తె, మెట్టెలు, బట్టలు అందజేసిన డిప్యూటీ మేయర్ సతీమణి నాగరాణి



నవతెలంగాణ-జవహర్‌నగర్

నిరుపేద ఆడబిడ్డలకు తన చేతుల మీదుగా పుస్తె, మెట్టెలు ఇవ్వడం చాలా సంతోషంగా ఉందని రెడ్డిశెట్టి నాగరాణి అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో తల్లిదండ్రులను కోల్పోయిన సోనీ వివాహానికి పుస్తె, మెట్టెలు, పెండ్లి బట్టలు అందజేసి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బుడిగే సవిత గౌడ్, మౌనిక రెడ్డి, పెండ్లి కూతురు మేనత్త రేణుక ఉన్నారు.

స్ఫూర్తి గ్రూప్‌లో 'జమిలి ఎన్నికల' పై చర్చ



నవతెలంగాణ-కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో కమలా నగర్ ఆఫీసులో 'జెమిలి ఎన్నికలు' అనే అంశంపై శనివారం చర్చ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానియికి ముఖ్యఅతిథిగా స్ఫూర్తి గ్రూపు సభ్యులు రామిశెట్టి రోశయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జెమిలి ఎన్నికలు ఒక కుట్రపూరితమైనదన్నారు. రాబోయే కాలంలో అధ్యక్ష తరహా ఎన్నికలు నియంతత్వం వైపునకు వెళ్తుందని ఇది రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రముఖ సామాజిక ఉద్యమం నాయకులు జయరాజు మాట్లాడుతూ.. ఒకేసారి ఎన్నికల ఖర్చు తగ్గించాడానికే జెమిలి ఎన్నికలు అనేది పచ్చి అబద్ధమన్నారు. దాని ద్వారా అధిక ఖర్చు అవుతుందని చెప్పారు. రాష్ట్రాలకు ఉన్న అధికారాన్ని వాటి స్వయం ప్రతిపత్తిని దెబ్బతీస్తుందన్నారు. విద్యార్థి నాయకుడు సంతోష్ మాట్లాడుతూ ప్రజలను పక్కదోవ పట్టించడమే జెమిలి ఎన్నికలన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులు నర్సింగరావు మాట్లాడుతూ.. ఏక వ్యక్తి పాలనకు దారి తీసే చర్యగా అభివర్ణించారు. సామాజిక ఉద్యమ నాయకులు కోమటి రవి మాట్లాడుతూ.. జెమిలి ఎన్నికలు మనువాద విధానాలను ముందుకు తీసుకువెళ్లే ప్రక్రియలో భాగంగా రాజ్యాంగాన్ని దెబ్బతీసి దాని స్థానంలో నిచ్చెన మెట్ల సంస్కృతిని తీసుకురావాలని ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు. ఆఫీస్ కార్యదర్శి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రస్తుత ఎన్నికలు పద్ధతి వారికి ఉపయోగకరంగా లేదనే జెమిలి ఎన్నికలను తెరపైకి తెచ్చారని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త మల్లేశం మాట్లాడుతూ ప్రజలను ఏమార్చి కార్పొరేట్ సంస్థలకు సేవ చేయటం కోసమే ఈ పద్ధతి తెస్తున్నారని అన్నారు. ట్రేడ్ యూనియన్ నాయకులు శ్రీనివాస్ మాట్లాడుతూ జెమిలి ఎన్నికలు దుర్మార్గమైనవని, దీని అందరూ వ్యతిరేకించాలని అన్నారు. మహిళా ఉద్యమ నాయకురాలు శారద మాట్లాడుతూ ప్రజలకు హాని కలిగించే ఇటువంటి ఆలోచనలు విరమించుకోవాలని అన్నారు. సామాజిక ఉద్యమ నాయకులు ప్రసాద్ బాబు మాట్లాడుతూ.. బడుగు బలహీన వర్గాలకు ఇది నష్టం కలిగిస్తుందని చెప్పారు. శ్రీమన్నారాయణ మాట్లాడుతూ దేశానికి ఇటువంటి ప్రతిపాదనలు అరిష్టమన్నారు. ప్రముఖ రచయిత టీబీ చారి మాట్లాడుతూ బీజేపీ ప్రభుత్వం చెబుతున్న విధంగా ఖర్చు ఎక్కువ అవుతుందని అనటం విడ్డూరంగా ఉందన్నారు. ఇటువంటి ఆలోచనలు పూర్తిగా ఆర్ఎస్ఎస్ భావజాలంతో నిండిన నియంత పోకడలకు దారి తీస్తుందని చెప్పారు. ఇదిలా ఉంటే 101 ఏండ్లు పూర్తి చేసుకున్న రామిశెట్టి రోశయ్యను సభికులందరూ సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేకే ఉన్నికిష్ణన్, ఎన్ శ్రీనివాస్, గౌసియా, శోభ, ప్రసాద్ బాబు, శివప్రసాద్, సంతోష్, శ్రీనివాసరావు, శ్రీనివాస్, కోమటి రవి, మల్లేశం, శారద, జయరాజ్,పి బి చారి, శ్రీమన్నారాయణ, బంగారు నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

చెరువుల్లో గుర్రపు డెక్క తొలగిస్తాం

- ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి
- కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి తొలగింపు పనులు పరిశీలన



నవతెలంగాణ-ఉప్పల్

ప్రజలకు ఎలాంటి అసౌకర్యం కలుగకుండా వివిధ చెరువుల్లోని గుర్రపు డెక్కను తొగిస్తున్నామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. చిల్కానగర్ డివిజన్‌లోని హైకోర్టు కాలనీ నుంచి హెచ్ఎంటీ నగర్ వైపు ఉన్న నాచారం చెరువులోని గుర్రపు డెక్క తొలగింపు పనులను కార్పొరేటర్ బన్నాల గీతతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యే ఉప్పల్ నియోజకవర్గంలోని పలు చెరువుల్లో గుర్రపు డెక్కను తొలగించాలని అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించడంతో జీహెచ్ఎంసీ ఎంటమాలజీ విభాగం అధికారులు యుద్ధ ప్రాతిపదికన గుర్రపుడెక్క తొలగింపు పనులు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గుర్రపు డెక్కను తొలగించి ప్రజలకు దోమల నుంచి ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు. డ్రోన్ ద్వారా సమయానుసారం స్ప్రేయింగ్ చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంటమాలజీ విభాగం ఏఈ నరేష్‌రెడ్డి, వారి సిబ్బంది, హైకోర్టు కాలనీ అసోసియేషన్ సభ్యులు మధుసూదన్, బీఆర్ఎస్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, కొండల్‌రెడ్డి, జగన్, బాణాల నారాయణరెడ్డి, మహమూద్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, మాస శేఖర్, రామానుజన్, ఫార్కుక్, ఫోటో బాలు తదితరులున్నారు.

కలెక్టర్ కార్యాలయంలో శ్రీపాదరావు జయంతి



నవతెలంగాణ-సిటీబ్యూరో

ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ మాజీ అసెంబ్లీ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతిని పురస్కరించుకుని శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జ్యోతి ప్రజ్వలన చేసి వారి చిత్రపటానికి మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జిల్లా యువజన, క్రీడల శాఖ వారు నిర్వహించిన సైక్లింగ్ పోటీల్లో విజేతలైన వారికి అదనపు కలెక్టర్, డీఆర్‌వో హరిప్రియ బహుమతు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో దిలీప్ కుమార్, పీడీడీఆర్‌డీఏ సాంబశివ రావు, యూత్ వెల్ఫేర్ అధికారి బలరాం పాల్గొన్నారు.

వికలాంగురాలికి అండగా 'ఆధారం' ఫౌండేషన్



నవతెలంగాణ-జవహర్‌నగర్

నిరుపేదల కుటుంబాలకు తోడ్పాటునందించి జీవనోపాధి కల్పించిన 'ఆధారం' ఫౌండేషన్‌కు రుణపడి ఉంటామని కాలనీ అధ్యక్షుడు బూడిద వెంకటేష్ అన్నారు. జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 28వ డివిజన్ పరిధిలోని వికలాంగుల కాలనీకి చెందిన సుమలత, ఆమె భర్త రాజు ఇద్దరూ దివ్యాంగులు వారికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. వారికి గతేడాది జర్నలిస్టులు కిరాణం షాప్ ఏర్పాటు చేసి కావాల్సిన సరుకులు అందజేసి సీఐ సీతారాం చేతుల మీదుగా షాపును ఓపెన్ చేయించి జీవనోపాధి కల్పించారు. ఇటీవల ఆమె భర్త రాజు అనారోగ్యంతో మరణించడంతో ఆర్థిక ఇబ్బందులతో షాపు మూతపడింది. విషయం తెలుసుకున్న ఆధారం ఫౌండేషన్ సభ్యులు భాను ప్రకాష్ ఆమెకు కావాల్సిన సరుకులను అందజేసి షాపును రీ ఓపెనింగ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు వెంకటేష్, టీవీశ్రీను, తదితరులున్నారు.

శానిటేషన్ సిబ్బందితో జోనల్ కమిషనర్ సమీక్ష

- రోడ్లపై చెత్త వేస్తే జరిమానాలు విధిస్తాం
- జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి



నవతెలంగాణ-ఉప్పల్

ఉప్పల్ సర్కిల్‌లో రోడ్లపై చెత్త వేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జోనల్ కమిషనర్ ముకుందరెడ్డి అన్నారు. శనివారం ఉప్పల్ సర్కిల్‌లో జీహెచ్ఎంసీ కార్యాలయంలో ఉప కమిషనర్ ఆంజనేయులుతో కలిసి శానిటేషన్ ఇబ్బందితో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జోనల్ కమిషనర్ మాట్లాడుతూ..ఇంటింటికీ చెత్త సేకరణ, దుకాణదారులు ఇచ్చే చెత్తను జీహెచ్ఎంసీ ఆటో వారికి ఇచ్చేలా అందరికీ అవగాహన కల్పించాలన్నారు. ప్రతి షాపు యజమానులు తప్పనిసరిగా డస్ట్‌బిన్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చెత్త సేకరణపై ప్రజలకు అవగామన కల్పించేందుకు శానిటేషన్ సిబ్బంది, మహిళ గ్రూపు ఆర్పీలతో అవగాహన కల్పించాలని ఆదేశించారు. చెత్తను ఆటోకు అందించని వారికి, షాపుల వద్ద డస్టుబిన్ ఏర్పాటు చేసుకొని వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ శ్రీఆంజనేయులు, డీఈ సాలిడ్, చందన, శానిటరి సూపర్‌వైజర్లు రాజేశ్వర్‌రెడ్డి, సుదర్శన్, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ ఫిరోజ్, ఎంటమాలజీ ఏఈ నరేష్‌రెడ్డి పాల్గొన్నారు.

కాంగ్రెస్ జిల్లా మహిళా సేవాదళ్ కార్యదర్శిగా చిన్నరాణి



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా సేవాదళ్ కార్యదర్శిగా టి.చిన్నరాణి నియామకం అయ్యారు. శనివారం ఆమెకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సేవాదళ్ మహిళా ఛీప్ ఆర్గనైజర్ భవానీ త్రివేది నియామక పత్రం అందచేశారు. అనంతరం చిన్నరాణి మాట్లాడుతూ..తన సేవలను గుర్తించి పదవీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర సేవా దళ్ మహిళా ఛీప్ ఆర్గ నైజర్ భవానీ త్రివేదికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి మోమిన్ సఫియా, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మహిళా సేవాదళ్ అధ్యక్షురాలు వీణమాధురి తదితరులు పాల్గొన్నారు.

ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ

- హాజరైన మేడ్చల్ ఎమ్మెల్యే మల్లారెడ్డి, మేయర్, కార్పొరేటర్లు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ 27వ డివిజన్ ముత్తుస్వామి కాలనీలో ఛత్రపతి శివాజీ మహారాజ్ యువసేన యూత్ అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఛత్రపతి శివాజీ విగ్రహాన్ని మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్ జట్ట శ్రీవాణి శ్రీనివాస్‌రెడ్డిలతో కలిసి శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిన్నతనంలోనే మొఘలులతో జరిగిన యుద్ధంలో ఓడిపోయి అందరూ చేతులెత్తేసిన వేళ, శివాజీ మహారాజ్ ఎంతో వీరోచితంగా పోరాడి మరాఠా సామ్రాజ్యాన్ని స్థాపించారాని తెలిపారు. జవహర్ నగర్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మేయర్ మేకల కావ్య, కార్పొరేటర్ జట్ట శ్రీవాణి శ్రీనివాస్ రెడ్డి, అలూరి సంగీత రాజశేఖర్, కోఆప్షన్ సభ్యులు శోభా రెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొండల్ ముదిరాజ్, బండ కింది ప్రసాద్ గౌడ్, బూడిద వెంకటేష్, మెట్టు వెంకన్న, రెడ్డి శెట్టి మహేష్, సింగన్న బాలరాజు, యూత్ సభ్యులు, కాలనీ వాసులు పాల్గొన్నారు.

శౌర్యానికి మారు పేరు ఛత్రపతి శివాజీ

- కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ యాదవ్

ఛత్రపతి శివాజీ మహారాజ్ శౌర్యానికి మారుపేరని, భారతదేశాన్ని మొఘలుల నుంచి విముక్తి చేసి, మరాఠా సామ్రాజ్యానికి పునాది వేశాడని జవహర్‌నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్ అన్నారు. శనివారం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ముత్తుస్వామి కాలనీలో శివాజీ యువసేన యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మొఘలులకు వ్యతిరేకంగా యుద్ధానికి దిగిన శివాజీ శౌర్య పరాక్రమాలు చరిత్రలోని బంగారు పుటలలో నిక్షిప్తమయ్యాయన్నారు. భారతదేశంలో శివాజీ ఒక ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ యువజన విభాగం అధ్యక్షులు మాట్ల వినయ్, వీరగోని బాలరాజు గౌడ్, యూత్ సభ్యులు, కాలనీవాసులు, నాయకులు పాల్గొన్నారు.



విద్యార్థులకు బ్యాగ్స్, నోట్ బుక్స్ అందజేత



నవతెలంగాణ-కాప్రా

క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రయివేట్ సంస్థ డైరెక్టర్ కల్యాణ చక్రవర్తి ఆధ్వర్యంలో ఎల్లారెడ్డి గూడ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు సమకూర్చిన క్రీడా సామాగ్రి, బ్యాగ్స్, నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్స్, చాక్లెట్స్‌ను, రెండు కంప్యూటర్స్‌ను ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి విద్యార్థులకు శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో క్విసిటివ్ టెక్నాలజీ సొల్యూషన్ ఇండియ ప్రయివేట్ సంస్థ సభ్యులు, బీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, భాస్కర్ గౌడ్, సతీష్, హరిదండ, ప్రశాంత్, రఘు ,రోహిత్, సురేష్, శ్రీనివాస్, వీరేష్, ప్రధానోపాధ్యాయులు భగవత్ తదితరులున్నారు.

మేడ్చల్ చెక్ పోస్ట్ అటవీ ప్రాంతంలో మంటలు



నవతెలంగాణ-మేడ్చల్

మేడ్చల్ చెక్ పోస్ట్ పారిశ్రామిక వాడకుఆనుకుని ఉన్న అటవీ ప్రాంతంలో శనివారం ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. దీంతో చుట్టుపక్కల ఉన్న పరిశ్రమల్లో పనిచేసే కార్మికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. వెంటనే ఘటనా స్థలానికి చేరుకున్న మేడ్చల్ పోలీసులు ఫైర్ సిబ్బందికి సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను అదుపులోకి తెచ్చారు. మంటలు ఎలా చెలరేగాయనే విషయంపై దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

సెయింట్ పాల్స్ పాఠశాలలో ఇంగ్లీష్ ఫెయిర్



నవతెలంగాణ-కాప్రా

కాప్రా సర్కిల్ హెచ్‌బీ కాలనీలోని సెయింట్ పాల్స్ పాఠశాలలో విద్యార్థుల నైపుణ్యాభివృద్ధి కోసం శనివారం నిర్వహించిన ఇంగ్లీష్ ఫెయిర్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ గుండారపు శ్రీనివాస్‌రెడ్డి హాజరయ్యారు. ఇందులో భాగంగా ఐక్యమత్యమే మహాబలం, గిరిజన సంప్రదాయాలు, వివిధ రాష్ట్రాల వంటలు, సంస్కృతులు, బ్యాంకుల ప్రాధాన్యత లాంటి అంశాలపై ప్రదర్శన నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ ప్రభుదాస్ మాట్లాడుతూ.. విద్యార్థుల భవిష్యత్తు కోసం ఇలాంటి కార్యక్రమాలు ఎంతో అవసరమన్నారు. విద్యతో పాటు, సంస్కృతి, సంప్రదా యాలను తెలుసుకోవాలన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సత్యారెడ్డిని అభినందించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు సత్యనారాయణ, ఎంఎస్‌రెడ్డి కంటి ఆస్పత్రి చైర్మెన్ ముణి రత్నం, హెూలీ మదర్, ప్రధాన ఉపాధ్యాయురాలు ఎస్ఎస్ ధనలక్ష్మీ, ఓబుల్ రావు, ప్రభావతి, ప్రగతి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ, షాలినీ, రెహెన, ఉపాధ్యాయుల బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, తదితరులున్నారు.

'సున్నా' కరెంట్ బిల్లు అమలు హర్షనీయం : గిరిజ



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

కాంగ్రెస్ ప్రభుత్వం రెండు వందల యూనిట్‌ల వరకు ఉచిత విద్యుత్ అమలు చేయడం హర్షనీయమని మౌలాలి భరత్ నగర్‌కు చెందిన రొయ్యల గిరిజ ఆనందం వ్యక్తం చేశారు. శనివారం ఆమె మాట్లాడుతూ..ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలలో భాగంగా మూడో హామీ గృహజ్యోతి పథకం కింద ప్రతి ఇంటికీ 200 యూనిట్ల వరకు కరెంట్ బిల్లు '0' వచ్చిందని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. జీరో కరెంట్ బిల్లుతో పేద కుటుంబాలకు ప్రభుత్వం ఎంతో బాసటగా నిలిచిందన్నారు. రెండు నెలల కాలంలోనే వరుసగా హామీలు అమలు చేస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని తీరు బాగుందన్నారు. హామీలన్నీ అమలు పరుస్తున్నందుకు సీఎం రేవంత్‌రెడ్డికి మహిళలందరి తరుపున ఆమె కృతజ్ఞతలు తెలిపారు.

ఏఎస్‌రావు నగర్ సొసైటీ మ్యానేజింగ్ కమిటీ ఎన్నిక



- అధ్యక్షుడుగా తిలక్, కార్యదర్శిగా సోమయ్యచారి, కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నిక

నవతెలంగాణ-కాప్రా

ఈసీఐఎల్ ఎంప్లాయిస్ హౌస్ కో-ఆపరేటివ్ హౌస్ కన్స్ట్రక్షన్ సొసైటీ లిమిటెడ్ ఏఎస్ఎస్‌రావు నగర్ సొసైటీ మ్యానేజింగ్ కమిటీ నూతన కార్యవర్గాన్ని శనివారం ఎన్నుకున్నారు. సొసైటీ అధ్యక్షుడిగా తిలక్ బీటీజీ, ఉపాధ్యక్షుడిగా ఎర్రం నాగయ్య, కార్యదర్శిగా కాసోజు సోమయ్యచారి, సంయుక్త కార్యదర్శిగా ఎం.బసవేశ్వర్‌రావు, కోశాధికారిగా ఎస్.దామోదర్‌రెడ్డి, మ్యానేజింగ్ కమిటీ సభ్యులుగా బీవీ.సుబ్బారావు, ఏ.రాజమల్లు, విజయ్ కుమార్, ఎం.రామ్మూర్తి, ఎస్.రామాలక్ష్మీ, రంజనా మలథ్కర్, ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు ఎన్నికల అధికారి నాగ లింగచారి తెలిపారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్ష,కార్యదర్శిలు తిలక్, సోమయ్యచారిలు మాట్లాడుతూ.. సొసైటీ సభ్యుల, అధికారుల, ప్రజాప్రతిధుల, కాలనీవాసుల సహకారంతో సొసైటీ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు. అనంతరం ఎన్నికల అధికారి నాగలింగచారి సమక్షంలో సొసైటీ డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేశారు.

'మరో రెండు రోజుల్లో ఘట్కేసర్‌కు ఎంఎంటీఎస్'



నవతెలంగాణ-ఘట్కేసర్

ఘట్కేసర్‌కు మరో రెండు రోజుల్లో ఎంఎంటీఎస్ రాబోతుందని ఎంపీపీ ఏనుగు సుదర్శన్‌రెడ్డి అన్నారు. శనివారం ఘట్కేసర్ మున్సిపల్ పరిధిలోని రైల్వే స్టేషన్‌ను స్టేషన్ మాస్టర్ సుదర్శన్, సీనియర్ సెక్షన్ ఇంజనీర్ శంకర్ నాయక్‌తో కలిసి ఎంఎంటీఎస్ రైలు సర్వీస్ పనులను, ఆదివారం ప్రారంభం కానున్న ఎంఎంటీఎస్ రైలు ప్రారంభ సభ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చర్లపల్లి వరకే ఎంఎంటీఎస్ రైలు సర్వీస్ అని తెలిసిన వెంటనే ఘట్కేసర్ వరకు తీసుకురావాలని పలుమార్లు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, అశ్విని వైష్ణవ్, రాజ్యసభ సభ్యులు లక్ష్మణ్‌ను కలిశామని తెలిపారు. వారు వెంటనే స్పందించి పనులను త్వరగా పూర్తి చేశారని కృతజ్ఞతలు తెలిపారు. ఘట్కేసర్ వరకు రైలు వస్తున్నందుకు ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు వస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ ప్రజలు, కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలకాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు హనుమాన్, ప్రధాన కార్యదర్శి రామ్ తీర్థ, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బస్వరాజు గౌడ్, మేడ్చల్ రూరల్ జిల్లా యువ మోర్చా అధ్యక్షులు పవన్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ మాయ నరేష్, నాయకులు శంకర్,శివరాజ్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో ఓటరు ప్రతిజ్ఞ



నవతెలంగాణ-ఘట్కేసర్

నా ఓటు దేశం కోసమే అంటూ అనురాగ్ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ యూనిట్ వాలంటీర్లు అవుషాపూర్‌లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్ ప్రతిజ్ఞ చేశారు. ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి నవీన్ ఆధ్వర్యంలో జరిగిన ర్యాలీ అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ఓటు ప్రాముఖ్యతను స్కిట్ రూపంలో వివరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకురాలు సుస్మిత, ప్రియాంక, 50 మంది వాలంటీర్లు పాల్గొన్నారు.

7 వరకు ఫ్రెష్ సూపర్ వాల్యూ డేస్

నవతెలంగాణ-సిటీబ్యూరో

మహిళా దినోత్సవం సందర్భంగా మార్చి 7వ తేదీ వరకు సూపర్ వాల్యూ డేస్ ఆఫర్స్ ద్వారా మహిళలను అమెజాన్ ఫ్రెష్ ఆశ్చర్యపరుస్తుంది. మహిళలు తమ అభిరుచులు, ప్రాధాన్యతలకు అనుగుణంగా రూపొందించబడిన అనేక రకాల సంతోషకరమైన ఎంపికల నుంచి ఎంచుకోవచ్చు. అది మెరిసే క్లీన్ హెూమ్ అయినా, మంచి అర్హత గల స్వీయ-సంరక్షణ దినం కోసం వ్యక్తిగత సంరక్షణ ఉత్పత్తుల బుట్ట అయినా, శుభ్రపరిచే సామాగ్రి, కిరాణ సామాగ్రి, ప్యాకేజ్డ్ ఫుడ్, గౌర్మెట్ ట్రీట్‌లు, పానీయాలు, రోజువారీ నిత్యావసరాలు, వ్యక్తిగత సంరక్షణ, 45శాతం వరకు తగ్గింపుతో కూడిన గొప్ప డీల్‌లు, ఆఫర్‌లతో అమెజాన్ ఫ్రెష్ 'సూపర్ వాల్యూ డేస్' సందర్భంగా పొందవచ్చు.

చర్లపల్లి జైలులో జైలు అదాలత్..21 కేసులు విచారణ

నవతెలంగాణ-కాప్రా

రంగారెడ్డి జిల్లా న్యాయ సేవా సమితి ఆదేశానుసారం, మల్కాజిగిరి 1వ మెట్రోపాలిటన్ కోర్టు న్యాయమూర్తి అరుణ్ తేజా అధ్వర్యంలో చర్లపల్లి కేంద్ర కారాగారంలో శనివారం జైలు అదాలత్ నిర్వహించారు. ఈ జైలు అదాలతో 15 మంది ఖైదీలకు చెందిన 21 కేసులను విచారించారు. ఈ సందర్భంగా జైల్లో ఏర్పాటు చేసిన ఫిర్యాదుల పెట్టెను పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. ఖైదీలు నిరభ్యంతరంగా తమ సమస్యలను రాసి ఫిర్యాదుల పెట్టెలో వేయవచ్చని తెలిపారు. న్యాయవాదులను పెట్టుకోలేని ఖైదీలకు న్యాయపరమైన సలహాలు సూచనలు అందిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా వారు చర్లపల్లి జైల్లో అధికారులు కల్పిస్తున్న సౌకార్యలను ఖైదీలను అడిగి తెలుసుకున్నారు. జైల్లోని 50 పడకల ఆస్పత్రిని సందర్శించి ఖైదీలకు అందిస్తున్న చికిత్సలను పరిశీలించారు. అదేవిధంగా జైల్లోని ఖైదీల భోజనశాలను, ఖైదీలు నివసించే వివిధ బ్యారక్లను, ఫ్యాక్టరీలను, గ్రంథాలయాన్ని, అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ సెంటర్‌ను సందర్శించారు. ఈ కార్యక్రమంలో జైలు సూపరింటెండెంట్ సంతోష్కుమార్‌రాయ్, డిప్యూటీ సూపరింటెండెంట్లు కృష్ణమూర్తి, కాళీదాస్, శశికాంత్, జైలర్లు రామకృష్ణ, డిప్యూటి జైలర్లు సరేష్, చంద్రశేఖర్, సుమంత్, నెహ్రూ, రాములు తదితరులు పాల్గొన్నారు.



ఓల్డ్ మల్లాపూర్‌లో నిర్మిస్తున్న సీతారామచంద్ర స్వామి ఆలయ నిర్మాణానికి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి శనివారం శంకుస్థాపన చేశారు. ఆయన వెంట మల్లాపూర్ కార్పొరేటర్ దేవేందర్‌రెడ్డి, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డి, అంజనేయులు, అనిత, రాజేశ్వర్, రాజు, సుదర్శన్ , ఉమేష్ బాల రాజు తదితరులున్నారు. -నవతెలంగాణ,కాప్రా

జవహర్‌నగర్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గాజుల నాగరాజు



నవతెలంగాణ-జవహర్‌నగర్

జవహర్ నగర్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా గాజుల నాగరాజు శనివారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ సీఐగా విధులు నిర్వహించిన సీతారాం చౌటుప్పల్ ట్రాఫిక్ సీఐగా బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా జవహర్ నగర్ పోలీస్ సిబ్బంది వారికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

ఓమ్ని హాస్పిటల్ కూకట్‌పల్లి, జీవోలేస్ మహిళా, చిన్నపిల్లల హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం కుత్బుల్లాపూర్ నియోజక వర్గపరిధిలోని రంగారెడ్డినగర్ డివిజన్, రంగారెడ్డినగర్ ప్రాంతంలో గల బ్రైట్ కాన్సెప్ట్ పాఠశాలలో ఉచిత మెగా వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు పాఠశాల కరస్పాండెంట్ వినోద్ కుమార్ జాదవ్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కొనసాగుతుందని పరిసర ప్రాంత పేద ప్రజలు, కార్మికులు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. వివిధ విభాగాలకు చెందిన అనుభవజ్ఞులైన వైద్యులు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు.

లక్ష్య విద్యార్థుల అద్భుత ప్రతిభ

- జాతీయస్థాయిలో 18 ర్యాంకులు కైవసం



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

2023 డిసెంబర్ పరీక్షా ఫలితాల్లో లక్ష్య కళాశాల విద్యార్థులకు సీఎంఏ. ఇంటర్‌లో 12 ర్యాంకులు, సిఎంఎ. ఫైనల్ విభాగంలో 6 జాతీయస్థాయి ర్యాంకులు సాధించి.. అదరహో అనిపించారని కళాశాల చైర్మెన్ మురళి వైట్ల సంతోషం వ్యక్తం చేశారు. ఈ మేరకు శనివారం నగరంలోని ఎస్.ఆర్.నగర్ లక్ష్య కళాశాల క్యాంపస్ ఆవరణలో యాజమాన్యం, ప్రొఫెసర్స్,అధ్యాపక బృందంతో కలిసి ప్రతిభ కనబరిచి ర్యాంకులు సాధించిన 18 మంది విద్యార్థులను శాలువాలతో సన్మానించి మెమెంటోలతో అభినందించారు. తమ కళాశాల ప్రొఫెసర్స్ కృషి,విద్యార్థుల పట్టుదల తోనే ఇంతటి అరుదైన జాతీయ ఫలితాలు సాధించ గలిగామని, విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడమే 'లక్ష్య'మని చైర్మెన్ మురళి వైట్ల తెలిపారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌లు పంపిణీ



- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు
- క్షత్రియ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు ప్రోత్సాహం...

నవతెలంగాణ-కూకట్‌పల్లి

క్షత్రియ యూత్ ఫెడరేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో, కుకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు చేతుల మీదుగా, విద్యార్థులను ప్రోత్సహించేందుకు కూకట్‌పల్లి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు, కంపాస్ బాక్స్, పరీక్ష ప్యాడ్ సెట్‌లను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. క్షత్రియ యూత్ ఫెడరేషన్ వారిని అభి నందిస్తూ... ప్రతి సంవత్సరం విద్యార్థులను ప్రోత్సహిం చేందుకు, వారికి ఈ విధంగా చేయూతను అందిస్తున్నం దుకు తెలియజేశారు. విద్యార్థులు కూడా ప్రతి ఒక్కరూ మంచిగా చదువుకుని ఉత్తమ ప్రతిభ కనబరచాలని తల్లిదండ్రుల ఆశల నెరవేర్చి జీవితంలో ముందుకు వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో క్షత్రియ పెద్దలు శ్యామల రాజు, క్షత్రియ యూత్ ఫెడరేషన్ సభ్యులు సుధీర్ వర్మ, భీమరాజు రాము, కూకట్‌పల్లి డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు సంతోష్,సెక్రటరీ ప్రభాకర్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నూతన డ్రయినేజీ పనులకు ఏర్పాట్లు...

- కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్
- రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు ప్రారంభం



నవతెలంగాణ-బాలానగర్

మూసాపేట్ సర్కిల్ ఫతేనగర్ డివిజన్ పరిధిలోని ఇందిరాగాంధీపురంలో నిర్మించ, తలపెట్టిన భూగర్భ డ్రయినేజీ పనులను స్థానిక కార్పొరేటర్ పండాల సతీష్ గౌడ్ శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ భారీ వర్షాలకు అస్తవ్యస్తమైన డ్రయినేజీ పనుల స్థానంలో... నూతన డ్రయినేజీ వ్యవస్థను ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. డివిజన్ పరిధిలోని ఇందిరా గాంధీ పురంలో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో రూ.10 లక్షల వ్యయంతో నిర్మాణ పనులు చేపట్టినట్లు తెలిపారు. వచ్చే వానాకాలం నాటికి డివిజన్ పరధిలోని ఏ కాలనీలో డ్రయినేజీ సమస్య తలెత్తకుండా పనులను పూర్తి చేస్తామని స్థానికులకు ఆయన హామీ ఇచ్చారు. ఇప్పటికే పలు కాలనీల్లో డ్రయినేజీ పైప్‌లైన్లలను పూర్తి చేసినట్టు తెలిపారు. ఈ క్రమంలో భూమిలో బండ రావడంతో పనులకు కొంత మేరకు అంతరాయం ఏర్పడిందని, ఆశించినమేర పనులు ముందుకు సాగడంలేదని, దీంతో కాంట్రాక్టర్‌ను మార్చి నూతనంగా పనులను ప్రారంభించామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు ఇమ్రాన్, షౌకత్, సలీం, అన్వర్, నిసార్, సంతోష్, నూర్ భాయ్ తరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

- కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి



నవతెలంగాణ-బాలానగర్

కూకట్‌పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని ఫిరోజ్ గూడలో నూతనంగా 1 ఫీట్ డ్రయినేజీ పైప్ లైన్ పనులను కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ బాలానగర్ డివిజన్ పరిధిలోని ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా భూగర్భ డ్రయినేజీ సమస్యలతో బాధపడ కూదని ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని, అదేవిధంగా పనులలో నాణ్యత ప్రమాణాలు ప్రమాణాలు పాటించాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. డివిజన్ పరిధిలో ప్రజలు ఎలాంటి ఇబ్బందులు కలిగినా వెంటనే తన దృష్టికి తీసుకు వసేత తక్షణమే చర్యలు తీసుకుని తగు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ అనిల్ కుమార్, సూపర్ వైజర్ సాయితో పాటు సీనియర్ నాయకులు మందడి సుధాకర్ రెడ్డి, ఫిరోజ్ గూడ కాలనీ అధ్యక్షులు ఆర్.ఎం.సురేష్, స్థానికులు అజీముద్దీన్, శంకర్ గౌడ్, బాలేష్, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

మల్లారెడ్డి సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం



- తూము శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

మూసాపేట్ డివిజన్ బబ్బుగూడలో మల్లారెడ్డి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన, ఉచిత వైద్య శిబిరాన్ని మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ సందర్శించి, వైద్య పరీక్షలు చేయించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. మల్లారెడ్డి సేవా ట్రస్ట్ - మల్లారెడ్డి హాస్పిటల్ వారు బస్తీల్లో నివాసం ఉండే ప్రజలకు, ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు అందజేస్తున్నారని అన్నారు. సరైన సమయంలో వైద్య పరీక్షలు చేయించుకోలేక బస్తీల్లో నివాసం ఉండే పేద ప్రజలు ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని, అలాంటి వారు వైద్య సేవలకు దూరం కావద్దని మల్లారెడ్డి సేవా ట్రస్ట్ చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ డివిజన్ అధ్యక్షుడు అంబటి శ్రీనివాస్, నాగుల సత్యం, బస్తీ అధ్యక్షుడు బోడ శ్రీనివాస్, మల్లారెడ్డి హాస్పిటల్ మేనేజర్ రవికిరణ్, విష్ణు, అక్బర్, అంజి, శివ, చిన్నూ తదితరులు పాల్గొన్నారు.

జేఎన్‌టీయూకు ఎన్ఏఏసీకి అందరం కృషి చేయాలి



- యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రాబోయే విద్యా సంవత్సరంలో జేఎన్టీయూకి ఎన్ఏఏసీకి పొందేలా అందరం కృషి చేయాలని యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహా రెడ్డి అన్నారు. జేఎన్టీ యూకి యూనివర్సిటీ హైదరాబాద్‌కు శనివారం ఎం గ్రేడ్ ప్రకటించారు. ఈ సందర్భంగా వైస్ ఛాన్సలర్ ఛాంబర్‌లో వైస్ ఛాన్సలర్, రెక్టార్, రిజిస్ట్రార్, పలు విభాగాల డైరెక్టర్స్, యూనివర్సిటీ ఉన్నతాధి కారులుచే ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మీ అందరి కృషి వల్ల నేడు మన జేఎన్టీయూ యూనివర్సిటీకి న్యాక్ కమిటీ ఎంగ్రేడ్ ను ప్రకటించిందన్నారు. జేఎన్టీయూ యూనివర్సిటీ జాతీయ అంచనా, అక్రిడిటేషన్ కౌన్సిల్ (ఎన్ఏఏసీ) న్యూఢిల్లీ సంస్థ వారు ఎం గ్రేడ్ ను ప్రకటించిన సందర్భముగా యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్, ఉద్యోగస్తులు హర్షము వ్యక్తం చేశారు. సాంకేతిక విశ్వవిద్యాసంస్థలకు ప్రతి సంవత్సరం ఢిల్లీ నుంచి వచ్చే జాతీయ అంచనా, అక్రిడిటే షన్ కౌన్సిల్ కమిటీ వారు గత సంవత్సరం జూన్ 26,27,28 తేదీలలో నాలుగు బృందాలుగా జేఎన్టీయూ యూనివర్సిటీని పరిశీలన చేసి, 19 జూలై 2023న ఎ గ్రేడ్‌ను ప్రకటించారన్నారు. యూని వర్సిటీలో ఉన్న సదుపాయాలు, పలు అంశాలును దృష్టి లో పెట్టుకుని న్యాక్ కమిటీ ప్రకటించిన ఎ గ్రేడ్ ను పునః పరిశీలన చేయవలసిందిగా కమిటీ కి 2 వ తేది ఆగస్ట్ 2023 న విజ్ఞప్తి చేశామని తెలిపారు. ఇక ముందు జరిగే విద్యా సంవత్సరంలో కూడ మన మరింత యూని వర్సిటీ, యూనివర్సిటీలో సౌకర్యాలులను అభివృద్ధి పరిచి మంచి గ్రేడ్ పొందేలా కృషి చేయాలి అన్నారు. యూనివర్సిటీ రెక్టర్ డాక్టర్ కె.విజయ కుమార్ రెడ్డి మాట్లాడుతూ యూనివర్సిటీకి ఎం గ్రేడ్ రావడంలో అందరి కృషి ఉంది అన్నారు. మరింత మెరుగైన సదుపా యాలు విద్యార్థుల కు అందించి మంచి గ్రేడ్ పొందేలా కృషి చేద్దాం అన్నారు. సమావేశంలో యూనివర్సిటీ పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ డాక్టర్ ప్రసన్న, పలు ఆయా డిపార్ట్ మెంట్ ప్రొఫెసర్స్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ జీ.వి. నర్సింహారెడ్డి, పలువురు అధికారులు పాల్గొని వైస్ ఛాన్సలర్‌కు, న్యాక్ ఎం వచ్చిన సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు.

హైదర్‌నగర్‌లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

హైదర్ నగర్ డివిజన్ లో మౌలిక వసతుల కల్పనకు పెద్ద పీట వేస్తామని హైదర్నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నే శ్రీనివాస్ రావు అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని జానకి రామ టవర్స్ వద్ద చేపడుతున్నటువంటి స్టాం వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) నిర్మాణ పనులను జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్ అధికారులతో, కాలనీ వాసులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు మాట్లాడుతూ స్టాం వాటర్ డ్రైన్ (వరద నీటి కాలువ) వంటి అభివృద్ధి పనులను నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలన్నారు. నాణ్యత విషయంలో ఎక్కడ రాజీ పడకూడదని, పనుల్లో జాప్యం లేకుండా త్వరిత గతిన పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు తెలియజేసారు. డివిజన్ అభివృద్ధికి శాయశక్తులా కృషి చేస్తానన్నారు. అన్నివేళలా ప్రజలకు అందుబాటులోకి ఉంటానని ఈ సందర్భంగా కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ మహా దేవ్, డివిజన్ ఉపాధ్యక్షుడు పోతుల రాజేందర్, కాలనీ వాసులు హరి సురేష్, సురేష్, చంద్ర శేఖర్, కిరణ్, ఆదినారాయణ, కోటేశ్వర రావు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్‌లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతుంది



- దొడ్ల రామకృష్ణ గౌడ్

నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆల్విన్ కాలని డివిజన్ పరిధిలోని ఇంద్రాహిల్స్ కాలనీలో, స్నేహ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఎక్సిబిషన్ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువనేత దొడ్ల రామకృష్ణ గౌడ్ హాజరై, విద్యార్థులు తయారుచేసిన పరికరాలను పరిశీలించారు. ఈ సందర్భంగా రామకృష్ణ గౌడ్ మాట్లాడుతూ.. సైన్స్ ఫెయిర్లు నిర్వహించడం వల్ల విద్యార్థుల్లో శాస్త్ర, సాంకేతిక, పరిశోధనల పట్ల చిన్ననాటి నుంచే ఆసక్తి పెరుగుతుందని అన్నారు. చిన్న చిన్న పిల్లలు ఇంత సృజనాత్మకంగా ఆలోచించి ఇన్ని పరికరాలు తయారుచేయడం అభినందించదగ్గ విషయం అని అన్నారు. వారికి సహకరించిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియచేసారు. ఈ కార్యక్రమంలో సౌజన్య రామకృష్ణ, స్నేహ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ మమతరాజ్, కరస్పాండెంట్ ఎం.రాజు, సత్యరాజు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

సైన్స్ ఫెయిర్ వంటి కార్యక్రమాల వల్ల విద్యార్థులు వారి లక్ష్యాలతో ముందుకు సాగుతారు : చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి



పాపిరెడ్డి నగర్‌లోని రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా ఆహ్వానం మేరకు, నేషనల్ మెగా ఆర్ట్ అండ్ సైన్స్ ఫెయిర్ కార్యక్రమానికి, ముఖ్యఅతిథిగా చిట్టిరెడ్డి శ్రీధర్ రెడ్డి హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ప్రోత్సహించడం వలన పిల్లలు ఎంతో చురుకుగా ఉండడమే కాకుండా, భవిష్యత్తులో వారికంటూ ఒక లక్ష్యాన్ని ఏర్పరచుకుంటారని అన్నారు. ఈ సందర్భంగా రాజధాని హై స్కూల్ ప్రిన్సిపాల్ నరేందర్ గుప్తా శ్రీధర్ రెడ్డి, గోపాల్ రెడ్డి మరియు మాయ నరసయ్యలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూలు ఉపాధ్యాయులు విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

గౌతమ్ మోడల్ స్కూల్ సైన్స్ ఫేయిర్‌లో పాల్గొన్న జిల్లా గణేష్

ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని జయ నగర్ కాలనీలో గల గౌతమ్ మోడల్ స్కూల్ పాఠశాలలో నిర్వహించిన విజ్ఞానశాస్త్ర ప్రదర్శన (సైన్స్ ఫెయిర్) లో భాగంగా, విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ సందర్శించారు. ఈ సందర్భంగా, డివిజన్ మాజీ అధ్యక్షుడు జిల్లా గణేష్‌ను, డైరెక్టర్ బరద్వాజ్, ప్రిన్సిపల్ ప్రియ చేతులమీదుగా పుష్పగుచ్ఛాన్ని అందించి సత్కరించారు. విద్యార్థులు నిర్వహించిన సైన్స్ ఫెయిర్ సందర్శించిన తదనంతరం అయాన్ మాట్లాడుతూ.. విద్యార్థుల మేధోశక్తిని పెంపొందించే కార్యక్రమాలు పాఠశాల యాజమాన్య నిర్వహించడం చాలా మంచి పరిణామం అని, తద్వారా విద్యార్థుల మేధోశక్తిని పెపొందించడంతోపాటు మానసిక ఒత్తిడిని ఛేదించే శక్తి వారికి కలుగుతుందని ఆయన అన్నారు.



9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్

- మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

ధరణి పోర్టల్‌లో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు ఈ నెల 9వ తేదీ వరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతమ్ తెలిపారు. శనివారం కలెక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన స్పెషల్ డ్రైవ్‌పై అవగాహనా కార్యక్రమంలో కలెక్టర్ మాట్లాడారు. ధరణి పోర్టల్ పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను ఏ విధంగా పరిష్కరించాలి అనే విషయంపై ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లకు అవగాహన కల్పించారు. గడువు లోపల పెండింగ్ సమస్యలను పరిష్కరించాలన్నారు. ధరణి పోర్టల్‌లో ఉన్న మాడ్యూల్స్ గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ప్రతి ఒక్క మాడ్యూల్ గురించి వివరంగా తెలియజేశారు. ప్రతి దరఖాస్తునూ క్షుణ్ణంగా పరిశీలించి అవసరమైతే ఫీల్డ్ ఇన్‌స్పెక్షన్ చేసి ఆన్‌లైన్‌లోనే కాకుండా ఫైల్స్ రూపంలో కూడా నిర్వహించాలని తహసీల్దార్లను ఆదేశించారు. రిపోర్టులను పరిశీలించి సంబంధిత నివేదికలతో పూర్తిస్థాయిలో కలెక్టరేట్‌కు సమర్పించాలన్నారు. చాలా జాగ్రత్తతో పాటు వేగవంతంగా ఈ స్పెషల్ డ్రైవ్‌ను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్‌రెడ్డి, డీఆర్‌వో హరిప్రియ, ఆర్డీఓలు, తహసీల్దార్లు, ధరణి ఆపరేటర్లు, పాల్గొన్నారు.

'ఎంఎల్‌ఆర్‌ఐటీ'లో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దుండిగల్‌లోని మర్రి లక్ష్మణ్‌రెడ్డి ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీలో సాంప్రదాయ దినోత్సవ వేడుకలు కన్నుల పండుగగా జరిగాయి. విద్యార్థినీ విద్యార్థులు ఉపాధ్యాయులతో కలసి సంబురాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. రంగ వల్లులు, బతుకమ్మ ఉత్సవం, బోనాలు, తదితర భారత సంస్కతి సాంప్రదాయాలు ఉట్టి పడేలా పలు కార్యక్రమాలు రూపొందించి ఆహుతులను అలరించారు. ఈ సందర్భంగా కాలేజీ ఫౌండర్ సెక్రటరీ, మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలలో విద్యార్థులకు అధునాతన సాంకేతిక విద్యను అందించడంతోపాటు భారతీయ సంస్కతీ సంప్రదాయాలను విద్యార్థులకు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల చైర్మెన్ మర్రి లక్ష్మణ్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, కోశాధికారి మర్రి మమతారెడ్డి, డైరెక్టర్ శ్రేయారెడ్డి, డీన్ డాక్టర్ రాధికాదేవి, వివిధ విభాగాల అధిపతులు తదితరులు పాల్గొన్నారు.



నిజాంపేట్ మున్సిపల్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతాం



- ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ లో దాదాపు రెండు కోట్ల రూపాయల నిధులతో చేపట్టిన సీసీ రోడ్డు, మంజీరా పైప్ లైన్ పనులను శనివారం కుత్బుల్లాపూర్ హ్యాట్రిక్ ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ స్థానిక డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్ చిట్ల దివాకర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మన నగరాభివృద్ధి మన చేతుల్లోనే ఉందని, రానున్న రోజుల్లో మౌలిక వసతుల కల్పనకు మరిన్ని నిధులు కేటాయిస్తూ కుత్బుల్లాపూర్‌లోని అన్ని ప్రాంతాలను వేగవంతంగా అభివృద్ధి చేస్తామన్నారు. అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా రూ.99 లక్షల వ్యయంతో విజయ దుర్గ కాలనీ, జీపీఆర్ లేఅవుట్‌లో సీసీ రోడ్, రూ. 62లక్షల వ్యయంతో హెచ్ఎండబ్ల్యుఎస్ మంజీర వాటర్ పైప్ లైన్, రూ.18లక్షల వ్యయంతో సింహపురి కాలనీ మెయిన్ రోడ్ గల బైల్కో నుంచి సూర్య రెసిడెన్స్ వరకు సీసీ రోడ్, రూ.47లక్షల వ్యయంతో రుద్ర కుటీర్ నుంచి ప్లాట్ నె.20 రాయల్ విలేజ్ , లోహిత అపార్ట్‌మెంట్ వెనుకాల వరకు సీసీ రోడ్, రూ.26లక్షల వ్యయంతో ఎస్వీఎల్ఎన్ అపార్ట్‌మెంట్ నుంచి సుమన్ నిలయం వరకు, సాయి ఎలైట్ రెసిడెన్సీ నుండి ప్లాట్ నె.4,5 నుంచి శ్రీ చైతన్య రెయిన్ బో క్యాంపస్ కాంపౌండ్ వాల్ వరకు సీసీ రోడ్ వంటి పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా ప్రారంభోత్సవాలు జరిగాయి. అదేవిధంగా మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం నూతన భవన నిర్మాణం కోసం రూ.10 లక్షలతో చేపట్టనున్న పనులకు స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ గార్లతో కలిసి ఎమ్మెల్యే కేపీ వివేకానంద శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామకృష్ణారావు, దుండిగల్ కౌన్సిలర్ శంభీపూర్ కృష్ణ, సీనియర్ నాయకులు శ్రీ కోలన్ గోపాల్ రెడ్డి కార్పొరేటర్లు, కో-ఆప్షన్ సభ్యులు, నిజాంపేట్ బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, యువ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

శ్రీనివాసుడి ఆశీస్సులతో ప్రజలంతా సంతోషంగా ఉండాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-దుండిగల్

కుత్బుల్లాపూర్ నియోజక వర్గం నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి గోకరాజు రంగరాజు కాలేజీ రోడ్డులోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ స్థానిక మేయర్ కొలను నీలా గోపాల్ రెడ్డి, డిప్యూటీ మేయర్ దన్ రాజ్ యాదవ్‌తో కలిసి శనివారం అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్ప్రింగ్ విల్లే కాలనీలోని వేంకటేశ్వర శ్రీ సీతారామ లక్ష్మణ ఆంజనేయ శివ నందీశ్వర గణపతి సుబ్రహ్మణ్య సాయి నాథ దేవాలయంలో కాలనీ వాసుల ఆధ్వర్యంలో నిర్వహి స్తున్న ప్రథమ బ్రహ్మోత్సవ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ మాట్లాడుతూ దైవచింతనతో మానసిక ప్రశాంతత లభించడమే కాకుండా చేపట్టిన పనుల్లో విజయం చేకూరుతుందన్నారు. ఈ కార్యక్రమం లో స్థానిక 30వ డివిజన్ కార్పొరేటర్ కోలన్ మీన సునీల్ రెడ్డి, పలువురు కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, ఎన్ఎంసి బీఆర్ఎస్ అధ్యక్షులు, ఆయా డివిజన్ అధ్యక్షులు, కమిటీ అనుబంధ కమిటీల సభ్యులు, సీనియర్ నాయకులు, యువ నాయకులు, మహిళా నాయకులు, స్ప్రింగ్ విల్లే కాలనీ అసోసియేషన్ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



వినతి పత్రం అందజేసిన ఏఐటీయూసీ నేతలు

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా పరిధిలోని భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నాగప్ప కోరారు. ఈ మేరకు శనివారం భవన నిర్మాణ కార్మిక సంఘం సభ్యులతో కలిసి నగరంలోని కమిషనర్ ఆఫ్ లేబర్ కార్యాలయంలో కార్యదర్శికి భవన నిర్మాణ కార్మికుల డిమాండ్‌తో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం భవన నిర్మాణంలో ప్రభుత్వం కడుతున్న ఒక శాతం సెస్సును 2 శాతానికి పెంచాలని, 60ఏండ్లు వయస్సు పైబడిన భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ. 6 వేలు ఇవ్వాలని, పెండిగ్‌లో వున్న పెన్షన్లు, ఇతర బెన్ఫిట్ బకాయిలు చెల్లించాలని, కార్మిక అడ్డాల వద్ద మౌలిక సదుపాయాలు మంచినీరు,షెల్టర్లు ఏర్పాటు చేయాలని, ప్రమాదంలో మరణించిన భవన నిర్మాణ కార్మిక కుటుంబానికి రూ.10 లక్షలు, సహజ మరణం పొందితే రూ. 5 లక్షలు ఇవ్వాలని తెలిపారు. వేలిముద్రను తొలగించి, పాత పద్ధతిలోనే భవన నిర్మాణ కార్మిక కార్డులు ఇవ్వాలని,పెండ్లి కానుకగా ఒక లక్ష రూపాయలు పెంచాలని, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో నిర్మాణ కార్మికులకు తొలి ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భవన నిర్మాణ కార్మిక సంఘం ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిలు, జిల్లా ప్రధాన కార్యదర్శి వంగాల శ్రీనివాసులు, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు వి.హరినాథ్ రావ్, జగద్గిరిగుట్ట భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు ముసలయ్య తదితర కార్మికులు పాల్గొన్నారు.

మోండా మార్కెట్ తనిఖీ చేసిన కార్పొరేటర్ దీపిక



నవతెలంగాణ కంటోన్మెంట్

సికింద్రాబాద్ మోండా మార్కెట్ ను శనివారం ఉదయం డివిజన్ కార్పొరేటర కొంతం దీపిక మున్సిపల్ అధికారులతో కలిసి పరిశీలించారు. మార్కెట్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మార్కెట్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులు, పారిశుధ్య పనులను కూడా పరిశీలించారు. నిత్యం జనాలతో ఉండే మార్కెట్ పారిశుధ్యం నెలకొల్పాలని సూచించారు జరుగుతున్న అభివృద్ధి పనులు నాణ్యతతో చేయాలని తెలిపారు. కార్యక్రమంలో నార్త్ జోన్ కమిషనర్ సోమయ్య, పారిశుధ్య డీఈ శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

ఘనంగా దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి



నవతెలంగాణ-ఓయూ

కాంగ్రెస్ పార్టీ నేత, తెలంగాణ ప్రజల కోసం అనునిత్యం తన జీవితాన్ని కేటాయించిన ప్రజల మనిషి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ స్పీకర్ దుద్దిళ్ల శ్రీపాద రావు జయంతి సందర్భంగా వారి కుమారులు తెలంగాణ మంత్రి వర్యులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, దుద్దిళ్ల శ్రీను బాబు ఆదేశాల మేరకు ఓయూలో తెలంగాణ స్టూడెంట్స్ పొలిటికల్ జేఏసీ రాష్ట్ర చైర్మెన్ కొలపురి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమనికి ముఖ్య అతిధి ఓయూ పొలిటికల్ సైన్స్ డిపార్ట్మెంట్ హెడ్ ప్రొ.చంద్రు నాయక్ హాజరయ్యారు. అనంతరం ఆర్టీసీ హాస్పిటల్ లో అనారోగ్యంగా ఉన్న 50 మంది చిన్నారులకు పండ్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నిరుద్యోగ జేఏసీ విద్యార్థి నాయకుడు శ్రీధర్ రెడ్డి టీఎస్పీ జేఏసీ సెక్రటరీ తగరపు ప్రవీణ్ తో పాటు హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రశ్నించడం, కచ్చితత్వాన్ని సైన్స్ నేర్పుతుంది

- నేడు ఆశాస్త్రీయత పాఠ్యాంశాల్లోకి వస్తున్నది
- ప్రొ.కాశిం
- సైన్స్, ప్రకృతిని అర్థం చేసుకోకుంటే అనతికాలంలోనే అంతరించి పోతాం : కవి జయరాజ్
- ఓయూలో వైజ్ఞానిక సభ



నవతెలంగాణ-ఓయూ

ప్రశ్నించడాన్ని ,కచ్చితత్వన్ని సైన్సు మనకు నేర్పిస్తోందని, నేడు పాలకులు ఆశాస్త్రీయతను పాఠ్యాంశాల్లో చొప్పిస్తున్నారని ఓయూ తెలుగు శాఖ మాజీ హెడ్ ప్రొ.చింతకింది కాశిం అన్నారు. శనివారం రాత్రి విజ్ఞాన దర్శిని, ఓయూ వామపక్ష సంఘాల ఆధ్వర్యంలో వైజ్ఞానిక సభను సైన్సు దినోత్సవం, సైన్స్ మాసోత్సవం సందర్భంగా ఏర్పాటు చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన ప్రొ.కాశిం మాట్లాడుతూ నేడు విద్య ప్రమాదంలో ఉందని పాలకులు శాస్త్రీయ విద్యను పుస్తకాల్లో పెట్టాలి అంటే అశాస్త్రీయ విద్యను తీసుకు వస్తున్నారన్నారు. సైన్స్ మన జీవితంలో నిర్మితం అయి ఉందన్నారు. ప్రజల జీవితంలో ఉన్న విద్య పుస్తకాల్లో లేదన్నారు. గత 10 ఏండ్లుగా సినిమా రంగంలో అశాస్త్రీయతను పెంచి పోషిస్తున్నారని చెప్పారు. ఫ్యూడల్ మత విలువలు గల సినిమాలు రావడం దురదృష్టకరమన్నారు. భగత్ సింగ్ పాఠాన్ని ఒక రాష్ట్రం తీసివేయడం దేనికి నిదర్శనం అన్నారు. ఇక అంబేద్కర్ చెప్పిన కుల నిర్మూలన చెప్పకుండా ఇతర అంశాలను చెప్పడం అందరూ గమనించలన్నారు. టెస్ట్ ట్యూబ్ బేబీ మహాభారతం కాలంలోనే వచ్చిందని, ఇక ప్లాస్టిక్ సర్జరీ గణేష్‌కు నాడు ఏనుగు తల పెట్టలేదా అంటు నేటి శాస్త్రవేత్తల కృషి ని పరిశోధనను చిన్న చూపు చూడడం సమంజసం కాదన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్‌లో ఫిబ్రవరి నెల మొత్తం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 22 జిల్లాల్లో 50 పాఠశాలల్లో 7500 మంది విద్యార్థులను కలిసి విజ్ఞాన దర్శిని అధ్యక్షుడు రమేష్ శోభారాణి, మహమ్మద్ అలీ, చిట్ట బోయిన మహేష్ ప్రయాణంలో జరిగిన సంఘటనలు తెలుసుకున్నారు. అనేక సమస్యలను వారి అనుభవాలను ముగింపు సభలో పాలు పంచుకున్నారు.

ప్రకృతికవి జయరాజు మాట్లాడుతూ. చెట్టు గుట్ట అన్నింటిలోనూ సైన్స్ ఉందని ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తూ ప్రకృతిని కాపాడుకోవడం కోసం పాటుపడాలని, భూమి గొప్పదని ప్రకృతి ప్రజలకు కావాల్సిన అన్ని ఇచ్చిందన్నారు. సైన్స్ ను ప్రకృతిని తెలుసుకోకుంటే అనతికాలంలోనే అంతరించి పోతుందని హెచ్చరించారు. క్యాన్సర్ పెట్టుదారి ప్లాస్టిక్ వాడకంతోనే విజృంభిస్తుందన్నారు. ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మాణం కోసం పాటుపడాలని సూచించారు. చెట్లు అడవులను ప్రేమించాలన్నారు.కార్యక్రమంలో తెలంగాణ డాక్టర్ మెడికల్ కౌన్సిల్ నెంబర్ డాక్టర్ ప్రతిభాలక్ష్మి మాట్లాడుతూ మూఢన మ్మకాలు వదిలి మహిళలు విద్యార్థులు యువకులు ఆలోచించాలి అని, నిజాన్ని తెలుసుకోవాలన్నారు. తమ ప్రాణా లను మూడు నమ్మకాలకు బలి చేసుకో వద్దని ఆరోగ్యం పట్ల అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. ఆరోగ్యం బాగా లేకపోతే కచ్చితంగా ఆస్పత్రికి వెళ్లాలని మంత్రాల పేరుతో చదువుకోకుండా మనల్ని మనమే కాపాడుకోవాలని చెప్పారు. సూడో సైన్స్ నమ్మొద్దన్నారు. అధ్యక్షులు సుమంత్ మాట్లాడుతూ శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలన్నారు.ఆంగ్ల ప్రొ. కొండా నాగేశ్వరరావు మాట్లాడుతూ. భారత రాజ్యాంగం చెప్పిన శాస్త్రీయ భావజాలాన్ని ఉస్మానియా విద్యార్థులు ప్రతీ ఇంటింటికి వెళ్లి మూఢనమ్మకాల పైన అవగాహనలు కలుగజేసే విధంగా కృషి చేయాలని చెప్పారు.

ఎస్ఎఫ్ఐ ఓయూ కార్యదర్శి రవి నాయక్ మాట్లాడుతూ. కాశ్మీర్ నుంచి కన్యాకుమారి వరకు ఉన్న తమ సంస్థలన్నీ శాస్త్రీయత పంపిందే విధంగా పనిచేస్తున్నామని, అందుకే విద్యార్థులు ఆదరిస్తున్నట్టు చెప్పారు.ఓయూ జువాలజీ ప్రొ. నాగేశ్వరరావు డార్విన్ పరిణామ సిద్ధాంతం దాని ఆవశ్యకతను మన జీవితంలో ప్రత్యేకత గురించి తెలియజేశారు. ఎంబీఏ ప్రొ. డాక్టర్, సమున్నత మాట్లాడుతూ. సమాజంలో మనుషులు శాస్త్రీయమైన, హేతుబద్ధత, తార్కితమైన భావనలు పెంపొందించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు లెనిన్, పీడీఎస్‌యూ అధ్యక్షుడు సుమంత్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ఉదయ్ కుమార్, పాల్గొన్నారు. ఈ సందర్భంగా గాజు పెంకులపై నడవడం, వేడి వేడి నూనెలో బజ్జీలు వేయడం, మంటల్లో నడవడం, కుండలో విభూది తీయడం,నీళ్లలో పసుపు కుంకుమ వేరు చేయండి లాంటి అంశాలపై ప్రదర్శన నిర్వహించారు.



హైదరాబాద్‌లో 4, 5 తేదీల్లో

పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు



- జిల్లా ఇన్‌చార్జి మంత్రి చే రూ. 55 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ, జిల్లా ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ లోని పలు నియోజకవర్గాల్లో మార్చ్ 4, 5వ తేదీల్లో పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు చేయనున్నందున సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో మాట్లాడారు. సికింద్రాబాద్ కంటోన్మెంట్, ఖైరతాబాద్,సనత్ నగర్, గోషామహల్, ముషీ రాబాద్, కార్వాన్,చంద్రయనగుట్ట నియోజకవర్గాల్లోరూ రూ. 55.10 కోట్ల వ్యయంతో చేపట్టిన బీసీ వెల్ఫేర్, ఎడ్యుకేషన్, వైద్య, ఎస్సీ వెల్ఫేర్, స్త్రీ శిశు సంక్షేమ శాఖ, మైనార్టీ సంక్షేమ శాఖలకు చెందిన అభివృద్ధి పనులకు రాష్ట్ర బీసీ సంక్షేమం, రవాణా శాఖ మంత్రి జిల్లా ఇన్‌చార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మార్చ్4, 5 తేదీల్లో ప్రారంభిస్తారని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రారంభ కార్యక్రమాలను సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమాలకు ప్రజా ప్రతినిధులను ఎమ్మెల్యే ఎంపీ ఎమ్మెల్సీ మేయర్, కార్పొరేటర్లను ఆహ్వానించాలని అన్నారు. కార్యక్రమం వద్ద బ్యానర్లు ఫ్లెక్సీలు పెట్టాలని, తాగునీరు, టెంట్లు, కుర్చీలు ఏర్పాటు చేయాలని, సానిటేషన్ పనులు చేపట్టాలని, కార్యక్రమ సమయంలో నిరంతరాయంగా విద్యుత్ సరఫరా ఉండేలా చూడాలని కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి రోహిణి, బీసీ డబ్ల్యూ ఆశన్న, ఎస్సి డీడీ యాదయ్య, టీఎస్ ఈడబ్ల్యూఐడిసి షఫీమియా, డిఎండబ్ల్యూ డి ఎం అండ్ హెచ్ ఓ, సిపిఓ డాక్టర్ సురేందర్, ఆర్ డి వో లు,తాసిల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

పోలియో రహిత సమాజమే ప్రభుత్వ లక్ష్యం

- డీఎంహెచ్ఓ డా. వెంకట్



నవతెలంగాణ-బంజారాహిల్స్

రెండు చుక్కలే అనీ నిర్లక్ష్యం చేసి పోలియో బారిన పడిన చిన్నారుల చిరునవ్వులను చిదిమేయకండి అంటూ పోలియో రహిత సమాజమే లక్ష్యంగా పనిచేస్తున్న ప్రభుత్వానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని హైదరాబాద్ నగర జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ప్రధాన అధికారి(డీఎంహెచ్ఓ) డా. వెంకటి అన్నారు. శనివారం నగరంలోని ఖైరతాబాద్ నియోజకవర్గం చింతల బస్తీ, జీహెచ్ఎంసి గ్రౌండ్ పక్కన ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పోలియో చుక్కల కార్యక్రమ సెంటర్‌ను ఆయన పరిశీలించారు. అనంతరం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉదయం 8 గంటలకు నగర ఇన్‌చార్జి మంత్రి మంత్రి పొన్నం ప్రభాకర్,జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి విచ్చేసి పోలియో కార్యక్రమాన్ని ప్రారంబిస్తారని తెలిపారు దేశవ్యాప్తంగా పోలియోను నిర్మూలించడానికి కేంద్ర ప్రభుత్వం,రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో 2012 నుంచి కృషి చేస్తున్న సంగతి తెలిసిందే అన్నారు. నగర వ్యాప్తంగా 220 కేంద్రాల్లో సుమారు 5 లక్షల 6 వేల పై చిలుకు పిల్లలు నివసిస్తున్నారాని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వం 11 వేల 200 మంది సిబ్బంది,79,మొబైల్ కేంద్రాలు, ప్రతీ బూత్ కేంద్రం వద్ద నలుగురు చొప్పున పనిచేస్తారని, మూడో తేదీన కేంద్రాల్లో పోలియో చుక్కలు వేస్తారని నాలుగో తేదీన ఇంటింటికి వచ్చి వేయడం జరుగుతుందని తెలిపారు. హైదరాబాద్‌లో అపార్ట్మెంట్ కల్చర్ ఉన్న సందర్భంగా వారందరికీ చేస్తున్న విజ్ఞప్తి ఒక్కటే అని.. దయచేసి రెండు, మూడు, నాలుగు,పది,20 అంతస్తుల్లో ఉన్నవారు నిర్లక్ష్యంగా భావించకుండా తప్పకుండా వచ్చి ఈ రెండు పోలియో చుక్కలు వేయించి పిల్లల బంగారు భవిష్యత్తుకు మీ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఈఎంఓలు, వెంకటేశ్వర్లు,శ్రీనివాస్ రావు, ఎస్‌హెచ్ఓపి డాక్టర్ నాగేంద్రబాబు, స్థానిక ఆస్పత్రి వైద్యులు డాక్టర్ సంధ్యారాణి సిబ్బంది తదితరులు పాల్గొని పోలియో టీకాకు సంబంధించిన బ్రోచర్‌ను ఆవిష్కరించి కార్యక్రమంలో భాగస్వాములు అయ్యారు.

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు పీవీ

- ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బేగంపేట

దేశం గర్వించదగ్గ గొప్ప నాయకులు మాజీ ప్రధానమంత్రి పి.వి.నర్సింహా రావు అని మాజీమంత్రి, సనత్ నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. ఇటీవల పి.వి.నర్సింహా రావు కు భారతరత్న ప్రకటించిన సందర్భంగా శనివారం బేగంపేట లోని పి.వి.నర్సింహారావు భవన్‌లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ముందుగా పి.వి. నర్సింహా రావు విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం పివినర్సింహా రావు ఫోటో ప్రదర్శనను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పి.వి.నర్సింహారావు కు భారతరత్న ప్రకటించడం దేశానికే గర్వకారణం అన్నారు. పి.వి.నర్సింహా రావు కు భారతరత్న ప్రకటించిన ప్రధానమంత్రి మోడీ, కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మంత్రిగా, ముఖ్యమంత్రిగా, ప్రధానిగా ఎంతో విశేషమైన సేవలు పీవీ అందించారని గుర్తుచేశారు. ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చి దేశాన్ని అభివృద్ధిలోకి తీసుకొచ్చిన ఘనత కూడా పి.వి నర్సింహా రావు కే దక్కుతుందన్నారు. బహుముఖ ప్రజ్ఞాశాలి గా ప్రశంసలు అందుకున్నారని తెలిపారు. దేశ ప్రధానమంత్రి గా పని చేసిన ఏకైక తెలుగు వ్యక్తి కూడా పీవీ అన్నారు. దేశంలో 17 భాషలు మాట్లాడగలిగే ఒకే ఒక్కరు పి.వి.నర్సింహా రావు అన్నారు. విద్య, ఉద్యోగ, వైద్య రంగాల అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశారని తెలిపారు. తన పరిపాలన దక్షతతో ప్రపంచ దేశాలలో భారతదేశ ఖ్యాతిని చాటి చెప్పారని, అలాంటి మహనీయుడికి భారతరత్న ప్రకటించాలని కేంద్ర ప్రభుత్వాన్ని తాము అనేక సార్లు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తుచేశారు. కేసీఆర్ ప్రభుత్వం కూడా పి.వి.నర్సింహా రావు శతజయంతిని సంవత్సరం పాటు ఎంతో గొప్పగా నిర్వహించి విగ్రహాన్ని ఏర్పాటు చేసిన విషయాన్ని గుర్తు చేశారు. మరణించిన తర్వాత కూడా ప్రజల మనస్సుల్లో కొందరు మాత్రమే నిలిచి పోతారని, అందులో పివినర్సింహారావు ముందు వరుసలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో పి.వి కుమార్తె ఎమ్మెల్సీ సురభి వానిదేవి, కుమారుడు ప్రభాకర్ రావు, కార్పొరేటర్ టి.మహేశ్వరి, గ్రంధాలయ సంస్థ మాజీ చైర్మన్ అయాచితం శ్రీధర్, శేఖర్, బీఆర్ఎస్ నాయకులు శ్రీనివాస్ గౌడ్, శ్రీహరి, శేఖర్, ఆరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫెస్ట్

నవతెలంగాణ-బేగంపేట

బాచుపల్లిలోని పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ ఇటీవల "యురేకా" అనే కార్యక్రమాన్ని నిర్వహించింది. ఇది వైజ్ఞానిక ప్రపంచంలోని అద్భుతాలను ఆవిష్కరించే సైన్స్ ఫెస్ట్ అనే గొప్ప వేడుక. ఈ కార్యక్రమం వివిధ తరగతుల విద్యార్థు లలో ఉత్సుకత, ఆవిష్కరణల స్ఫూర్తిని పెంపొందించడమే లక్ష్యంగా జరిపింది స్కూల్ యాజమాన్యం.ప్రిన్సిపాల్ అనురాధా మూర్తి, డైరెక్టర్ సుశీల్ కుమార్‌ల సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో, ఈ కార్యక్ర మం గ్రేడ్ 1 నుంచి గ్రేడ్ 6 వరకు విద్యార్థుల శాస్త్రీయ నైపుణ్యాన్ని ప్రదర్శించింది. మెటీరియల్ సైన్స్



నుంచి ఖగోళ శాస్త్రం వరకు విస్తరించిన అంశాల పైన ఈ ఈవెంట్ జరిగింది.

గ్రేడ్ 1 విద్యార్థులు "మెటీరియల్స్ ఇన్ మై వరల్డ్"ని అన్వేషించే ప్రయాణాన్ని ప్రారంభించారు. గాలి, నీరు యొక్క రహస్యాలను లోతుగా పరిశోధించారు. గ్రేడ్ 2 విద్యార్థులు జీవవైవిధ్యం రంగాలలోకి సాహసయాత్రను ప్రారంభించారు. గ్రేడ్ 3 విద్యార్థులు "స్టేయింగ్ అలైవ్," "మ్యాజికల్ మెటీరియల్స్", "బ్లాక్ అండ్ వైట్ చెంజింగ్ షాడోస్" వంటి మనోహరమైన, చమత్కారమైన అంశాల పైన ప్రదర్శించారు. గ్రేడ్ 4 విద్యార్థులు "ప్రకృతి వైపరీ త్యాలు," అనే అంశంపై చర్చలు జరిపి, "పార్టికల్ మోడల్," "మొక్కలు మరియు జంతువులలో అడాప్టేషన్స్ క్లిష్టమైన ప్రక్రియను తమ ప్రదర్శనలో భాగం చేశారు. 5, 6వ తరగతులకు చెందిన విద్యార్థులు కెమిస్ట్రీ, బయాలజీ ఔత్సాహికుల కోసం "వండర్‌ల్యాబ్", ఫిజిక్స్, ఖగోళ శాస్త్ర అభిమానుల కోసం "ఇన్నోస్పేస్", విద్యుత్ పట్ల ఆసక్తి ఉన్న వారి కోసం "ఇగ్నైట్ ది మైండ్" వంటి ప్రత్యేక జోన్‌లతో సైన్స్‌లో తమ నైపుణ్యాన్ని ప్రదర్శించారు.

ముఖ్య అతిథిగా శాంతి మొదాలి, పల్లవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ డైరెక్టర్ సుశీల్ కుమార్, ప్రిన్సిపల్ అనురాధా మూర్తితో కలిసి దీపం వెలిగించడంతో కార్యక్రమం ప్రారం భమైంది. ఆ తర్వాత 6వ తరగతి విద్యార్థులచే ఆకట్టుకునే స్వాగత నృత్యం అందరినీ ఆకర్షించింది. పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్ గ్రేడ్ 4 విద్యార్థి శ్రవణ్ తేజ్ తన పుస్తకమైన "10 బిఫోర్ 10" ని లాంచ్ చేయడంతో పల్లవి ఇంటర్నేషనల్ స్కూల్‌కు ఇది ఒక గొప్ప రోజుగా చెప్పొ చ్చు.10 ఏండ్లు వచ్చే ముందు పిల్లలందరూ తెలుసు కోవలసిన వాటిని వివరిస్తుంది ఈ పుస్తకం. స్కూల్ విద్యార్థి పుస్తకం రాసేందుకు ప్రేరేపిం చిన, ప్రోత్సహించిన యాజమాన్యాన్ని, అతని తల్లిదండ్రులను అతిథులు అభినందించారు.ముఖ్య అతిథి శాంతి ప్రసంగిస్తూ.. నేటి యువతలో సృజనాత్మకతకు గల ప్రాముఖ్యతను తెలియజేస్తూ, వారి లక్ష్యాలను చేరుకోవడానికి వారిని ఎలా చైతన్యవంతం చేయాలి, ప్రాజెక్టులలో సహకారం యొక్క ఆవశ్యకతను వివరించారు. క్యాంపస్‌లోని ఎగ్జిబిషన్‌ను సందర్శించి, విద్యార్థులు ప్రదర్శించిన అద్భుతమైన ప్రదర్శనలను చూసేందుకు తల్లిదండ్రులు భారీ ఎత్తున హాజరయ్యారు.

బకాయిలు చెల్లించకపోతే సరఫరా కష్టం

- ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్



నవతెలంగాణ - బంజారా హిల్స్..

ప్రభుత్వం నుంచి తమకు రావాల్సిన బకాయిలు చెల్లించకపోతే ప్రభుత్వ ఆస్పత్రులతో పాటు ఈఎస్ఐ ఆస్పత్రికి సైతం మందులు,చికిత్సలకు వినియోగించే వైద్య పరికరాలను సరఫరా చేయలేమని ట్విన్ సిటీస్ హాస్పిటల్స్ సప్లయర్స్ అసోసియేషన్ స్పష్టం చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అసోసియేషన్ అధ్యక్షుడు బీఆర్ రాంచంద్ర మాట్లాడారు... ప్రభుత్వం జారీచేసిన టెండర్ నోటిఫికేషన్ ద్వారా టెండర్లు పొంది గాంధీ, ఉస్మానియా నిమ్స్, నిల్లోఫర్‌లతోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ ఆస్పత్రులు, కార్మికుల కోసం నిర్వహిస్తున్న ఈఎస్ఐ ఆస్పత్రులకు మందులు,రోగులకు అవసరమైన వైద్య పరికరాలను సరఫరా చేస్తున్నామని తెలిపారు. గత ఏడాది ఆగస్టు నుంచి తమకు రావాల్సిన బకాయిలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తున్నదన్నారు.ఈ విషయమై సంబంధిత అధికారులకు పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండా పోయిందని వాపోయారు. తీవ్రమైన అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న రోగుల కు ఇబ్బందులు కలిగించే ఉద్దేశం తమకు లేకపోయినా ఆర్థిక వనరులు లేకపోవడంతో తప్పనిసరి పరిస్థితులలో సరఫరా చేయలేని దుస్థితి నెలకొంది అన్నారు. సమస్య జటిలం కాక ముందే ప్రభుత్వం స్పందించి నిధులు విడుదల చేయాలని కోరారు. మొత్తం రూ. 400 కోట్లకు పైగా నిధులు విడుదల చేయాలని, తమకూ రావాల్సిన బకాయి ఒక్క ఈఎస్ఐ ఆస్పత్రి రూ. 100 కోట్లు,నిమ్స్ ఆస్పత్రి రూ. 60 కోట్లు, టీఎస్ఎంఎస్ఐడిసి, ఆధ్వర్యంలోని అన్ని ప్రభుత్వ ఆస్పత్రుల్లో సుమారు రూ. 240 కోట్ల మేర బకాయి ఉందనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్,గిరీష్ భట్,సాగర్ తదితరులు పాల్గొన్నారు.

సమాజాభివృద్ధికి మంచి పరిశోధనలు జరగాలి

- డా. రామ్ షపర్డ్ భీనవెని



నవతెలంగాణ-ఓయూ

ఎస్ఎఫ్ఐ 24వ యూనివర్సిటీ మహాసభలు ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజ్ స్టూడెంట్స్ లాంచ్ లో శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ మహాసభల ప్రారంభ సూచికగా యూనివర్సిటీ అధ్యక్షులు ఆంజనేయులు జెండా ఆవిష్కరణ చేశారు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ ఎల్ మూర్తి భగత్ సింగ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. మహాసభ ముఖ్యఅతిథిగా హాజరైన ఓయూ సోషియాలజీ డిపార్ట్మెంట్ బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ డా: రామ్ శఫర్డ్ భీనవేని మాట్లాడుతూ. ఓయూ విద్యార్థులు సమాజాభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర ఉందని అన్నారు ఆక్స్ఫర్డ్ తర్వాత అంత ఘనమైన చరిత్ర ఓయూదే అని తెలిపారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ఉద్యమాలను కొనసాగించాలని అన్నారు. మార్క్స్ సిద్ధాంతాన్ని ప్రస్తుత పరిస్థితులకు అనుగుణంగా అనుభవించుకొని విశాల ఉద్యమాన్ని నిర్మించాలని అన్నారు. ప్రభుత్వాలు విద్యారంగా అభివృద్ధి కోసం సరైన చర్యలు చేపట్టాలని అన్నారు. మంచి సమాజం కోసం విస్తృతంగా పరిశోధనలు జరగాలని లోతైన అధ్యయనం విద్యార్థులు చేయాలన్నారు రాజకీయాలలోకి విద్యార్థులు రావాలని పిలుపునిచ్చారు.

ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఓయూ రీసెర్చ్ స్కాలర్ ఆర్ ఎల్ మూర్తి మాట్లాడుతూ నూతన జాతీయ విద్యా విధానం-2020 ముసుగుతో దేశంలో విద్యా విధానాన్ని తన గుప్పిట్లో పెట్టుకోవడానికి పాలకులు తీవ్రంగా ప్రయత్నం చేస్తున్నారని తెలిపారు.. దానిలో భాగంగానే విదేశీ విశ్వవిద్యాలయాలకు రెడ్ కార్పెట్ వేస్తున్నారని.. దేశీయ యూనివర్సిటీలకు నిధులు ఇవ్వకుండా , ఫ్యాకల్టీ ని రిక్రూట్ చేయకుండా, సౌకర్యాలు కల్పించక, పరిశోధనలను ప్రోత్సహించకుండా వివక్ష చూపుతున్నది కేంద్ర ప్రభుత్వం అన్నారు. మరో వైపు విద్యారంగంలో మత విద్వేషాలు రెచ్చగొడుతున్నారని చెప్పారు. మూఢనమ్మకాలు, ఆశాస్త్రీయమైన భావజాలాన్ని పెంచి పోషిస్తున్నారని, మహనీయుల వాస్తవ చరిత్రను వక్రీకరిస్తున్నారన్నారు. స్వయం ప్రతిపత్తి గల యూజీసీ లాంటి సంస్థలను రద్దు చేస్తున్నారని తెలిపారు.

సీఐటీయూ ఓయూ అధ్యక్షులు మహేందర్ మాట్లాడుతూ. కార్మికులు విద్యార్థులు కలిసి పోరాటంలో పాల్గొనాలని భగత్ సింగ్ స్ఫూర్తితో మరింత ఉద్యమాలు నిర్మించాలని ఆకాంక్షించారు. రానున్న రోజుల్లో బీజేపీ మతోన్మాదానికి వ్యతిరేకంగా బలమైన పోరాటాలు చేయాలని కోరారు. ఈ మహాసభలో 16 తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ కార్యదర్శి అశోక్, ఓయూ అధ్యక్షులు ఆంజనేయులు కార్యదర్శి రవి నాయక్, నాయకులు దాసరి. రవి, సాయి కిరణ్ శ్రీకాంత్ శ్రీధర్ నిహారిక కృష్ణ హుస్సేన్ సందీప్ పవన్ కళ్యాణ్ మన్సూర్ లక్ష్మణ్ పాల్గొన్నారు.

రాష్ట్రంలో సామాజిక న్యాయం కాంగ్రెస్ ఎందుకు అమలు చేయట్లేదు..?

- బీసీ రాజ్యాధికార సమితి



నవతెలంగాణ-బంజారా హిల్స్

ఢిల్లీ నుంచి గల్లీ దాకా సామాజిక న్యాయం ప్రజాస్వామ్యం కేవలం తమ పార్టీతోనే సాధ్యమంటూ ప్రచా రం చేస్తున్న కాంగ్రెస్ దేశవ్యాప్తంగా అనేక మార్పులను తీసుకు వచ్చినప్పటికీ తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ ఎజెండాను ఎందుకు అమలు పరచడం లేదని బీసీ రాజ్యాధికార సమితి నాయకులు ప్రశ్నించారు. ఏకపక్ష నిర్ణయాలతో ఒకే వర్గానికి ఉన్నత పదవులతో పాటు రాజ్యాధికారంగా దక్కాల్సిన పదవులను సైతం అందని ద్రాక్షగా మారుస్తూ సంబండ వర్గాల అభివృద్ధిని ఆర్థిక వ్యవస్థను నిర్వీర్యం చేయడం కుటిల రాజకీయాలకు నిలువెత్తు నిదర్శనం అన్నారు. బీసీ రాజ్య అధికార సమితి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుత ప్రభుత్వ విధానాలలో సామాజిక న్యాయ సాధనకు బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ అధ్యక్షతన శనివారం సోమాజిగూడ,ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన బీసీ,అణుగారిన వర్గాల ఆత్మ గౌరవ రౌండ్ టేబుల్ సమావేశంలో రాజ్యసభ మాజీ సభ్యులు సయ్యిద్ అజీజ్ పాషా,రాపోలు ఆనంద్ భాస్కర్, జాతీయ బీసీ సంక్షేమ సంఘం కన్వీనర్ గుజ్జ కృష్ణ, సమితి గౌరవ అధ్యక్షులు ఆనంద్, సామాజిక వేత్తలు, ఉద్యోగులు,న్యాయవాదులు, రాజకీయ వేత్తలు, విద్యార్థి,ఉపాధ్యాయ సంఘాలతో పాటు కుల సం ఘాల నాయకులు పాల్గొని వారి అభిప్రాయాలను వేదికలో పంచుకున్నారు.

ఈ వేదిక నుండి వారు చేసిన తీర్మానాలు...

ప్రజాస్వామ్యంలో ప్రజల కోసం ఏర్పాటుచేసిన ప్రభుత్వాలు ప్రజాస్వామ్య బద్దంగా రాజ్యాంగ హక్కులను ప్రతి ఒక్కరికీ అందించాల్సిన అవసరం ఎంతైనా ఉందని సబ్బండ వర్గాలకు ఆర్థిక వ్యవస్థను రాజ్యాధికారాన్ని అందించకుండా కేవలం ఓటు బ్యాంకు లాగానే వాడుకుంటున్న పార్టీలకు బుద్ధి చెప్పాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనారిటీలతోపాటు ఇతర కూలమాత సంఘాలకు అతీతంగా అందరూ ఐక్యంగా పోరాడి రాజ్యాధికారాన్ని సాధికరం చేసుకోవాలని పిలుపునిస్తూ,రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో మనమెంతో మనకంత అనే నినాదంతో జనాభా నిష్పత్తి ప్రకారం రావాల్సిన వాటాను చేజిక్కించుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని తీర్మానించారు

పూలే దార్శనికత దేశానికి ఆదర్శం

- జాతీయ సదస్సులో వక్తలు
- ముగిసిన మహాత్మా జ్యోతిబాఫూలేపై సదస్సు



నవతెలంగాణ-ఓయూ

ఉస్మానియా యూనివర్సిటీలో గత రెండు రోజులుగా మహాత్మా జ్యోతిబాఫూలేపై జరుగుతున్న జాతీయ సదస్సు శనివారం సాయంత్రం ఘనంగా ముగిసింది. ఓయూలోని జ్యోతిబాఫూలే పరిశోధనా కేంద్రం నిర్వహించిన "మహాత్మా జ్యోతిబా పూలే దృక్పథం-సమకాలీన ఆవశ్యకత" జాతీయ సదస్సులో దేశం నలుమూలల నుంచి పాల్గొన్న సుమారు 70 మంది పరిశోధకులు తమ పత్రాలను సమర్పించారని సెంటర్ డైరెక్టర్ డా. చలమల్ల వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ బీసీ సంక్షేమ శాఖ, రాష్ట్ర ఉన్నత విద్యామండలి సహకారంతో ఓయూ జ్యోతిబా ఫూలే పరిశోధనా కేంద్రం నిర్వహించిన సదస్సు ముగింపు సభకు హాజరైన వక్తలు పూలే చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు.

సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరైన ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొ. లింబాద్రి మాట్లాడుతూ.. మహాత్మా జ్యోతిబాఫూలే ఆలోచన, తాత్వికత సమకాలీన సమాజానికి మార్గనిర్దేశనం చేస్తాయని పేర్కొన్నారు. పూర్వం సమాజంలో అంటరానితనం, అవిద్య వంటి ఎన్నో అసాంఘిక దురాచారాలను ఎదుర్కొని విద్య కోసం, ప్రత్యేకించి మహిళా విద్య అంటరా నితనాన్ని రూపు మాపేందుకు కృషి చేసిన మహనీయుడుపూలే అన్నారు. పూలేని అధ్యయనం చేయకుండా భారతదేశ చరిత్ర అర్థం కాదన్నారు. పూలే స్థాపించిన సత్యశోధక్ సమాజ్ అందించిన భావజాలం ఈ దేశ గతిని మార్చిందన్నారు. సమాజాన్ని మార్చాలనుకునే ప్రతీవ్యక్తి పూలే, అంబేద్కర్ తాత్వికతను అధ్యయనం చేయాలన్నారు.గౌరవ అతిథిగా హాజరయిన ఓఎస్డీ ప్రొ. రెడ్యానాయక్ మాట్లాడుతూ పూలే చూపిన మార్గంలో ప్రతిఒక్కరూ నడవాలని ఆయన పేర్కొన్నారు. ముఖ్య వక్త ప్రొ. శ్రీనివాస్ మాట్లాడుతూ. జ్యోతిబాఫూలే వర్ణ వ్యవస్థతో కునారిల్లుతున్న సమాజానికి సంస్కారం నేర్పారని కొనియాడారు. అన్ని వర్గాల వారికి విద్య, ఉపాధి, రాజకీయాల్లో సమాన అవకాశాలు కల్పించేందుకు కృషి చేశారని వివరించారు. వెనకబాటు, కులతత్వం తదితర అనేక కారణాల వల్ల భారతీయ సమాజం ఇతర సమాజాల కంటే సంక్లిష్టమైందన్నారు. గౌతమ బుద్ధుడు మొట్టమొదట్టి సామజిక విప్లవకారుడని, తరువాత కాలంలో మహత్మ జ్యోతిబాఫూలే సామజిక విప్లవకారుడిగా అవతరించి బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేశారన్నారు. రాజ్యాంగ ప్రాసంగికత ప్రశ్నించబడుతున్న ప్రస్తుత దశలో ఫూలే భావజాలంపై చర్చ అత్యంత ఆవశ్యకత కలిగి ఉందన్నారు.ప్రొ. ఐ తిరుమలై ఫుల్ జాతీయవాదం పై ప్రసంగించారు.

యూజీసీ డీన్ ప్రొ. మల్లేశం మాట్లాడుతూ. స్వాతంత్ర్యోద్యమానికి ముందు సాంఘిక సంస్కరణోద్యమం ద్వారా సమాజంలోని వివిధ రుగ్మతలను రూపుమాపేందుకు పూలే విశేష కృషి చేశారన్నారు. పూలే సిలబస్ ను ఇంజనీరింగ్ వంటి ఇతర విభాగాల విద్యార్థులకు బోధించాలన్నారు. ఈ కార్యక్రమానికి ఎంజేపీఆర్‌సీ బీసీ సెల్ డైరెక్టర్ డాక్టర్ చలమల్ల వెంకటేశ్వర్లు నాయకత్వం వహించారు. పూలే లోతైన భావజాలాలను పరిశోధించడం, ఆధునిక సామాజిక-రాజకీయ దృశ్యాలలో వాటి ప్రతిధ్వనిని అన్వేషించడం లక్ష్యంగా ఈ సదస్సును నిర్వహించడం జరిగిందని వివరించారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రీసెర్చ్ అండ్ రిసోర్స్ సెంటర్ (బీఆర్ఏఆర్‌సీ), ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొ.బి. మంగు, ఎంఎల్‌బీసీసీడబ్ల్యూఎస్ మైనారిటీల డైరెక్టర్ డాక్టర్ సయ్యదా అజీమ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఇతర ప్రముఖులు ప్రొ. పాట్రిక్, ప్రొ. లావణ్య , ప్రొ. శ్రీ నగేష్, ప్రొ. చంద్రు, ప్రొ. కృష్ణ కుమార్, ప్రొ. సాయిలు, ప్రొ. నర్సిములు, డాక్ట సి ఎస్ స్వాతి , డాక్టర్ సృజన, రీసెర్చ్ అసిస్టెంట్స్, న్సిపాల్స్, డీన్స్, రీసెర్చ్ స్కాలర్లు, వివిధ రాష్ట్రాల నుండి పేపర్ ప్రజెంటర్లు పాల్గొన్నారు.

మ్యాన్ హెూల్లో పనిచేస్తూ..
మృతి చెందిన వారి కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలి

- సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్ జి.విఠల్..

నవతెలంగాణ - ధూల్ పేట్

మ్యాన్ హెూల్లో పనిచేస్తూ మృతి చెందిన వారి కుటుంబాలకు వెంటనే ఆర్థిక సహాయం అందించాలని సీపీఐ(ఎం) కార్యదర్శి వర్గ సభ్యులు జి.విఠల్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. నిర్మాణంలో ఉన్న భారీ సివరేజి పైపు లైన్ మ్యాన్ హెూల్లో పనులు చేస్తుండగా విషవాయులు గ్యాస్ తో ఊపిరి ఆడక ముగ్గురు కూలీలు దుర్మరణం చెందారన్నారు. కూలి చేసుకునే కార్మికులు కాంట్రాక్టర్ నిర్లక్ష్యంతోమృత్యువాత పడ్డారన్నారు. కుటుంబాన్ని పోషించే యాజ మాని కోల్పోయారని కుటుంబీకులు వాపోతున్నారన్నారు. మృతుల కుటుంబాలకు రూ. 15 లక్షలు చొప్పున ఇవ్వాలని సీపీఐ(ఎం) డిమాండ్ చేసి కుటుంబాలకు ఇప్పించడం జరిగిందన్నారు. సీపీఐ(ఎం) సౌత్ కమిటీ సభ్యులు శ్రావణ్ కుమార్, కళ్యాణ్, కార్వాన్ జోన్ నాయకులు చుక్క నరసింహ, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

కాలానుగుణంగా మార్పులతోనే ఉజ్వల భవిష్యత్తు..

నవతెలంగాణ-బంజారాహిల్స్

మారుతున్న కాలానికి అనుగుణంగా విద్యార్థులు మార్పులు చేసుకుంటూ ఆత్మస్థైర్యంతో ముందడుగు వేస్తే ఏ రంగంలోనైనా ఉజ్వలంగా రాణించగలుగుతారని వక్తలు పేర్కొన్నారు. భవిష్యత్ పోటీ ప్రపంచంలో విద్యార్థులు ఏ విధంగా నిలదొక్కుకోవాలి అనే అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించే నిమిత్తం నిర్వహించిన స్టూడెంట్ సమ్మిట్ కు ఐఏఎస్ అధికారి పవన్ దత్త, ఐఆర్ఎస్ తరుణ్ రెడ్డి, సింగర్ లు రేవంత్, దామిని, స్టాండప్ కమెడియన్ రాజశేఖర్ తదితరులు హాజరై ప్రసంగించారు. నానాటికి మారుతున్న సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకుంటూ ఇష్టమైన రంగంలో మెలకువలు తెలుసుకుని దూసుకుపోవాలని సూచించారు. ఎంత దూరమైనా ఒక్క అడుగు తోనే ప్రారంభమవుతుందని అదేవిధంగా ఇష్టమైన రంగంలో ఒక్కొక్కటిగా అడుగులు వేయాలని సూచించారు. విద్యార్థుల్లో అంతర్లీనంగా దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు నిర్వాహకులు చరణ్, వరుణ్ తెలిపారు.

పల్స్ పోలియోకు సర్వం సిద్ధం



- నేడు పోలియో బూతుల్లో పోలియో చుక్కలు
- 4, 5, 6 తేదీల్లో ఇంటి వద్ద..

నవతెలంగాణ-సిటీబ్యూరో

హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. జిల్లా వ్యాప్తంగా నేడు పోలియో బూత్ల్లో ఐదేండ్లలోపు చిన్నారులకు పోలియో చుక్కలు వేయనున్నారు. నేడు వేయించుకోని వారి కోసం ఈ నెల 4, 5, 6 తేదీల్లో ఇంటి వద్ద టీకాలు వేయడానికి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లను పూర్తి చేసింది. అన్ని శాఖల సమన్వయంతో కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. ప్రయాణికుల కోసం ఆర్టీసీ బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో ప్రత్యేకంగా ట్రాన్సిట్ టీంలను సైతం అందుబాటులో ఉంచారు. నేటి అర్ధరాత్రి నుంచి పోలియో చుక్కలు వేయనున్నారు. ప్రయాణంలో ఉన్నా సరే తప్పనిసరిగా తల్లిదండ్రులు బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలోనూ పిల్లలకు పోలియో చుక్కలను వేయించేలా ఏర్పాట్లు చేశారు.

ఇంటి వద్ద పోలియో చుక్కలు

పోలియో బూత్లలో టీకాలు వేయించుకోని చిన్నారులకు ఇంటి వద్ద పోలి యో చుక్కలు వేసేలా అధికారులు ఏర్పాట్లు చేశారు. కమ్యూనిటీ లీడర్లు, స్వచ్ఛం ద సంస్థలు వారి వారి కాలనీల్లో ఐదేండ్లలోపు చిన్నారులందరికీ పోలియో చుక్క లు వేయించేలా ఇప్పటికే సమాచారం అందజేశారు. వైద్యధికారులు, సూపర్ వైజర్ సిబ్బంది, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ సిబ్బంది, ఇతర శాఖల సిబ్బంది సమన్వయంతో ఈ కార్యక్రమం చేపట్టారు. హైదరాబాద్ జిల్లాలో 5,06,930 మంది ఐదేండ్లలోపు చిన్నారులు ఉన్నట్టు అధికారులు గుర్తించారు. వీరి కోసం మొత్తం జిల్లా వ్యాప్తంగా 2,800 బూత్లను ఏర్పాటు చేశారు. బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో 85 ట్రాన్సిట్ పాయింట్స్ను సిద్ధం చేశారు. ఈ కార్యక్రమం కోసం 11, 200 మంది వైద్య సిబ్బంది పని చేస్తున్నారు. మొత్తం 79 మొబైల్స్ టీంలను ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 245 హైరిస్క్ ఏరియాలు ఉన్నట్టు అధికారులు గుర్తించారు.

బూత్ల పరిశీలన

పల్స్ పోలియో బూత్లను హైదరాబాద్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటి, జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారి డాక్టర్ శ్రీకళ, వైద్యధికారి డాక్టర్ నాగేంద్ర బాబు, మాస్ మీడియా అధికారులు వెంకటేశ్వర్లు, శ్రీనివాస్ తని ఖీ చేశారు. ఈ సందర్భంగా అక్కడి సిబ్బందికి పలు సూచనలు, సలహాలు చేశారు. కార్యక్రమాన్ని విజయ వంతం చేసేలా పని చేయాలని ఆదేశాలు జారీ చేశారు.

టీకాలు ఎందుకు వేయించాలి..

పోలియో మెలిటీస్ అనే వైరస్ ద్వారా పోలియో అనే వ్యాధి సోకుతుంది. ఈ వ్యాధి వల్ల నాడీ వ్యవస్థ దెబ్బ తింటుంది. ఈ వైరస్ రెండు రకాలుగా సోకుతుంది. ఒకటి అపరిశుభ్రమైన ఆహారాన్ని తినడం వల్ల, రెండోది పోలియో వ్యాధికి కారణమయ్యే క్రిములు గొంతులోకి ప్రవేశించడం ద్వారా ఈ వ్యాధి సంభవి స్తుంది. ఈ క్రిములు రోగి కడుపులోకి ప్రవేశించి మలంలో ఎక్కువ గా బహిర్గతం అవుతూ ఉంటాయి. అపరిశుభ్రంగా ఉండటం, చేతులు, కాళ్లు సరిగ్గా కడుక్కోకపోడం వల్ల కూడా ఈ వ్యాధి వచ్చే అవకాశం ఉంది. ఈ వ్యాధి ఎక్కువగా ఒకటి, రెండేండ్ల పిల్లలకు ఎక్కువగా సోకడానికి అవకాశాలు ఉన్నాయి. తర్వాత మూడు, నాలుగు, ఐదేండ్ల చిన్నారులకు వచ్చే ఛాన్స్ కూడా ఉంది. ఈ వ్యాధిని పల్స్ పోలియో చుక్కల ద్వారా నియంత్రించడానికి అవకాశం ఉంటుంది.







సద్వినియోగం చేసుకోవాలి



పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకో వాలి. ఐదేండ్లలోపు చిన్నారులందరికీ టీకాలు వేయించేలా తల్లిదండ్రులు కృషి చేయాలి. నేడు వేయించకుంటే మరో మూడు రోజులపాటు ఇంటింటికీ వచ్చి టీకాలు వేస్తాం. ఇందుకు చిన్నారుల తల్లిదండ్రులు సహకరించాలి. ఈ సమయంలో ఇంటి వద్ద నే ఉండేలా ప్లాన్ చేసుకోని మా సిబ్బందికి సహకరించాలి.

- వెంకట్ డీఎంఅండ్హెచ్ఓ, హైదరాబాద్ జిల్లా

శాంత కుమారి ఘన విజయం

నవతెలంగాణ-బంజారా హిల్స్

నిమ్స్ పారామెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ ఎన్నికలు శనివారం అత్యంత కోలాహలం మధ్య ఎంతో స్నేహపూర్వ వాతావరణంలో జరిగాయి. ఎన్నికలలో అధ్యక్షురాలిగా శాంతకుమారి (337)గెలుపొందారు.నర్సింగ్ ఆఫీసర్, ఉపాధ్యక్షులుగా రమణమ్మ (333), కే. సుభద (323) , కాంట్రాక్ట్ సిబ్బంది తరపున అరుణ (258), ప్రధాన కార్యదర్శిగా డీఎస్ భరత్ భూషణ్ (251), సహాయ కార్యదర్శులుగా నిర్మలా జ్యోతి (285) బిడుగు శేఖర్ (259), కార్య నిర్వహణ కార్యదర్శులుగా ఎం. డీ అబ్దుల్ వారిస్ (331), పి. కరుణ (248) సాంస్కృతిక కార్యదర్శులుగా టి. రమా దుర్గాంబ (306), కోశాధికారిగా డా: సుధారాణి (347) విజయం సాధించారు. కాంట్రాక్ట్ టెక్నీషియన్ల తరపున జాయింట్ సెక్రెటరీ బి. లక్ష్మీ నారాయణ, ఆర్గనైజింగ్ సెక్రెటరీ రవి కళాధర్ ఏక గ్రీవంగా గెలుపొందారనీ యూనియన్ సభ్యులు తెలిపారు.

ఈ ఎన్నికలలో మొత్తం ఓట్లు 533 ఉండగా 471 మంది తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ ఎన్నికలకు ఎలక్షన్ ఆఫీసర్స్గా విశ్రాంత డిప్యూటీ లేబర్ కమిషనర్ నిర్మల్ కుమార్ ప్రసాద్, పూర్వ ప్రధాన కార్యదర్శి శిరందాస్ శ్రీనివాస్, ఆరోగ్య శ్రీ, కె.మహేష్ బాబు,టెక్నికల్ ఆఫీసర్ డి. గోవింద్ వ్యవహరించారు. ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థులను ఉద్యోగులు అభినందించారు.

నేడు సీఐటీయూ ఆధ్వర్యంలో కార్మికులకు శిక్షణ తరగతులు

నవతెలంగాణ-నాగోల్

హయత్ నగర్, ఎల్బీనగర్, సరూర్నగర్ సర్కిల్ పరిధిలోని కార్మికులకు సీఐటీయూ ఆధ్వర్యంలో ఆదివారం ఒక్కరోజు శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్టు భవన నిర్మాణ కార్మిక సంఘం (సీఐటీయూ) సరూర్నగర్ సర్కిల్ ప్రధాన కార్యదర్శి జి చైతన్య తెలిపారు. ఆటోనగర్లో ఉదయం 10 గంటలకు ప్రారంభమయ్యే ఈ ఒక్కరోజు శిక్షణ తరగతులకు వివిధ విభాగాలలో పని చేసే భవన నిర్మాణ కార్మికులు ,ఆటో కార్మికులు ,మున్సిపల్ కార్మికులు, హమాలీ కార్మికులు ,షాపింగ్ మాల్ లో పనిచేసే కార్మికులు, హెూటల్లో పనిచేసే కార్మికులు ,సంఘటిత, అసంఘటిత కార్మికులంతా ఒక్కరోజు వారి పనులకు వెసులుబాటు చేసుకుని ఈ శిక్షణ తరగతులకు తప్పకుండా హాజరుకావాలని ఆయన కార్మికులను కోరారు.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.2863 of 2023

Between:-
Union Bank of India [A Govt.of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law)&Authorized Officer, ...Plaintiff

And

Sri.M.Praveen Kumar ...Defendant

To
Sri.M.Praveen Kumar, S/o. M.Venkateshwar Rao, Aged about 62 Years, Occ: Employee, R/o.Flat No.103, 16-2-147/4/6, Dayanandnagar, New Malakpet, Hyderabad.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,95,365-12ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance **on 11-03-2024.**
In case of your failure to attend before the Court **on 11-03-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

IN THE COURT OF THE HON'BLE II ADDL.JUNIOR CIVIL JUDGE-cum-XIII Addl. METROPOLITAN MAGISTRATE, RANGA REDDY DISTRICT, AT: RAJENDRA NAGAR
O.S.NO.146 of 2020

BETWEEN:
1.Sardar Singh S/o.Late Seetal Singh Aged about 73 years, Occ : Business R/o.1-310, Alijapur, Golconda, Hyd
2.Smt.Kalavathi Bai W/o.Sardar Singh Aged about 63 years, Occ : Housewife, R/o.1-310, Alijapur, Golconda, Hyd
3.Smt.Meera Bai W/o.Sardar Singh,Aged about 59 years, Occ : Housewife, R/o.1-310, Alijapur, Golconda, Hyd
4.Inder Singh S/o.Babulal, Aged about 65 years, Occ: Business R/o.1-310, Alijapur, Golconda, Hyd. .....Petitioners

And

1.Vensur India Builder & developers, At the office of Flat No.854-F, Phase-II, Jubilee Hills, Hyderabad.
2.G.Venkatnarayana S/o.Venkaiah, Aged about 55 years, Occ:Business. Plot No.854-F, Phase-II, Jubilee Hills, Hyderabad
3.K.V.Surendernath Reddy S/o. K.V.Reddy, Aged about 56 years, Occ: Business Both resident of Plot No.854-F, Phase-II, Jubilee Hills, Hyderabad
4.SRO, Gandipet, Gandipet Mandal, R.R District. (D-4 is the formal party to the suit)
5.Chandan Singh S/o.Prathap Singh, Aged about 30 years, Occ : Business, R/o.Alijapur Village, Golconda, Hyderabad. ....Respondents

Please take notice that the above-mentioned case is filed against you by my client Mr. Sardar Singh in the court of the Hon'ble II Addl.Junior Civil Judge-Cum–XIII Addl.Metro politan Magistrate at Rajendra Nagar, Ranga Reddy District.Has ordered submitted service of notice to you through publication of notice hence take notice.
That you are required to attend the said Hon'ble court **on 07/03/2024** in the above case without fail to protect your interest.

(BY ORDER OF THE COURT)
Sd/-
B.SHASHI KANTH, N.JAGDISH PATEL YADAV ADVOCATES
COUNSEL FOR PLAINTIFF
Flat No. 308, 3 rd Floor, My Home Lakshmi Nivas, Ameerpet, Hyderabad – 500016.
Cell.9642612345, 9603257777.

IN THE COURT OF THE HON'BLE PRL JUNIOR CIVIL JUDGE CUM IV ADDL. METROPOLITAN MAGISTRATE MEDCHAL MALKAJGIRI DISTRICT, UPPAL AT: L.B.NAGAR
O.S.No.95 of 2024

Between:
1.Meruva Nikitha D/o.late Meruva Adisesha Reddy
2.Meruva Vinitha D/o.late Meruva Adisesha Reddy
Both are R/o.H.No.1-1-308/130, First Floor Sri Ram Nagar Colony, Near Cal Public School Kapra, ECIL, Secunderabad-500062 ...Plaintiffs

And

1.Smt.P.Neela Kumari W/o.Ananda Reddy R/o.Plot No.5, Engineers Colony, Behind New Vignan School, Chinthalkunta, Hyderabad
2.The Tahsildar, Ghatkesar Mandal Medchal Malkajgiri District.
3.All Concerned ...Defendants

To.
All Concerned
Take notice that the above named Plaintiffs filed a suit for declaring them as Legal heirs of late Meruva Vijaya Lakshmi W/o.Adisesha Reddy who died **on 29-04-2021** in respect of the suit schedule property and the case is posted **to 08-04-2024** for any objections frome any person for any claim may attend before the above said Hon'ble Court **at 10:30.A.M. on 08-04-2024** by personal or through an Advocate otherwise Court will take steps on merits.

SCHEDULE OF PROPERTY
Land bearing Plot No.212, Phase-II, in Sy, No.182 adm. 300 Sq.Yds. situated at Ankushapur Village and G.P., Ghatkesar Mandal, Medchal Malkajgiri District is bounded by, **North:** Plot.No.213; **South:** Plot No.211; **East:** 30' Wide Road and **West:** Plot No.217.

//BY ORDER OF THE COURT//
AKKINEPALLY RAM GOPAL RAO, Advocate,
H.No.11-8-92/11, Kranthinagar, Saroornagar, Hyd-35.
Cell: 99 66921100
Counsel for Plaintiffs

PUBLIC NOTICE DOCUMENT MISSING

Notice is hereby given that the property being Flat No.302, 3rd Floor, Block No.VIII, admeasuring 500 Sft, (Including Common area) along with undivided share of land 8.25 Sq.yards or 6.09 Sq.mtrs, out of 3 Acres in Sy.Nos. 121,122,123 & 124 Situated at Prajaya Nivasa-II Mohan Nagar, Kothapet Village, L.B.Nagar, Munipality , Uppal Mandal, R.R.District belong to G Latha, W/o. Ravinder , Age : 47 Years, R/o. Flat No.4405, janapriya Avenue, New Maruthi Nagar, Dilsukhnagar, Hyderabad and the said G Latha purchased under Sale Certificate vide Document No.14850/2006, dated : 09-10-2006, at the Office of the Sub-Registrar, Uppal, at about 6-00 pm, my client was travelling Kothapet to Nagole by his Vehicle, unfortunately, the above said original document have fall down from the vehicle and the same are not traceable. If anybody is in possession of the Original document relating to the said property they are requested to hand over the same to the below address.

LAKKA CHANDRA SHEKAR
Advocate
H.No.2-2-18/A, Hanumasai Nagar, Uppal, Hyderabad-39. Cell No. 9951931754

NAME CHANGE

I, **M. INDIRA** W/o. Kiran Kumar Sindhu, R/o. H.No.8-1-586, Padmavathi Colony, Ramagiri, Nalgonda-508001, T.S. for marriage purpose, name changed to **SINDHU KAVYA** which is entered incorrectly in my childrens DOBs instead of M Indira. This is for all record purposes vide affidavit No. 31AA 385376, Dt. 02.03.2024.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా & సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో
I.A. No. **74/2023**
IN
O.S. **148/2009**

మధ్యలో
పఠాన్ అల్లాఉద్దీన్ ఖాన్ మరి యిద్దరు ... పిటీషనర్లు / వాదులు

ఎదిరి

రెస్పాండెంట్స్
(R.23) రూపెనేని వెంకట కృష్ణారావు, S/o రాముయ్య, ప్లాట్ నెం. 8-21, Road No.9, Film Nagar, Jubili Hills, హైదరాబాద్, తెలంగాణా స్టేట్
(R.60) తమ్మిశెట్టి నళిని, W/O లక్ష్మణ రావు, D.No.17-17, దిల్సుక్ నగర్, హైదరాబాద్, తెలంగాణా స్టేట్
(R.61) వింజమూరి శీతామహాలక్ష్మి, W/o శ్రీనివాస రావు, D.No.17-17, దిల్ సుక్ నగర్, హైదరాబాద్, తెలంగాణా స్టేట్

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతి వాదులుగా చేర్చుటకు గాను వేశిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టు వారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది.11-3-2024 నకు వాయిదా వేసి యున్నారు. సదరు వాయిదా తేది 11-03-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గాని, వకీలు ద్వారా గాని హాజరై సంజాయిషీ తెల్పుకొనవలెను, లేనిచో శ్రీ కోర్టు వారు మీపరోక్షమున తీర్మానించెదరు.

//ఆదేశాను సారంగా //

ఇట్లు,
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది
కొత్తపేట, చీరాల-523151
బాపట్ల జిల్లా, ఏ.పి.
:9247466776

IN THE COURT OF HON'BLE V[th] ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
I.A.No.320/2023 in O.S.No.1227/2023

Between:
Abdul Khaliq .. Petitioner/ Plaintiff
AND
Abdul Mazeed Shoyab ... Respondent / 1st Defendant

Respondent / Defendant No.1
Abdul Mazeed Shoyab, S/o Late. Abdul Gani, Muslim, aged about 55 years, President - Welfare Social Service Society, Gulshan Colony, Shaikpet, Golkonda, Hyderabad.

పై నెంబరు పిటీషన్ / దావా నందు రెస్పాండెంట్ / 1వ ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు నోటీసులు / సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది.20-03-2024న ఉదయం గం. 10.30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///
వాయిదా తేది. 20-03-2024

S.K. Vali, Advocate
Vijayawada, NTR Dist. AP
Cell: 9885898786

IN THE COURT OF HON'BLE V[th] ADDL. JUNIOR CIVIL JUDGE AT VIJAYAWADA
O.S.No.1227/2023

Between:
Abdul Khaliq ... Plaintiff
AND
Abdul Mazeed Shoyab & Others ... Defendants

Defendant No.1:
Abdul Mazeed Shoyab, S/o Late. Abdul Gani, Muslim, aged about 55 years, President - Welfare Social Service Society, Gulshan Colony, Shaikpet, Golkonda, Hyderabad.

పై నెంబరు దావా నందు 1వ ప్రతివాది అయిన మీ యొక్క హాజరు నిమిత్తము శ్రీ కోర్టువారు ఎన్నిసార్లు సమన్లు పంపినను తీసుకొనక కాలయాపన చేయుచున్నందున ఈ పేపరు ప్రకటన ద్వారా మీరు ది.20-03-2024న ఉదయం గం. 10.30 ని.లకు మీరు పై కోర్టు వారి ఎదుట స్వయముగా గానీ, న్యాయవాది గారి ద్వారా గానీ హాజరై ఆక్షేపణలు ఉన్నయెడల తెలుపుకోవలెను. లేనియెడల దావా మీ పరోక్షమున తీర్మానింపబడును.

/// శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారము ///
వాయిదా తేది. 20-03-2024

S.K. Vali, Advocate
Vijayawada, NTR Dist. AP
Cell: 9885898786

NOTICE TO RESPONDENT FOR THE DAY FIXED FOR HEARING OF THE APPEAL (ORDER 41 RULE 14) IN THE HON'BLE XXVII ADDL. CHIEF JUDGE : CITY CIVIL COURTS AT : SECUNDERABAD
A.S.NO. 13 OF 2023

Between:
Sandeep Joshi .....Appellant
AND
Make my Trip India Pvt.Ltd. and another ..... Respondents

Appeal from I Junior Civil Judge, City Civil Courts : at Secunderabad, against the Judgment and decree passed in O.S.No.184 of 2020 dated 23rd day of December, 2022.

To
R1. Make My Trip India Pvt.Ltd, Rep. by Its Branch Manger, 1, ABK Olbee Plaza, Rd Number 1, Opp. Care Hospital, Mithila Nagar, Banjara Hills, Hyderabad, Telangana - 500034.
R2. M/s. Make My Trip Ltd., Rep.by Authorised Representative, Having their Registered Office at B-36, 1st Floor, Pusa Road, New Delhi - 11005.

Take notice that in Appeal from I Junior Civil Judge, City Civil Courts; at Secunderabad, against the Judgement and decree passed in O.S.No.184 of 2020 dated 23rd day of December, 2022 in this case has been presented by Appellant/ Plaintiff and registered in this court and that the 15th March, 2024 has been fixed by the court for hearing of the Appeal.

If the appearance is not made on your behalf by yourself or your pleader, or by someone by law, authorized to act, for your in this appeal, it will be heard and declared in your absence.

Note : Also take notice that if any address of Service is not filed before this aforesaid date this appeal will be decided as you have not made an appearance.

//BY ORDER OF THE COURT//
Sd/-
M/S. DMA Advocates
DAMODAR MUNDRA, DINESH K GILDA, G. RAVINDRA KUMAR, G. VENKATESH, SHREYA MUNDRA, DIVYA MUNDRA
Advocates,
102, II Floor, KGN Plaza, Street No.8, Himayathnagar, Hyderabad

---

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A.No. 539 OF 2028
IN
O.S.No.250 OF 2018

Between:
M.Mogili ...Petitioner/Plaintiff
And
N.Jayapal and others ...Respondents/defendants

NOTICE

To
1) Ananthula Vijaya Kumar S/o Kanuka Sammaiah, age 44 years, Occu: Business, R/o Flat No.103, Balaji Nest Apartments, Nalagandla Road, Navodaya School, Sherlingampally, Rangareddy, Hyderabad.
2) Katkuri Venugopal Reddy S/o Malla Reddy, age 50 years, Occu: Software Engineer, H.No.4-18, Deshaigudem village, Suryapet Mandal, Nalgonda district.

Whereas the above petitioner has filed a suit for declaration and injunction and in the above suit filed an application to implead you to the proceedings is posted on 10-4-2024 for your appearance and counter. In the above petition issued notices several times to you but they were returned as unserved.

Therefore, you should appear before the Hon'ble Court you on 10-4-2024 either personally or through an advocate failing which the matter will heard and decided exparte in your absence.

// Issued by the orders of the Hon'ble Court //
MUDIGONDA CHANDRA SEKHAR
Advocate,
H.No.16-10-100/1, Sri Ganapathi Nagar,Road No.4, Shivanagar, Warangal- 506002
Mobile: 9390114540

IN THE COURT OF THE HON'BLE ADDITIONAL SENIOR CIVIL JUDGE AT HANAMKONDA
I.A.No. 540 OF 2028
IN
I.A.No. 378 of 2018
In
O.S.No.250 OF 2018

Between:
M.Mogili ...Petitioner/Plaintiff
And
N.Jayapal and others ...Respondents/defendants

NOTICE

To
1) Ananthula Vijaya Kumar S/o Kanuka Sammaiah, age 44 years, Occu: Business, R/o Flat No.103, Balaji Nest Apartments, Nalagandla Road, Navodaya School, Sherlingampally, Rangareddy, Hyderabad.
2) Katkuri Venugopal Reddy S/o Malla Reddy, age 50 years, Occu: Software Engineer, H.No.4-18, Deshaigudem village, Suryapet Mandal, Nalgonda district. (Now Suryapet District)

Whereas the above petitioner has filed a suit for declaration and injunction and in the above suit filed an application to implead you to the proceedings is posted on 10-4-2024 for your appearance and counter. In the above petition issued notices several times to you but they were returned as unserved.

Therefore, you should appear before the Hon'ble Court you on 10-4-2024 either personally or through an advocate failing which the matter will heard and decided exparte in your absence.

// Issued by the orders of the Hon'ble Court //
MUDIGONDA CHANDRA SEKHAR
Advocate,
H.No.16-10-100/1, Sri Ganapathi Nagar,Road No.4, Shivanagar, Warangal- 506002
Mobile: 9390114540

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.2389 of 2023

Between:-
Union Bank of India [A Govt.of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Kotl, Hyderabad, rep.by Its Sr.Manager (Law)&Authorized Officer, ...Plaintiff

And

Sri.Venkata Reddy.D, ...Defendant

To Sri.Venkata Reddy.D, S/o.Malla Reddy. Aged about 54 Years, Occ: Contractor, R/o.H.No.17-1-383/23, Flat No.202, Eternal Bongir Heights. Vinaya Nagar Colony, Hyderabad-500059
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of Rs.1,33,052-14ps towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance **on 07-03-2024.**
In case of your failure to attend before the Court **on 07-03-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by. setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

IN THE COURT OF THE XXI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.3725 of 2022

Between:-
Union Bank of India [A Govt.of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager (Law)&Authorized Officer, ...Plaintiff

And

Sri.K.Rajesh, ...Defendant

To
Sri.K.Rajesh, S/o.K.V.Narasimha Rao, Aged about 34 Years, Occ: Business, R/o.H.No.13-6-421/A/19/A, Kanakadurga Colony. Karnan Rin Ground, Hyderabad-500006.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.2,01,369-91ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance **on 08-04-2024.**
In case of your failure to attend before the Court on **08-04-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

IN THE COURT OF THE II JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURT AT: HYDERABAD
O.S.No.1479 of 2023

Between:-
Union Bank of India [A Govt. of India undertaking] [Formerly] Andhra Bank, Credit Card Division, Koti, Hyderabad, rep.by its Sr. Manager(Law)&Authorized Officer, ...Plaintiff

And

Sri.N.Shiva Rao ...Defendant

To
Sri.N.Shiva Rao, S/o.N.Narayana, Aged about 62 Years, Occ: Business, R/o.H.No.25-155/2, Maruthi Nagar, Chintal, Quthbullapur. Hyderabad-500054.
Take Notice that the above mentioned Suit is filed against you for recovery of a sum of **Rs.1,34,888-03ps** towards utilization of Credit card. The above mentioned Suit is posted for your appearance **on 07-03-2024.** In case of your failure to attend before the Court **on 07-03-2024 at 10-30 A.M.** either in person or through a Counsel the matter will be decided in your absence by setting you exparte.

(BY ORDER OF THE COURT)
T.Bhagya Raju & Associate Advocates, Counsel for the Plaintiff,
Flat No.402, Nirmal Ratna Aprts, Opp: R.S.Brothers, Chandanagar, Gangaram Village, HYD-50.

PUBLIC NOTICE

The General Public are hereby informed that **M/s. ACCURATE EDUCATIONAL RESOURCES PRIVATE LIMITED,** Incorporated on the 27th day of May 2022 under the Companies Act 2013 (18 of 2013) with Corporate Identity Number U22130 TG2022PTC613209 and Permanent Account Number (PAN) is AAXC A0781G and Tax Deduction and Collection Account Number (TAN) is HYDA29427G, represented by its Directors (1) Mr. SINGAM SANTHOSH AYYAPPA S/o. Singam Ramesh Babu, aged about 44 years, (2) Mrs. SINGAM SUJATHA W/o. Sri Singam Santhosh Ayyappa, aged about 38 years, both are residing at Plot No.70, New Vasavi Nagar, Karkhana, Secunderabad, Tirumalgiri, Secunderabad -500 015 has purchased VYASA PUBLICATIONS, to which (1) Mr.JILLA RAJESH KUMAR S/o. Jilla Digamber, & (2) Mrs. JILLA BHARATHI W/o. Jilla Digamber, are Partners with all their copyrights in the said Publication along with all the Trademark, Designs, Logos along with previously existing contents and other intangible properties subsisting in **VYASA PUBLICATIONS** and therefore all the general public are herein called upon to Notice the same and therefore any person or persons having any objection/s may raise the same within 15 days from the date of this Publication and in the event of no such objection M/s. ACCURATE EDUCATIONAL RESOURCES PRIVATE LIMITED, shall proceed with the transaction and the same shall be deemed to be valid and perfect.

(P.N.MURTHY)
Advocate
No.67, Jeera, Secunderabad.
Cell No: 9296206209

THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT : L.B. NAGAR
I.A. No. 179 OF 2023
IN
O.S. No. 795 OF 2023

Between:
Smt. Bachala @ Kolapuram Madhavi .... Petitioner/Plaintiff
And
Smt. Bachala Lalitha and others ....Respondents/Defendants

To
1. Sri. B. Ramachandram Harish Kumar, S/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058. (Respondent No. 3)
2. Sri. B. Ramachandram Kiran Kumar, S/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058. (Respondent No. 4)

NOTICE

Take notice that the Plaintiff herein filed the I.A. No. 179 /2023 in O.S. No. 795/2023 against you praying the Hon'ble Court Under Order XXXIX Rule 1 and 2 of C.P.C. The I.A. is posted to 23.04.2024 for your appearance. You are required to attend the Hon'ble Court on the said date at 10.30 a.m., failing which, the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
A. SANJAY ADVOCATE
H. No. 2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad – 500 035.
Cell No. 99660 88568

THE COURT OF THE HON'BLE II ADDL. JUNIOR CIVIL JUDGE AT :: L.B. NAGAR
O.S. No. 795 OF 2023

Between:
Smt. Bachala @ Kolapuram Madhavi ...Plaintiff
And
Smt. Bachala Lalitha and others .....Defendants

To
1. Smt. Bachala Lalitha, W/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058.
2. Sri. B. Ramachandram Shravan Kumar, S/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058.
3. Sri. B. Ramachandram Harish Kumar, S/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058.
4. Sri. B. Ramachandram Kiran Kumar, S/o. Late. Ramachandram, R/o. H. No. 24-76, Road No. 3, Sita Medows, Badangpet, Hydeabad – 500 058.

NOTICE

Take notice that the Plaintiff herein filed the above suit i.e., O.S. No. 795/2023 against you praying the Hon'ble Court for Declaration of Title, Recovery of Possession, Cancellation of Documents and Perpetual Injunction.
The case is posted to 23.04.2024 for your appearance. You are required to attend the Hon'ble Court on the said date at 10.30 a.m., failing which, the case will be decided exparte.

(BY ORDER OF THE COURT)
A. SANJAY ADVOCATE
H. No. 2-4-215, Road No. 9A, Snehapuri Colony, Nagole, Hyderabad – 500 035.
Cell No. 99660 88568

IN THE COURT OF THE XI JUNIOR CIVIL JUDGE: CITY CIVIL COURTS: AT: SECUNDERABAD
O.S. No. 92 OF 2024

Between :
Mrs. Madhavi Sanganabhatla ...Plaintiff
And
The Thasildar, Secunderabad Mandal,& another ...Defendants

To
All concerned
The Plaintiffs above named have filed the above suit for Declaration to declare that the Plaintiff is the legal heir of deceased Late Sri S.Shashidhar and for that reason, you are hereby called upon to be present in person or through your counsel duly instructed on the 14.3.2024 at 10-30 a.m. before the said Court, failing which the above Suit will be decided against you.

//BY ORDER OF THE COURT//
V.MANOJ KUMAR, Smt. UMAMAHESHWARI Advocates
Office at No.2-4-36/E, Plot No.12, Road No.9, New Nagole Colony, Hyderabad – 35. 99480 98503

IN THE COURT OF THE HON BLE ADDL., SENIOR CIVIL JUDGE IBRAHIMPATAN: : R.R.DISTRICT: AT: IBRAHIMPATAN
O.S.NO. 99 OF 2023

BETWEEN:
N. Kavitha ....Plaintiff
AND
A.Narsimha & others ...Defendants

To
K. Sathyanarayana Reddy S/o Laxma Reddy, aged about 54 years, R/o Plot No.16, Chittareddy Colony, New Boinpally, Secunderabad. ...Defendant No.4

Whereas the above named Plaintiff has instituted the above suit for partition and separate possession and for declaration in respect of the suit land against you and other Defendants. You are hereby summoned to appear in person or through an Advocate duly instructed and able to answer all material questions relating to the suit on 1-4-2024, at 10-30 A.M. Take notice in default of your appearance and to file written statement the suit will be heard and determined in your absence.

(BY ORDER OF THE COURT)
Mr. MANDA MAHENDER ADVOCATE
Ibrahimpatan, R.R.District.
Cell: 9000167274.

IN THE COURT OF HON'BLE PRL, JR. CIVIL JUDGE CUM 14TH A.M.M: R.R.DIST. AT : HAYATHNAGAR
O.S. No. 133 Of 2024

Between:
A.Abhilash & another ....Plaintiffs
AND
The Tahasildar, Mandal Revenue Office, Hayathnagar (M), R.R.Dist And another ... Defendants

To,
ALL CONCERNED
Sir/Madam,
Whereas, it is informed to that the above named Plaintiffs filed the above suit for Declaration of Legal Hairs of deceased Smt. A.Sujatha, W/o. Late A.Babu Rao against you. In the above court the matter is coming for appearance of the parties, and the matter stands posted to 20- 03-2024 for appearance, and if any body is having in any objections in the above case to appear in person or through an Advocate on that day in the above mentioned court at 10.30 A.M. otherwise the matter will be decided in their absence, as per law, and the schedule of property is that All that bearing P.No.78/2, Adm. 92 Sq.Yds, (OR) 76.92 Sq.Mtrs, in Sy No. 195/AA, in Ward No. 5, Block No. 2 "Sai Gardents" Near Sathavahana Nagar, Situated at Sahebnagar Kalan Village, Hayathnagar Revenue Mandal, R.R.Dist., under GHMC, L.B.Nagar Circle, and bounded as
North:Plot No. 78/1,South :Plot No. 79/1.East:Plot No. 77.
West 30". Wide Road,

BY ORDER OF THE COURT
YAGNAMURTHY RAMAKRISHNA KJANARDHAN REDDY U.V.NAGA LAKSHMI ADVOCATES

IN THE COURT OF THE II ADDITIONAL SENIOR CIVIL JUDGE: MEDCHAL-MALKAJGIRI DISTRICT, AT: MALKAJGIRI
O.S.No. 379 OF 2022

Between:
A.Raj Kumar Yadav .....Plaintiff
AND
Bhumeshwar Jadi & others ..Defendants

To,
T.Hari Prasad, S/o. T.Narasimha aged about 40 years, Occ: Business, R/o. H.No.6-14/2, Sai Mahadev Nagar Colony, Parvathapur Village, Medipally Mandal, Medchal-Malkagiri District. ..Defendant No.6

Please take notice that the above named the Plaintiff has filed the above suit for declaration to declare him as the absolute owner and possessor and recovery of possession and mandatory injunction in respect of the suit schedule property against the Defendants including you and same is posted to 12-03-2024 for your appearance. Inspite of this notice if you fail to appear before the above-mentioned court on 12- 03-2024 at 10.30 A.M. you will be set exparte and the Hon'ble court will be passed appropriate orders.

(BY ORDER OF THE COURT)
P.KAMALAKAR B.MADHUSUDHAN RAO G.LAXMINARAYANA K.VIRILA REDDY Advocates
1-1-475/2/1, Gandhinagar, New Bakaram, Hyderabad-80
Cell No.98850-43415.

PUBLIC NOTICE

The general public are hereby informed that **1) OMER AYUB HAYATH S/O LATE AYUB MOHAMMED HAYATH 2) IMRAN AYUB HAYATH S/O LATE AYUB MOHD HAYATH 3) ABUBAKKER SIDDIQ S/O LATE AYUB HAYATH @ LATE AYUB MOHD HAYATH** aged about 35 Years Occ:- BUSSINESS R/o. H.NO.14-276/3, WADI-E-SALEHEEN, SHAHEEN NAGAR,BALAPUR, Ranga Reddy District-500005, Telangana State, has approached M/s Shriram Finance Ltd, Attapur Branch, Hyderabad for depositing his title deeds Doct. No. 8332/2022 dated 22-06-2022 by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within (7) seven days from today, failing which the loan amount will be sanctioned to 1) OMER AYUB HAYATH S/O LATE AYUB MOHAMMED HAYATH 2) IMRAN AYUB HAYATH S/O LATE AYUB MOHD HAYATH 3) ABUBAKKER SIDDIQ S/O LATE AYUB HAYATH @ LATE AYUB MOHD HAYATH and no claim or no objection of any nature thereafter will be entertained thereafter.Hence the notice.

SCHEDULE OF THE PROPERTY
All that Piece and Parcel of undivide 4/7 th Share of open land bearing Plot No.34,In Survey No's 11 to 18,28 and 29,admeasuring 100 Sq.Yards, equivalent to 83.61 Sq.Meters., Situated at Saif colony,RENUKAPUR Village, BALAPUR Revenue Mandal (Saroornagar Mandal is Old) Ranga Reddy District,under BADANGPET MUNICIPAL CORPOTAION, registration Sub-Registar, Champapet and bounded by;-
North : Plot No. 33;
South : Plot No.35;
East : 25' Wide Road;
West : Neighbour's Plot;

For NomosVistas, The Lawyers, Govardhan Venu, Advocate &CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.
Mob:-9849091266

వేతనాలు చెల్లించాలని నల్ల బ్యాడ్జీలతో నిరసన



ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులు తమకు వేతనాలు చెల్లించాలని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఎన్‌హెచ్‌ఎంలో పనిచేస్తున్న ఉద్యోగస్తులందరికీ గత మూడు నెలలుగా జీతాలు లేక వాని కుటుంబాలు గడవక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని, వెంటనే వేతనాలు చెల్లించాలని ఎన్ హెచ్‌ఎం ఉద్యోగులు, రాష్ట్ర నాయకులు బాలసుబ్రమణ్యం తదితరులు ఈ సందర్భంగా కోరారు. నవతెలంగాణ -సుల్తాన్‌బజార్

దుద్దిళ్ల శ్రీపాదరావు జయంతి ఉత్సవాలు



నవతెలంగాణ-సిటీబ్యూరో

దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థ ప్రధాన కార్యాలయంలో దుద్దిళ్ల శ్రీపాదరావు 87వ జయంతి ఉత్సవాలను శనివారం ఘనంగా నిర్వహించారు. సంస్థ చైర్మెన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ముషారఫ్ ఫరూకీ దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.



నీరు, డ్రయినేజీ సమస్య పరిష్కరించాలి

- ఎమ్మెల్యే ముఠా గోపాల్

నవతెలంగాణ-ముషీరాబాద్

కలుషితం మంచినీరు, డ్రయినేజీ సమస్య పరిష్కరించాలని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అధికారులను ఆదేశించారు. బీఆర్ఎస్ పార్టీ మైనారిటీ నాయకుడు సయ్యద్ ఇల్యాస్ హుస్సేన్ విజ్ఞప్తి మేరకు శనివారం సమస్యాత్మక బస్తిలలో ఎమ్మెల్యే పర్యటించారు. ఈ కార్యక్రమంలో జీహెచ్ఎంసీ సర్కిల్-15 ఏఎంహెచ్ఓ మైత్రేయి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముఠా జైసింహా, స్థానికులు మహమ్మద్ అహ్మద్, ఇర్ఫాన్ హుస్సేన్, సాద్ రియాజ్, ఇజ్లాన్ హుస్సేన్, బషర్ హుస్సేన్, అద్నాన్ యాఫై, సైఫ్, ఆసిఫ్, మీడియా ఇన్‌చార్జ్ ముచ్చుకుర్తి ప్రభాకర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ముదిగొండ మురళీ, పరకాల రజినికాంత్ గౌడ్, కేశవపురం అరుణ్, శంకర ముదిరాజ్, డేవిడ్, పోస్టర్ శ్రీనివాస్, అలందార్, శ్రీధర్‌రెడ్డి, పాల్గొన్నారు

ఆస్తి పన్ను బకాయిల వడ్డీపై 90 శాతం రాయితీ

- మలక్ పేట్ డిప్యూటీ కమిషనర్ జయంత్

నవతెలంగాణ - ధూల్ పేట్



ఆస్తి పన్ను బకాయిలపై వసూలు చేసే వడ్డీపై 90 శాతం ప్రభుత్వం కల్పించిన రాయితీని సద్వినియోగించుకోవాలని మలక్ పేట్ డిప్యూటీ కమిషనర్ జయంత్ అన్నారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. 2023- 24 ఆర్థిక సంవత్స రానికి చెందిన వడ్డీ మాఫీ 90 శాతం చేస్తున్నట్టు, మిగతా 10 శాతం వడ్డీని వన్ టైమ్ సెటిల్ మెంట్(ఓటీఎస్)లో భాగంగా చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. జీఓ జారీ కి ముందు ప్రస్తుత ఆర్థిక ఏడాదిలో 2024 మార్చి వరకు వడ్డీ పెనాల్టీ లతో సహా మొత్తం ఆస్తి పన్ను బకాయిలు చెల్లించిన పన్ను చెల్లింపుదారులందరికి కూడా ఈ స్కీమ్ వర్తిస్తుందని పేర్కొన్నారు. మున్సిపాలిటీల్లో ప్రాపర్టీ ట్యాక్స్ బకాయి లపై విధించిన వడ్డీలో 90 శాతం మాఫీచేస్తూ ఎంఏయూడీ ప్రిన్సిపల్ సెక్రటరీ దాన కిషోర్ ఉత్తర్వులు జారీ చేశారనన్నారు. సదవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

మహిళలు ధైర్యంగా అడుగు ముందుకెయ్యాలి

- అప్పుడే అనుకున్నది సాధించవచ్చు..
- తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే.శశి శ్రీ



నవతెలంగాణ -సుల్తాన్ బజార్

ప్రతీ మహిళ ధైర్యంగా అడుగు ముందుకు వేసినప్పుడే అనుకున్నది సాధించవచ్చని తెలంగాణ మెడికల్ అండ్ హెల్త్ ఉమెన్ ఎంపవర్మెంట్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షురాలు కే. శశి శ్రీ అన్నారు. శనివారం కోఠిలోని రాష్ట్ర కార్యాలయంలో ఆమె మాట్లాడుతూ మహిళలు భార్యగా, తల్లిగా, ఇంటిలో అన్ని రకాల పనులు చేస్తూ, ఆఫీస్ వ్యాపార, రాజకీయాలు వారి వారి రంగాల్లోనూ రాణిస్తున్నారని తెలిపారు. అయితే మహిళలు వారి పనిలో లీనమై ఆరోగ్యాన్ని అశ్రద్ధ చేస్తున్నారన్నారు. మానసిక ఒత్తిడికి గురికాకుండా ఉండేందుకు నిరం తరం పనులను కుటుంబ సభ్యులతో కలిసి పంచుకోవాలన్నారు. కుటుంబ ఆరోగ్యంతో పాటు వారి ఆరోగ్యం పట్ల కూడా శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మహిళలు సమస్యలు ఉన్నప్పుడు స్నేహితులతో పంచుకోవడం వల్ల ఉపశ మనం పొందుతారని చెప్పారు. మానసికంగా దఢంగా ఉండాలని సూచిం చారు. మానసికంగా ఇబ్బందులు ఎదురైనప్పుడు మానసిక నిపుణులను సంప్రదించి నివత్తి చేసుకోవాలని చెప్పారు. మహిళలు ఏ రంగంలోనైనా తలచుకుంటే రాణిస్తారని చెప్పారు. తల్లిదండ్రులు ఆడపిల్లలను భారంగా భావించకూడదని, ఉన్నతచదువులు చదివించాలని కోరారు. ఆడపిల్లలైనా మగ పిల్లలైనా ఇద్దరినీ సమానంగా చూడాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు.




అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా ఐలబోయిన రమేష్

నవతెలంగాణ-అంబర్‌పేట

అఖిల భారత యాదవ మహాసభ జాతీయ కార్యదర్శిగా ఐలబోయిన రమేష్ యాదవ్ నియామకమయ్యారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర కార్యాలయంలో రమేష్ యాదవ్‌కు నియామక పత్రాన్ని మహాసభ జాతీయ ప్రధాన కార్యదర్శి రాజబోయిన లక్ష్మణ్ యాదవ్, రాష్ట్ర అధ్యక్షులు బద్దుల బాబురావు యాదవ్‌లు అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రమేష్ యాదవ్ సేవలను గుర్తించి జాతీయ కార్యదర్శిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు . గతంలో రాష్ట్ర యువత అధ్యక్షునిగా యాదవ జాతి అభివృద్ధి కోసం వారు చేసిన సేవలను కొనియాడారు. కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు మేకల రాజేందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు మల్లేష్ యాదవ్, శ్రీహరి యాదవ్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ యాదవ్, నగర అధ్యక్షులు మహేందర్ యాదవ్, యాదవ నాయకులు ప్రశాంత్ యాదవ్, మణి యాదవ్, శ్రీ రాములు యాదవ్, అయిలయ్య యాదవ్, రాము యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

విజయ సంకల్ప యాత్రకు కళాకారులతో స్వాగతం

నవతెలంగాణ-హిమాయత్ నగర్



కేంద్రంలో రాబోయే ఎన్నికల్లో 400 సీట్లతో బీజేపీ హ్యాట్రిక్ విజయం సాధిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, రాష్ట్ర జానపద వృత్తి కళాకారుల సంఘం గౌరవ అధ్యక్షురాలు డాక్టర్ జి.అనూహ్యా రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్ రెడ్డి చేపట్టిన విజయ సంకల్పయాత్ర ముగింపు సందర్భంగా శనివారం నారాయణగూడ వైఎంసీఏ కూడలి నుంచి బర్కత్‌పుర వరకు కళాకారుల నృత్యా లు, డప్పు సప్పులు, పలు రకాల వాయిద్యాలు చేస్తూ జి.కిషన్ రెడ్డికి స్వాగతం పలుకు తూ భారీ ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా అనూహ్యా రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ మెజార్టీ ఎంపీ స్థానాల్లో విజయం సాధిస్తామన్నారు.కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో విజయ సంకల్ప యాత్ర దిగ్విజయంగా పూర్తి చేసిన సందర్భంగా 500 మంది కళాకారులతో ఘన స్వాగతం పలుకమని తెలిపారు. విజయ సంకల్ప యాత్ర విజయవంతంగా ముగిసిన సందర్భంగా అనూహ్యా రెడ్డి ఆధ్వర్యంలో కళాకారులు జి.కిషన్ రెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో కళాకారులు చేసిన వివిధ ప్రదర్శనలు అబ్బురపరిచాయి.

యువ శాస్త్రవేత్తలను తీర్చిదిద్దడమే లక్ష్యం..!

- ఇస్రో ఆధ్వర్యంలో 'యువికా'
- ఈనెల 20 వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తుల స్వీకరణ
- ఎంపికైన విద్యార్థులకు అంతరిక్ష, సాంకేతిక అంశాలపై అవగాహన



నవతెలంగాణ-సిటీబ్యూరో

పాఠశాలల విద్యార్థులను యువ శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దేందుకు భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) యువ విజ్ఞాన్ కార్యక్రమాన్ని(యువికా) నిర్వహిస్తోంది. అంతరిక్ష సాంకేతికతపై అవగాహన, నిజజీవితంలో ఉపయోగం తదితర ప్రాథమిక పరిజ్ఞానాన్ని పెంచేందుకు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ముఖ్యంగా విద్యార్థులకు అంతరిక్ష సాంకేతికత, అంతకరిక్ష శాస్త్రంపై అవగాహన, అంతరిక్ష శాస్త్ర ఆణువర్ధనాలపైన ప్రాథమిక జ్ఞానం అందిస్తారు. అదేవిధంగా అంతరిక్ష కేంద్రంలోని ప్రయోగశాల సందర్శన, ప్రముఖ శాస్త్ర వేతలతో సమావేశం, రాకెట్ ప్రయోగాలకు సంబంధించిన అంశాలపై అవగాహన కల్పించనున్నారు. రాష్ట్రం నుంచి ఈ కార్యక్రమానికి అయిదుగురిని ఎంపిక చేయనున్నారు. ప్రస్తుతం శిక్షణలో పాల్గొనేందుకు ఆన్‌లైన్ దరఖాస్తు ప్రక్రియ ప్రారంభమైంది.

అర్హులు వీరే..

ప్రస్తుతం ఈ శిక్షణకు దరఖాస్తు చేసుకునేందుకు 9వ తరగతి విద్యార్థులు మాత్రమే అర్హులు. 8వ తరగతిలో పొందిన మార్కులు, మూడేండ్లలో వివిధ రకాల ప్రదర్శన పోటీల్లో ఏదైనా ఒక దాంట్లో, గుర్తింపు పొందిన క్రీడా పోటీల్లో జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో పాల్గొని మొదటి, మూడు స్థానాల్లో నిలిచి ఉండాలి. మూడేండ్లుగా స్కౌట్, ఎన్‌సీసీ, ఎన్ఎస్ఎస్‌లలో సభ్యుడిగా ఉండాలి. యువ విజ్ఞాని కార్యక్రమంలోని ఆన్‌లైన్ క్విజ్‌లో ప్రతిభ చూపిన వారికి ప్రాధాన్యమిస్తారు.

రెండు వారాలు పాటు విద్యార్థులకు శిక్షణ

యువికా శిక్షణ కార్యక్రమానికి ఎంపికైన విద్యార్థులకు మే 13వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఇస్రోకు సంబంధించిన దేశంలోని ఏడు సెంటర్లలో శిక్షణ ఇస్తారు. ఈ కార్యక్రమంలో ప్రయోగాత్మక ప్రదర్శన, ల్యాబ్ సందర్శన, నిపుణులతో ప్రాక్టికల్స్, ఫీడ్ బ్యాక్ సెషన్‌లు, ప్రముఖ శాస్త్రవేత్తల అనుభ వాలు, చర్చ కార్యక్రమాలు ఏర్పాటు చేస్తారు. ఎంపికైన విద్యార్థితోపాటు తల్లిదండ్రుల్లో ఒకరు లేదా గైడ్ ఉపాధ్యాయుడికి ప్రయాణ ఖర్చులు చెల్లిస్తారు. శిక్షణ అనంతరం శ్రీహరికోటలోని సతీష్ ధావన్ స్పేస్ సెంటర్‌కు విద్యార్థులను తీసుకెళ్లి అక్కడి విశేషాలను, అక్కడి శాస్త్రవేత్తలతో సమావేశం, చర్చలు, రాకెట్ ప్రయోగాలు వంటివి నిర్వహిస్తారు.

దరఖాస్తు చేసుకోవడం ఇలా..

విద్యార్థులు మొదట వారి ఈ-మెయిల్ ఐడీతో రిజిస్ట్రేషన్ చేసుకున్న 48 గంటల్లో ఇస్రో ఏర్పాటు చేసే ఆన్‌లైన్ క్విజ్‌లో పాల్గొనాలి. ఈ ప్రక్రియ పూర్తయిన 60 నిమిషాల అనంతరం యువికా పోర్టల్‌లో ఆన్‌లైన్ దరఖాస్తుతో పూర్తి వివరాలు నమోదు చేసి ధ్రువపత్రాలు జత చేయాలి. దరఖాస్తుకు మార్చి 20వ తేదీ వరకు అవకా శమిచ్చారు. తాత్కాలిక ఎంపిక జాబితాలను మార్చి 28న ప్రకటించి అర్హత సాధించిన వారికి సమాచారమిస్తారు. మరిన్ని వివరాలకు జిల్లా డీఎస్‌వో ధర్మేందర్ రావును ఫోన్ నెం 7799171277పై సంప్రందించాలి.

విద్యార్థులకు చక్కటి వేదిక



ఇస్రో చేపట్టిన ఈ చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థులు సద్వినియోగించుకోవాలి. పాఠశా లల విద్యార్థుల్లో శాస్త్రీయ అవగాహన, అంతరిక్ష పరిశోధన రంగాలపై ఈ శిక్షణ అవగాహన పెంచుతుంది. ఉపాధ్యాయులు ఆసక్తి గల విద్యార్థులను దరఖాస్తు చేసుకునేలా ప్రోత్సహించాలి.

- ఆర్.రోహిణి, డీఈవో, హైదరాబాద్

ఆసక్తిగల విద్యార్థులను ప్రోత్సహించాలి



యువ శాస్త్రవేత్తలుగా ఎదగాలనే ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి. జిల్లాలో ఎక్కువ మంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకునేలా విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి.

- సి.ధర్మేందర్ రావు, డీఎస్‌వో, హైదరాబాద్



నేడు పల్స్ పోలియో కార్యక్రమం..

- చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలి..
- డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ

నవతెలంగాణ -సుల్తాన్ బజార్

జీరో నుండి ఐదు సంవత్సరాల లోపు చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని కింగ్ కోఠి క్లస్టర్ డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పద్మజ చెప్పారు. శనివారం కోఠి డీఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో పల్స్ పోలియో పై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పోలియో వ్యాధి సాధారణంగా 5 ఏండ్ల లోపు పిల్లలకు "పోలియో వైరస్" అనే క్రిమి వల్ల ఒకరి నుంచి ఒకరికి సంక్రమిస్తుందన్నారు. ఈ వ్యాధిని సమూలంగా నిర్మూలించడానికి నిరంతర పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదన్నారు, ఇందులో భాగంగా ఆదివారం పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్టు చెప్పారు. చిన్నపిల్లలకు తల్లిదండ్రులు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. పల్స్ పోలియో చుక్కలు వేయించకపోతే చిన్నపిల్లల్లో పోలియో వ్యాధి శరీరంలోని ఏ అవయవాన్నైనా (కాలు, చేయి, మెడ మొ) జీవితాంతం పక్షవాతానికి గురయ్యే ప్రమాదం ఉంటుందన్నారు. అలా చచ్చుపడ్డ తార్వాత మరి చికిత్స లేదన్నారు. దీని నుండి రక్షించాలంటే నోటి ద్వారా అందించే పోలియో చుక్కల్ని ప్రతీ చిన్నారికి ఇవ్వాలన్నారు. అప్పుడే పుట్టిన శిశువు నుంచి మొదలుకొని ఐదేండ్ల లోపు పిల్లలందరికి వేయించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎం మనోజ్ రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ నర్సు బాయి, ఏఎన్ఎంలు సుహాసిని, ఇందిరా, జయలక్ష్మి, రాధా, సునీత, పద్మ లు పాల్గొన్నారు.

నేడు బొగ్గులకుంట లో పల్స్ పోలియో..

నేడు బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్ర పరిధిలోని 30 సెంటర్లలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని బొగ్గులకుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష తెలిపారు. ఈ కార్యక్రమానికి గన్ ఫౌండ్రి డివిజన్ కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ డాక్టర్ పద్మజ లు హాజరైప్రారంభిస్తారని చెప్పారు. చిన్నపిల్లలకు పల్స్ పోలియో చుక్కలు వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. ఉదయం 7నుంచి ఆరు గంటలవరకు కార్యక్రమం కొనసాగుతుందన్నారు

అధికారుల చొరవతో ఆటో డ్రైవర్ల సమస్య పరిష్కారం



నవతెలంగాణ - ధూల్ పేట్

ఉస్మానియా ఆస్పత్రి ఓపి గేటు ఆటో స్టాండ్ డ్రైవర్ల సమస్య అధికారుల చొరవతో పరిష్కారమైందని సీఐటీయు సౌత్ రవాణా రంగం నాయకులు ఎల్.కోటిరెడ్డి తెలిపారు. స్పెషల్ డ్రైవ్ పేరుతో ట్రాఫిక్ పోలీసులు గడిచిన వారం రోజుల నుంచి ఉస్మానియా పరిసర ప్రాంతాలలో ట్రాఫిక్‌ను క్లియర్ చేసే క్రమంలో ఉస్మానియా అవుట్ పేషెంట్ బ్లాక్ ఎదురుగా ఉన్న ఆటో స్టాండ్‌ను తొలగించారు. దీంతో గత వారంలో ట్రాఫిక్ అడిషనల్ కమిషనర్‌ను సీఐటీయు ఆధ్వర్యంలో కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అధికారులు చొరవ తీసుకుని శనివారం ఆటో స్టాండ్ పరిసరాల్లో ఇన్‌స్పెక్షన్ నిర్వహించారు. ట్రాఫిక్‌కు ఇబ్బంది లేని పద్ధతుల్లో ఆటో స్టాండ్‌ను నిర్వహించుకోవాలని అధికారులు సూచించారు. ఈ ప్రాంతంలో ఆటో స్టాండ్ బాధ్యతగా వ్యవహరించాలని ఆటో డ్రైవర్లకు తెలిపారు. ఈ సందర్భంగా రవాణా రంగం నాయకులు ఎల్ కోటిరెడ్డి మాట్లాడుతూ.. గత వారం రోజులుగా, ఉస్మానియా ఓపి ప్రాంతంలో ఉన్న ఆటో స్టాండ్ సమస్య గురించి ఆటో డ్రైవర్లు ఆందోళనతో ఉన్నారన్నారు. గత 80 ఏండ్లుగా ఆటో మీద జీవనం గడుపుతున్న డ్రైవర్లు ఒక్కసారిగా ఆందోళనకు గురయ్యారన్నారు. పై అధికారుల చొరవతో శనివారం ఆటో స్టాండ్ సమస్యకు పరిష్కారం లభించడంతో సంతోషం వ్యక్తం చేశారు. ఆటో డ్రైవర్ల తరఫున సీఐటీయు నాయకత్వం పోలీసు అధికారులకు ధన్యవాదాలు తెలిపింది. ఈ కార్యక్రమంలో సౌత్ సీఐటీయు జిల్లా ఉపాధ్యక్షులు కే జంగయ్య, ఎండి బాబా, స్థానిక ఆటో డ్రైవర్లు సలీం తదితరులు పాల్గొన్నారు.

వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

- సీఎం రేవంత్ రెడ్డికి వినతి పత్రం అందజేసిన వడ్డెర సంఘం ప్రతినిధి బృందం



నవతెలంగాణ-హిమాయత్ నగర్

అన్ని రంగాలలో వెనుకబడి దుర్భరదారిద్ర్య జీవితాన్ని గడుపుతున్న 20 లక్షల మంది వడ్డెరలను రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఎస్టీ జాబితాలో చేర్చేందుకు కృషి చేయాలని జాతీయ వడ్డెర సంఘం డిమాండ్ చేసింది. శనివారం జాతీయ వడ్డెర సంఘం అధ్యక్షులు వేముల వెంకటేష్ నేతృత్వంలోని ప్రతినిధి బృందం రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేసింది. ఈ సందర్భంగా వేముల వెంకటేష్ మీడియాతో మాట్లాడుతూ వడ్డెరలను ఎస్టీ జాబితాలో చేర్చడానికి రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఏకగ్రీవంగా తీర్మానం చేసి పార్లమెంట్‌లో బిల్లు అమలు కోసం కేంద్ర ప్రభుత్వానికి నివేదికను పంపాలని కోరారు.గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం వడ్డెరలకు మైనింగ్ పై 20 శాతం ఇచ్చిన రిజర్వేషన్లను ప్రస్తుతం అమలు చేయాలని, అలాగే ప్రభుత్వ పనుల్లో 15 శాతం రిజర్వేషన్లను కల్పిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని రద్దు చేసి కేవలం ఒకటిన్నర శాతం కేటాయించి తీరని అన్యాయం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం తిరిగి ఆ రిజర్వేషన్లను అమలు చేయాలని, మైనింగ్ కార్పోరేషన్, వడ్డెర ఫెడరేషన్ లను ఏర్పాటు చేసి, చైర్మెన్లుగా వడ్డెరలను నియమించాలని ఆయన సీఎంకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు పిట్ల శ్రీధర్, పల్లెపు శివకుమార్, బండారు కుమార్, తిరుమలేష్ తదితరులు పాల్గొన్నారు.

పోటాపోటీగా నగర పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు



- ఘనవిజయం సాధించిన శంకర్‌రెడ్డి ప్యానల్
- కార్యదర్శిగా నల్లా శంకర్‌రెడ్డి ఎంపిక

నవతెలంగాణ-సిటీబ్యూరో

గత కొంతకాలంగా ఉత్కంఠ నెలకొన్న నగర పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ ఎన్నికలు ప్రశాంతవాతావరణంలో ముగిశాయి. గత శనివారం పోటీపోటీగా కొనసాగిన ఎన్నికల్లో నల్లా శంకర్‌రెడ్డి ప్యానల్ ఘన విజయం సాధించింది. నగర పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీలో 10పోస్టులకుగాను 63 మంది సభ్యులు పోటీపడ్డారు. అందులో శంకర్‌రెడ్డి ప్యానల్ 10మందికిగాను 9 మంది ఘనవిజయం సాధించారు. గెలుపొందిన సభ్యులు ఏకగ్రీవంగా మేనేజ్‌మెంట్ సభ్యులను ఎన్నుకున్నారు. వైస్ ప్రెసిడెంట్‌గా ఎండీ ఆసీఫ్ ఖాన్‌ను ఎన్నుకోగా, ప్రధాన కార్యదర్శిగా నల్లా శంకర్‌రెడ్డిని ఎన్నుకున్నారు. జాయింట్ సెక్రెటరీగా సీ.నవీన్‌కుమార్, ట్రెజరర్‌గా జీఎస్ఎం విక్టోర్, డైరెక్టర్లుగా కొణిదల రత్నకుమారీ, ఆంథోనీ సుసై ధయామణి శాంతి, కేశవ్ మామిడి, దండు లక్ష్మణ్ కుమార్, పీ.వినీత్, బీ.అప్పల సూరీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎంపికైన వారికి డీప్యూటీ రిజిస్టర్ కే.శ్రీరామ్ నియామక పత్రాలను అందజేశారు. గత కమిటీ పదవీకాలం గత నెల ఫిబ్రవరి 28 నాటికి ముగియడంతో కొత్తగా ఎన్నికైన మేనేజింగ్ కమిటీ సభ్యులు శనివారం బాధతలు స్వీకరించారు. సోసైటీ అధ్యక్షులుగా హైదరాబాద్ జాయింట్ సీపీ కొనసాగుతారు. తమపై నమ్మకముంచి ఎన్నుకున్న పోలీస్ కో-ఆపరేటివ్ సొసైటీ సభ్యులకు, పోలీస్ అధికారులకు నూతనంగా ఎంపికైన కార్యదర్శి నల్లా శంకర్‌రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సోసైటీ అభివృద్ధికి మరింత కృషిచేస్తామని తెలిపారు.

అర్థాంతరంగా రాత్రికి రాత్రే గురుకుల పరీక్ష ఫలితాలు విడుదల



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గురుకుల రిక్రూట్ మెంట్ బోర్డు అసలు విషయాలు బయట పెట్టకుండా అర్థాంతరంగా రాత్రికి రాత్రే పరీక్ష ఫలితాలను బోర్డు విడుదల చేసిందని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గురుకుల ఉపాధ్యాయ అభ్యర్థుల బాధితుల సంఘం ఆధ్వర్యంలో శనివారం బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో బాధిత అభ్యర్థులతో కలిసి లెక్చరర్ అశోక్ మాట్లాడారు. గురుకుల బోర్డు సరైన విధానాలు పాటించకపోవడం వల్ల గురుకులాలలో ఒకే వ్యక్తికి 3 లేదా 4 ఉద్యోగాలు పొందుతున్నారన్నారు.దీంతో కింద ఉన్న అభ్యర్థులకు నష్టం జరుగుతున్నదన్నారు.దీని ద్వారా 4,500 మంది గురుకుల అభ్యర్థులకు నష్టం జరిగి ఉద్యోగం కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి గురుకుల బోర్డు నియామక విధానంలో అవరోహరణ క్రమం ద్వారా భర్తీ చేసి 10 ఏండ్లుగా దగా పడుతున్న నిరుద్యోగులకు న్యాయం చేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.24 గంటల్లో ప్రభుత్వం నుండి స్పందన రాకపోతే రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగ యువత, బాధితులతో కలిసి పెద్ద ఎత్తున ఉద్యమంతో పాటు ఇందిరా పార్క్ వద్ద భారీ నిరసన కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో గురుకుల అభ్యర్థులు, బాధితుల సంఘం నాయకులు విజయలక్ష్మి, అరుణ, మంజుల, సరయు, అస్మా బేగం, కృష్ణారావు, రమేష్, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం యూనియన్ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో



జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయంలో జీహెచ్ఎంసీ రెవెన్యూ ఉద్యోగుల సంక్షేమ సంఘం యూనియన్ కార్యాలయాన్ని ప్రారంభించారు. శనివారం అదనపు కమిషనర్ (పరిపాలన) నళిని పద్మావతి ప్రారంభించిన సందర్భంగా ఆమె సిబ్బందిని ఉద్దేశించి మాట్లాడారు. కార్పొరేషన్‌కు రెవెన్యూ విభాగం వెన్నుదన్నుగా ఉందని, వచ్చిన ఆదా యంతో పౌరుల సౌకర్యార్థం సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు వినియోగిస్తున్నట్లు తెలిపారు. ఆస్తిపన్ను వసూలులో చిత్తశుద్ధితో పనిచేసి లక్ష్యాలను సాధించి రెవెన్యూ శాఖకు మంచి పేరు తీసుకురావాలని రెవెన్యూ సిబ్బందికి ఆమె విజ్ఞప్తి చేశారు. అనంతరం ఓ.ఎస్.డి వేణుగోపాల్, చీఫ్ వాల్యుయేషన్ ఆఫీసర్ మహేష్ కులకర్ణి, అధ్యక్షులు శ్రీ మంద రవి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాకర్ల దేవేందర్ మాట్లాడుతూ ఆస్తిపన్ను వసూలులో రెవెన్యూ సిబ్బంది చిత్తశుద్ధితో కషి చేసి కార్పొరేషన్ అభివద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. కమిషనర్ నిర్దేశించిన ఆస్తిపన్ను లక్ష్యాన్ని అధిగమించేందుకు ప్రతి ఒక్కరూ కషి చేయాలని కోరారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రతినిధులు జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్‌రోస్‌ను కలిశారు.

వ్యక్తి అదృశ్యం..



నవతెలంగాణ - ధూల్ పేట్

ఓ వ్యక్తి అదృశ్యమైన సంఘటన మంగళ్ హాట్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసు కుంది. సబ్ ఇన్‌స్పెక్టర్ షేక్ అస్లం తెలిపిన వివరాల ప్రకారం.. మంగళ్ హాట్, పురాణపూల్ బాలాజీ నగర్ ప్రాంతా నికి చెందిన దుర్గజిరావు సలుంకే భార్య అంబిక సలుంకే ఇద్దరి పిల్లలతో అదే ఇంట్లో నివాసం ఉంటున్నారు. భర్త దుర్గజి రావు సలుంకే గత నెల 20న ఉదయం 6 గంటలకు ముందే ఇంట్లో నుంచి బయటకు వెళ్లాడు. ఫోన్ కూడా ఇంట్లోనే చార్జింగ్ పెట్టాడు. గతంలో కూడా చెప్పకుండా రెండు మారు వెళ్లి రెండు రోజుల్లో తిరిగి వచ్చేశాడు. ప్రస్తుతం వారం గడచిన తిరిగి రాకపోవడంతో భార్య పోలీసులకు ఫిబ్రవరి 26న పిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 8712660493, 8712569180లకు సమాచారం అందించాలని తెలిపారు.

ఎం.ఏన్.జే హాస్పిటల్‌లో ముజీబ్ ఆధ్వర్యంలో అన్నదానం



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసద్ అన్వర్ మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ అండ్ టీఎన్జీయూస్ యూనియన్, హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డా.యస్.ఎం. హుస్సేని (ముజీబ్) ఆధ్వర్యంలో శనివారం యం.ఏన్.జే. క్యాన్సర్ హాస్పిటల్‌లో 500 నుండి 600 ఇన్పేషెంట్ అటెండర్లకు పరిశుభ్రమైన ఆహారాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ముజీబ్ మీడియాతో మాట్లాడుతూ యం.ఏన్.జే.హాస్పిటల్లో ప్రత్యేకంగా నెలలో రెండు సార్లు లేదా మూడుసార్లు పేదవారికి ఆహారం అందించడం మరింత సంతృప్తిని, ఆశీర్వాదాలను ఇస్తుందని అన్నారు. కుటుంబం, స్నేహితులు, యూనియన్ సభ్యుల మద్దతు లేకుండా పని అసాధ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సంఘం నాయకులు పర్వతాలు, జిల్లా అసోసియట్ అధ్యక్షుడు కె.ఆర్.రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు కురాడి శ్రీనివాస్, మహమ్మద్ అబ్దుల్ ముజీబ్,సభ్యులు ఖలీద్ అహ్మద్, బొలిగిద్ద శంకర్, వైదిక్ శస్త్ర, ఎంఎన్‌జే ఆస్పత్రి యూనిట్ సెక్రటరీ బి. శివకుమార్,కోశాధికారి శేఖర్, జిల్లా ఏపీఆర్ఓ మహమ్మద్ వహీద్, ముస్తఫా షరీఫ్ మిత్రులు ఉస్మాని అలీ ఉస్మాని, రామకృష్ణారెడ్డి,రోహిత్ మరియు హబీబ్ చావుష్ పాల్గొన్నారు.

ప్రజా శ్రేయస్సుకు పాటుపడిన గొప్ప వ్యక్తి దుద్దిళ్ల శ్రీపాదరావు

- హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి



నవతెలంగాణ-సిటీబ్యూరో

పేద ,బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం శ్రీపాదరావు అహర్నిశలు కృషి చేశారని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అన్నారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ స్పీకర్ దివంగత దుద్దిళ్ల శ్రీపాదరావు చిత్రపటానికి కలెక్టర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహనీయుల జయంతి ,వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్(లోకల్ బాడీస్) పి. కధిరవన్, డిడి సోషల్ వెల్ఫేర్ యాదయ్య, బీసీ డబ్ల్యూ ఓ ఆశన్న, రమేష్, ఏవో సదానందం, రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఆమె ఆలోచనల ప్రతిరూపమే మహిళా దినోత్సవం

ఆమెకు వచ్చిన ఓ ఆలోచన వేలాది అడుగులకు బాటగా మారింది. వేలాది మహిళల జీవితాల్లో వెలుగులు నింపింది. ఆమే క్లారా జెట్కిన్. జర్మన్ మార్క్సిస్ట్ సిద్ధాంతకర్త, కమ్యూనిస్ట్ కార్యకర్త, మహిళల హక్కుల కోసం పోరాడిన ధీర. ఇలా ఆమె గురించి చెప్పుకుంటూ పోతే మహిళా హక్కుల కోసం ఆమె చేసిన కృషి అంతా ఇంతా కాదు. శతాబ్ద కాలానికి ముందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఆవిర్భావానికి ఆమె ఆలోచనలే నాంది పలికాయి. మహిళ కోసం ఓ రోజు ఉండాలని.. ఆమె చేసిన ప్రతిపాదనకు వేలాదిమంది మహిళలు ఏకగ్రీవంగా ఆమోదించారు. మహిళలు సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయ రంగాల్లో ఎదగటానికి ఆమెకు వచ్చిన ఆ ఆలోచనలే బీజం వేశాయి. మహిళలు కూడా తమ హక్కుల కోసం పోరాడగలిగే ధైర్యాన్ని, తెగింపును, పోరాటపటిమను రాజేశాయి. మరో వారం రోజుల్లో అంతర్జాతీయ మహిళా దినోత్సవం జరుపుకోబోతున్న సందర్భంగా ఆ ధీర వనిత పరిచయం నేటి మానవిలో...



జర్మనీలోని వైడెరాలో 1857లో జన్మించిన క్లారా జోసెఫిన్ ఐస్నర్ తన కుటుంబంలో పెద్ద కూతురు. వైడెరా వ్యవసాయ ఆధార గ్రామం. ఆమె తండ్రి గాట్‌ఫ్రైడ్ ఈస్నర్ పాఠశాల ఉపాధ్యాయుడు. అలాగే చర్చి కూడా నడిపేవారు. ఆమె తల్లి జోసెఫిన్ విటాలే, మధ్యతరగతి కుటుంబం నుండి వచ్చారు. ఉన్నత విద్యావంతురాలు. 1872లో వీరి కుటుంబం లీప్‌జిగ్‌కు వెళ్లింది. క్లారా లీప్‌జిగ్ టీచర్స్ కాలేజీ ఫర్ ఉమెన్‌లో చదువుకున్నారు. అక్కడే ఆమె సోజియాల్డెమోక్రాటిస్చే పార్టీ డ్యూచ్‌లాండ్స్ (సోషల్ డెమోక్రటిక్ పార్టీ)తో పరిచయాలను ఏర్పరచుకున్నారు.

నిషేధం విధించడంతో...

1878లో జర్మనీలో సోషలిస్ట్ కార్యకలాపాలపై నిషేధం విధించడంతో క్లారా 1882లో జ్యూరిచ్‌కు వెళ్లి పారిస్‌లో ప్రవాసంలో గడిపారు. అక్కడ ఆమె జర్నలిస్ట్, ట్రాన్స్‌లేషన్ కోర్సులు చేశారు. పారిస్‌లో ఉన్న సమయంలో ఆమె సోషలిస్ట్ ఇంటర్నేషనల్ గ్రూప్ స్థాపనలో ముఖ్య పాత్ర పోషించారు. రష్యన్ అయిన ఒస్సిప్ జెట్కిన్‌ను ఆమె ప్రేమించి పెండ్లి చేసుకున్నారు. అప్పటికే ఆయన అంకితభావంతో పని చేసే మార్క్సిస్ట్. వీరికి మాగ్జిమ్, కాన్స్టాంటిన్ అనే ఇద్దరు కొడుకులు ఉన్నారు. ఒసిప్ జెట్కిన్ 1889 ప్రారంభంలో తీవ్ర అనారోగ్యానికి గురై అదే ఏడాది జూన్‌లో మరణించాడు. భర్త మరణించిన తర్వాత క్లారా తన పిల్లలతో కలిసి స్టుట్‌గార్ట్‌కు వెళ్లిపోయారు. ఒస్సిప్ జెట్‌కిన్‌తో పరిచయం తర్వాతనే క్లారా నిజమైన రాజకీయ జీవితం ప్రారంభమైంది. సోషలిస్ట్ సమావేశాల్లో పాల్గొన్న కొద్ది నెలల్లోనే ఆమె పార్టీకి పూర్తిగా కట్టుబడి, మహిళా విముక్తి కోసం మార్క్సిస్ట్ విధానాన్ని అనుసరించారు. టీచర్ ట్రైనింగ్ పూర్తి చేసిన క్లారా 1874 నుండి జర్మనీలో మహిళా, కార్మిక ఉద్యమంతో సంబంధాలను పెంచుకున్నారు. 1878లో ఆమె సోషలిస్ట్ వర్కర్స్ పార్టీలో చేరారు.

పూర్తి సామాజిక పరివర్తనతోనే

1889లో రెండవ ఇంటర్నేషనల్‌కు చేసిన ప్రసంగంలో ఆమె మాట్లాడుతూ 'సామాజిక సమానత్వాన్ని కాంక్షించే శ్రామిక మహిళలు, మహిళల హక్కుల కోసం పోరాడుతున్న బూర్జువా మహిళా ఉద్యమం నుండి తమ విముక్తి కోసం ఏమీ ఆశించరు. ఆ భవనం ఇసుకపై నిర్మించబడింది, దానికి అసలు ఆధారం లేదు. శ్రామిక మహిళలు స్త్రీ విముక్తిని కోరుకుంటున్నారు. ఇది సామాజిక ప్రశ్నలో ఒక భాగమని వారు పూర్తిగా నమ్ముతున్నారు. ఈ సమకాలీన సమాజంలో ఈ ప్రశ్న ఎప్పటికీ పరిష్కరించబడదు. పూర్తి సామాజిక పరివర్తన తర్వాత మాత్రమే దీనికి పరిష్కారం దొరుకుతుంది. అంటే సోషలిజం ద్వారా మాత్రమే స్త్రీ విముక్తిని సాధ్యం' అన్నారు.

ప్రవాస జీవితం

1898లో క్లారాకు తనకంటే చాలా చిన్నదైన రోసా లక్సెంబర్గ్‌తో స్నేహం ఏర్పడింది. వారి స్నేహం 20 ఏండ్ల పాటు కొనసాగింది. రోసా మహిళా ఉద్యమం పట్ల ఉదాసీనతతో ఉన్నప్పటికీ, క్లారా శక్తులను చాలా వరకు గ్రహించింది. తర్వాత కాలంలో ఇద్దరూ మంచి రాజకీయ మిత్రులుగా మారారు. 1880లో అప్పటి జర్మనీ అధినేత ఒట్టోవాన్ బిస్మార్క్ సోషలిస్ట్ వ్యతిరేక చట్టాలను తీసురావడంతో దాన్ని వ్యతిరేకిస్తూ జర్నలిస్టుగా ఉన్న క్లారా నిషేధిత సాహిత్యాన్ని ముద్రించారు. దాంతో ఆమెపై నిషేధం విధించారు. క్లారా కొంతకాలం స్విట్జర్లాండ్, ఫ్రాన్స్‌లో ప్రవాస జీవితం గడిపారు. జర్మనీకి తిరిగి వచ్చిన పదేండ్ల తర్వాత ఆమె సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ జర్మనీ మహిళల వార్తాపత్రిక డై గ్లీచ్‌హీట్ (ఈక్వాలిటీ)కి సంపాదకురాలిగా బాధ్యతలు తీసుకున్నారు. సుమారు 25 ఏండ్లు పత్రిక బాధ్యతలు చూసుకున్నారు.



మహిళల హక్కుల కోసం పోరాడండి

సోషలిజం ద్వారానే మహిళలకు సమాన అవకాశాలు, ఓటు హక్కు వస్తుందని క్లారా బలంగా నమ్మారు. అందుకే జర్మనీలో మహిళా ఉద్యమాన్ని అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించారు. 1907లో ఆమె ఎస్పీడీలో కొత్తగా స్థాపించబడిన 'ఉమెన్స్ ఆఫీస్'కి నాయకురాలయ్యారు. ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం(ఐడబ్ల్యుడి)లో కూడా ముఖ్యపాత్ర పోషించారు. ఆగష్టు 1910లో డెన్మార్క్‌లోని కోపెన్‌హాగన్‌లో సోషలిస్ట్ సెకండ్ ఇంటర్నేషనల్ సాధారణ సమావేశానికి ముందు అంతర్జాతీయ మహిళా సదస్సు నిర్వహించారు. అమెరికన్ సోషలిస్టుల ద్వారా ప్రేరణ పొంది జెట్‌కిన్, కేట్ డంకర్‌తో పాటు మరికొందరితో కలిసి 'ప్రత్యేక మహిళా దినోత్సవం'ను ఏటా నిర్వహించాలని ఆమె ప్రతిపాదించారు. అయితే ఆ సమావేశంలో తేదీని నిర్ణయించలేదు. తర్వాత 1911లో జరిగిన సమావేశాల్లో అంతర్జాతీయ మహిళల దినోత్సవాన్ని ప్రతీ ఫిబ్రవరి 28వ తేదీన జరుపుకోవాలని నిర్ణయించారు.

మొదటి ప్రపంచ యుద్ధానికి వ్యతిరేకంగా

మొదటి ప్రపంచ యుద్ధ కాలంలో స్విట్జర్లాండ్‌లో జరిగిన అంతర్జాతీయ మహిళా శాంతి సదస్సులో క్లారా మాట్లాడుతూ 'ఈ యుద్ధం వల్ల ఎవరికి లాభం? ప్రతి దేశంలో రైఫిల్స్, ఫిరంగుల తయారీదారులు, ఆర్మర్-ప్లేట్, టార్పెడో బోట్‌లు, షిప్‌యార్డ్ యజమానులు, సాయుధ దళాల అవసరాలను సరఫరా చేసేవారు. వారి లాభాల ప్రయోజనాల కోసం వారు ప్రజల మధ్య ద్వేషాన్ని పెంచి యుద్ధాన్ని సృష్టిస్తున్నారు. ఈ యుద్ధం వల్ల కార్మికులకు ఏమీ లాభం లేదు. పైగా చాలా నష్టపోతున్నారు' అన్నారు. యుద్ధ వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనడం వల్ల క్లారా అనేకసార్లు జైలుకు వెళ్ళారు.



కమ్యూనిస్టు పార్టీలో చేరిక

1916లో ఏర్పడిన స్పార్టసిస్ట్ లీగ్, ఇండిపెండెంట్ సోషల్ డెమోక్రటిక్ పార్టీ ఆఫ్ జర్మనీ సహ-వ్యవస్థాపకులలో క్లారా ఒకరు. అయితే దీని యుద్ధ అనుకూల వైఖరికి నిరసనగా 1917లో ఆ పార్టీ నుండి విడిపోయారు. జనవరి 1919లో జర్మనీ కమ్యూనిస్ట్ పార్టీ స్థాపించబడింది. క్లారా కూడా అందులో చేరారు. రీచ్‌స్టాగ్‌లో 1920 నుండి 1933 వరకు పార్టీకి ప్రాతినిధ్యం వహించారు. ఆమె, పాల్ లెవీ ఈ ఇద్దరూ రీచ్‌స్టాగ్‌లోకి ప్రవేశించిన మొదటి కమ్యూనిస్టులు.

అంతర్జాతీయ నాయకురాలిగా...

1924 వరకు క్లారా కేపీడీ కేంద్ర కార్యాలయంలో సభ్యురాలిగా ఉన్నారు. 1927 నుండి 1929 వరకు ఆమె పార్టీ కేంద్ర కమిటీ సభ్యురాలిగా పని చేశారు. ఆమె 1921 నుండి 1933 వరకు కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ (కామింటర్న్) కార్యనిర్వాహక కమిటీ సభ్యురాలు కూడా ఉన్నారు. మహిళల కోసం ఒక అంతర్జాతీయ సెక్రటేరియట్‌కు అధ్యక్షత వహించారు. ఇది అక్టోబర్ 1920లో కమ్యూనిస్ట్ ఇంటర్నేషనల్ చేత ఏర్పాటు చేయబడింది. జూన్ 1921లో దీని రెండవ అంతర్జాతీయ సమావేశం జరిగింది. ఆమె అధ్యక్షతన మాస్కోలో జరిగిన కమ్యూనిస్ట్ మహిళల సంఘం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని మార్చి 8కి మార్చింది. 1925లో ఆమె జర్మన్ వామపక్ష సంఘీభావ సంస్థ రోట్ హిల్ఫ్ అధ్యక్షురాలిగా ఎన్నికయ్యారు.

సోషలిజమే ఏకైక మార్గం

క్లారా దృష్టిలో స్త్రీలపై అణచివేతను నిజంగా అంతం చేయడానికి సోషలిజమే ఏకైక మార్గం. మహిళలను ఇంటి నుండి బయటకు తీసుకురావడంతో పాటు పనిలోకి తీసుకురావడం ఆమె ప్రాథమిక లక్ష్యాలలో ఒకటి. తద్వారా వారు తమ పరిస్థితులను మెరుగు పరచుకోవడానికి ట్రేడ్ యూనియన్‌లు, ఇతర కార్మిక హక్కుల సంస్థల్లో పాల్గొనగలుగుతారు. స్త్రీ అణచివేతను నిరోధించే సంస్కరణలను సాధించేందుకు సోషలిస్టు ఉద్యమం పోరాడాలని ఆమె వాదించారు. దాని కోసమే ఆమె 1920లో 'ది ఉమెన్స్ క్వశ్చన్'పై వ్లాదిమిర్ లెనిన్‌ను ఇంటర్వ్యూ చేశారు.



తీవ్ర అనారోగ్యంలోనూ...

క్లారా కేవలం మహిళా ఉద్యమ నాయకురాలు మాత్రమే కాదు. 1949 కాలంలో తూర్పు జర్మనీలో ఎంతో ప్రసిద్ధి చెందిన కథకురాలు. ప్రస్తుతం ప్రతి ప్రధాన నగరంలో ఆమె పేరు మీద ఒక వీధి ఉంది. రష్యాలోని తులాలో ఆమె పేరుతో ఒక వీధి కూడా ఉంది. ఇది రెడ్ ఆర్మీ ప్రాస్పెక్ట్‌కు సమాంతరంగా నడుస్తుంది. ఇది ఆ నగరంలోని మాస్కో రైలు స్టేషన్‌కు వెళ్లే ప్రధాన మార్గం. ఆగష్టు 1932లో ఆమె మాస్కోలో ఉండగా తీవ్ర అనారోగ్యానికి గురయ్యారు. అయినా కొత్తగా ఎన్నుకోబడిన రీచ్‌స్టాగ్ ప్రారంభోత్సవానికి అధ్యక్షత వహించడానికి ఆమె బెర్లిన్ వెళ్లారు. ఫాసిజానికి వ్యతిరేకంగా పోరాటంలో కార్మికులు ఏకం కావాలని ఆమె తన ప్రారంభ ఉపన్యాసంలో పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలం పాటు మహిళా సమానత్వం కోసం పోరాడిన ఆమె 1933లో మాస్కో సమీపంలోని అర్ఖంగెల్స్కోయ్‌లో తన 76 ఏండ్ల వయసులో మరణించారు. యూరప్ నలుమూలల నుండి ప్రముఖ కమ్యూనిస్టులు ఆమె అంతిమ యాత్రకు హాజరయ్యారు.

కేంద్రానికి పీఎస్‌యూల బంపర్ డివిడెండ్

(మొదటిపేజీ తరువాయి)

ఆర్థిక సంవత్సరం (2023-24) తొలి 11 మాసాల్లో కేంద్ర ప్రభుత్వానికి విత్త యేతర కేంద్ర ప్రభుత్వ రంగ సంస్థలు భారీ డివిడెండ్‌ను ప్రకటించాయి. ఆర్థిక మంత్రిత్వ శాఖ గణంకాల ప్రకారం.. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఇప్పటి వరకు రూ.51,556 కోట్ల డివిడెండ్‌ను అందించాయి. 2023-24లో విత్తయేతర పిఎస్‌యుల నుంచి రూ.50వేల కోట్ల డివిడెండ్ రావొచ్చని గత నెలలో ప్రవేశపెట్టిన మధ్యంతర బడ్జెట్‌లో కేంద్రం అంచనా వేయగా.. అంతక్రితం తొలుత రూ.43,000 కోట్లు అందవచ్చని మోడీ సర్కార్ భావించింది. ఈ అంచనాలకు భిన్నంగా ఇప్పటికే అత్యధికంగా డివిడెండ్ ఆదాయాలు కేంద్రానికి చేరాయి. మరో నెల రోజుల్లో ఇంకా అనేక సంస్థలు డివిడెండ్‌ను ప్రకటించనున్నాయి. "ప్రస్తుత ఆర్థిక సంవత్సరం చివరి నాటికి డివిడెండ్ రాబడి 55,000 కోట్లకు మించవచ్చు. విద్యుత్ వంటి వివిధ రంగాలలోని సీపీఎస్‌యూలు బాగా పనిచేస్తున్నాయి." అని ఓ సీనియర్ అధికారి పేర్కొన్నారు. గడిచిన ఆర్థిక సంవత్సరం 2022-23లో రూ.43వేల కోట్ల డివిడెండ్ అంచనా వేయగా.. రూ.59,533 కోట్లు ప్రకటించాయి. ఇంతక్రితం 2021-22లో రూ.46వేల కోట్లు అంచనా వేయగా రూ.59,294 కోట్లు, 2020-21లో రూ.34,717 కోట్లు అంచనా వేయగా.. రూ.39,608 కోట్ల చొప్పున డివిడెండ్‌ను అందించాయి. ఓఎన్‌జీసీ, గెయిల్, ఎన్టీపీసీ, కోల్ ఇండియా, పవర్ గ్రిడ్ కార్పొరేషన్, ఐఆర్‌ఎఫ్‌సీ, సెయిల్‌తో సహా సీపీఎస్‌ఈలు ఈ ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్‌లను అందించి ప్రభుత్వ ఆదాయాన్ని పెంచాయి. మోడీ సర్కార్ బడ్జెట్‌లో అంచనా వేసిన దాని కంటే అధిక డివిడెండ్‌ను అందించి ప్రభుత్వానికి మద్దతుగా నిలుస్తున్నాయి. అయినా.. బీజేపీ ప్రభుత్వం ఏడాదికేడాదికి పీఎస్‌యూల్లో వాటాల విక్రయాన్ని వేగవంతం చేయడం గమనార్హం.

ఫిషరీస్, వ్యవసాయంపై కుదరని ఏకాభిప్రాయం




అబుదాబి : ఆహార భద్రతకు సంబంధించిన కీలకమైన వ్యవసాయం, ఫిషరీస్ వంటి అంశాలపై ఎలాంటి ఒప్పందం లేకుండానే డబ్ల్యుటిఓ 13వ మంత్రిత్వ స్థాయి చర్చలు ముగిశాయి. ఆహార నిల్వలపై ప్రభుత్వ నియంత్రణ ఉండరాదని సంపన్న దేశాలు వాదించగా, వర్ధమాన దేశాలు దీనిని వ్యతిరేకించాయి. దీనిపై ముమ్మర చర్చలు జరిగినప్పటికీ ఏకాభిప్రాయాన్ని సాధించడంలో సమావేశం విఫలమైంది. అలాగే మత్స్య పరిశ్రమ సబ్సిడీలపై కోత పెట్టాలన్న ధనిక దేశాల డిమాండ్‌కు తీవ్ర ప్రతిఘటన ఎదురైంది. మితిమీరిన చేపల వేటకు దారితీస్తున్న సమస్యలకు ఇది ఎలాంటి పరిష్కారం చూపలేకపోయింది. మరో రెండేళ్లపాటు ఇ కామర్స్ వాణిజ్యంపై దిగుమతి సుంకాలపై మారటోరియాన్ని పొడిగించేందుకు సభ్య దేశాలు అంగీకరించినట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. ఫిబ్రవరి 26న ప్రారంభమైన ఈ సమావేశాలు 29తో ముగియాల్సి వుంది, అయితే, ఫిషరీస్, వ్యవసాయం వంటి అంశాల్లో ఎలాగైనా ఒప్పందం కుదుర్చుకోవాలన్న దాంతో చర్చలను ఒక రోజు పొడిగించారు. దీంతో శుక్రవారం కూడా చర్చలు కొనసాగాయి. అయినా ఫలితం లేకపోయింది. ఆహార భద్రతకు సంబంధించిన అంశంపై ఉమ్మడి ప్రాతిపదికను కుదుర్చుకోవడంలో సభ్యదేశాలు విఫలమయ్యాయి. పేద రైతులు, మత్స్యకారుల ప్రయోజనాలను పరిరక్షణకు సంబంధించిన అంశాలపై జి-33 గ్రూపుతో కలసి భారత్ చేసిన వాదనను సంపన్న దేశాలు పట్టించుకోలేదు. వర్ధమాన దేశాల ఎగుమతులపై ఎలాంటి ఆంక్షలు వుండరాదని బ్రెజిల్ వాదించింది. ప్రపంచ వ్యాపితంగా 80 కోట్ల మంది ప్రజల జీవనోపాధికి సంబంధించిన ఆహార భద్రత సమస్యకు శాశ్వత పరిష్కారం చూపడంలో 166 దేశాలతో కూడిన డబ్ల్యుటివో విఫలమైంది.

ప్రభుత్వంలో ప్రయివేటు నిపుణులు!

- లేటరల్ ఎంట్రీ పేరిట పాతిక మంది నియామకం
- మోడీ సర్కారు గ్రీన్‌సిగ్నల్
- విధాన నిర్ణయాలలో వారిదే కీలక పాత్ర

న్యూఢిల్లీ : 'ప్రయివేటు' పేరు వింటేనే పాలకుల మనసు పులకరించిపోతుంది. పెద్ద మొత్తంలో జీతాలు చెల్లించి వారి సేవలను ఉపయోగించుకోవాలని తహతహలాడుతుంది. పరిపాలనను మరింత సులభతరం చేసే పేరుతో ప్రయివేటు రంగానికి చెందిన పాతిక మంది నిపుణులకు కేంద్ర ప్రభుత్వంలో కీలక పదవులు కట్టబెట్టాలని నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించింది. ప్రధాని నేతృత్వంలోని క్యాబినెట్ నియామకాల కమిటీ (ఏసీసీ) ముగ్గురు సంయుక్త కార్యదర్శులు, 22 మంది డైరెక్టర్లు/డిప్యూటీ సెక్రటరీల నియామకానికి ఆమోదం తెలిపింది. వీరు వివిధ ప్రభుత్వ శాఖలలో కీలక బాధ్యతలు నిర్వహిస్తారు. సాధారణంగా సంయుక్త కార్యదర్శులు, డైరెక్టర్లు, డిప్యూటీ సెక్రటరీల ఉద్యోగాలను అఖిలభారత సర్వీసులైన ఐఏఎస్, ఐపీఎస్, ఐఎఫ్‌ఓఎస్‌లతో పాటు ఇతర గ్రూప్-ఏ సర్వీసుల అధికారులు నిర్వర్తిస్తారు. అయితే తాజా



నియామకాలు 'లేటరల్ ఎంట్రీ' తరహాలో జరుగుతున్నాయి. లేటరల్ ఎంట్రీ పథకాన్ని 2018లో ప్రారంభించారు. దీని ప్రకారం సంయుక్త కార్యదర్శి, డైరెక్టర్, డిప్యూటీ సెక్రటరీ స్థాయిలో నియామకాలు జరుపుతారు. ఈ స్థాయి అధికారులు విధాన నిర్ణయాలలో కీలక పాత్ర పోషిస్తారు. ప్రభుత్వ వ్యవస్థలో భాగమవుతారు.

పది మంది సంయుక్త కార్యదర్శుల స్థాయి పోస్టుల భర్తీ కోసం లేటరల్ ఎంట్రీ పద్ధతి కింద సిబ్బంది శాఖ 2018 జూన్‌లో తొలిసారిగా దరఖాస్తులను ఆహ్వానించింది. ఈ పోస్టుల్లో నియామకాలను యూపీఎస్సీ చేపట్టింది. యూపీఎస్సీ 2021 అక్టోబరులో మరోసారి 31 మంది అభ్యర్థుల నియామకాలకు సిఫార్సు చేసింది. వీరిలో ముగ్గురు సంయుక్త కార్యదర్శులు, 19 మంది డైరెక్టర్లు, 9 మంది డిప్యూటీ సెక్రటరీలు ఉన్నారు. ఇప్పటి వరకూ ప్రభుత్వ సర్వీసుల్లో 38 మంది ప్రైవేటు రంగ నిపుణులు పని చేస్తున్నారు. వీరిలో 10 మంది సంయుక్త కార్యదర్శులు, 28 మంది డైరెక్టర్లు/డిప్యూటీ సెక్రటరీలు ఉన్నారు. మొత్తంమీద ప్రస్తుతం ఇలాంటి ప్రైవేటు నిపుణులు 33 మంది ప్రభుత్వంలో పనిచేస్తున్నారు. వీరిలో 8 మంది సంయుక్త కార్యదర్శులు, 16 మంది డైరెక్టర్లు కాగా మిగిలిన 9 మంది డిప్యూటీ సెక్రటరీలు. వీరంతా ప్రభుత్వంలోని కీలక శాఖల్లో విధులు నిర్వహిస్తున్నారు. వీరిలో ఇద్దరు సంయుక్త కార్యదర్శులు మూడేండ్ల పదవీకాలాన్ని కూడా పూర్తి చేసుకున్నారు.

సుస్థిరాభివృద్ధిలో భారత్‌కు 112 వ స్థానం

(మొదటిపేజీ తరువాయి)

వుంది. మేథో సంస్థ సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ (సీఎస్‌ఈ) ప్రచురించిన 'స్టేట్ ఆఫ్ ఇండియాస్ ఎన్విరాన్‌మెంట్ 2024 రిపోర్ట్' ప్రాతిపదికన ఈ ర్యాంకింగ్ ఇచ్చారు. ఇందుకు అవసరమైన డేటాను ఐక్యరాజ్య సమితి సుస్థిర అభివృద్ధి నివేదిక 2023 నుండి తీసుకున్నారు.

2022లో భారత్ 121వ స్థానంలో వుంది. అంతకుముందు ఏడాదితో పోలిస్తే భారత్ తన ర్యాంక్‌ను మెరుగుపరుచుకున్నప్పటికీ, భూటాన్ (61వ స్థానంలో వుంది. దక్షిణాసియాలోనే ఉత్తమ స్థానం), మాల్దీవులు (68), శ్రీలంక(83), నేపాల్ (99), బంగ్లాదేశ్ (101)ల కన్నా భారత్ ఇంకా వెనుకబడే వుంది. పాకిస్తాన్ 128వ స్థానంలో వుండగా, ఆఫ్ఘనిస్తాన్ 158వ స్థానంతో సరిపెట్టుకుంది. "సుస్థిర అభివృద్ధి లక్ష్యాలను సాధించడంలో అనేక దక్షిణాసియా దేశాల కన్నా భారత్ వెనుకబడి వుంది. విస్తృత సామాజిక జీవన ప్రమాణాలతో కూడిన ఎజెండాలతో ముడిపడిన ప్రామాణికాలను భారత ఆర్థిక క్రమం సరిగా అందుకోలేకపోయినట్లు కనిపిస్తోంది." అని ఐక్యరాజ్య సమితి మాజీ అండర్ సెక్రెటరీ జనరల్ నితిన్ దేశాయ్ మీడియాతో వ్యాఖ్యానించారు. 2023లో 63.45 శాతం స్కోర్ సాధించి, భారత్ అంతకుముందు సంవత్సరం కన్నా స్వల్ప మెరుగుదలను నమోదు చేసింది.'అసమానతలను తగ్గించడం', జీవ వైవిధ్యతను పరిరక్షించడానికి సంబంధించిన 'భూమిపై జీవనం' వంటి నిర్దిష్ట ప్రమాణాలపై భారత్ పనితీరు దిగజారింది. ఈ విషయాల్లో భారత్ పట్టికలో అత్యంత అడుగున నిలిచింది. అలాగే సుస్థిరమైన అభివృద్ధి నమోదు చేసిన నగరాలు, సమానత్వం, పరిశుద్ధమైన నీరు, పారిశుధ్యం, శాంతి, న్యాయం, బలమైన సంస్థలు వంటి పలు రంగాల్లో కూడా భారత్ పేలవమైన పనితీరును ప్రదర్శించింది.

ట్యాంకర్లతో పొలాలకు నీళ్లు

(మొదటిపేజీ తరువాయి)

నంగునూరు-సిద్దిపేట రోడ్డుపై సిద్దన్నపేట క్రాసింగ్ వద్ద రైతులు రాస్తారోకో చేపట్టారు. రంగనాయక్ సాగర్ ప్రాజెక్టు కుడి కాలువ ద్వారా నంగునూరు మండలంలోని కొన్ని గ్రామాలకు మాత్రమే నీరు అందుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం ఎండాకాలంలో సాగు నీరు విడుదల చేసిందని రైతులు తెలిపారు. సిద్దన్నపేటలోని ఇప్పలకుంట, ఎర్రకుంటలకు నీళ్ళు విడుదల చేయలేదని రైతులు వాపోయా రు. రాస్తారోకో విషయం తెలుసుకున్న రాజగోపాల్ పేట పోలీసులు అక్కడికి చేరుకుని విరమింపజేశారు. రైతులకు బీఆర్ఎస్ నాయకులు మద్దతు తెలిపారు.

నిజాంసాగర్ నీటి కోసం రైతుల ఎదురుచూపులు

నిజామాబాద్ జిల్లా సాలూర మండలం ఫతేపూర్ గ్రామ శివారులో వ్యవసాయ పంట పొలాలకు సాగునీరు అందడం లేదని రైతులు వాపోతున్నారు. ఫతేపూర్ గ్రామ శివారులో వరి, మొక్కజొన్న పంటలు సాగయ్యాయి. నిజాంసాగర్ ప్రాజెక్టు నుంచి విడుదల చేసిన సాగునీటి ప్రవాహం నెమ్మదిగా రావడం, అది సాలూర శివారు వరకు మాత్రమే పారడంతో ఫతేపూర్ శివారులో నీరు పారడం లేదని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటి వరకు 5 విడతలుగా నిజాంసాగర్ నీటిని విడుదల చేసినా తమకు సాగునీరు అందలేదని వాపోయారు. రైతు నూర్‌అహ్మద్ నాలుగెకరాల్లో వరి సాగు చేయగా.. రెండెకరాలు నీరందక నేల నెర్రెలు బారింది. మరో 4 ఎకరాల్లో వేసిన మొక్కజొన్న పంటకు సైతం సాగునీరు అందక వాడిపోతోందని రైతు ఆవేదన వ్యక్తం చేశాడు. ఇరిగేషన్ అధికారులు కనీసం 6వ విడత నిజాంసాగర్ నీటిని అయినా ఫతేపూర్ శివారుకు చేరేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయమై సాలూర ఏఈఓ అపర్ణను వివరణ కోరగా, అధికారులకు సమాచారం అందించినట్టు తెలిపారు.

రవాణా సమ్మెతో స్తంభించిన జర్మనీ

- మెరుగైన పని పరిస్థితుల కోసం ఉద్యమించిన కార్మికులు

ఫ్రాంక్‌ఫర్ట్ : రవాణా సమ్మెతో జర్మనీలో పలు ప్రాంతాలు స్తంభించాయి. స్థానిక బస్సులు, సబ్‌వే రైళ్ళు, ట్రామ్‌లు అనీ నిలిచిపోయాయి. మరింత మెరుగైన పని పరిస్థితులు కావాలని డిమాండ్ చేస్తూ కార్మికులు వారం రోజులుగా సమ్మెచేస్తున్నారు. ఫ్రైడేస్ ఫర్ ఫ్యూచర్ క్లైమేట్ యాక్టివిస్ట్ గ్రూపు వీరి పోరాటానికి సంఘీభావం తెలిపింది. రాత్రివేళల్లో విధుల నిర్వహణకుగాను అదనపు నష్టపరిహారం ఇవ్వాలని, పని వారాన్ని మరింత తగ్గించాలని కార్మికులు డిమాండ్ చేస్తున్నారు. రైలు డ్రైవర్ల యూనియన్, జర్మన్ ట్రెయిన్ డ్రైవర్స్ (జిడిఎల్), దేశంలోనే ప్రధాన రైల్వే ఆపరేటర్ అయిన డాయిష్ బాన్‌కు మధ్య సుదీర్ఘకాలంగా వివాదం నడుస్తోంది. ఎలాంటి వేతన కోత లేకుండా పని వారాన్ని 35గంటలకు కుదించాలని వారు కోరుతున్నారు.

కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో మూడే సూత్రాలు..!

(మొదటిపేజీ తరువాయి)

కాంగ్రెస్‌కు ప్రధాన ప్రణాళికల్లో ఒకటిగా ఉండనుంది. ఇది అయోధ్యలో రామమందిర ప్రారంభోత్సవం తరువాత బీజేపీ అనుకూలంగా హిందూ ఓట్ల ఏకీకరణను సమర్థవంతంగా ఎదుర్కొంటుందని ఆ పార్టీ భావిస్తోంది. దీంతో కాంగ్రెస్ తమ మ్యానిఫెస్టోలో కుల గణనపై దృష్టి సారిస్తోంది.పార్టీ ఎన్నికల మ్యానిపెస్టో జీవనోపాధి సమస్యలపై కూడా దృష్టి సారించే అవకాశం ఉన్నది. "ప్రభుత్వ ఖాళీలను భర్తీ చేయడం., కొత్త ఉద్యోగాలు, మెరుగైన వేతనాలు సృష్టించడం వంటి మా వాగ్దానాలు..... యువత, కార్మికులకు న్యాయం చేయడంలో భాగంగా ఉంటాయి" అని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.

కేంద్రం నో

(మొదటిపేజీ తరువాయి)

ఐ అండ్ బీ మంత్రిత్వ శాఖ అనుమతినిస్తుంది. అయితే, మంత్రిత్వ శాఖ 'కిసాన్ సత్యాగ్రహం'కి గ్రీన్ సిగ్నల్ ఇవ్వలేదు... డాక్యుమెంటరీలో చిత్రీకరించిన విషయం సున్నితమైన అంశం కాబట్టి దీనిని ఫిల్మ్ ఫెస్టివల్‌లో ప్రదర్శించకుండా నిలిపివేయాలని కేంద్ర అధికారులు మాకు చెప్పారు. సూచనలను అనుసరించి, మేము 'కిసాన్ సత్యాగ్రహ' ప్రదర్శనను ఉపసంహరించుకున్నాము. లేకుంటే శుక్రవారమే స్క్రీనింగ్‌కు షెడ్యూల్ చేసి ఉండాల్సింది" అని కర్నాటక చలనచిత్ర అకాడమీ రిజిస్ట్రార్ జి. హిమంత్ రాజు తెలిపినట్టు ఒక వార్త సంస్థ పేర్కొన్నది. ఇప్పటి వరకు రైతులపై 86 నిమిషాల నిడివి గల డాక్యుమెంటరీ నాలుగు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలతో సహా కొన్ని ఫోరమ్‌లలో ఆఫ్‌లైన్‌లో ప్రదర్శించబడింది. కిసాన్ సత్యాగ్రహం వైట్ యునికార్న్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2022లో ఉత్తమ భారతీయ డాక్యుమెంటరీ అవార్డును గెలుచుకున్నది. అలాగే, అనటోలియా ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ 2022లో ఫైనలిస్టుగా నిలిచింది.

15 నుంచి ఒంటిపూట బడులు

(మొదటిపేజీ తరువాయి)

కలగకూడదనే ఉద్దేశంతో ఈనెల 15 నుంచి ఒంటిపూట బడులను నిర్వహించాలని విద్యాశాఖ నిర్ణయించినట్టు సమాచారం. ఈ క్రమంలో ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలు ఒంటిపూట బడులు ఉదయం 8 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరుగుతాయి. విద్యార్థులకు మధ్యాహ్నం 12.30 గంటలకు మధ్యాహ్న భోజనం అందిస్తారు. ఆ తర్వాత వారు ఇంటికి వెళ్తారు. పదో తరగతి పరీక్షా కేంద్రాలుండే బడుల్లో మాత్రం మధ్యాహ్న ఒంటిగంట నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు తరగతులను నిర్వహిస్తారు. రాష్ట్రంలో పదో తరగతి విద్యార్థులకు వార్షిక పరీక్షలు ఈనెల 18 నుంచి వచ్చేనెల రెండో తేదీ వరకు జరుగుతాయి. ప్రస్తుత విద్యాసంవత్సరంలో ఏప్రిల్ 23వ తేదీ పాఠశాలలకు చివరి పనిదినమని ప్రభుత్వం అకడమిక్ క్యాలెండర్‌లో ప్రకటించిన విషయం తెలిసిందే. ఏప్రిల్ 24 నుంచి జూన్ 11 వరకు వేసవి సెలవులుంటాయి.

పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు

(మొదటిపేజీ తరువాయి)


అనుబంధ పరిశ్రమల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రైతులకు మేలు చేయడంతో పాటు ప్రజలకు నాణ్యమైన ఆహార ఉత్పత్తులను అందించవచ్చని పేర్కొన్నారు. గోదావరి, కృష్ణ నదులను మూసికి అనుసంధానం చేసి స్వచ్ఛమైన నీరు పారే విధంగా మూసి ప్రక్షాళన చేయబోతున్నామని వివరించారు. నది పరివాహక ప్రాంతంలో చెక్ డ్యామ్, పార్కులు, ఫ్లై ఓవర్లు, బోటింగ్ తదితర పనులు పీపీపీ మోడల్‌లో అభివృద్ధి చేయనున్నట్టు తెలిపారు. నగరశివార్లలో గత ప్రభుత్వం 30 వేల ఎకరాల్లో ఫార్మాసిటీని ఒకే చోట ఏర్పాటు చేయడానికి తీసుకున్న నిర్ణయాన్ని రద్దుచేసి, 3000 ఎకరాల్లో వివిధ ప్రాంతాల్లో ఫార్మా విలేజీలను అభివృద్ధి చేస్తున్నామని పేర్కొన్నారు. ఔటర్ రింగ్ రోడ్, రీజినల్ రింగ్ రోడ్ మధ్యన టెక్స్‌టైల్ గ్రానైట్, ఐటి సెక్టార్, మైనింగ్ తదితర క్లస్టర్లను ఏర్పాటు చేయబోతున్నామని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన హౌజింగ్ బోర్డు కాలనీల మాదిరిగా శాటిలైట్ టౌన్ షిప్‌లను ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. ప్రపంచానికి అద్భుతమైన మానవ వనరులను అందిస్తున్న తెలంగాణను అన్ని రంగాల్లో ముందుకు తీసుకు పోయేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తుందని పారిశ్రామిక వేత్తలకు భట్టి భరోసా ఇచ్చారు.

హద్దులు లేని అంబానీ జూ

దేశ, విదేశాల నుంచి పలు జంతువులు జామ్‌నగర్ వంటారాకే

- అక్రమంగా తరలించారన్న ఆరోపణలు
- ఎక్కడా దొరకకుండా జాగ్రత్త పడ్డ అంబానీ టీమ్
- చట్టాల సవరణలతో సహకరించిన మోడీ ప్రభుత్వం
- జంతుప్రేమికులు, సామాజిక, పర్యావరణవేత్తల ఆరోపణలు

భారత్‌లో సుసంపన్నుడైన ముఖేశ్ అంబానీ చిన్న కుమారుడు అనంత అంబానీ పెళ్లి వేడుకలు ఇప్పుడు చర్చనీయాంశంగా మారాయి. గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో నేటి నుంచి మూడు రోజుల పాటు ఈ ప్రీవెడ్డింగ్ వేడుకలు జరగనున్నాయి. పెండ్లితో పాటు అనంత్ అంబానీ కలల ప్రాజెక్ట్‌గా చెప్పబడుతున్న కృత్రిమ గుజరాత్‌లోని జామ్‌నగర్‌లో గల జూ 'వంటారా' కూడా ఇప్పుడు చర్చకు దారి తీస్తున్నది.



న్యూఢిల్లీ : వందల ఎకరాల్లో ఏనుగులు, పులులు, జాగ్వార్‌లు, జింకలు, సరిసృపాలు.. ఇలా పలు వందల జంతువులతో కృత్రిమ అడవిగా దీనిని రూపొందించిన విషయం తెలిసిందే. రిలయన్స్ గ్రూప్‌నకు చెందిన ఒక ట్రస్ట్ ఫిబ్రవరి 26న ప్రపంచంలోనే అతిపెద్ద ప్రయివేట్‌జూని ప్రారంభించింది.

జంతుప్రదర్శనశాల అనంత్ వివాహానికి ముందు వేడుకలకు వేదికగా ఉన్నది. ఇక్కడ ప్రపంచంలోని అత్యంత ధనవంతులు, అత్యంత ప్రసిద్ధులు హాజరు కానున్నారు. అయితే, భారత్‌లోలోని వివిధ ప్రాంతాల నుంచి గుజరాత్‌లోని జామ్‌నగర్‌లోని జంతుప్రదర్శనశాల ఉన్న ప్రాంతానికి ఏనుగులను, ఇతర జంతువులను అక్రమంగా తరలించారన్న ఆరోపణలు ఉన్నాయి. దీనిపై న్యాయస్థానాల్లో పిటిషన్లు సైతం దాఖలయ్యాయి. అయినప్పటికీ, ఆ అడ్డంకులన్నీ తొలిగి జూ ప్రారంభానికి నోచుకున్నది. ప్రపంచంలోనే అతిపెద్ద పెట్రోలియం రిఫైనరీకి సమీపంలో ఈ జూ ఉంది.

'అసాధారణ' ప్రాజెక్ట్

వేడుకలకు వచ్చే అతిథులకు జూలో జంతువులను ప్రదర్శించడం ఏ విధంగానైనా నిషేధించాలని కోరుతూ దాఖలైన ఫిబ్రవరి 12న పిటిషన్‌ను స్వీకరించడానికి ఢిల్లీ హైకోర్టు నిరాకరించింది. రిలయన్స్ గ్రూప్ పరోక్షంగా నియంత్రించబడే హిందూ మతపరమైన ట్రస్ట్ ఆధీనంలో దాదాపు 200 ఏనుగులు హై-ప్రొఫైల్ ఈవెంట్ కారణంగా ప్రత్యేక ప్రమాదంలో ఉన్నాయని పిటిషనర్లు ఆరోపించారు. ట్రస్ట్ (రాధా కష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్) దేశంలోని వివిధ ప్రాంతాల నుంచి తరలించబడిన ఏనుగులను రిలయన్స్ గ్రూప్ యొక్క జామ్‌నగర్ రిఫైనరీ యొక్క గ్రీన్ బెల్ట్‌లో 998 ఎకరాలలో విస్తరించి ఉన్న సదుపాయంలో ఉంచింది. ట్రస్ట్ మతపరమైన స్వభావం కలిగి ఉన్నది. ఎందుకంటే ఇది జామ్‌నగర్ నుంచి 35 కిలోమీటర్ల దూరంలో ఉన్న మోతీ ఖవ్డిలోని 750 ఎకరాల రెసిడెన్షియల్ టౌన్‌షిప్, రిలయన్స్ గ్రీన్స్ లోపల ఉన్న ఆలయాన్ని కూడా నిర్వహిస్తుంది.

ఢిల్లీ హైకోర్టులో వేసిన పిటిషన్‌పై ట్రస్ట్ తరఫు న్యాయవాది స్పందిస్తూ.. జంతువుల కోసం ఏర్పాటు చేసిన సౌకర్యాలను వీక్షించడానికి అతిథేయలను అతిథులను ఆహ్వానించకుండా నిషేధించే చట్టం ఏదీ లేదన్నారు. "కాంప్లెక్స్ ఒక ప్రయివేట్ ఆస్తి. అందులో వ్యక్తిగత, వాణిజ్యేతర కార్యక్రమం మాత్రమే జరుగుతున్నది" అని న్యాయవాది తెలిపారు. ఈవెంట్‌ల సమయంలో జంతువులకు కొంత గాయం లేదా చెడుగా ప్రవర్తించవచ్చనే భయంతో ప్రస్తుత పిటిషన్ పూర్తిగా దాఖలు చేయబడింది. అయితే, ఇలాంటి పిటిషన్‌ను కేవలం భయాందోళనల ఆధారంగా విచారించలేమని జస్టిస్ సురేష్ కుమార్ కైత్, జస్టిస్ గిరీష్ కథ్‌పాలియాలతో కూడిన హైకోర్టు డివిజన్ బెంచ్ ఆదేశించింది.

అయితే, ముందుజాగ్రత్తగా, ట్రస్ట్ వ్యవహారాలపై దర్యాప్తు కోసం త్రిపుర హైకోర్టు రెండేండ్ల క్రితం ఏర్పాటు చేసిన ఒక హైపవర్ కమిటీ ఉండవచ్చని బెంచ్ తెలిపింది. భారత సుప్రీంకోర్టు మాజీ న్యాయమూర్తి జస్టిస్ (రిటైర్డ్) దీపక్ వర్మ నేతృత్వంలోని ఎనిమిది మంది సభ్యుల హైపవర్ కమిటీ.. 2022, డిసెంబర్ 10, 11 తేదీల్లో ఈ ప్రాంతంలో రెండు రోజుల సర్వే నిర్వహించింది. ట్రస్ట్ అధికారికంగా 2019, అక్టోబర్‌లో గుజరాత్‌లోని ఛారిటీ కమిషనర్ కార్యాలయంలో రిజిస్టరైందని కమిటీ తన నివేదికలో పేర్కొన్నది. ఏనుగుల ఆశ్రయానికి సంబంధించిన కార్యకలాపాలు దశాబ్దం ముందే ప్రారంభమయ్యాయని వివరించింది. గుజరాత్ పబ్లిక్ ట్రస్ట్ చట్టం, 1950, బాంబే పబ్లిక్ ట్రస్ట్ (గుజరాత్) రూల్స్, 1961లోని నిబంధనల ప్రకారం ట్రస్ట్ తన ఆడిట్ నివేదికను ఛారిటీ కమిషనర్‌తో క్రమం తప్పకుండా దాఖలు చేస్తున్నదని నివేదిక పేర్కొన్నది. ట్రస్ట్‌ను నలుగురు ట్రస్టీలు గొంబహదూర్ ఛెత్రి, దరియా సింగ్ పూనియా, భూషణ్ ఓఝా, డేవిడ్ తిమోతీలు నిర్వహిస్తారు. వీరంతా రిలయన్స్ గ్రూప్ ఉద్యోగులు. ట్రస్ట్ వ్యవహారాలను చాలా కాలంగా అంబానీ విధేయుడు, 38 ఏండ్ల ధనరాజ్ నత్వానీ నిర్వహిస్తున్నారు. అతని తండ్రి పరిమల్ నత్వానీ రాజ్యసభ సభ్యుడు. అంబానీ వ్యాపార సామ్రాజ్యంలో ధనరాజ్, పరిమల్‌లు ముఖ్యమైన వ్యక్తులు.

వేటి పైనా లేని స్పష్టత

సమాచార హక్కు చట్టం, 2005 కింద నవంబర్ 2022లో దాఖలు చేసిన ప్రశ్నకు సమాధానమిస్తూ.. జామ్‌నగర్‌లో రాధా కృష్ణ టెంపుల్ ఎలిఫెంట్ వెల్ఫేర్ ట్రస్ట్ పేరుతో ఏ ట్రస్ట్ రిజిస్టర్ చేయబడలేదని గుజరాత్ ఛారిటీ కమిషనర్ కార్యాలయం తెలిపింది. కమిటీ తన 70 పేజీల నివేదికలో జంతుప్రదర్శనశాలలో 11 ఏనుగుల మరణాలను నివేదించింది. ఏనుగుల మృతిపై గుజరాత్ చీఫ్ వైల్డ్‌లైఫ్ వార్డెన్‌కు సమాచారం అందించినట్టు ట్రస్ట్ వివరించింది. ట్రస్ట్‌లో ఏనుగుల సంఖ్య (మగ ఏనుగులు) గురించి ప్రస్తావించబడలేదు. చనిపోయిన ఏనుగుల అవశేషాలకు సంబంధించిన దంతాలు, పాచిడెర్మ్‌ల దంతాల నుంచి సేకరించిన విలువైన పదార్థం, చర్మాలతో సహా వేటి పైనా స్పష్టత లేదు.

ఈశాన్య భారత్‌లోని అరుణాచల్ ప్రదేశ్, త్రిపురలోని 23 ఏనుగులను వాటి సహజ ఆవాసాల నుంచి జామ్‌నగర్‌కు బదిలీ చేయడాన్ని సవాలు చేస్తూ ప్రజా ప్రయోజన వ్యాజ్యం (పిల్) దాఖలైన తర్వాత త్రిపుర హైకోర్టు.. ట్రస్ట్ పని తీరుపై విచారణ కోసం వర్మ కమిటీని ఏర్పాటు చేసింది. గతేడాది ఏప్రిల్ 1న తుది నివేదికను కమిటీ సమర్పించింది.

ఏనుగులను వాటి సహజ ఆవాసాల నుంచి వందల కిలోమీటర్ల దూరంలో ఉన్న కృత్రిమ అడవికి సుదూర ప్రాంతాలకు రవాణా చేయడంలో విజ్ఞతను పిటిషనర్లు ప్రశ్నించారు. ఎక్కువ దూరం ప్రయాణించే జంతువులు "బందీగా" ఉండకూడదని పేర్కొన్నారు.

మహారాష్ట్రలోని ఒక గ్రామం నుంచి అటవీ శాఖ తొమ్మిది ఏనుగులను జామ్‌నగర్ ఆధారిత ట్రస్ట్‌కు తరలించిందని నివేదిక పేర్కొన్నది. వీటిలో ఆరు తడోబా-అంధేరి టైగర్ రిజర్వ్‌కు చెందినవి కాగా, మిగిలిన మూడు ఆళ్లపల్లి ఫారెస్ట్ డివిజన్‌కు చెందినవి. ఏనుగులను అక్రమంగా గుజరాత్‌కు తరలించారా అనే దానిపై ఒడిశా అటవీ శాఖ జరిపిన దర్యాప్తు నేపథ్యంలో ఈ పరిణామాలు ప్రాముఖ్యతను సంతరించుకున్నాయి. ఒడిశా నుంచి ఏనుగుల రవాణాకు నకిలీ అనుమతులు జారీ చేసినట్టు పలు కథనాలు ఉన్నాయి. అయితే ఏనుగుల తరలింపునకు సంబంధించిన అన్ని పత్రాలూ సక్రమంగానే ఉన్నాయని వర్మ కమిటీ తన పరిశీలనలో తేల్చింది. ఈ విషయంలో అంబానీ టీమ్ చాలా జాగ్రత్తపడిందని జంతుప్రేమికులు, సామాజిక కార్యకర్తలు అన్నారు.

వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972లో కఠినమైన రక్షణ అవసరమయ్యే ఆసియా ఏనుగు అంతరించిపోతున్న జాతిగా జాబితా చేయబడింది. డిసెంబర్ 2021లో లోక్‌సభలో బిల్లు ద్వారా ప్రవేశపెట్టబడిన ఈ చట్టానికి సవరణలు, ఏనుగుల వాణిజ్య వ్యాపారంలో ప్రయివేట్ వ్యక్తులు పాల్గొనటానికి అనుమతించే నిబంధనను కలిగి ఉన్నది. అయితే పౌర సమాజం మరియు పర్యావరణ పరిరక్షణ సమూహాల నుండి వ్యతిరేకత రావటంతో మోడీ సర్కారు వెనక్కి తగ్గింది.

గుజరాత్‌కు తరలించిన ఏనుగుల్లో అత్యధికంగా రాష్ట్రం వాటానేనని ఒడిశా అటవీ శాఖ వర్గాలు చెబుతున్నాయి. రాష్ట్ర రాజధాని భువనేశ్వర్ శివార్లలోని చందకా మరియు భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము స్వస్థలమైన మయూర్‌భంజ్‌లోని సిమ్లిపాల్‌తో సహా వన్యప్రాణుల అభయారణ్యం ఒడిశాలోని ఏనుగుల సంఖ్యపై ఎటువంటి గణాంకాలు ప్రస్తుతం అందుబాటులో లేకపోవటం గమనార్హం.

ప్రపంచంలోనే అతి పెద్ద జూ?



జామ్‌నగర్‌లోని గ్రీన్స్ జూలాజికల్, రెస్క్యూ అండ్ రిహాబిలిటేషన్ సెంటర్ (జీజెడ్ఆర్ఆర్‌సీ).. 250 ఎకరాలకు పైగా విస్తీర్ణంలో ప్రపంచంలోనే అతిపెద్దదిగా మారాలని యోచిస్తున్నట్టు రిలయన్స్ గ్రూప్ వర్గాల నుంచి అందిన సమాచారం. జూ గతంలో వివాదానికి కేంద్రబిందువైంది. జూ మాస్టర్ ప్లాన్ రూపకల్పనలో సన్నిహితంగా పాల్గొన్న కేంద్ర పర్యావరణ, అటవీ, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ మాజీ సీనియర్ అధికారి బ్రిజ్ కిషోర్ గుప్తాను రిలయన్స్ గ్రూప్ నియమించింది. 2022, నవంబర్‌లో ఈశాన్య రాష్ట్ర ప్రభుత్వ ఆధీనంలోని జూ నుంచి జామ్‌నగర్ జంతుప్రదర్శనశాలకు కొన్ని అంతరించిపోతున్న, హాని కలిగించే కొన్ని జాతుల జంతువులను తరలించటంపై అసోం రాజధాని గువహతిలో పౌర సంఘాల నిరసనలు వెల్లువెత్తాయి.

కేంద్ర, రాష్ట్ర జంతుప్రదర్శనశాలలు జామ్‌నగర్‌లోని జంతుప్రదర్శనశాలలోకి యథేచ్ఛగా వన్యప్రాణులను తరలిస్తున్నాయన్న ఆరోపణలు పదే పదే తెరపైకి వస్తున్నాయి. 2022, జులైలో వన్యప్రాణి (రక్షణ) చట్టం, 1972లో ఊహించిన విధంగా వన్యప్రాణులను రక్షించే బాధ్యతను ప్రయివేటు యాజమాన్యంలోని సదుపాయానికి అప్పగించరాదని ఆరోపిస్తూ గుజరాత్ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. అయితే, దానిని న్యాయస్థానం కొట్టేసింది.

హలార్ ఉత్కర్ష్ సమితి ట్రస్ట్ యొక్క పిటిషన్ పెండింగ్‌లో ఉన్న కాలంలో.. అడవి జంతువులను వివిధ రాష్ట్ర జంతుప్రదర్శనశాలల నుంచి జామ్‌నగర్‌లోని వాటికి బదిలీ చేసినట్టు వార్తలు వచ్చాయి. 2022, జులైలో బేతాల్, శిఖా అనే రెండు పులులు నైనిటాల్‌లోని గోవింద్ బల్లభ్ పంత్ హై ఆల్టిట్యూడ్ జూలాజికల్ పార్క్, రాణిబాగ్ రెస్క్యూ సెంటర్ నుంచి జామ్‌నగర్ జూకి చేరుకున్నాయి. అదే ఏడాది మేలో మహారాష్ట్ర వన్యప్రాణి విభాగం తన స్వాధీనం నుంచి 13 ఏనుగులను ఆలయ ట్రస్ట్‌కు బదిలీ చేయాలని ఆదేశించింది. 2022 జూన్‌లో మైసూరు ప్యాలెస్ నుంచి నాలుగు ఏనుగులను గుజరాత్‌లోని ఆలయ ట్రస్ట్‌కు బదిలీ చేయడాన్ని నిషేధించాలని కోరుతూ దాఖలైన పిల్‌ను కర్నాటక హైకోర్టు కొట్టివేసింది.

మెక్సికో నుంచి



సీజెడ్ఏ జామ్‌నగర్‌లోని జంతుప్రదర్శనశాలకు మెక్సికో నుంచి అనేక అంతరించిపోతున్న, దుర్బలమైన, క్రూర జంతువులను దిగుమతి చేసుకోవడానికి అనుమతించింది. జంతుప్రదర్శనశాలకు 2021లో లభించిన అనుమతి.. ఆ దేశంలోని శాన్ పెడ్రో గార్జా గార్సియా, న్యూవో లియోన్‌లోని జూ నుండి 17 జాతులకు చెందిన 286 జంతువులను కొనుగోలు చేయడానికి మార్గం సుగమం చేసింది. ఈ సంఖ్యలో 50 హైబ్రిడ్ బెంగాల్ పులులు, 50 హైబ్రిడ్ సింహాలు, అమెరికన్ ఫ్లెమింగోలు, 12 ఆఫ్రికన్ చిరుతలు, 10 జాగ్వర్లు మరియు అనేక చిరుతలు, కౌగర్లు, ఓసిలాట్‌లు, మార్గేలు, మెక్సికన్ వెంట్రుకలతో కూడిన మరగుజ్జు పోర్కుపైన్స్, జాగ్రుండిస్, స్లాక్ ఎలుగుబంట్లు, రెండు అమెరికన్ ఎలుగుబంట్లు, స్లాక్ ఎలుగుబంట్లు ఉన్నాయి. ఇదే సమయంలో ఈశాన్య రాష్ట్రాల నుంచి జామ్‌నగర్‌కు అక్రమంగా జంతువులను తరలిస్తున్నారనే ఆరోపణలు అక్కడి విద్యార్థి సంఘాలు, జంతు ప్రేమికులు చేశారు.

భారత పార్లమెంట్ 2022, డిసెంబర్‌లో వన్యప్రాణి సంరక్షణ చట్టం (సవరణ) చట్టం, 2022ను ఆమోదించింది. ఈ చట్టం కేంద్రం పేర్కొన్న నిబంధనలు, షరతులకు లోబడి "మతపరమైన లేదా ఏదైనా ఇతర ప్రయోజనాల" కోసం బందీలుగా ఉన్న ఏనుగులను బదిలీ, రవాణా చేయడంపై ఉన్న అవరోధాలను తొలగిస్తుంది. ఆలయ ట్రస్ట్‌గా మతపరమైన స్వభావం ఉండి, రిలయన్స్ గ్రూప్ నియంత్రణలో ఉన్న ట్రస్ట్‌కు బందీలుగా ఉన్న ఏనుగులను హద్దులు లేకుండా బదిలీ చేయడానికి ఇది మార్గం సుగమం చేసింది. ఈ చట్టంపై కాంగ్రెస్ సహా పలు పార్టీలు విమర్శలు గుప్పించాయి.

ఆటలు

సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్, రజత్ పాటిదార్.. ఇంగ్లాండ్‌తో టెస్టు సిరీస్‌లో అరంగ్రేటం చేసిన భారత క్రికెటర్లు. సర్ఫరాజ్ ఖాన్, ధ్రువ్ జురెల్ స్ఫూర్తిదాయక ఇన్నింగ్స్‌లతో మెప్పించారు. ధ్రువ్ జురెల్ రాంచి టెస్టులో అసమాన ప్రదర్శనతో అభిమానులు, మాజీ ప్రశంసలు పొందాడు. సర్ఫరాజ్ ఖాన్ అరంగ్రేట ఇన్నింగ్స్‌లోనే అదరగొట్టి వార్తల్లో నిలిచాడు. కానీ రజత్ పాటిదార్ విశాఖపట్నంలో తొలి అవకాశం దక్కినా.. రాంచి వరకు ఓ మంచి ఇన్నింగ్స్ ఆడలేదు. ఆరు ఇన్నింగ్స్‌ల్లో 10.5 సగటుతో 36 పరుగులే చేశాడు. అయినా, ధర్మశాల టెస్టుకు రజత్ పాటిదార్‌కు మరో అవకాశం ఇచ్చేందుకు జట్టు మేనేజ్‌మెంట్ సిద్ధమవుతుంది. అందుకు కారణం లేకపోలేదు!!.

- పాటిదార్‌పై జట్టు మేనేజ్‌మెంట్ విశ్వాసం
- మంచి టెస్టు బ్యాటర్ కాగలడనే ధీమా
- గురువారం నుంచి ధర్మశాల టెస్టు

రజత్‌కు మరో చాన్స్?

నవతెలంగాణ క్రీడావిభాగం



32, 9, 5, 0, 17, 0... ఇవీ రజత్ పాటిదార్ టెస్టు కెరీర్‌లో తొలి ఇన్నింగ్స్‌ల్లో చేసిన పరుగులు. 10.5 సగటుతో 36 పరుగులు. గణాంకాలు చూడగానే పాటిదార్ ఏమాత్రం మెప్పించలేదనే అంశం స్పష్టమవుతుంది. కానీ, క్రికెట్‌లో గణాంకాలతో ఓ ఆటగాడి సత్తా, సామర్థ్యంపై నిర్ధారణకు రాలేం. అటువంటి కోవలోకి రజత్ పాటిదార్ వస్తాడు. గణాంకాల పరంగా పాటిదర్ వైఫల్యం కనిపిస్తున్నా.. స్వల్ప స్కోర్ల ఇన్నింగ్స్‌ల వెనుక ఓ నాణ్యమైన టెస్టు బ్యాటర్ దాగి ఉన్నాడు. భారత జట్టు మేనేజ్‌మెంట్ ఈ విషయాన్ని పసిగట్టింది. అందుకే, రజత్ పాటిదార్‌కు వరుస మ్యాచుల్లో అవకాశాలు కల్పించింది. ఐదు మ్యాచుల టెస్టు సిరీస్‌ను 3-1తో భారత్ సొంతం చేసుకోగా.. చివరి టెస్టు గురువారం నుంచి ధర్మశాలలో ఆరంభం కానుంది. చివరి టెస్టు తుది జట్టులో సైతం రజత్ పాటిదార్ చోటు దక్కించుకునే అవకాశం కనిపిస్తుంది.

సత్తా ఉంది, లక్ లేదు! : రాజ్‌కోట్ టెస్టు ఉదయం సెషన్. మార్క్‌వుడ్ ఐదో స్టంప్ లైన్‌లో సంధించిన బంతిని రజత్ పాటిదార్ కండ్లుచెదిరే కవర్‌డ్రైవ్‌తో బౌండరీగా బాదాడు. మార్క్‌వుడ్ వేసిన ఓ మంచి బంతిని సైతం పాటిదార్ శిక్షించాడు. ఓ నాణ్యమైన బ్యాటర్ లక్షణాలు అతడు ఆడిన కొన్ని షాట్లలోనే తెలుస్తాయి. బంతిపై నియంత్రణ, షాట్ల ఎంపికలో నేర్పు, పర్‌ఫెక్ట్ షాట్ ఆడటంలో నైపుణ్యం పాటిదార్‌ను ప్రత్యేకంగా నిలుపుతున్నాయి. మార్క్‌వుడ్‌పై కవర్‌డ్రైవ్‌తో మెప్పించినా.. టామ్ హర్ట్లీ వేసిన బంతికి పాటిదార్ వికెట్ కోల్పోయాడు. ఇదే కథ విశాఖపట్నం టెస్టు నుంచి సాగుతూనే ఉంది. క్రీజులో కుదురుకున్నట్టు కనిపించినా.. ఓ చెత్త షాట్ పాటిదార్ ఇన్నింగ్స్‌కు తెరదించుతుంది. మూడు టెస్టుల్లో అవకాశాలు దక్కినా.. పాటిదార్ ఓ అర్థ సెంచరీ కొట్టలేదు. అయినా, క్రికెట్ విమర్శకులు రజత్‌ను ఏమీ అనలేదు. పాటిదార్ టెక్నిక్, టెంపర్‌మెంట్, బాడీ లాంగ్వేజ్ ఇలా అది బాలేదు, ఇది బాలేదు అంటూ విమర్శలు వినిపించటం లేదు. ఫస్ట్ క్లాస్ క్రికెట్‌లో 40కి పైగా బ్యాటింగ్ సగటుతో టెస్టు అరంగ్రేటం చేసిన పాటిదార్‌కు అంతర్జాతీయ క్రికెట్‌లో అదృష్టం కలిసి రావటం లేదు!.

ఇంగ్లాండ్‌తో సిరీస్‌లో కనీసం 100 బంతులు ఎదుర్కొన్న బ్యాటర్లలో బంతిపై మెరుగైన నియంత్రణ సాధించిన వారిలో రజత్ పాటిదార్ టాప్-4లో ఉన్నాడు. ధ్రువ్ జురెల్, శుభ్‌మన్ గిల్, అక్షర్ పటేల్ మాత్రమే రజత్ కంటే ముందున్నారు. 89.02 శాతం నియంత్రణతో పాటిదార్ ఆడాడు. కానీ అతడు ప్రతి మూడు చెత్త షాట్లకు వికెట్ కోల్పోయాడు. మూడు టెస్టుల్లో పాటిదార్ కేవలం 18 చెత్త షాట్లు మాత్రమే ఆడాడు. కె.ఎస్ భరత్, శ్రేయస్ అయ్యర్‌లపై జట్టు మేనేజ్‌మెంట్ విశ్వాసం కోల్పోయింది. ఎందుకంటే అయ్యర్ పదేసి చొప్పున చెత్త షాట్లతో వికెట్ కోల్పోయారు. రజత్‌ది బ్యాటింగ్ వైఫల్యం కాదని, అదృష్టం కలిసి రావటం లేదని జట్టు మేనేజ్‌మెంట్ నమ్ముతుంది.

పడిక్కల్ నుంచి పోటీ : చివరి టెస్టు ముంగిట రజత్ పాటిదార్‌ను రంజీ సెమీఫైనల్స్ కోసం వదిలేస్తారని అనుకున్నారు. మధ్యప్రదేశ్ తరఫున రంజీ ఆడేందుకు జట్టు మేనేజ్‌మెంట్ అంగీకారం తెలుపలేదు. కెఎల్ రాహుల్, విరాట్ కోహ్లి చివరి టెస్టుకూ అందుబాటులో లేరు. దీంతో నం.4 బ్యాటర్ రేసులో రజత్ పాటిదార్‌కు యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్ నుంచి పోటీ ఉంది. గత 14 ఫస్ట్ క్లాస్ ఇన్నింగ్స్‌ల్లో ఆరు సెంచరీలు సహా ఓ అజేయ 93 పరుగుల ఇన్నింగ్స్‌తో మెరిసిన పడిక్కల్ ధర్మశాలలో ఆడేందుకు ఎదురుచూస్తున్నాడు. ప్రాక్టీస్‌లోనూ పడిక్కల్ చెమటోడ్చుతున్నాడు. చివరి టెస్టులో పడిక్కల్‌కు ఆడించినా.. మళ్లీ పాటిదార్‌కు అవకాశం దక్కినా.. రజత్ స్వల్ప స్కోర్ల ప్రభావం తుది జట్టు ఎంపికపై ఉండకపోవచ్చు. అదృష్టం కలిసిరాని ఆరు ఇన్నింగ్స్‌ల వెనుక ఓ నాణ్యమైన బ్యాటర్ దాగి ఉన్నాడనే సంగతి జట్టు మేనేజ్‌మెంట్ ఇప్పటికే గ్రహించింది.

బ్లాక్‌హాక్స్ ఓటమి నం.5

ప్రైమ్ వాలీబాల్ లీగ్

చెన్నై : ప్రైమ్ వాలీబాల్ లీగ్‌లో హైదరాబాద్ బ్లాక్‌హాక్స్ ఐదో ఓటమి మూటగట్టుకుంది. చెన్నైలో శనివారం జరిగిన మ్యాచ్‌లో కాలికట్ హీరోస్ చేతిలో 13-15, 16-18, 14-16తో పరాజయం పాలైంది. మూడు సెట్ల హోరాహోరీ మ్యాచ్‌లో బ్లాక్‌హాక్స్ గట్టిగా పోరాడినా టైబ్రేకర్‌లో రెండు సెట్లను చేజార్చుకుంది. బ్లాక్‌హాక్స్ ఆటగాళ్లు హేమంత్ (9), కుమార్ సాహిల్ (7), స్టెఫెన్ (6) రాణించినా ఓటమి తప్పలేదు. లీగ్ దశలో ఆరు మ్యాచుల్లో ఐదింట ఓడిన బ్లాక్‌హాక్స్ ప్లేఆఫ్స్ ఆశలను ఆవిరి చేసుకుంది.



ఇలాంటి సినిమా రాలేదు



విశ్వక్‌సేన్

విశ్వక్ సేన్ నటించిన తాజా చిత్రం 'గామి'. విద్యాధర్ కాగిత దర్శకత్వంలో కార్తీక్ కుల్ట్ క్రియేషన్స్‌పై కార్తీక్ శబరీష్ నిర్మించిన ఈ చిత్రంలో చాందినీ చౌదరి కథానాయిక. ఈ సినిమాకు క్రౌడ్ ఫండ్ చేశారు. వి సెల్యులాయిడ్ ప్రజెంట్ చేస్తోంది. ఈ చిత్రం ఈనెల 8న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో హీరో విశ్వక్ సేన్ మీడియాతో పలు విశేషాలను షేర్ చేసుకున్నారు.

'దర్శకుడు విద్యాధర్ నేను చేసిన 'వెళ్లిపోమాకే' చూసి సంప్రదించారు. ఈ సినిమాకి ఐదేళ్ళు పడుతుందని నాకు ముందే తెలుసు. అయితే ఇది ఎప్పుడొచ్చిన కొత్తగా ఉండే సినిమా. ఎందుకంటే ఈ తరహాలో ఇప్పటివరకూ ఎవరూ తీయలేదు. ఇది చాలా ఎమోషనల్ ఫిల్మ్. క్యారెక్టర్స్‌కి కనెక్ట్ అయిన తర్వాత సెకండ్ హాఫ్ స్క్రీన్ ప్లే మొత్తం ఊపి రాడనివ్వదు. ఈ సినిమాకి పెద్ద కమర్షియల్ ఎలిమెంట్ ఎమోషన్. ఖచ్చితంగా ఇంటర్నేషనల్ స్థాయిలో ఒక క్రిస్టఫర్ నోలన్ సినిమా చూసిన అనుభూతిని అందిస్తుంది. ప్రస్తుతం సినిమాని పీసీఎక్స్ ఫార్మెట్‌లో రిలీజ్ చేస్తున్నాం. ఒక తెలుగు సినిమా ఈ ఫార్మెట్ లో రావడం ఫస్ట్ టైం' అని అన్నారు.

నవచిత్రం

హిట్ కళ కనిపిస్తోంది : దర్శకుడు వీర శంకర్



వెంకట శివ సాయి ఫిల్మ్స్ పతాకంపై మణికొండ రంజిత్ సమర్పణలో సత్యరాజ్‌ను దర్శకుడిగా పరిచయం చేస్తూ ముత్యాల రామదాసు, నున్నా కుమారి సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'రాజుగారి అమ్మాయి.. నాయుడుగారి అబ్బాయి'. రవితేజ నున్నా హీరోగా, నేహ జురెల్ హీరోయిన్‌గా నటించారు. ఇటీవల ప్రసాద్ ల్యాబ్స్‌లో ఈ చిత్ర ట్రైలర్ ఆవిష్కరణ వేడుక ఘనంగా జరిగింది. తెలుగు సినీ దర్శకుల సంఘం అధ్యక్షులు వీరశంకర్ చేతుల మీదుగా ట్రైలర్ విడుదలైంది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "రాజుగారి అమ్మాయి నాయుడుగారి అబ్బాయి' అనేది అందరికీ బాగా కనెక్ట్ అయ్యే టైటిల్. విలేజ్ బ్యాక్ డ్రాప్ కథతో దర్శకుడిగా సత్యరాజ్ మొదటి సినిమా చేశాడు. సినిమాలో కమర్షియల్ అంశాలు దండిగా ఉన్నాయి. సత్యరాజ్‌కి ఆల్ ది బెస్ట్. ముత్యాల రామదాసు నేతృత్వంలో రూపొందిన ఈ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందని భావిస్తున్నాను. రోషన్ సాలూరి మంచి సంగీతం అందించాడు. అందుకే ఆదిత్య సంస్థ పాటలను విడుదల చేయడానికి ముందుకు వచ్చింది. హీరో రవితేజ నున్నా ట్రైలర్‌లో బాగా చేశాడు. పక్కింటి అబ్బాయిలా కనిపిస్తున్నాడు. హీరోయిన్ నేహ కూడా ఎటువంటి బెరుకు లేకుండా చాలా బాగా చేసింది. ఈ చిత్రం ఘన విజయం సాధించి నటీనటులకు, సాంకేతిక నిపుణులకు అందరికీ మంచి పేరు రావాలని కోరుకుంటున్నాను' అని అన్నారు.'మంచి మ్యూజిక్, ఫైట్స్ వంటి కమర్షియల్ అంశాలు ఈ సినిమాలో ఉన్నాయి. ఈమధ్య కాలంలో చిన్న సినిమాలు కూడా పెద్ద విజయం సాధించడం చూస్తున్నాం. ఈ చిత్రంలో కూడా ఆ కళ కనిపిస్తుంది. ఈ చిత్ర నిర్మాణంలో భాగమైన రవితేజ తల్లి కుమారి, రామిశెట్టి వెంకట సుబ్బారావు, కలవకొలను సతీష్ అందరికీ ఆల్ ది బెస్ట్. ఈనెల 9న విడుదలవుతున్న ఈ సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారని భావిస్తున్నాను' అని నిర్మాత ముత్యాల రామదాసు చెప్పారు. కథానాయకుడు రవితేజ నున్నా మాట్లాడుతూ,'నిర్మాత ముత్యాల రామదాసు మా వెనకుండి ఈ సినిమాని విజయవంతంగా పూర్తి చేయించి, ఇక్కడివరకు తీసుకొచ్చారు. విలేజ్ బ్యాక్ డ్రాప్‌లో ఉండే కమర్షియల్ సబ్జెక్టు ఇది. మీ అందరికి నచ్చుతుందని అనుకుంటున్నాను' అని తెలిపారు. 'మా సినిమా పూర్తయ్యి, విడుదలకు సిద్ధమైందంటే రామదాసు కారణం. ప్రతి ఒక్కరినీ అలరించే సినిమా ఇది' అని దర్శకుడు సత్యరాజ్ చెప్పారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar TELTEL/2014/59462.

ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృద్ధి ఎప్పుడు?



- యం అడివయ్య
9490098713

సమాజంలో మాట్లాడడానికి, వినడానికి అవినాభవ సంభంధం ఉంది. చెవులు వినిపిస్తేనే మాటలు వస్తాయి. మనకు వినిపించే శబ్దాలు మెదడుకు వెళ్లి నిక్షిప్తం అయినా మాటలను వినడం, వాటిని అనుకరించడం ద్వారానే మాటలు నేర్చుకుంటామనే విషయాన్నీ మర్చిపోతున్నాము. పిల్లలు పుట్టిన వెంటనే ఏడవడంతో పాటు చుట్టూ పక్కల శబ్దలను వింటుంటారు తల్లి మాట్లాడే మాటలకూ మనసు ఉప్పొంగిన, తండ్రి మాటలకూ ఒళ్ళు పులకరించిన అంత వినికిడి ద్వారానే. మనిషికి మాటలు రావడానికి వినికిడి అత్యంత కీలకం. మనిషి మనుగడ సాగించాలంటే వినికిడే మూలమనే విషయాన్నీ గుర్తించకపోవడం వలన పుట్టిన శిశువుల్లో అనేక మంది మూగ, చెవిటి పిల్లలుగా మారుతున్నారు. అందుకే వినికిడిలోపాన్ని గుర్తించి ప్రజల్లో అవగాహనా కల్పించేందుకు ప్రపంచ ఆరోగ్య సంస్థ 2007 మార్చి 3ను అంతర్జాతీయ వినికిడి దినోత్సవంగా ప్రకటించింది.వినికిడి లోపానికి గురైన వారికి మెరుగైన చికిత్స, వినికిడి సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజల్లో అవగాహనా కల్పించడమే ప్రపంచ వినికిడి దినోత్సవం ముఖ్య ఉద్దేశ్యం.

ప్రపంచ జనాభాలో 20 శాతం కంటే ఎక్కువ మంది వినికిడి సమస్య కలిగి ఉన్నారు. వీరిలో 430 మిలియన్స్ మందికి వినికిడి లోపం ఉంది.2050 నాటికి 700 మిలియన్స్ మంది ప్రజలు వినికిడి లోపం కలిగి ఉంటారని అంచనా. వెయ్యి మందిలో 1-3 మంది పిల్లలు పుట్టుకతోనే వినికిడి లోపంతో పుడుతున్నారని, ప్రతి వెయ్యి మందిలో ఒక్కరిద్దరు బాల్యంలోనే శాశ్వత వినికిడి లోపంతో బాధపడుతున్నారని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది.ప్రస్తుతం 110 కోట్ల మంది యువత వినికిడి లోపంతో బాధపడుతున్నారని అంచనా. 34 మిలియన్స్ మంది పిల్లలు వినికిడి లోపం కలిగి ఉన్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 60 శాతం మందికి వినికిడి లోపం నివారించడానికి అవకాశం ఉంది.ప్రజల ఆరోగ్యలను ప్రభావితం చేస్తున్న అనేక అంశాలలో వినికిడి సమస్య కూడా ఒక్కటి. పెద్ద శబ్దనికి గురికావడం, వఅధాప్యం, జ్వరాలు, చెవి ఇన్ఫెక్షన్స్ వంటి కారణాలతో వినికిడి సమస్య ఏర్పడుతుంది.వినికిడి లోపం వలన అనేక మంది శారీరకంగా, మానసికంగా ఇబ్బంది పడుతున్నారు. వినికిడి లోపం కలిగిన వారిలో 80 శాతం మందికి పైగా వినికిడి లోపం నివారణ కోసం ప్రభుత్వాలు తీసుకుంటున్న చర్యలు అందుబాటులో లేవు. అభివృద్ధి చెందుతున్న దేశాల్లో వినికిడి లోపం కలిగిన విద్యార్థులకు పాఠశాలలు అందుబాటులో లేవు.పుట్టిన ప్రతి శిశువుకు వినికిడి పరీక్షలు చేపించాలి. ఆటోఎకోస్టిక్ ఏమిషన్ పరీక్ష చేసి వినికిడి సామర్థ్యన్ని గుర్తించాలి. వినికిడి సామర్థ్యం 30 డిసిబెల్స్ కంటే ఎక్కువ ఉంటే భవిష్యత్తులో వినికిడి లోపం ఏర్పడే ప్రమాదం ఉంటుంది. బ్రెయిన్ స్టెమ్ ఎవకోడ్ రెస్పాన్స్ ఆడియోమెట్రి(బేరా) పరీక్ష ద్వారా వినికిడి లోపం ఎంత ఉందొ తెలుస్తుంది. వినికిడి లోపాన్ని ముందే గుర్తిస్తే వినికిడి పరికరాలు వాడడం, కాక్లియర్ ఇంప్లాంట్ అమర్చడం వలన వినికిడి లోపం కలిగిన పిల్లలు కూడా అందరి పిల్లలతో సమానంగా అభివృద్ధి అయ్యే అవకాశం ఉంది.

ఇండియాలో వినికిడి లోపం సమస్య రోజురోజుకూ తీవ్రమవుతుంది. నేషనల్ శాంపిల్ సర్వే రిపోర్ట్ ప్రకారం ప్రతి లక్ష మందిలో 291మంది తీవ్రమైన వినికిడి లోపం కలిగి ఉన్నారని,14ఏండ్ల లోపు చిన్నారుల్లో వినికిడి లోపం తీవ్రత ఎక్కువగా ఉందని అంచనా. దేశంలో ప్రతి ఏడాది సుమారుగా 30వేల మంది వినికిడి లోపంతో పుడుతున్నారని అంచనా.50ఏండ్ల కంటే ఎక్కువ వయస్సు ఉన్న డయాబేటిక్ వ్యాధిగ్రస్తుల్లో 70శాతం మందికి వినికిడి లోపం ఉంది.పట్టణాలతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో వాహనాలు పెరగడం వలన తీవ్రమైన శబ్దకాలుష్యం వలన వినికిడి లోపం ఏర్పడడానికి మరో కారణం.వినికిడి లోపాన్ని గుర్తిస్తే తగ్గించడానికి అవకాశం ఉంది. పిల్లలు తల్లి కడుపులో ఉండగానే 16 వారాల గర్భ సమయంలోనే శబ్దాలను వినడం, పుట్టిన వెంటనే తల్లి గొంతును గుర్తుపట్టడం జరుగుతుంది. కొద్దిమంది పిల్లల్లో పుట్టుకతోనే వినికిడి లోపం ఉంటుంది.టీవీ సౌండ్ పెద్దగా పెట్టడం, దూరం నుండి పిలిస్తే పలకకపోవడం వంటి సమస్యలను



2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొందుటకు అర్హులు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూగ,చెవిటి వికలాంగులకు 51శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇవ్వడం అంటే 2016 =ాటెణ చట్టాన్ని తుంగలో తిక్కుతుంది.40శాతం వైఖల్యం కలిగిన మూగ చెవిటి వికలాంగులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వా సమాచారం, జీవోలు సైన్ లాంగ్వేజ్‌లో తేవాలి. సామూహిక ప్రాంతాల్లో బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ సహాయకులను ఏర్పాటు చేయాలి. 77ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికీ అమెరికాన్ సైన్ లాంగ్వేజ్‌ను వాడుతున్నాం. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృధి పట్ల మన పాలకులకు చిత్తశుద్ధి లేదు. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృద్ధి ఒక్కటే దేశంలో ఉన్న మూగ, చెవిటి వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది

పిల్లల వయస్సుతో పాటు వచ్చే మార్పులలో తేడా కన్పిస్తే వినికిడి లోపం ఉందొ లేదో గమనించవచ్చు.వినికిడి లోపానికి మందు లేదు. వినికిడి పరికరాలు వాడడమే పరిష్కారం.హీయర్ఫోన్స్ వాడడం వలన వినికిడి శక్తి కోల్పోవడంతో పాటు మానసిక ఇబ్బందులు, అసహనం, జ్ఞాపకశక్తి కోల్పోవడం, నిద్ర లేకపోవడం, తలనొప్పి వంటి సమస్యల బారిన పడుతున్నట్లు అనేక సర్వేల్లో వెళ్ళడైనది. భారత ప్రభుత్వం 2000 ఫిబ్రవరిలో సంవత్సరంలో తీసుకువచ్చిన శబ్ద కాలుష్య చట్టం ప్రకారం పారిశ్రామిక ప్రాంతాల్లో పగటి పూట 75 డెసిబుల్స్, రాత్రి పూట 70 డెసిబుల్స్, వాణిజ్య ప్రాంతాల్లో పగటి పూట 65 డెసిబుల్స్, రాత్రి పూట 55 డెసిబుల్స్, నివాస ప్రాంతాల్లో పగటి పూట 55 డెసిబుల్స్, రాత్రి పూట 45 డెసిబుల్స్, నిశ్శబ్ద ప్రాంతాల్లో పగటి పూట 50 డెసిబుల్స్, రాత్రి పూట 40 డెసిబుల్స్ పరిమితి మాత్రమే ఉండాలి కానీ విద్యాసంస్థలు, హాస్పిటల్స్, కోర్ట్ భావనలు వంటి ప్రాంతాల్లో 100 మీటర్స్ దూరం వరకు నిశ్శబ్ద జోన్స్‌గా ప్రభుత్వం తీర్మానం చేసింది. వీటిని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వాలది.2000 సంవత్సరంలో ప్రభుత్వం అమోదించిన చట్టం అమలు, పర్యవేక్షణ లేకపోవడంతోనే శబ్ద కాలుష్యం తీవ్రత పెరిగి వినికిడి లోపం ఏర్పడుతుంది.శబ్ద కాలుష్యన్ని నియంత్రిన పెంచాల్సిన అవసరం ఉంది.

2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం ప్రకారం 40 శాతం వైకల్యం కలిగిన వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పొందుటకు అర్హులు. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మూగ,చెవిటి వికలాంగులకు 51శాతం వైకల్య ధ్రువీకరణ పత్రం ఉంటేనే ప్రభుత్వ పథకాలు ఇవ్వడం అంటే 2016 క్ష్మాటెణ చట్టాన్ని తుంగలో తిక్కుతుంది.40శాతం వైఖల్యం కలిగిన మూగ చెవిటి వికలాంగులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానికి ఉంది. బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ పాఠశాలలు ఏర్పాటు చేయాలి. ప్రభుత్వా సమాచారం, జీవోలు సైన్ లాంగ్వేజ్‌లో తేవాలి. సామూహిక ప్రాంతాల్లో బధిరుల కోసం సైన్ లాంగ్వేజ్ సహాయకులను ఏర్పాటు చేయాలి. 77ఏండ్ల స్వాతంత్ర్య భారత దేశంలో నేటికీ అమెరికాన్ సైన్ లాంగ్వేజ్‌ను వాడుతున్నాం. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృధి పట్ల మన పాలకులకు చిత్తశుద్ధి లేదు. ఇండియన్ సైన్ లాంగ్వేజ్ అభివృద్ధి ఒక్కటే దేశంలో ఉన్న మూగ, చెవిటి వికలాంగుల జీవితాల్లో వెలుగులు నింపుతుంది

పెద్ద పెద్ద శబ్దాలు లేకుండా చూడడం, హియర్ ప్లాగ్ వంటి రక్షణ పరికరాలు వాడడం వంటి ప్రజరోగ్య చర్యలు చేపట్టడం వలన 50 శాతం వినికిడి లోపాన్ని నివారించవచ్చాని ప్రపంచ ఆరోగ్య సంస్థ వెల్లడించింది. గర్భిణుల్లో సైటో మేఘలో వైరస్ ఇన్ఫెక్షన్ నీవరించడం, గర్భధారణకు ముందు రూబెల్లా వ్యాక్సిన్ వాడడం, బాలికలు, స్త్రీలలో రోగానిరోధక శక్తిని పెంచేందుకు మందులు వాడడం లాంటివి నీవరించడం ద్వారా పుట్టుకతో వచ్చే వినికిడి లోపాన్ని నివారించవచ్చు. ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం, ప్రతి రోజు వ్యాయామం చేయడం, దుమపానం, మధ్యపనాన్ని నీవరించడం వలన కూడా వినికిడి లోపాన్ని అరికట్టవచ్చు. సమాజంలో వినికిడి లోపం కలిగిన వాళ్లు ఒంటరి వారు కాదు. స్పీచ్ థెరేపిస్ట్, వినికిడి సహాయ పరికరాలు అందుబాటులో ఉండడంతో పాటు సరైన చికిత్స తీసుకోవడం వలన వినికిడి లోపం కలిగిన వారు సాధారణ జీవితాన్ని కొనసాగించే అవకాశం ఉంది.

(మార్చి 3న అంతర్జాతీయ వినికిడి దినోత్సవం)

హారిజాంటల్ రిజర్వేషన్ అమలులో సరికొత్త వివాదాలు


రాజేష్ కుమార్ దారియా వర్సెస్ రాజస్థాన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ కేసులో సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు తెలంగాణలో మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేస్తున్నామని టీఎస్పీఎస్సీ, గురుకుల బోర్డులు ఇటీవల ప్రకటించాయి. దానికనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం జీవో నంబర్ 35, 3లను విడుదల చేసింది. అందులో కేవలం మహిళలకు మాత్రమే హారిజాంటల్ రిజర్వేషన్లు వర్తింప చేస్తామని పేర్కొన్నది. ఇదిలా ఉండగా హారిజాంటల్ తీర్పుగా భావించే రాజేష్ కుమార్ దారియ కేసును ఆధారం చేసుకుని ఆ తర్వాత వచ్చిన మరికొన్ని కేసులలో వచ్చిన తీర్పులను క్రోడీకరించి సర్వీస్ సబార్డినేట్ రూల్స్ 22, 22ఎలను సవరిస్తూ గత అక్టోబర్‌లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 77ను తీసుకువచ్చింది. దాని ద్వారా మహిళలకే కాకుండా వికలాంగులు, ఎక్స్‌సర్వీస్‌మెన్, స్పోర్ట్స్ మెన్‌లకు కూడా హారిజాంటల్ రిజర్వేషన్ అమలు చేస్తున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన సర్వీస్ సబార్డినేట్ రూల్స్ నే రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా అటు ఆంధ్రప్రదేశ్‌లోనూ, ఇటు తెలంగాణలోనూ అమలు చేయబడుతున్నాయి. ఇప్పుడు ఇరు రాష్ట్రాలు ఆ రూల్స్‌ను సవరణ చేసిన తర్వాత హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేసే విషయంలో తెలంగాణ ప్రభుత్వం విడుదల చేసిన జీవోలు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము విడుదల చేసిన జీవోలతో విభేదిస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం మహిళలకు మాత్రమే హారిజాంటల్ రిజర్వేషన్‌ను వర్తింపచేస్తామని తెలుపుతుండగా,ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం మహిళలతోపాటు మిగతా కొన్ని వర్గాలకు కూడా హారిజాంటల్ రిజర్వేషన్లు వర్తింపజేస్తున్నారు.దీంతో హారిజాంటల్ రిజర్వేషన్ అమలు విషయంలో విభిన్నత చోటు చేసుకోవడంతో సరికొత్త వివాదం తెరపైకి వచ్చినట్లయింది.

కొందరు రాజకీయ ప్రయోజనాల కొరకు హారిజాంటల్ రిజర్వేషన్‌కు వక్ర భాష్యం పలుకుతున్నారు. కోర్టు ఇచ్చిన తీర్పులకే సరికొత్త నిర్వచనాలను ఇస్తున్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అబ్కారి శాఖ,వైద్య ఆరోగ్యశాఖలోనూ మహిళలను హారిజాంటల్ విధానంలోనే భర్తీ చేశారు. అంతేకాకుండా పోలీస్ రిక్రూట్మెంట్‌లోనూ ఎప్పటి నుండో మహిళలకు హారిజాంటల్ విధానాన్నే పాటిస్తున్నారు. కోర్టు తీర్పు మేరకు టీఎస్పీఎస్సీ, గురుకుల బోర్డులు మహిళలకు హారిజాంటల్ రిజర్వేషన్‌ను అమలు చేస్తామని ప్రకటించిన వెంటనే ఓ బీఆర్ఎస్ మహిళానేత మహిళలకు వర్టికల్ రిజర్వేషన్‌ను అమలు చేయాలని డిమాండ్ చేయడం శోచనీయమని పలువురు న్యాయ నిపుణులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

సామాజిక వివక్ష, తరతరాలుగా అణచివేతకు గురై సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను ఆర్టికల్ 15(4), 16(4)ల ప్రకారం వర్టికల్(నిలువు)గా అమలు చేస్తుండగా, సరైన ప్రాతినిధ్యం లేదనే ఉద్దేశంతో రూపొందించబడ్డ ప్రత్యేక రిజర్వేషన్లను హారిజాంటల్ (సమాంతరం)గా అమలు చేస్తున్నారు. అంటే ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు మాత్రమే నిలువు రిజర్వేషన్లను వర్తింప జేస్తుండగా మహిళలు, వికలాంగులు, ఎక్స్ సర్వీస్మెన్, స్పోర్ట్స్ కోటాలకు సమాంతర రిజర్వేషన్లను వర్తింపచేస్తున్నారు.

అయితే ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు ఈడబ్ల్యూఎస్ పేరిట కేంద్ర ప్రభుత్వం కొత్త రిజర్వేషన్లకు తెరలేపింది. దీనిపై పలు కేసులు నమోదు కాగా సుప్రీంకోర్టులో సుదీర్ఘ వాదనల తర్వాత ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్‌ను సమర్థిస్తూ ధర్మాసనం తీర్పునిచ్చింది. రిజర్వేషన్ల మైలురాయిగా పిలువ బడే ఇంద్ర సాహ్నీ కేసులో రిజర్వేషన్లు 50శాతం దాటకూడదని తీర్పు ఉంది. సామాజిక వివక్షతకు నోచుకోనప్పటికీ అగ్రవర్ణాల్లోని ఆర్థికంగా వెనుకబడ్డ వర్గాలకు సరైన ప్రాతినిధ్యం లేదని భావించి వారికి మాత్రమే ఈ రిజర్వేషన్లను వర్తింపజేస్తుండడం వల్ల వీటిని ప్రత్యేక రిజర్వేషన్లుగా పరిగణించాలని కొందరు వాదిస్తున్నారు. వీటిని దఅష్టిలో పెట్టుకొని ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ను హారిజాంటల్‌గా అమలు పరచాలని డిమాండ్ చేస్తున్నారు. మరోవైపు అగ్రవర్ణాల్లోని పేదల శాతాన్ని లెక్కించకుండా ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల వాటాను పేర్కొనడాన్ని తప్పుపడుతూ మరికొందరు కోర్టు మెట్లు ఎక్కడానికి సిద్ధమవుతున్నారు.



సామాజిక వివక్ష, తరతరాలుగా అణచివేతకు గురై సామాజికంగా వెనుకబడ్డ వర్గాలకు ఉద్దేశించిన రిజర్వేషన్లను ఆర్టికల్ 15(4), 16(4)ల ప్రకారం వర్టికల్(నిలువు)గా అమలు చేస్తుండగా, సరైన ప్రాతినిధ్యం లేదనే ఉద్దేశంతో రూపొందించబడ్డ ప్రత్యేక రిజర్వేషన్లను హారిజాంటల్(సమాంతరం)గా అమలు చేస్తున్నారు. అంటే ఇంతవరకు ఎస్సీ,ఎస్టీ,బీసీ వర్గాలకు మాత్రమే నిలువు రిజర్వేషన్లను వర్తింప జేస్తుండగా మహిళలు, వికలాంగులు, ఎక్స్ సర్వీస్మెన్, స్పోర్ట్స్ కోటాలకు సమాంతర రిజర్వేషన్లను వర్తింపచేస్తున్నారు.

రాజేష్ కుమార్ దారియా కేసులో ఇచ్చిన తీర్పు మేరకు మహిళలతోపాటు దివ్యాంగులు, స్పోర్ట్స్ మెన్, ఎక్స్ సర్వీస్మెన్ కోటాలను కూడా సమాంతరంగా భర్తీ చేయడంతో పాటు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ అనేది సామాజిక రిజర్వేషనా? ప్రత్యేక రిజర్వేషనా? అనే విషయాన్ని తెల్చుటకు కోర్టులు ప్రత్యేక చొరవ తీసుకొని వేగవంతంగా లోతైన విచారణ జరపవలసిన ఆవశ్యకత ఉన్నదని పలువురు సామాజిక వేత్తలు, న్యాయనిపుణులు కోరుతున్నారు.

- భాస్కర్ యలకంటి, 8919464488

నవజాత శిశువు ఏడుపు దేనికి భావ సూచికగా భావించవచ్చు?

భారతదేశంలో నివశిస్తున్న ప్రజలందరికీ కావాల్సిన ప్రాధమిక విద్యని అందించాల్సిన బాద్యత ప్రధానంగా ప్రజలెన్నుకున్న ప్రభుత్వాల మీదే ఉంటుంది. 1976 వరకు ప్రాధమిక విద్య రాష్ట్రాల నిర్వహణలో ఉండేది. 1976వ సంవత్సరంలో భారత రాజ్యాంగంలో ప్రవేశ పెట్టిన 42వ సవరణ ద్వారా విద్య కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలోకి చేర్చబడింది. 1947లో దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి, భారతదేశంలోని నిరక్షరాస్యత సమస్యలను పరిష్కరించడానికి భారత ప్రభుత్వం అనేక రకాల కార్యక్రమాలను చేపట్టింది. భారతదేశ మొదటి విద్యా మంత్రి మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ దేశీయ విద్యా రంగ అభివృద్ధిలో విశేషమైన కృషి చేసారు. భారతదేశ విద్యా వ్యవస్థను ఆధునీకరించడానికి కావాల్సిన ప్రతిపాదనలకు రూపకల్పన చేయటానికి అప్పటి ప్రభుత్వం యూనివర్శిటీ ఎడ్యుకేషన్ కమిషన్ (1948-1949), సెకండరీ ఎడ్యుకేషన్ కమిషన్ (1952-1953), యూనివర్శిటీ గ్రాంట్స్ కమిషన్, కొఠారీ కమిషన్ (1964-66) వంటి కమిషన్ లని ఏర్పాటు చేసింది. నాటి నుండి విద్యా సంస్థల ఏర్పాటుతో పాటు, భోదనా పద్ధతుల రూపకల్పనకి కూడా ఈ కమిషన్‌లు అనేక ప్రతిపాదనలు చేసాయి. 2009లో అమోదించబడిన విద్యా హక్కు చట్టం దేశంలోనే 6-14 ఏళ్ళలోపు పిల్లలందరికీ ఉచిత నిర్బంద విద్యా విధానాన్ని ప్రవేశపెట్టింది. దేశంలో విద్యా, బోధనా రంగాల్లో మార్పులు చేపడుతూ 2005లో జాతీయ పాఠ్య ప్రణాళిక చట్టం చేయబడింది. నూతన పాఠ్యాంశాల రూపకల్పన, బోధనా పద్ధతుల్లో మార్పులు, నవీన అభ్యాసనా విధానాలు విద్యా రంగంలో ప్రవేశ పెట్టడానికి ఈ ప్రణాళిక చట్టం దోహద పడింది. 2020లో భారత కేంద్ర ప్రభుత్వం నూతన జాతీయ విద్యా విధానం (NEP 2020)ని ప్రవేశపెట్టింది. 2040 నాటికి భారత దేశం సామాజిక, ఆర్థిక రంగాలతో సంబంధం లేకుండా దేశంలో ప్రతి ఒక్కరికీ నాణ్యమైన విద్యని అందుబాటులోకి తీసుకు రావటమే ఈ నూతన జాతీయ విద్యా విధాన లక్ష్యమని కేంద్రం ప్రకటించింది.

1. ఎక్కువ పరిణీతి కలిగిన ఉపాధ్యాయుడు తనకన్నా తక్కువ పరిణీతి కలిగిన విద్యార్థుల్లో జ్ఞానాన్ని పెంచడానికి నిర్వర్తించే ప్రక్రియనే బోధన అని ఎవరు అన్నారు ?

ఎ) ఇ. ఎమిడోకో బి) బి.ఒ స్మిత్
సి) హెచ్. సి. మోరిసన్ డి) టి.ఎఫ్. గ్రీని

2. జాన్ డ్యూయీ ప్రకారం, విద్య యొక్క ప్రాథమిక ప్రయోజనం ఏమిటి?

ఎ) సాంస్కృతిక వారసత్వాన్ని ప్రసారం చేయడం
బి) విద్యార్థులను కెరీర్‌కు సిద్ధం చేయడం
సి) సామాజిక చలనశీలతను సులభతరం చేయడం
డి) ప్రజాస్వామ్య పౌరసత్వాన్ని ప్రోత్సహించడం

3. ఉచిత మరియు నిర్బంధ విద్య కోసం బాలల హక్కు చట్టం, 2009 ఏ వయస్సు పిల్లలకు విద్యను అందించటం తప్పనిసరి చేస్తుంది?

ఎ) 3-6 సంవత్సరాలు బి) 6-14 సంవత్సరాలు
సి) 10-18 సంవత్సరాలు డి) 14-18 సంవత్సరాలు

4. RTE చట్టం, 2009 ప్రకారం ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు పాఠశాలలు ఎంత శాతం సీట్లను రిజర్వ్ చేయాలి?

ఎ) 20% బి) 25% సి) 30% డి) 40%

5. 1882లో లార్డ్ రిప్పన్ భారత దేశంలోని విద్యా రంగం సాధించిన పురోగతిని సమీక్షించడానికి ఏర్పాటు చేసిన కమిషన్ పేరు ఏమిటి ?

ఎ) చార్లెస్ వుడ్స్ కమిషన్ బి) సార్జంట్ కమిషన్
సి) హంటర్ కమిషన్ డి) హర్షెల్ కమిషన్

6. ఈ కింది వాటిలో ఏది సాక్షర భారత్ మిషన్ యొక్క ప్రధాన లక్ష్యం?

ఎ) వినూత్న మరియు సాంకేతికతపై దృష్టి కేంద్రీకరించటం
బి) నిరక్షరాస్యులు, అంకెలు కూడా రాయటం రాని వారికి క్రియాత్మక అక్షరాస్యత ద్వార అంకెల పరిజ్ఞాం అందించటం
సి) సహజ స్వామ్యమైన విద్యను ఉద్యమ స్థాయిలో అందించటం
డి) సెకండరీ స్థాయిలో మెరుగైన విద్యను అందివ్వటానికి, సెకండరీ పాఠశాలలు అన్నిటిని నియమావళికి బద్దుల్ని చేయటం

7. సమ్మిళిత విద్యా విధానం ఈ కింది వాటిలో దేనిని ప్రోత్సహిస్తుంది?

ఎ) వైకల్యం ఉన్న పిల్లలు మాత్రమే
బి) విభిన్న నేపథ్యాలు మరియు సామర్థ్యాలు కలిగిన పిల్లలు
సి) ప్రతిభావంతులైన పిల్లలు మాత్రమే
డి) శారీరక వైకల్యాలున్న పిల్లలు మాత్రమే

8. కింది వాటిలో సమ్మిళిత విద్య గురించి ప్రబలంగా ఉన్న అపోహ ఏది?

ఎ) ఇది వికలాంగ విద్యార్థులకు మాత్రమే ప్రయోజనం చేకూరుస్తుంది
బి) ఇది ఖరీదైనది మరియు వనరులతో కూడుకున్నది
సి) ఇది విభజనను ప్రోత్సహిస్తుంది
డి) ఇది విద్యా ప్రమాణాలను తగ్గిస్తుంది

9. సమగ్ర విద్యలో తరగతి గది నిర్వహణ ఈ కింది వాటిలో దేనిపై ఎక్కువ దృష్టి సారిస్తుంది ?

ఎ) వికలాంగ విద్యార్థులను మినహాయించడం
బి) విద్యార్థులందరికీ సహాయక అభ్యాస వాతావరణాన్ని ప్రోత్సహించడం
సి) సామర్థ్యాల ఆధారంగా విద్యార్థులను వేరు చేయడం
డి) దృఢమైన క్రమశిక్షణ వ్యూహాలు

10. సమగ్ర విద్యలో మూల్యాంకనం దేన్ని నిర్ధారించే దిశగా సాగుతుంది ?

ఎ) విద్యార్థులను లేబుల్ చేయడం
బి) విద్యార్థుల బలాలు మరియు అవసరాలను అంచనా వేయడం
సి) వైకల్యాలున్న విద్యార్థులను మినహాయించడం
డి) ప్రధాన స్రవంతి తరగతి గదుల నుండి విద్యార్థులను వేరు చేయడం



11. "నోలన్" ప్రకారం పాక్షిక దృష్టి లోపం కలిగిన పిల్లలు నిమిషానికి ఎన్ని పదాలు నేర్చుకోగలుగుతారు ?

ఎ) నిమిషానికి 100 పదాలు
బి) నిమిషానికి 75 పదాలు
సి) నిమిషానికి 62 పదాలు
డి) నిమిషానికి 120 పదాలు

12. ఒక విద్యార్థి కథా రూపంలో ఉన్న పాఠ్యాంశాన్ని గేయ రూపంలో సొంతంగా రచించాడు. ఇది ఏ విద్యా ప్రమాణానికి సూచికగా నిలుస్తుంది ?

ఎ) స్వీయ రచన బి) సృజనాత్మకత
సి) సాహిత్య సృష్టి డి) భాషోపయోగం

13. ఈ కింది వాటిలో నిరంతర సమగ్ర మూల్యంకనలో లేనిది ఏమిటి ?

ఎ) ప్రాయోగికత బి) లక్ష్యాధారిత
సి) అసమగ్రత డి) సమ్మత

14. నవజాత శిశువు యొక్క ఏడుపు దేనికి భావ సూచికగా భావించవచ్చు ?

ఎ) ఉద్వేగ వికాసం బి) బాషా వికాసం
సి) శారీరక వికాసం డి) సామాజిక వికాసం

15. వికాస సామీప్య మండలం అన్న భావనని ప్రతిపాదించింది ఎవరు?

ఎ) బ్రోన్ ఫెన్ బ్రెన్నేర్ బి) ఫియాజ్
సి) వైగోస్కీ డి) బ్రియాన్

16. 1905 లో మొట్టమొదటిసారిగా ప్రజ్ఞా నికషకు రూపకల్పన చేసింది ఎవరు ?

ఎ) బ్రెన్నేర్ బి) ఫియాజ్
సి) వైగోట్ స్కీ డి) అల్ఫ్రెడ్ బినే

17. ఈ కింది వాటిలో ఏది ప్రాథమిక స్థాయిలో సంభాషణ రూపంలో ఉన్న పాఠ్యాంశాన్ని భోదించడానికి ఉత్తమ పద్ధతి ?

ఎ) ప్రశ్నోత్తర పద్ధతి బి) వివరణ పద్ధతి
సి) కథాకథన పద్ధతి డి) విచారణ పద్ధతి

18. ఆంధ్రప్రదేశ్ బాలల ఉచిత మరియు నిర్బంధ విద్య నియమాలు 2010 దీనికి సంబంధించిన నిబంధనలు మరియు ప్రమాణాలను నిర్దేశిస్తుంది:

ఎ) పాఠశాలల్లో ఆరోగ్య సంరక్షణ
బి) ఉపాధ్యాయుల నియామకం
సి) పాఠశాల మౌలిక సదుపాయాలు మరియు సౌకర్యాలు
డి) పాఠ్యాంశాల అభివృద్ధి

19. ఎలిమెంటరీ స్థాయిలో బాలికల విద్య కోసం ఏర్పాటు చేయబడిన జాతీయ కార్యక్రమం (NPEGEL) ప్రధానంగా వేటిపైన దృష్టి పెడుతుంది ?

ఎ) బాలికలను విద్య నుండి మినహాయించడం
బి) విద్యలో లింగ సమానత్వాన్ని ప్రోత్సహించడం
సి) బాల్య వివాహాలను ప్రోత్సహించడం
డి) బాలికల్లో డ్రాపౌట్ రేట్లు పెరగడం

20. సబల పథకం యొక్క ప్రధాన లక్ష్యం ఏమిటి ?

ఎ) కౌమార దశలోని బాలికల్లో సాధికారతను పెంపొందించటం
బి) గ్రామీణ ప్రాంత బాలికల్లో జీవన విలువలని పెంపొందించటం
సి) గిరిజన ప్రాంత బాలికల్లో సాధికారతను పెంపొందించటం
డి) పట్టణ ప్రాంత బాలికల్లో విలువలు పెంపొందించటం



డాక్టర్ కె. శశిధర్
పర్యావరణ నిపుణులు
94919 91918

21. బుద్ధిమాంధ్యత ఉన్న పిల్లలకు క్రిక్-జాన్సన్ ప్రకారం విద్యా ప్రణాళిక కానిది ఏది ?

ఎ) సమైక్య విధానం బి) గృహ శిక్షణ
సి) ప్రత్యామ్నాయ స్కూల్ నమూనా
డి) ఆశ్రమ పాఠశాల

22. క్రిటికల్ థియరీ దృక్కోణం ప్రకారం, విద్య దేనికి సాధనంగా పనిచేస్తుంది ?

ఎ) సామాజిక పునరుత్పత్తికి ఒక సాధనం
బి) వ్యక్తిగత పురోగతికి ఒక సాధనం
సి) సాంస్కృతిక విలువల ప్రతిబింబం
డి) స్వీయ-ఆవిష్కరణ ప్రక్రియ

23. దేవిడ్ కోల్బ్ ప్రతిపాదించిన అనుభవపూర్వక అభ్యాస సిద్ధాంతం యొక్క ముఖ్య ఆలోచన ఏమిటి?

ఎ) నేర్చుకోవడం అనేది ఒక సామాజిక ప్రక్రియ
బి) అభ్యాసం అనేది నిర్దిష్ట అనుభవాలతో కూడిన క్రియాశీల ప్రక్రియ
సి) నేర్చుకోవడం అనేది ప్రధానంగా ఉపబల ఫలితంగా ఉంటుంది
డి) నేర్చుకోవడం అనేది సమాచారాన్ని స్వీకరించే నిష్క్రియ ప్రక్రియ

24. విద్యని కేంద్ర, రాష్ట్రాల ఉమ్మడి జాబితాలో చేర్చడానికి దోహదపడ్డ రాజ్యాంగ సవరణ ఏది ?

ఎ) 74వ రాజ్యాంగ సవరణ
బి) 34వ రాజ్యాంగ సవరణ
సి) 24వ రాజ్యాంగ సవరణ
డి) 42వ రాజ్యాంగ సవరణ

25. 2024 కేంద్ర బడ్జెట్‌లో పాఠశాల విద్యకి ఎంత మొత్తం కేటాయించారు?

ఎ) 68, 804 కోట్లు బి) 44, 094 కోట్లు
సి) 86. 804 కోట్లు డి) 42, 804 కోట్లు

సమాధానాలు

1. సి	2. డి	3. బి	4. బి	5. సి
6. బి	7. బి	8. ఎ	9. బి	10. బి
11. ఎ	12. బి	13. సి	14. ఎ	15. సి
16. డి	17. సి	18. సి	19. బి	20. సి
21. సి	22. ఎ	23. బి	24. డి	25. ఎ